'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే
నాకు అసలైన పండుగ రోజు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM
పేజీలు: 16+4 వెల: ₹ 6.50
సంపుటి: 18
సంచిక: 283

శనివారం 3-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

VEGA
JEWELLERS
దివిలోనైనా.. భువిలోనైనా.. వేగ తోడుంటే వివాహం వైభోగం అవుతుంది.

● మనస్తత్వం

మనసు మాట వింటున్నారు

ఈ రోజుల్లో మానసిక ఆరోగ్యం అనే మాట తరచూ వినపడుతోంది. ఇప్పటికే చాలా మంది స్ట్రెస్, ఆందోళన, డిప్రెషన్, ఎమోషనల్ బర్నౌట్.. వంటి విషయాలను చాలా సాధారణంగా వాడుతున్నారు. ఇప్పుడివి బలహీనతలుగా కాకుండా జీవన విధానంలో సహజంగా కలిగే ప్రతిస్పందనలుగా భావిస్తున్నారు.

భయానికి దూరం..

ఒకప్పుడు మానసిక సమస్యల గురించి బయటకు చెప్పడానికే భయపడే వారు. 'ఏమనుకుంటారో' అని సంకోచించేవారు. ఇప్పుడు 'కౌన్సెలింగ్ తీసుకోండి' అని చెప్పే సూచనలు పెరుగుతున్నాయి. ప్రత్యేకించి మహిళలు తమ భావాలను ఓపెన్‌గా చెప్పగలగడం పెద్ద మార్పు. సినిమా తారలు, వారు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి, డిప్రెషన్ వంటివి బయటకు వివరంగా తెలియజేస్తున్నారు. వాటిని బ్యాలెన్స్ చేయడానికి అనుసరిస్తున్న పద్ధతులనూ వివరిస్తున్నారు.

స్వార్థం కాదు

ఒకప్పుడు వ్యక్తిగత సంరక్షణ స్వార్థంగా, విలాసవంతుల లక్షణంగా చూసేవారు. ఇప్పుడు ఎవరికి వారు సైలెన్స్ టైమ్, డిజిటల్ డిటాక్స్, మెడిటేషన్.. వంటివి మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సాధనాలుగా మార్చుకుంటున్నారు. సోషల్ మీడియాలోనూ మానసిక ఆరోగ్యం గురించి అవగాహన కలిగించే కంటెంట్ పెరిగింది. తమ మానసిక స్థితి గురించి తామే చెప్పుకోవడం వంటి రియల్ స్టోరీలు, హీలింగ్ జర్నీలు ఎక్కువ య్యాయి. మానసిక సమస్యలను ఎలా డీల్ చేయాలి, అనుబంధాలలో సమతుల్యత ఎలా సాధించాలనే నిపుణుల సూచనలు పెరిగాయి. 'నేను ఎలా ఉన్నాను, ఎలా ఫీలవుతున్నాను..' అనేవి ముఖ్యమయ్యాయి.

అనారోగ్యం అంటే శారీరక సమస్యలే కళ్లముందు నిలుస్తాయి కానీ, మానసిక ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ అవసరమనే అవగాహన ఇటీవల బాగా పెరిగింది. గ్రామీణ, పట్టణ సంస్కృతిలోనూ మానసిక పరివర్తనలలో ఏఐ మార్పులను తీసుకువచ్చింది. ఆన్‌లైన్ కౌన్సెలింగ్ విధానాలు, సంప్రదాయ చికిత్సలను మిళితం చేసే రియాక్టివ్ సెషన్స్ పెరిగాయి. మనసు చెప్పే మాటలు వినడానికి పెట్టే ఖర్చు కూడా పెరిగింది.

డిజిటల్ హెల్త్

● చికిత్సలో ఏఐని ఉపయోగిస్తున్నారు. వైద్యులు వర్చువల్ థెరపీ ద్వారా సమస్యకు పరిష్కారాలు సూచిస్తున్నారు. ● మార్కెట్లోకి వచ్చిన వివిధ రకాల స్మార్ట్ పరికరాలు ఒత్తిడి, ఆందోళనను ముందుగానే గుర్తిస్తున్నాయి, నివారణకు సహాయపడుతున్నాయి. అధిక సమయం స్క్రీన్‌తో గడుపుతుంటే హెచ్చరించడం, సోషల్ మీడియా ప్రభావానికి అడ్డుకట్ట వేసేలా కూడా ఇవి ఉంటున్నాయి. ● పిల్లల్లోనూ బుద్ధి మాంద్యానికి సంబంధించిన సమస్యను త్వరగా గుర్తిస్తున్నారు, అవగాహన పెంచుతున్నారు. ప్రత్యేక సెంటర్లు, థెరపీలు వచ్చాయి. ● ఒక వ్యక్తిలోనే కాకుండా సమాజంలో చోటు చేసుకున్న మానసిక అశాంతి, పరిష్కారాల దిశగా అవగాహన కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ● సైబర్ బెదిరింపు, డిజిటల్ వ్యసనం, ఆన్‌లైన్ వేధింపులు వంటి సమస్యలను పరిష్కరించడానికి వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వంతో కలిసి సైబర్ సైకాలజిస్టులు పనిచేస్తున్నారు. వీరు మానవ ప్రవర్తన, మానసిక ఆరోగ్యంపై సాంకేతికత చూపే ప్రభావాన్ని కూడా అధ్యయనం చేస్తున్నారు.

మనసు బాగుంటేనే జీవితం బాగుంటుందనే అవగాహనకు ఇప్పటికే చాలామంది వచ్చేశారు. దీనివల్ల ఎదుటివారి పట్ల ఎలా ఉండాలో, ఎదుటివారు తమ పట్ల ఎలా ఉండాలనే దానిపై ఒక నిర్ణయానికి వస్తున్నారు. తమకు తామే కొన్ని హద్దులు నిర్దేశించుకోవడం పెరిగింది. రాబోయే రోజులలో ఈ ధోరణి మరింత పెరగనుంది.

మెంటల్ హెల్త్ లీవ్స్

'మానసికంగా ఈరోజు పనికి సిద్ధంగా లేను' అనే విషయం మీద కూడా సెలవులు తీసుకుంటున్నారు. పనిచేసే మనిషి మనసు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ బాగుంటుంది అనే ఆలోచన కార్యాలయాల్లోనూ పెరిగింది. ఉద్యోగుల మానసిక ప్రశాంతతకు హెచ్. ఆర్. వాళ్లు వర్క్‌షాప్స్ నిర్వహిస్తున్నారు.

ముందుగానే గుర్తించాలి

మానసిక రుగ్మత ఆర్థిక వ్యవస్థపైనా పెను ప్రభావం చూపుతుంది. నగరాలలో జీవిస్తున్నవారిలో మానసిక ఆరోగ్యంపైన దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందనే అవగాహన పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసే వారి సంఖ్య పెరగడం, చిన్న కుటుంబాలు– వీటికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఇదంతా నాణేనికి ఒకవైపయితే దేనివల్ల సమస్యలు అధికంగా వస్తున్నాయో గ్రహించి, వాటిని దూరం పెట్టేవారి సంఖ్య పెరగడం మరోవైపు. వారాంతాల్లో ప్రకృతిలో సమయం గడపడం, డిజిటల్ వ్యవస్థకు గంటలపాటు దూరంగా ఉండటం, ఒత్తిడి నివారణకు మెంటల్ హెల్త్ సెంటర్స్‌కు వెళ్లడం, నిపుణుల సూచనలు పాటించడం మానసిక సమస్యలకు సరైన ఔషధంగా పనిచేస్తుంది.

– సునీతాప్రసాద్
సైకాలజిస్ట్

లైఫ్@360

మనస్తత్వ శాస్త్రం ఏం చెబుతోంది?

లోలోపల ఉండే ఒంటరితనం, అసంతృప్తి, తమలో కలిగే భావాలను పంచుకునే తోడు లేకపోవడం ఇలాంటి ప్రవర్తనకు ప్రధాన కారణాలుగా చెబుతుంటారు. వాట్సాప్ స్టేటస్ ఆ ఖాళీని పూరిస్తోంది.

● మీకు తెలుసా?

పైనాపిల్ తొక్కలతో రిఫ్రెషింగ్ పానీయం

ఈ నూతన సంవత్సరంలో సోడాను తగ్గించి ఆరోగ్యకరమైన మార్గంలో వెళ్లాలనుకుంటే మీరు టెపాచే తయారు చేసుకోవాలి. ఇది తేలికగా పులియబెట్టిన మెక్సికన్ పానీయం, ఇది పైనాపిల్ తొక్కలు, నీటిని ఉపయోగించి తయారు చేసిన

బంగారు రంగు పానీయం. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. పైగా శరీరానికి అద్భుతమైన రిఫ్రెషింగ్ కూడా! టెపాచే అనే ఈ సంప్రదాయిక పానీయాన్ని మెక్సికోలో వీధి వ్యాపారులు మట్టి ముంతలలో విక్రయిస్తారు. ఈ పానీయాన్ని పైనాపిల్ తొక్కలు, కొద్దిపాటి గుజ్జు, పైనాపిల్‌లో మనం తినలేక వదిలేసే గట్టి కండలాంటి వ్యర్థాలకు బ్రౌన్‌సుగర్‌ను, కొద్ది సుగంధ ద్రవ్యాలను కలిపి పులియబెట్టడం ద్వారా తయారు చేస్తారు. ఇది పూర్తి ప్రోబయోటిక్. అంతేకాదు, ఏ వాతావరణానికైనా అనువైన స్వదేశీ పానీయంగా చెప్పుకోవచ్చు.

స్టేటస్ ఏం చెబుతోందంటే..!

ఇటీవలి కాలంలో చాలామందికి వాట్సాప్ స్టేటస్ పెట్టుకోవడం ఒక అలవాటుగా మారిందనేకన్నా వ్యసనంగా మారిందనడం కరెక్టేమో! ప్రతి చిన్న విషయాన్నీ వెంటనే స్టేటస్‌లో పెట్టేస్తున్నారు. ఒకోసారి అవి చాలా సిల్లీగా అనిపిస్తాయి. అయితే అలా చీటికి మాటికీ వాట్సాప్ స్టేటస్ పెట్టుకోవడం కూడా మామూలు విషయం కాదనీ, దీని వెనక కొన్ని మానసిక కారణాలుంటాయనీ సైకాలజిస్టులు చెబుతున్నారు.

సోషల్ మీడియా పెరిగిన తర్వాత మనుషుల జీవితం పబ్లిక్‌గా మారింది. సంతోషం వచ్చినా, బాధ కలిగినా దాన్ని లోపలే ఉంచుకోలేరు. వెంటనే దానిని స్టేటస్‌గా పెట్టుకోవడమో ఫేస్‌బుక్‌లో పెట్టడమో చేస్తున్నారు. తమ భావోద్వేగాలన్నింటినీ ఇతరులు పంచుకుంటున్నారు అన్న భావనే వారికి ఊరట ఇస్తోంది. ఈ అలవాటు క్రమంగా అవసరంగా మారుతోంది.

అసలు ఉద్దేశ్యం అదీ...

చాలా స్టేటస్‌లకు అసలు ఉద్దేశం అందరికీ చెప్పడం కాదు. తాము కోరుకునే ఒక ప్రత్యేక వ్యక్తి చూడాలి లేదా అర్థం చేసుకోవాలి అన్న కోరికే ప్రధాన కారణం. వారికి నేరుగా మెసేజ్ చేయలేక తమ ఫీలింగ్స్‌ను స్టేటస్ రూపంలో చెప్పే ప్రయత్నం ఇది. ఇది 'ఇండైరెక్ట్ కమ్యూనికేషన్' గా సైకాలజిస్టులు చెబుతున్నారు.

'ఉనికి' పాట్లు

స్టేటస్‌కు వ్యూస్ వస్తున్నాయా, రిప్లై వచ్చిందా అన్నదే కొందరికి ముఖ్యంగా మారింది. ఇది ఒక విధమైన మానసిక ధోరణిగా నిపుణులు చెబుతున్నారు. వారి స్టేటస్‌ను చూసి ఎవరైనా స్పందిస్తే 'నన్ను గమనిస్తున్నారు' అన్న భావన వారికి సంతోషాన్నిస్తుంది.

సమస్యేం కాదు కానీ...

అప్పుడప్పుడు స్టేటస్ పెట్టడం సమస్య కాదు. కానీ ప్రతి భావాన్ని స్టేటస్ ద్వారానే చెప్పాలి అన్న స్థితి వస్తే జాగ్రత్త అవసరం. నిజమైన సంభాషణ తగ్గి, వర్చువల్ స్పందనపై ఆధారపడటం మొదలైతే అది మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. సంతోషం, బాధ రెండింటికీ స్క్రీన్ మాత్రమే పరిష్కారం కాదు. కష్టసుఖాలలో తమకు తమకు తోడుగా ఉండే నిజమైన మనుషులే అసలైన పరిష్కారం అని గుర్తించాలి.

కోపాన్ని కోపగించుకోవద్దు!

చాలామంది కోపాన్ని ఓ ప్రతికూల ఉద్వేగంగా భావిస్తారు. కానీ విజయం సాధించాలనే పట్టుదలకు కావాల్సిన వ్యూహాలను ఆలోచించేలా చేస్తుంది ఆగ్రహం. వివేచనతో కూడిన కోపం వ్యూహాలతో విజయాలందిస్తుందంటున్నారు మనస్తత్వ నిపుణులు.

తనలోకి తాను చూసుకునే సాధనం..

తనలోకి తాను తొంగి చూసుకుని, అంతర్మథనంతో, ఆత్మపరిశీలనకు తావిచ్చేది కూడా కోపమే అంటారు యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్ నుంచి డాక్టరేట్ పొందిన జెరెమీ డీన్ అనే సైకాలజీ స్కాలర్. 'మేకింగ్ హ్యాబిట్స్, బ్రేకింగ్ హ్యాబిట్స్' అనే పుస్తకం రాసిన ఆయన మానసిక అంశాలపై బ్లాగ్ కూడా నిర్వహిస్తుంటారు. ఓ సంఘటన మనలో కోపానికి కారణమైందనుకోండి. అప్పుడు మన ఆగ్రహం సహేతుకమైనదేనా? మన చేతగానితనం వల్ల కోపం వచ్చిందా?... ఇలా ఆత్మపరిశీలన చేసుకోవడం మానసిక ఔన్నత్యానికీ కారణమవుతుందంటారాయన.

మరి అంతా మంచేనా...

ఇలా చూసుకున్నప్పుడు ఆగ్రహం వల్ల అంతా మంచే జరుగుతుందా? చెడు జరగదా అంటే... కోపం వల్ల చెరుపు జరిగే అవకాశమూ ఉంది. అయితే ఆగ్రహంతో కూడిన ఉన్మాద స్థితిలో మంచికీ, చెడుకూ మధ్య తేడా గుర్తించలేనంత వివేచన కోల్పోయినప్పుడు మాత్రమే ఆగ్రహం వల్ల అనర్థం జరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు మానసిక వేత్తలు. అందువల్ల వివేచన కోల్పోనంత వరకు కోపం కూడా మిత్రుడే!

● అవునా!

జపాన్‌లో విద్యార్థులను రాత్రికి రాత్రే లేదా అప్పటికప్పుడు నేర్చుకోమని చెప్పరు బోధకులు. రోజూ ఒక శాతం చొప్పున నేర్చుకోమని చెబుతారు. దీనిని కైజెన్ పద్ధతి అంటారు.

సాక్షి సినిమా

ఓ మై గాడ్



● అక్షయ్‌కుమార్

బాలీవుడ్ సూపర్‌హిట్ ఫ్రాంచైజీ 'ఓ మై గాడ్' నుంచి 'ఓ మై గాడ్ 3' సినిమా షూటింగ్‌కు సన్నాహాలు మొదలయ్యాయి. 'ఓ మై గాడ్ (2012), ఓ మై గాడ్ 2 (2023)' చిత్రాల్లో లీడ్ రోల్‌లో నటించిన అక్షయ్ కుమార్ 'ఓ మై గాడ్ 3'లోనూ నటించనున్నారు. ఈ చిత్రంలోని మరో లీడ్ రోల్‌లో రాణీ ముఖర్జీ కనిపిస్తారని బాలీవుడ్ టాక్. అమిత్ రాయ్ దర్శకత్వం వహించనున్న ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. ఒక సామాజిక అంశాన్ని చర్చించేలా ఈ సినిమా స్క్రిప్టును రెడీ చేస్తున్నారట అమిత్. ఈ ఏడాది జూన్‌లో చిత్రీకరణను ప్రారంభించనున్నారని తెలిసింది . ఇక ప్రస్తుతం దర్శకుడు అనీస్ బాజ్మీతో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కి రెడీ అవుతున్నారు అక్షయ్‌కుమార్. తెలుగులో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన 'సంక్రాంతికి వస్తున్నాం'కి హిందీ రీమేక్‌గా ఇది తెరకెక్కనుందట. ఈ సినిమా చిత్రీకరణ ఈ నెల మూడోవారంలో ప్రారంభం కానుందని తెలిసింది.

జూలైలో ఆరంభం

● రామ్‌చరణ్

'రంగస్థలం' (2018)వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత హీరో రామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబోలో మరో సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌పై నవీన్ ఎర్నేని, వై.రవి శంకర్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇటీవల దుబాయ్‌లో రామ్‌చరణ్– సుకుమార్ ఈ మూవీ కథా చర్చలు జరిపారని తెలిసింది. ఈ సినిమా చిత్రీకరణని ఈ ఏడాది జూలై నుంచి ప్రారంభించేలా సుకుమార్ అండ్ టీమ్ సన్నాహాలు చేస్తున్నారని ఫిల్మ్‌నగర్ టాక్. స్క్రిప్ట్‌కు మరింత మెరుగులు దిద్దే పనిలో పడ్డారట సుకుమార్. 2027లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు ప్రస్తుతం 'పెద్ది' సినిమా చిత్రీకరణతో రామ్‌చరణ్ బిజీగా ఉన్నారు. మార్చి 27న ఈ చిత్రం విడుదల కానుంది.

వామ్మో వాయ్యో..!

● డింపుల్, రవితేజ, ఆషిక

రవితేజ హీరోగా నటించిన తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటించగా, సునీల్ ఓ కీలక పాత్రలో నటించారు. కిషోర్ తిరుమల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 13న రిలీజ్ కానుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ సినిమాలోని 'వామ్మో వాయ్యో..' అంటూ సాగే సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను వరంగల్‌లో నిర్వహించారు యూనిట్. ఈ పాటకు దేవ్ పవర్ సాహిత్యం అందించగా, స్వాతి రెడ్డి పాడారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు కిషోర్ తిరుమల మాట్లాడుతూ–''ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమా ఇది. సినిమా రిలీజ్ తర్వాత సక్సెస్‌మీట్‌కి రవితేజగారితో సహా వస్తాం'' అని తెలిపారు. ''రవితేజగారు ఫెంటాస్టిక్ డ్యాన్సర్. నేను, డింపుల్ కష్టపడి ఆయనతో కలిసి డ్యాన్స్ చేశాం'' అని చెప్పారు ఆషికా రంగనాథ్. ''మా సినిమాను ఆడియన్స్ తప్పకుండా ఎంజాయ్ చేస్తారు'' అని డింపుల్ హయతి పేర్కొన్నారు.

విలేజ్ క్రైమ్ డ్రామా

● మిథున్ ప్రియా, తనికెళ్ల భరణి, కిషోర్ శ్రీకృష్ణ

ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'అసుర సంహారం'. కిషోర్ శ్రీకృష్ణ దర్శకత్వం వహించారు. శ్రీ సాయి ప్రవర్తిక బోయళ్ల సమర్పణలో శ్రీ సాయి తేజో సెల్యులాయిడ్స్‌పై సాయి శ్రీమంత్, శబరీష్ బోయెళ్ల నిర్మించారు. ఈ సినిమా టీజర్, సాంగ్స్‌ని తనికెళ్ల భరణి విడుదల చేసి, మాట్లాడుతూ– ''కిషోర్ శ్రీకృష్ణ తెరకెక్కించిన'అసుర సంహారం' సినిమా బాగా వచ్చింది. ఇందులో పల్లెటూరి డిటెక్టివ్ పాత్ర పోషించాను'' అని చెప్పారు. ''ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మార్చిలో సినిమాని రిలీజ్‌కి సన్నాహాలు చేస్తున్నాం'' అని కిషోర్ శ్రీకృష్ణ తెలిపారు. ''విలేజ్ క్రైమ్ డ్రామాగా రూపొందిన మా సినిమాకు ప్రేక్షకుల సహకారం, ఆశీస్సులు కావాలి'' అని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మిథున్ ప్రియా అన్నారు.

మా భారతి

అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న చిత్రం 'లెనిన్'. 'ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది' కాదు అనేది ఉపశీర్షిక. 'వినరో భాగ్యము విష్ణుకథ' మూవీ ఫేమ్ మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్మెంట్స్ పతాకాలపై అక్కినేని నాగార్జున, నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ మూవీలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందించిన ఈ మూవీ నుంచి ఈ నెల 5న తొలి పాటని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు మేకర్స్. అలాగే భాగ్యశ్రీ బోర్సేని భారతి పాత్రగా పరిచయం చేస్తూ లుక్ రిలీజ్ చేశారు. రాయలసీమ నేపథ్యంలో రూపొందుతోన్న ఈ మూవీలో అఖిల్ ఫుల్ మాస్ లుక్‌లో కనిపించనున్నారు.

● భాగ్యశ్రీ బోర్సే

గోదారి గట్టుపైన వినోదాలు

● సుభాష్ చంద్ర, నిధి, సుమంత్ ప్రభాస్, అభినవ్

'మేమ్ ఫేమస్' మూవీ ఫేమ్ సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న చిత్రం 'గోదారి గట్టుపైన'. నిధి ప్రదీప్ కథానాయికగా పరిచయమవుతున్న ఈ సినిమాలో జగపతి బాబు, రాజీవ్ కనకాల కీలక పాత్రలు పోషిస్తున్నారు. సుభాష్ చంద్ర రచన, దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్‌పై అభినవ్ రావు నిర్మిస్తున్నారు. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌లో సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ–''గోదారి గట్టుపైన'కి ముందు దాదాపుగా 80 కథలు విన్నాను. సుభాష్ ఈ కథని చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాను. ఈ సినిమా షూటింగ్ కోసం తొలిసారి గోదావరి ప్రాంతానికి వెళ్లాను. కేరళ కంటే చాలా అద్భుతమైన లొకేషన్స్ అక్కడ ఉన్నాయి'' అని తెలిపారు. ''ఈ సినిమాలో మాయ పాత్రలో నటించడం ఒక పెద్ద సవాల్‌గా అనిపించింది'' అన్నారు నిధి ప్రదీప్. సుభాష్ చంద్ర మాట్లాడుతూ–''చల్లటి సాయంత్రాన గోదావరి గట్టున కూర్చుని నలుగురు స్నేహితులు కబుర్లు చెప్పుకుంటే ఎంత హాయిగా ఉంటుందో మా సినిమా కూడా అలాగే ఉంటుంది'' అని చెప్పారు. నటుడు రాజ్‌కుమార్ కసిరెడ్డి మాట్లాడారు.

యాక్షన్ థ్రిల్లర్

ధర్మ కీర్తిరాజు, అప్సర రాణి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బ్లడ్ రోజస్'. ఎంజీఆర్ రచన–దర్శకత్వంలో కె.నాగన్న, కె.లక్ష్మమ్మ సమర్పణలో టీబీఆర్ సినీ క్రియేషన్స్‌పై హరీష్ కమర్తి నిర్మించారు. ఎల్లప్ప సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాని ఫిబ్రవరి 6న విడుదల చేయనున్నట్లు యూనిట్ ప్రకటించింది. ''క్రైమ్ థ్రిల్లర్, యాక్షన్‌గా తెరకెక్కిన చిత్రం 'బ్లడ్ రోజస్'. ఈ సినిమాని గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లేతో ప్రేక్షకులు ఎంగేజ్ అయ్యే విధంగా ఎంజీఆర్ తెరకెక్కించారు. మా సినిమా ప్రేక్షకులను అలరిస్తుంది'' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: ఓగిరెడ్డి శివకుమార్, సంగీతం: పెద్దపల్లి రోహిత్ (పీఆర్), ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మణికుమార్.

● అప్సర రాణి

టాస్క్ రెడీ

● 'టాస్క్' పోస్టర్

జయసూర్య ఆర్.ఆజాద్, సాగర్ రామ్, శ్రీలక్ష్మి, రఘు శివమొగ్గ ప్రధాన పాత్రల్లో నటించిన కన్నడ సినిమా 'ది టాస్క్'. ఈ యాక్షన్ థ్రిల్లర్ సినిమాకు రఘు శివమొగ్గ దర్శకత్వం వహించగా, లోకపూజ్య పిక్చర్ హౌస్ నిర్మించిన ఈ చిత్రం గత ఏడాది నవంబరులో విడుదలైంది. కాగా, ఈ సినిమా ఇదే టైటిల్‌తో తెలుగులోనూ విడుదల కానుంది. దర్శకుడు ముత్యాల సుబ్బయ్య తనయుడు ముత్యాల అనంత కిశోర్ 'ది టాస్క్' చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ''కన్నడలో విజయం సాధించిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులనూ అలరిస్తుందన్న నమ్మకం ఉంది. విడుదల తేదీ, ఇతర వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం'' అని అనంత కిశోర్ తెలిపారు.

గిరిజన నేపథ్యంలో...

● కావ్య

చేతన్, కావ్య, రాజీవ్ ముఖ్య పాత్రల్లో నటించిన చిత్రం 'వశం'. కోన రమేష్ దర్శకత్వంలో ఆలాపన స్టూడియోస్ సమర్పణలో కోన రమేష్, యెన్నం శెట్టి ఆంజనేయులు నిర్మించిన ఈ మూవీ విడుదలకు సిద్ధమవుతోంది. కోన రమేష్ మాట్లాడుతూ–''సిటీ, గిరిజన ప్రాంతాల నేపథ్యంలో జరిగే కథ 'వశం'. సిటీలో పెరిగిన ఒక వ్యక్తి గిరిజన అమ్మాయిని ప్రేమించి, చివరికి సిటీ అమ్మాయినే ఎందుకు పెళ్లి చేసుకోవాల్సి వచ్చింది? అన్నది ఆసక్తిగా ఉంటుంది. కాండ్రేగుల చందు, సలాపు మోహనరావు, కుబిరెడ్డి వెంకన్న దొరగార్ల సహకారంతో సినిమా చక్కగా తెరకెక్కింది. తెలుగు, కన్నడ భాషల్లో ఫిబ్రవరిలో మా చిత్రాన్ని విడుదల చేస్తున్నాం'' అని తెలిపారు. ఈ చిత్రానికి సహ నిర్మాతలు: రేగం మత్యలింగం, పోతుకూరి దేముడు, వడిగొండ అర్జున అప్పారావు, కెమెరా: శంకర, సంగీతం: కిరణ్ తోటంబ్లే.

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 283

శనివారం 3-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'పారిశ్రామిక రంగానికి దీటుగా సేద్యరంగం ఎదగాలి. వ్యవసాయ ఫలాలు పదింతలు పెరగాలి'

నేడు టీమ్ ఎంపిక

న్యూజిలాండ్‌తో 3 వన్డేల సిరీస్‌కు నేడు భారత జట్టు ప్రకటన

-13లో

నిఫ్టీ సరికొత్త రికార్డు

సెన్సెక్స్ లాభం 573 పాయింట్లు.. షేర్లకు కొనుగోళ్ల మద్దతు

-13లో

ఇరాన్‌లో వెల్లువెత్తిన ప్రజాగ్రహం

కరెన్సీ విలువ పడిపోవడం, ధరలు ఎగబాకడం వంటి కారణాలతో ఇరాన్ ప్రజలు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు.

వివరాలు 6లో ▸

సుపరిపాలనే నా అజెండా

ప్రజలకు మెరుగైన జీవితాన్ని అందించడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తానని న్యూయార్క్ మేయర్ మమ్దానీ ప్రకటించారు.

వివరాలు 6లో ▸

స్వచ్ఛ నగరం కలుషితం

ఇండోర్‌లో కలుషిత నీటి ఘటనలో మృతుల సంఖ్య 15కు పెరిగింది. ఇప్పటికీ ఘటనకు బాధ్యులైన వారిని ప్రభుత్వం గుర్తించలేదు.

వివరాలు 6లో ▸



నేటి నుంచి తెలుగు మహాసభలు

గుంటూరులో నేటి నుంచి మూడు రోజుల పాటు మూడో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

వివరాలు 7లో ▸

సాక్షి టెన్త్‌క్లాస్ స్పెషల్

బయాలజీ

ప్రిపరేషన్ ప్లాన్, ముఖ్యమైన ప్రశ్నలు- సమాధానాలు, క్విజ్

- వివరాలు 11,12లో ▸

రాబడిని పెంచండి!

పన్నులు, పన్నేతర ఆదాయం పెరిగేలా చర్యలు సూచించండి.. ఆర్థిక శాఖ ఉత్తర్వులు

2 లో

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹90	ఫారం దగ్గర లైవ్ బర్డ్	152 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	260 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	179 కిలో	స్కిన్ లెస్	295 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

బాబు సూపర్ సిక్స్ వంచన ఖరీదు రూ.1,42,897.12 కోట్లు

'ఆరు'తేరిన మోసాలు!

ఎన్నికలకు 11 నెలల ముందే సూపర్ సిక్స్ హామీలు ప్రకటించిన చంద్రబాబు

బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ఇంటింటా టీడీపీ ప్రచారం

త్రికరణశుద్ధిగా నెరవేరుస్తామని ప్రమాణం చేస్తూ బాండ్లలో చెప్పిన చంద్రబాబు

2024 జూన్ నుంచే అమలు చేస్తామని హామీ.. రెండేళ్లు అవుతున్నా ఎక్కడి హామీలు అక్కడే

టీడీపీ నేతలు ఇచ్చిన బాండ్ల దుమ్ము దులుపుతున్న ప్రజలు

బాబు ష్యూరిటీ బాండు... మోసం గ్యారంటీకి బ్రాండ్ అంటూ మండిపాటు

బాబు సర్కారు బాకీని లెక్కగడుతూ... కొత్త ఏడాదిలోనైనా బకాయిలు చెల్లించాలంటూ డిమాండ్

9 లో

ఆడబిడ్డ నిధి కింద మహిళలకు ఏటా రూ.18 వేల చొప్పున రెండేళ్లలో రూ.36 వేలు ఇవ్వాలి. కానీ, చంద్రబాబు ఒక్కపైసా ఇవ్వకుండా రూ.64,800 కోట్లు ఎగ్గొట్టారు.

నిరుద్యోగులకు భృతి కింద నెలకు రూ.3 వేల చొప్పున రెండేళ్లలో రూ.72 వేలు చొప్పున ఇవ్వాలి. కానీ, సీఎం చంద్రబాబు ఒక్కరికి కూడా ఇవ్వకుండా రూ.14,400 కోట్లు బకాయిపెట్టారు.

అన్నదాత సుఖీభవ కింద కేంద్రం ఇచ్చేది కాకుండా ఒక్కో రైతుకు ఏటా రూ.20 వేలు ఇస్తామన్నారు. రెండేళ్లలో రూ.40 వేలకు గాను రూ.10 వేలే ఇచ్చి.. రూ. 30 వేలు ఎగ్గొట్టారు. తద్వారా రూ.16,747.52 కోట్లు బకాయిపడ్డారు.

50 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రూ.4 వేలు చొప్పున పింఛన్ హామీని చంద్రబాబు అమలు చేయకుండా రూ.19,200 కోట్లు బకాయిపడ్డారు.

తల్లికి వందనం కింద రెండేళ్లకు గాను ప్రతి పిల్లాడికి రూ.30 వేలు ఇవ్వాలి. తొలి ఏడాది పూర్తిగా ఎగవేసిన చంద్రబాబు.. రెండో ఏడాది 21 లక్షల మందికి ఎగ్గొట్టారు. మొత్తమ్మీద రూ.19,848.64 కోట్లకు పైగా ఎగనామం.

దీపం కింద ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా ఇస్తామన్న చంద్రబాబు.. తొలి ఏడాది రూ.3,218.48 కోట్లు, రెండో ఏడాది రూ.1,482.48 కోట్లు బకాయిపడ్డారు. మొత్తంగా రూ.4,700.96 కోట్లు ఎగవేశారు.

జస్టిస్ శ్రీనరసింహను సన్మానిస్తున్న హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రతినిధులు

9 లో

న్యాయవాదులకు శాశ్వత

లీగల్ అకాడమీ ఉండాలి

న్యాయవాదుల్లో స్వీయ అవగాహన, అధ్యయనం, సంస్థాగత మార్గదర్శనం అవసరం

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ

మూడు నెలల్లో మళ్లీ రూ.17,500 కోట్ల

అప్పే

- ఆర్‌బీఐకి ఇండెంట్ పెట్టిన బాబు సర్కారు
- దీంతో మూడు నెలల అప్పుల క్యాలెండర్ ప్రకటించిన ఆర్‌బీఐ
- వచ్చే మంగళవారం రూ.6,500 కోట్ల అప్పుకు ఆర్బీఐ నోటిఫై
- వారం వ్యవధిలోనే రూ.10,500 కోట్ల అప్పు!

2 లో

జల వివాదాలపై

కేంద్ర కమిటీ



- సీడబ్ల్యూసీ చైర్మన్ అధ్యక్షతన ఏపీ, తెలంగాణ అధికారులతో ఏర్పాటు
- కమిటీ సభ్యులుగా కృష్ణా, గోదావరి బోర్డుల చైర్మన్‌లు
- వివాదాల పరిష్కారానికి మూడు నెలల్లోగా నివేదిక
- కేంద్ర జల్ శక్తి శాఖ ఉత్తర్వులు

8 లో

క్లుప్తంగా...

5 నుంచి పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక ఆధార్ శిబిరాలు

సాక్షి, అమరావతి: గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 9వరకు ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో 10.57 లక్షల మంది 17 ఏళ్ల లోపు వారు బయోమెట్రిక్ వివరాలు అప్‌డేట్ చేసుకోవాల్సి ఉందని గ్రామ–వార్డు సచివాలయాల శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. జేఈఈ, నీట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని కాలేజీలు, పాఠశాలల వద్ద ఆధార్ క్యాంపుల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్లకు సూచించింది.

అచ్చెన్న 'అన్నయ్య'కు ప్రత్యేక మర్యాద

ఓఎస్డీగా కింజరాపు ప్రభాకర్‌కు మరో ఏడాది పొడిగింపు



సాక్షి, అమరావతి: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్న కింజరాపు ప్రభాకర్‌పై చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక ప్రేమ చూపుతోంది. రిటైర్డ్ పోలీసు అధికారి అయిన ఆయన్ను విజిలెన్స్–ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఓఎస్డీగా మరో ఏడాదిపాటు పొడిగింపునిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. డీఎస్పీగా ఉన్న కింజరాపు ప్రభాకర్‌కు గత ఏడాది రిటైర్మెంట్‌కు కేవలం ఒక్క రోజు ముందు అదనపు ఎస్పీగా పదోన్నతి కల్పించారు. అదనపు ఎస్పీగా రిటైరైన వెంటనే ఆయన్ను విజిలెన్స్–ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో ఓఎస్డీగా కాంట్రాక్టు విధానంలో నియమించారు. సాధారణంగా ఓఎస్డీ అంటే రాష్ట్ర రాజధానిలో విధులు నిర్వర్తించాలి. కానీ ప్రభాకర్‌ను మాత్రం ఓఎస్డీ హోదాలో ఆయన కోరుకున్న విశాఖపట్నంలోనే విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇక ఓఎస్డీగా ఆయన పదవీ కాలం ఈనెల 8తో ముగియనుంది. దీంతో ఆయన పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు ప్రభుత్వం పొడిగించింది. 2027, జనవరి 7వరకు ఆయన ఓఎస్డీగా కొనసాగుతారని డీజీపీ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

జాతీయ ఇంటెలిజెన్స్ గ్రిడ్‌తో సంప్రదింపులకు నోడల్ ఆఫీసర్‌గా అనంత్‌శంకర్

సాక్షి, అమరావతి: కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అనుబంధమైన జాతీయ ఇంటెలిజెన్స్ గ్రిడ్‌తో సంప్రదింపులు చేయడానికి రాష్ట్ర నోడల్ ఆఫీసర్‌గా ఐఎఫ్ఎస్ అధికారి అనంత్ శంకర్‌ను నియమిస్తూ సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ, ఇతర సంస్థల్లో అందుబాటులో ఉన్న డేటాబేస్‌ను జాతీయ ఇంటెలిజెన్స్ గ్రిడ్‌కు అందించడంతో పాటు ఆ సమాచారం ఆధారంగా ఉగ్రవాద నిరోధక వ్యూహాలను అభివృద్ధి చేయనున్నారు. జాతీయ, అంతర్గత భద్రతను సమీక్షించనున్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని భూముల రికార్డులు, ఆస్తి రిజిస్ట్రేషన్ డేటా, స్మార్ట్ సిటీ డేటా, విద్యుత్, నీటి బిల్లులు వంటి యుటిలిటీలు, ఆస్తి పన్నుల మున్సిపల్ రికార్డులు, ఆధార్ కార్డు, గుర్తింపు కార్డుల డేటాను జాతీయ ఇంటెలిజెన్స్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై అనంత్‌శంకర్ సంప్రదింపులు చేస్తారని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

'ఉత్త' షో కు రంగం సిద్ధం!

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి సర్కారు గ్రహణం

'అమ్మకు అన్నం పెట్టలేనోడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తానన్నాడట' సామెత ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అతికినట్లు సరిపోతుంది.. పోలవరం ప్రాజెక్టు కట్టక ముందే ఈ పథకానికి గోదావరి జలాలు తరలిస్తామన్న చంద్రబాబు ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు వేసింది లేదు.. 2014-19 మధ్య, ఇప్పుడు ఈ 18 నెలల్లో చేసిందంటూ ఏమీ లేదు. కనీసం తట్టెడు మట్టిని కూడా ఎత్తిపోయలేదు. అలాంటిదిప్పుడు ఈ నెలలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిధులు వెదజల్లుతారట! గత ప్రభుత్వం ప్రారంభించిన పనులు కొనసాగేలా కూడా దృష్టి పెట్టని ఈ సర్కారు.. ప్రజలను మభ్యపెట్టడానికి సరికొత్త 'షో'కు ఉద్యుక్తమవుతుండటం విస్మయ పరుస్తోంది.

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్రలో 8 లక్షల ఎకరాలకు సాగునీరు, 1,200 గ్రామాల్లో 30 లక్షల మంది దాహార్తి తీర్చే బాబూ జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం విషయంలో చంద్రబాబు ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా ఉత్తుత్తి 'షో' చేయడం ద్వారా ప్రజలను మభ్యపెట్టాలని యత్నిస్తోంది. అధికారంలోకి వచ్చిన ఈ 18 నెలల్లో తట్టెడు మట్టి కూడా ఎత్తకపోవడం ఇందుకు నిదర్శనం. చంద్రబాబు పథకానికి 2024–25 బడ్జెట్‌లో రూ.79.97 కోట్లు చూపి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. 2025–26 బడ్జెట్‌లో రూ.605.75 కోట్లు కేటాయించినా పైసా విదిల్చలేదు. ఫలితంగా ఈ పథకానికి గ్రహణం పట్టిందని సాగు నీటి రంగ నిపుణులు వాపోతున్నారు. పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువలో 162.409 కిలోమీటర్ల నుంచి రోజుకు 8 వేల క్యూసెక్కుల చొప్పున 63.2 టీఎంసీల గోదావరి జలాలను తరలించడం ద్వారా ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేసే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి 2009 జనవరి 2న నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అంకురార్పణ చేశారు. వేగంగా పూర్తి చేసే లక్ష్యంతో టెండర్లు పిలిచారు. కానీ, ఆయన హఠాన్మరణంతో పనులు ముందుకు సాగలేదు. ఆ తర్వాత విభజిత ఏపీలో 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లు ఈ పథకాన్ని పట్టించుకోలేదు. కేవలం 2019 ఎన్నికలకు ముందు తొలి దశ పనులను రూ.2020.20 కోట్లతో చేపట్టినట్టు చూపుతూ 4.85 శాతం అధిక ధరకు కాంట్రాక్టర్లకు కట్టబెట్టింది. కానీ, పైసా పని అయినా చేయనే లేదు.

వైఎస్ జగన్ చొరవతో అడుగులు ముందుకు..

సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను మళ్లించి ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో 2022లో నాటి సీఎం వైఎస్ జగన్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను రూ.17,411 కోట్లతో చేపట్టేందుకు అనుమతిచ్చారు. తొలి దశలో పోలవరం ఎడమ కాలువలో 162.40 కిలోమీటర్ల నుంచి 23 కిలోమీటర్ల పొడవునా కాలువ తవ్వకం, రెండు ఎత్తిపోతలు, పెదపూడి రిజర్వాయర్ నిర్మాణం, డిస్ట్రిబ్యూటరీల పనులను రూ.954.09 కోట్లతో కాంట్రాక్టర్లకు అప్పగించారు. రెండో దశలోనూ పాపయ్యపాలెం ఎత్తిపోతల, 121.62 కిలోమీటర్ల పొడవునా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీల పనులను రెండు ప్యాకేజీల కింద రూ.5,134 కోట్లతో కాంట్రాక్టర్లకు అప్పజెప్పారు. వాటికి అనుబంధంగా భూదేవి, వీరనారాయణపురం, తాడిపూడి రిజర్వాయర్ల నిర్మాణాన్ని దశల వారీగా చేపట్టాలని నిర్ణయించారు. తొలి దశ, రెండో దశ పనుల డిజైన్లు అన్నింటిని 2023 నాటికే ప్రభుత్వం ఆమోదించింది. కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించారు. తొలి దశ పనులకు 3,822 ఎకరాలు, రెండో దశకు 12,214.36 ఎకరాల భూ సేకరణను కొలిక్కితెచ్చారు.

చంద్రబాబు రాకతో ఎక్కడి పనులు అక్కడే!

- ఇప్పుడు చంద్రబాబు కూటమి ప్రభుత్వం వచ్చిన నెలకు.. అంటే 2024 జూలై 11న అనకాపల్లి జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం కట్టకముందే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందిస్తానని హామీ ఇచ్చారు. కానీ, 17 నెలలైనా పనుల్లో కదలిక లేదు. 2024–25 బడ్జెట్లో తొలుత రూ.63.02 కోట్లు, సవరించిన బడ్జెట్‌లో రూ.79.97 కోట్లు కేటాయించినా, పైసా వ్యయం చేయలేదు. 2025–26 బడ్జెట్‌లో రూ.605.75 కోట్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తర్వాత సెప్టెంబర్ 11న నిర్వహించిన సమీక్షలో ఈ ఏడాది రూ.వెయ్యి కోట్లు, వచ్చే ఏడాది రూ.వెయ్యి కోట్లు వ్యయం చేసి, తొలి దశ పూర్తి చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. కానీ, ఇప్పటిదాక రూపాయి కూడా విడుదల చేయలేదు.

ఉత్తరాంధ్రకు గోదావరి జలాభిషేకం ఇలా

- వెనుకబడిన ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తరలించే లక్ష్యంతో పోలవరం ఎడమ కాలువను 17,560 క్యూసెక్కుల సామర్థ్యంతో 2004లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టారు.
- పోలవరం ఎడమ కాలువలో 162.409 కి.మీ. నుంచి రోజుకు 8 వేల క్యూసెక్కుల చొప్పున అనకాపల్లి జిల్లాలో పాపయ్యపాలెం వరకు 23 కి.మీ. పొడవున తవ్వే కాలువ ద్వారా తరలిస్తారు. ఈ కాలువలో 4.5 కి.మీ నుంచి మరో లింక్ కెనాల్ తవ్వి.. జామద్దులగూడెం నుంచి కొత్తగా 3.16 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే పెదపూడి రిజర్వాయర్‌లోకి ఎత్తిపోస్తారు.
- పాపయ్యపాలెం నుంచి 45 మీటర్ల ఎత్తుకు నీటిని లిఫ్ట్ చేసి, 106 కి.మీ పొడవున విజయనగరం జిల్లా గాదిగెడ్డ రిజర్వాయర్ వరకు తవ్వే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రధాన కాలువ ద్వారా తరలిస్తారు.
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రధాన కాలువలో 14 కి.మీ తవ్వే లింక్ కెనాల్ ద్వారా నీటిని మళ్లించి.. భూదేవి ఎత్తిపోతల ద్వారా కొత్తగా 6.2 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే భూదేవి రిజర్వాయర్‌లోకి ఎత్తిపోస్తారు.
- ప్రధాన కాలువలో 49.50 కి.మీ నుంచి తవ్వే మరో లింక్ కెనాల్ ద్వారా నీటిని తరలించి, వీఎన్ పురం (వీరనారాయణపురం) వద్ద ఎత్తిపోతల ద్వారా కొత్తగా 6.55 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే వీఎన్ పురం రిజర్వాయర్‌లోకి ఎత్తిపోస్తారు.
- ప్రధాన కాలువలో 73 కి.మీ నుంచి తవ్వే మరో లింక్ కెనాల్ ద్వారా నీటిని తరలించి, తాడిపూడి ఎత్తిపోతల ద్వారా కొత్తగా 3.80 టీఎంసీలతో నిర్మించే తాడిపూడి రిజర్వాయర్‌కు ఎత్తిపోస్తారు.
- ప్రధాన కాలువలో 102 కి.మీ నుంచి తవ్వే మరో లింక్ కెనాల్ ద్వారా నీటిని తరలించి, కొండగండరేడు నుంచి 60 కి.మీల పొడవున తవ్వే కాలువలోకి ఎత్తిపోస్తారు. ఈ కాలువ నుంచి బీఎన్ వలస బ్రాంచ్ కెనాల్, జి.మర్రివలస లిఫ్ట్ కెనాల్, బూర్జవలస లిఫ్ట్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు నీళ్లందిస్తారు.
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా ఉమ్మడి విశాఖపట్నంలో 3.21 లక్షలు, విజయనగరంలో 3.94 లక్షలు, శ్రీకాకుళం జిల్లాలో 85 వేల ఎకరాలకు నీరందిస్తారు.

రాబడిని పెంచండి!

- పన్నులు, పన్నేతర ఆదాయం గణనీయంగా పెరిగేలా చర్యలు సూచించండి
- బకాయిల వసూళ్ల కోసం హెచ్‌ఓడీలు డ్రైవ్ చేపట్టాలి
- ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తగ్గించండి..
- మూలధన వ్యయానికి పీపీపీ, ఈఏపీ, నాబార్డు, హడ్కో నిధులు
- ఈనెల 9లోగా బడ్జెట్ ప్రతిపాదనలను నిధి పోర్టల్‌లో ఇవ్వాలి
- ఫిబ్రవరిలో 2026–27 రాష్ట్ర వార్షిక బడ్జెట్ కోసం అన్ని శాఖలకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పన్నేతర రాబడిని గణనీయంగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రభుత్వ విభాగాలకు సూచించింది. గత కొన్నేళ్లుగా పన్నేతర ఆదాయంలో పెరుగుదల లేదని, ఇందుకు ప్రధాన కారణం పరిపాలన విభాగాలు క్రమానుగతంగా చార్జీలను సవరించకపోవడంతో పాటు పర్యవేక్షణ లేకపోవడమని తెలిపింది. పన్ను రాబడులు పెంచేందుకు సంబంధిత శాఖలు ప్రస్తుత పన్ను రేట్ల ఆధారంగా ప్రతిపాదనలు సమర్పించాలని కోరింది. 2026–27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలు, ప్రస్తుత ఆర్థిక ఏడాది సవరించిన అంచనాల సమర్పణకు సమగ్ర సూచనలు చేస్తూ ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఫిబ్రవరిలో 2026–27 వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీకి సమర్పించనున్నట్లు అందులో తెలిపారు. బడ్జెట్ ప్రతిపాదనలను నిధి ఆన్‌లైన్ పోర్టల్‌లో ఈనెల 9లోగా అన్ని శాఖలు ఆర్థిక శాఖకు సమర్పించాలన్నారు. ఈ నేపథ్యంలో.. ఇప్పుడున్న దానికంటే పన్నేతర ఆదాయం పెంచేందుకు అన్ని శాఖలూ నిర్దిష్ట కార్యాచరణ రూపొందించాల్సిందిగా సూచించారు. వివిధ రకాల వడ్డీలు, డివిడెండ్లు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలని, పరిపాలన విభాగాల్లో పటిష్టమైన పర్యవేక్షణతో లక్ష్యాలను సాధించాలని కోరింది. హెచ్‌ఓడీలు బకాయిల వసూళ్లపై డ్రైవ్ చేపట్టాలన్నారు. ప్రస్తుత సంవత్సరంలో వసూలయ్యే అవకాశమున్న బకాయిలను అంచనా వేయాలని.. రాబడుల్లో లీకేజీలను అరికట్టడానికి చర్యలు చేపట్టడంతోపాటు కఠినమైన నిఘాతో అన్ని స్థాయిల్లో ఉద్యోగుల పనితీరును మెరుగుపర్చి సూచికలను అమలుచేయాలని తెలిపింది.

కొత్తగా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ప్రతిపాదించొద్దు..

ప్రస్తుతమున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందిని సమీక్షించడం ద్వారా వారి సంఖ్య తగ్గించాలని, కొత్తగా ఎవరినీ ప్రతిపాదించొద్దని.. అలాగే ప్రాజెక్టులు, పథకాలకు సంబంధించిన సిబ్బంది వేతనాలకు మంజూరైన ఉత్తర్వుల ఆధారంగా ఒప్పంద సేవలకు అవసరమైన నిధులు ప్రతిపాదించాలని ఆర్థిక శాఖ తెలిపింది. సంబంధిత శాఖల ఆమోదం తరువాతే కన్సల్టెంట్స్, రిటైర్డ్ ఉద్యోగుల పునర్నియామకాలకు వేతనాలను ప్రతిపాదించాలని పేర్కొంది. గత మూడేళ్ల వ్యయం ఆధారంగా నిర్వహణ వ్యయం ప్రతిపాదించాలంది. ప్రభుత్వ అనుమతిలేని ఎలాంటి అంశాలకూ కేటాయింపులు ప్రతిపాదించరాదని చెప్పింది. రాయితీలు, నిర్వహణ, సామాజిక పింఛన్లు మొదలైన తప్పనిసరి వ్యయాలకు పూర్తిగా కేటాయింపులు చేస్తామని.. అయితే, లబ్ధిదారుల సంఖ్యతో సహా బడ్జెట్ ప్రతిపాదనలు చేయాలి.

అప్పులతోనే మూలధన వ్యయం..

ఇక మౌలిక సదుపాయాల మూలధన వ్యయానికి అప్పులపైనే ఆధారపడాలని ఆర్థిక శాఖ స్పష్టంచేసింది. కనెక్టివిటీ, గృహ నిర్మాణం, తాగునీరు, విద్య, ఆరోగ్యంతో పాటు పారిశ్రామీకరణ వంటి మూలధన వ్యయ వనరుల ప్రతిపాదనలను పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ), ఈఏపీ, నాబార్డు, హడ్కోల నుంచి నిధులు రాబట్టేలా సంబంధిత ఇంజనీర్లు పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో సమర్పించాలని తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలను సమీక్షించడంతో పాటు వాటి అవసరం, ప్రాధాన్యత, వ్యయాలు, ఫలితాలను పరిశీలించి కాలం చెల్లిన పథకాలను రద్దుచేయాలని చెప్పింది. వేతనాలేతర వ్యయంలో 20 శాతం పొదుపు చేయాలని కోరింది. సాధ్యంకాని, సరిపోని కేటాయింపుల ప్రతిపాదనలను చెయ్యొద్దని ఆర్థిక శాఖ ఆ ఉత్తర్వుల్లో తేల్చిచెప్పింది.

పథకాల వ్యయం అంచనాలు ఇలా..

'పథకాల వ్యయానికి సంబంధించి ప్రతిపాదనలు సమర్పించడానికి ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలి. మేనిఫెస్టో పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పూర్తి డేటాతో సంబంధిత శాఖల అధికారులు సమీక్షించాకే ప్రతిపాదనలు పంపాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద ప్రతిపాదనలు కేంద్రానికి పంపే ముందు కూడా ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలి. రాష్ట్ర పథకాలు, సంక్షేమ పథకాల లబ్ధిదారుల అర్హతలను సంబంధిత శాఖల అధికారులు సమీక్షించాలి. కేంద్ర ప్రాయోజిత పథకాలకు గత ఏడాది వాస్తవ నిధుల విడుదల ఆధారంగా ప్రతిపాదనలు ఉండాలి. ఊహాజనిత గణాంకాలతో ప్రతిపాదనలు చెయ్యొద్దు. ఉప ప్రణాళికలతో పాటు మహిళలు, పిల్లల బడ్జెట్‌ను ప్రతిపాదించాలి. బడ్జెట్ ప్రతిపాదనలతో పాటు సంబంధిత డాక్యుమెంట్లు, ఉత్తర్వులను శాఖాధిపతులు, సచివాలయ శాఖలు సమర్పించాలి' అని ఆర్థిక శాఖ ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

మూడు నెలల్లో మళ్లీ రూ.17,500 కోట్ల అప్పు

- ఈ మేరకు ఆర్‌బీఐకి ఇండెంట్ పెట్టిన చంద్రబాబు సర్కారు
- దీంతో మూడు నెలల అప్పుల క్యాలెండర్ ప్రకటించిన ఆర్‌బీఐ
- వచ్చే మంగళవారం రూ.6,500 కోట్ల అప్పునకు ఆర్బీఐ నోటిఫై
- వారం వ్యవధిలోనే రూ.10,500 కోట్ల అప్పు!

సాక్షి, అమరావతి : అప్పుల క్యాలెండర్‌తో చంద్రబాబు సర్కారు దూసుకుపోతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడు నెలల్లో (జనవరి నుంచి మార్చి వరకు) బాబు సర్కారు రూ.17,500 కోట్లు బడ్జెట్ అప్పు చేయనుంది. ఈ మేరకు చంద్రబాబు ప్రభుత్వం ఇండెంట్ పెట్టడంతో ఆర్‌బీఐ శుక్రవారం మూడు నెలల బాబు సర్కారు అప్పుల క్యాలెండర్‌ను ప్రకటించింది. బాబు ప్రభుత్వం ఇన్ని అప్పులు చేస్తున్నా, సూపర్ సిక్స్‌తో పాటు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, పథకాలు, యువతకు ఉద్యోగాలు, కార్యక్రమాల అమలు క్యాలెండర్‌ను మాత్రం ప్రకటించడం లేదు. ప్రజలకిచ్చిన ప్రధాన హామీలు కూడా అమలు చేయడం లేదు. ఈ క్రమంలో మూడు నెలల్లో చేసే అప్పుల్లో వచ్చే మంగళవారం అంటే ఈ నెల 6వ తేదీన రూ.6,500 కోట్లు అప్పు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలను వేలం వేయడం ద్వారా ఈ మొత్తాన్ని సమీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్‌బీఐ ఇవ్వనుంది. ఈ మేరకు శుక్రవారం ఆర్‌బీఐ నోటిఫై చేసింది. గత మంగళవారం నాడే బాబు సర్కారు రూ.4,000 కోట్లు అప్పు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ వారం వ్యవధిలోనే రూ.6,500 కోట్లు అప్పు చేస్తోంది. అంటే వారం వ్యవధిలోనే బాబు సర్కారు ఏకంగా రూ.10,500 కోట్లు అప్పు చేసినట్లవుతోంది.

బాబు సర్కారు అప్పల క్యాలెండర్

జనవరి 6వ తేదీ - రూ.6500 కోట్లు
ఫిబ్రవరి 3వ తేదీ - రూ.5,500 కోట్లు
మార్చి 2వ తేదీ - రూ.5,500 కోట్లు

మామిడి రైతుకు అందని 'మద్దతు'!

- గిట్టుబాటు ధర విషయంలో ఆదుకోని చంద్రబాబు సర్కారు
- నేటికీ గుజ్జు పరిశ్రమలు చెల్లించని బకాయిలు రూ.350 కోట్లు

సాక్షి, అమరావతి: గిట్టుబాటు ధర దక్కక గత ఏడాది తీవ్రంగా నష్టపోయిన తోతాపురి మామిడి రైతులను ఆదుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం చేతులెత్తేసింది. మద్దతు ధరగా కిలోకు రూ.12 ప్రకటించిన సర్కారు ఆ మేరకు రైతులకు ధర దక్కేలా చేయడంలో ఘోరంగా విఫలమైంది. కేంద్రం ఇచ్చిన రాయితీ మొత్తాన్ని రైతులకు జమచేయడంతో తమ పని అయిపోయినట్లుగా చేతులు దులిపేసుకుంది. మరో వైపు.. ప్రభుత్వ ఆదేశాల మేరకు కిలోకి రూ.8 చొప్పున ఇవ్వకుండా గుజ్జు పరిశ్రమల నిర్వాహకులు కూడా చేతులెత్తేయడంతో రానున్న సీజన్‌లో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందోననే ఆందోళన మామిడి రైతులను పీడిస్తోంది. ఈ నేపథ్యంలో.. మరో నాలుగు నెలల్లో మార్కెట్‌కు రానున్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

కేంద్రం నిధులతో సరి..

వైఎస్సార్‌సీపీ పోరాట ఫలితంగా చిత్తూరు జిల్లాలో 32,257 మంది నుంచి 3.72 లక్షల టన్నులు.. తిరుపతి జిల్లాలో 6,137 మంది నుంచి 67 వేల టన్నులు.. అన్నమయ్య జిల్లాలో 2,401 మంది నుంచి 24 వేల టన్నులు.. వెరసి 40,795 మంది రైతుల నుంచి 4.62 లక్షల టన్నుల మామిడి కాయలను గుజ్జు పరిశ్రమలు, వ్యాపారులు, మండిలోని ర్యాంపు నిర్వాహకుల ద్వారా సేకరించినట్లు లెక్కతేల్చారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద రూ.130 కోట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరగా, 1.62 లక్షల టన్నుల మామిడికి మార్కెట్, మద్దతు ధరల మధ్య వ్యత్యాసం ఇస్తామని కేంద్రం ప్రకటించింది. చివరికి.. లక్ష టన్నులకు రూ.109 కోట్లు విడుదల చేసింది. ఈ మొత్తానికి మరో రూ.76 కోట్లు జత చేసి కిలోకు రూ.4 చొప్పున రూ.185 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు 14న విడుదల చేసింది. కానీ, ఇప్పటివరకు రూ.150 కోట్లకు మించి జమకాలేదని తెలుస్తోంది. పైగా.. ఈ–పంట డేటా ఆధారంగా రాయితీ సొమ్ము జమచేస్తామని నమ్మబలికిన ప్రభుత్వం చివరికి, ఫ్యాక్టరీలు, ర్యాంప్ నిర్వాహకుల నుంచి సేకరించిన జాబితా ప్రకారం జమచేయడంతో అనర్హులే ఎక్కువగా లబ్ధిపొందినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.

చేతులెత్తేసిన పరిశ్రమలు.. పట్టించుకోని ప్రభుత్వం..

ప్రభుత్వ ఆదేశాల మేరకు కిలోకు రూ.8 చొప్పున చెల్లించాల్సిన గుజ్జు పరిశ్రమలు, ర్యాంప్ నిర్వాహకులు ఆ మొత్తాన్ని చెల్లించడంలో చేతులెత్తేశాయి. కొన్ని పరిశ్రమలు రూ.3–4లు, మరికొన్ని పరిశ్రమలు రూ.4–5 చొప్పున చెల్లించాయి. ర్యాంపుల్లో అయితే రూ.3కు మించి చెల్లించిన దాఖలాల్లేవు. మరికొన్ని ఫ్యాక్టరీలైతే ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. రూ.8 చొప్పున ఫ్యాక్టరీలు, ర్యాంప్ నిర్వాహకుల నుంచి రూ.400 కోట్లు జమ కావాల్సి ఉండగా, కేవలం రూ.50 కోట్లు మాత్రమే చెల్లించారు. దాదాపు 40 వేల మందికి రూ.350 కోట్లకు పైగా రావాల్సి ఉండడంతో ఆ మొత్తం కోసం రైతులు కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నారు. అయినా సరే ప్రభుత్వం పట్టనట్లుగా ఉంది. కిలో రూ.8 చొప్పున చెల్లించేందుకు తాము అంగీకరించలేదని, అలాంటప్పుడు ఏ విధంగా చెల్లిస్తామని గుజ్జు పరిశ్రమల నిర్వాహకులు చెబుతున్నారు. రెండేళ్లుగా ఎగుమతుల్లేక ఫ్యాక్టరీల్లో పేరుకుపోయిన పల్ప్ నిల్వలకు మార్కెటింగ్‌లో సహకరించాలని మొరపెట్టుకున్నా చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. దీంతో.. ప్రభుత్వమే హామీ ఇచ్చినందున తమకు రావాల్సిన మొత్తం చెల్లించే బాధ్యత ప్రభుత్వానిదేనని రైతులు తేల్చిచెబుతున్నారు. ఈ నేపథ్యంలో.. గత సీజన్‌లో తలెత్తిన సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకుని రానున్న సీజన్‌లో మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

వైఎస్ జగన్ చొరవతోనే కిలోకు రూ.4 సబ్సిడీ..

చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 56 వేల హెక్టార్లలో మామిడి సాగవుతోంది. తోతాపురి, అల్ఫాన్సా, బెనిషా, మల్లికతో పాటు దాదాపు 10 రకాల వెరైటీలు సాగవుతున్నాయి. అత్యధికంగా 40 వేల హెక్టార్లలో తోతాపురి రకమే సాగవుతోంది. ఇలా అన్ని రకాల మామిడి కలిపి గతంలో 6.45 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. తోతాపురి అయితే 5.60 లక్షల టన్నుల వరకు వచ్చిందని అంచనా. అయితే, తోతాపురి వెరైటీ మామిడిని అమ్ముకునేందుకు రైతులు గత సీజన్‌లో ఎన్నడూలేని రీతిలో పడరాని పాట్లు పడ్డారు. ధరలేక.. కొనేవారు లేక రోడ్డెక్కిన వీరికి మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాసటగా నిలవడంతో కిలో రూ.12లకు తక్కువ కాకుండా కొనుగోలు చేయిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కిలో రూ.12 చొప్పున 5.60 లక్షల టన్నుల కొనుగోలుకు రూ.672 కోట్లు ఖర్చవుతుందని లెక్కగట్టారు. కానీ, ఆ రేటుకు కొనేందుకు గుజ్జు పరిశ్రమలు ముందుకురాకపోవడంతో సబ్సిడీ రూపంలో కిలోకు రూ.4 చొప్పున ప్రభుత్వమే రైతులకు చెల్లిస్తుందని, ఫ్యాక్టరీలు రూ.8 చొప్పున కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే, తాము చెల్లిస్తామన్న సబ్సిడీ మొత్తం విడుదలలో తొలుత చేతులెత్తేసిన చంద్రబాబు ప్రభుత్వం ఆ మొత్తాన్ని వర్కింగ్ క్యాపిటల్, షార్ట్ టర్మ్ రుణం రూపంలో కార్పొరేషన్ల ద్వారా సమీకరించుకోవాలంటూ ఉద్యాన శాఖను ఆదేశించింది.

ఊసర 'ఉల్లి' బాబు!

- గతంలో మూణ్ణాళ్ల ముచ్చటగా మద్దతు ధరకు కొనుగోళ్లు
- క్వింటాకు రూ.1200 మద్దతు ధర అంటూ తొలుత హడావుడి
- కొన్న 9,020 టన్నుల్లో 6,776 టన్నులకే క్వింటాకు రూ.1200 మద్దతు ధర
- 2244 టన్నులకు క్వింటాకు దక్కింది రూ.800లే
- ధరలు లేక వందలాది ఎకరాల్లోని ఉల్లిని పశువులకు వదిలేసిన రైతులు
- 2025–26 రబీ సీజన్‌లో పంటల బీమాకూ మంగళం పాడిన చంద్రబాబు సర్కారు

పత్తికొండలో ఉల్లి పంటను రైతులు పొలంలోనే వదిలేయడంతో మేస్తున్న గొర్రెలు, మేకలు

కర్నూలు(అగ్రికల్చర్): ఉల్లి రైతును చంద్రబాబు సర్కారు అడుగడుగునా దగా చేస్తోంది. పదేపదే హామీలు ఇస్తూ వాటిని అమలు చేయకుండా నాలుక మడతేసి ఏమారుస్తోంది. గతంలో మద్దతు ధర అంటూ మాయ చేసిన చంద్రబాబు ఆ తర్వాత ప్రతి ఎకరాకు రూ.20వేలు నష్టపరిహారం అంటూ మాట మార్చి, ఇప్పుడు దాని విషయంలోనూ రైతులను మోసం చేశారు. గరిష్టంగా ఐదు ఎకరాలకే అంటూ విస్తీర్ణంలో కోత పెట్టారు. అందులోనూ 8,205 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.10వేలే ఇస్తుందని, మిగతాది కేంద్రం ఇస్తుందని తప్పించుకునే ఎత్తుగడ వేశారు. శనివారం నుంచి పరిహారం పంపిణీకి సిద్ధమైన నేపథ్యంలో సర్కారు మోసాలపై ఉల్లిరైతులు లబోదిబోమంటున్నారు.

మద్దతు ధర అంటూ తొలుత హడావుడి

తొలుత ఉల్లిగడ్డలను మద్దతు ధర రూ.1200తో కొంటామని హడావుడి చేసిన సర్కారు ఆ తంతును మున్నాళ్ల ముచ్చటగా ముగించింది. ఇందులోనూ కొందరికి రూ.400 కోత పెట్టింది. 2025 జూలై, ఆగస్టుల్లో ఉల్లి ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. ఓ దశలో క్వింటా ఉల్లికి రూ.50 మాత్రమే పలకడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. దీంతో చంద్రబాబు ప్రభుత్వం రూ.1200 మద్దతు ధరతో కొంటామని ప్రకటించింది. 2025 ఆగస్టు 30న మద్దతు ధరతో ఉల్లి కొనుగోళ్లకు శ్రీకారం చుట్టినా.. సెప్టెంబర్ 20వరకు మాత్రమే మార్క్‌ఫెడ్ ద్వారా 9,020 టన్నుల ఉల్లిని సర్కారు కొన్నది. ఇందులో 6,776 టన్నులకు మాత్రమే రూ.1200 మద్దతు ధర ఇచ్చింది. 2244 టన్నులకు నాణ్యత లేదనే సాకుతో రూ.800లు మాత్రమే చెల్లించింది.

మద్దతు ధర పోయే.. పరిహారమూ సగమే..

ఆ తర్వాత మళ్లీ మద్దతు ధర స్థానంలో ఎకరాకు రూ.20 వేల ప్రకారం పరిహారం చెల్లిస్తామని చంద్రబాబు సర్కారు ప్రకటించింది. పెట్టిన పెట్టుబడిని చూస్తే ఈ మొత్తం గిట్టుబాటు కాదని రైతులు చెప్పినా సర్కారు చెవికెక్కించుకోలేదు. ఆ తర్వాత పరిహారం విషయంలోనూ నాలుక మడతేసింది. ఒక రైతుకు గరిష్టంగా 5 ఎకరాలకే(2 హెక్టార్లు) అంటూ మెలిక పెట్టింది. దీంతో 3,650 ఎకరాలకు పరిహారం లేకుండా పోయింది. 5 ఎకరాల వరకు అని లోపాయికారిగా నిబంధన పెట్టడం వల్ల రైతులు రూ.7.30 కోట్లు నష్టపోయారు. అధికారిక లెక్కల ప్రకారం.. ఖరీఫ్‌లో 61,660 ఎకరాల్లో ఉల్లి సాగయింది. ఇందులో 3949.8 ఎకరాల్లో పండించిన ఉల్లిని మార్క్‌ఫెడ్ మద్దతు ధరతో కొనుగోలు చేసింది. మిగిలిన దానిలో 54,061 ఎకరాలకు మాత్రమే పరిహారం చెల్లిస్తోంది. వెరసి 58,010 ఎకరాలకు లబ్ధి చేకూరుతోందని సర్కారు చెబుతోంది. ప్రభుత్వం చెప్పిన గణాంకాల ప్రకారం 45,856 ఎకరాలకే రూ.20 వేలు పరిహారం లభిస్తుంది. మిగిలిన 8,205 ఎకరాలకు చెందిన 6,222 మంది రైతులకు రూ.10 వేల చొప్పునే పరిహారం ఇస్తామని గమనార్హం. 8,205 ఎకరాల్లో ఎకరాకు రాష్ట్రం రూ.10 వేలు, కేంద్రం టాపప్ సబ్సిడీ కింద రూ.10 వేలు చెల్లిస్తుందని సర్కారు చెబుతోంది. మరి ఇది ఏ మేరకు అమలవుతుందోనని రైతులు పెదవి విరుస్తున్నారు.

నేడు పరిహారం పంపిణీకి శ్రీకారం

సీఎం చంద్రబాబు గత ఏడాది సెప్టెంబరు 18న ఉల్లి సాగు చేసిన రైతులకు ప్రతి ఎకరాకు రూ.20 వేల ప్రకారం పరిహారం చెల్లిస్తామని ప్రకటించినా.. ఆదుకోవడంలో తీవ్ర జాప్యం చేశారు. అనేక కోతల అనంతరం ఉల్లి రైతులకు పరిహారం పంపిణీ చేసే కార్యక్రమానికి ఈ నెల 3న శ్రీకారం చుట్టనున్నారు. అయితే 2022 ఏప్రిల్ వరకు కర్నూలు జిల్లాలో భాగమైన నంద్యాల జిల్లాకు పరిహారం చెల్లించకపోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఉల్లి రైతులకు పరిహారం కింద సర్కారు రూ.128.33 కోట్లు మంజూరు చేసింది. ఇందులో కర్నూలు జిల్లాలో 31,352 మంది రైతులకు రూ.99.92 కోట్లు పంపిణీ చేయనున్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో 6,400 మంది రైతులకు రూ.28.41 కోట్లు పంపిణీ చేస్తున్నారు. కర్నూలు జిల్లాకు సంబంధించి కోడుమూరులో పరిహారం పంపిణీని నిర్వహించనున్నారు.

మద్దతు ధరేదీ బాబూ..!



ఈ చిత్రంలో కనిపించే ఉల్లి రైతు పేరు కే.పెద్ద దస్తగిరి. కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం ఎస్.లింగందిన్నె స్వగ్రామం. 2025 ఖరీఫ్‌లో రెండు ఎకరాల్లో ఉల్లి సాగు చేశాడు. ఎకరాకు రూ.లక్ష చొప్పున పెట్టుబడి పెట్టాడు. సెప్టెంబర్ 15న కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో మద్దతు ధర రూ.1200 ప్రకారం 120 క్వింటాళ్లు అమ్మాడు. వ్యాపారులు క్వింటాను రూ.75కు కొనుగోలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన రూ.1200 మద్దతు ధర హామీ ప్రకారం .. వ్యాపారులు చెల్లించిన రూ.75 మినహాయించి మిగిలిన రూ.1,125 చొప్పున 120 క్వింటాళ్లకు రూ.1,35,000 ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా చెల్లించాల్సి ఉంది. కానీ ఇంతవరకు సర్కారు నుంచి చిల్లిగవ్వ అందలేదు. కర్నూలు జిల్లాలో ఇలాంటి రైతులు 1113 మంది ఉన్నారు. వీరందరికీ కలిపి సర్కారు రూ.7.53 కోట్లు చెల్లించాల్సి ఉంది.

Kia Seltos
Badass. Forever.

Bigger in stance, longer in profile, and stronger in presence, the all-new Kia Seltos has arrived with a reinvigorated sense of authority. The new design strikes harder, the Trinity Panoramic Display amplifies the cabin, Ventilated Seats bring comfort, and ADAS Level 2 equips you with unmatched confidence. A complete transformation that carries forward the one thing that never changed: its unmistakable badass attitude. Experience the all-new Kia Seltos today!

Commanding Presence Advanced, with attitude

Command-Centric Trinity Panoramic Display

Over-the-Air (OTA) Software Updates with Kia Remote Diagnostics#

Dual Pane Panoramic Sunroof

Iconic R18 - 46.20 cm (18") Sporty Crystal Cut Alloy Wheels with Neon Brake Calipers

ADAS Level 2 with 21 Autonomous Features##

Front, Rear and Side Parking Sensors

Robust 24 Hi-Safety Package
STANDARD ACROSS ALL VARIANTS

Front Dual Airbags | Front Seat Side Airbags | Side Curtain Airbags | Highline Tyre Pressure Monitor | ABS (Anti-lock Brake System) | BAS (Brake Assist System) | ESC (Electronic Stability Control) | VSM (Vehicle Stability Management) | HAC (Hill-start Assist Control) | ESS (Emergency Stop Signal) | Child Lock | All Wheel Disc Brakes | Rear Parking Sensors x4 | Speed Sensing Auto Door Lock | Impact Sensing Auto Door Unlock | Front & Rear All-Seat 3-Point Seat Belts with Reminder | ISOFIX (Rear Anchors) | Front Passenger Airbag On/ Off Switch | Front Passenger Airbag On/ Off Indicator | Rear Occupant Alert | DBC (Downhill Brake Control) | Rollover Sensor | Auto Light Control & Headlamp Escort Function | Rear View Camera with Dynamic Guidelines

Kia Service
Connected • Adaptive • Responsive • Engage

3 Years Unlimited km Warranty | Extended Warranty* Up to 7 Years | My Convenience Plus* Best-in-class Cost of Ownership | Scratch Care Program* | IoT Based Smart Services* | 24x7 | 3 Years Nationwide RSA*

Book now Call 1800 108 5000 | 093195 91407 | Visit www.kia.com | Kia Seltos | Look for "Kia India" @

FOR INFORMATION CONTACT: ANDHRA PRADESH: GUNTUR: SIMHA KIA, PH: 8688836566, ANANTAPUR: MGB KIA, PH: 8333929195, BHIMAVARAM: SIMHA KIA, PH: 8688836542, CUDDAPPAHA: HOSHI KIA, PH: 8688829739, KAKINADA: KANTIPUDI KIA, PH: 7314852686, KURNOOL: MGB KIA, PH: 8500963906, NELLORE: HOSHI KIA, PH: 8688829718, RAJAHMUNDRY: KANTIPUDI KIA, PH: 7799740208, TIRUPATI: HOSHI KIA, PH: 8688829739, CHITTOOR: HOSHI KIA, PH: 9281405123, VIJAYAWADA: SIMHA KIA, PH: 8688836501, CASA KIA, PH: 8345959595, VISAKHAPATNAM: LAKSHAMI KIA, PH: 7997878615, CASA KIA, PH: 8565959595, ONGOLE: SANKAR KIA, PH: 8886624966, KUNCHANAPALLI: SIMHA KIA: PH: 7799981582, NANDYAL: MGB KIA, PH: 8500963906 TELANGANA: HYDERABAD: PROSPERA KIA, MALAKPET, PH: 8047361444, SOMAJIGUDA, PH: 8047361555, CAR KIA, FINANCIAL DISTRICT, PH: 7330888041, JUBILEE HILLS, PH: 7997858880, GACHIBOWLI, PH: 7799906846, AUTOMOTIVE KIA, KONDAPUR, PH: 7995699908, NAGOLE, PH: 7995999404, RC PURAM, PH: 6309908117, AS RAO NAGAR, PH: 7670858585, LANDMARK KIA, MEDIPALLY, PH: 9281428303, MALIK KIA, KUKATPALLY, PH: 7399346666, HIMAYATNAGAR, PH: 7995999340, KARIMNAGAR: MALIK KIA, PH: 7730911111, KHAMMAM: AUTOMOTIVE KIA, PH: 6309908189, MAHBUBNAGAR: AUTOMOTIVE KIA, PH: 7075764442, NALGONDA: AUTOMOTIVE KIA, PH: 6309908183, NIZAMABAD: SUNRISE KIA, PH: 7995944482, SECUNDERABAD: AUTOMOTIVE KIA, PH: 7399417777, LANDMARK KIA, BOWENPALLY, PH: 9281000983, WARANGAL: MALIK KIA, PH: 9703433333, MANCHERIAL: SUNRISE KIA, PH: 7416662030, SHADNAGAR: AUTOMOTIVE KIA, PH: 9014152478.

*Terms & Conditions Apply. Ex-showroom price all India. The product & feature images shown in this ad is for representation purpose only. Features and specifications as shown may not be part of standard fitment and may vary. The colors shown are subject to availability and may not be available across all variants and may differ slightly from those shown in this ad. The specifications and features may vary depending on models/ variants. Segment is defined as Mid SUV whose length lies between 4 220 - 4 460 mm and width between 1 760 - 1 830 mm. #Kia Connect 2.0 comes with 3 years free subscription. Kia Connect 2.0 functionality is dependent on mobile network strength. ##Advanced Driver Assistance System (ADAS) is not a substitute for human eye and driver vigilance. It is an assistance feature that enhances driving experience and safety. Effectiveness of ADAS may vary based on actual situation and all objects around vehicle may not be detected. The driver shall remain responsible for safe, vigilant, and attentive driving. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) reserves the right to make any changes with respect to the trims, colors, specifications, Kia Connect 2.0 features and other details of any model as mentioned in this ad to discontinue any model without prior notice. For more details visit your local Kia dealership. Kia India Pvt. Ltd. urges you to follow traffic rules, these are meant to keep you safe on roads. We do not endorse vandalism or illegal activities related to road safety. Safety is a top priority, and we urge responsible behavior regarding traffic regulations and road safety.

INNOCEAN-001/26

> జ్ఞానం వినయాన్ని ఇస్తుంది. వినయం నుండి యోగ్యత;
> యోగ్యత నుండి సంపద; సంపద నుండి నీతి;
> నీతి నుండి ఆత్మ సంతృప్తీ లభిస్తాయి.
>
> – హిందూ ధర్మం

సాక్షి

శనివారం, 3 జనవరి 2026

సంరక్షణ లేని 'సంక్షేమం'!

నరదృష్టికి నాపరాళ్లయినా పగులుతాయంటారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏణ్ణర్థం నుంచి ప్రజల్ని పాలించటం కాదు... వారిని బాధించటమే పనిగా పెట్టుకున్న కూటమి సర్కారువారి వక్రదృష్టి సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యాలయాలపై కూడా పడింది. అందుకే 3,878 ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యాలయాల్లో చదువుకుంటున్న దాదాపు ఆరున్నర లక్షలమంది విద్యార్థులు అవస్థల పాలవుతున్నారు. వెన్నుపోటుతో అధికారానికి ఎగబాకినా, కూటమి పేరుతో అందలం ఎక్కినా చంద్రబాబుకు సంక్షేమం పేరు వింటే తేళ్లూ జెర్రులూ పాకినంత పనవుతుంది. అందుకే ఆయన ఏలుబడిలో అరకొర వసతులు, అర్ధాకలి బతుకులతోనే పిల్లల చదువులు తెల్లారుతున్నాయి. ఈసారి కూడా మినహాయింపు లేదు. సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల వసతి గృహాల్లో ఇటీవలి కాలంలో 45 మంది పిల్లలు చనిపోయిన విషయమై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేయటంతోపాటు ఈ విషయంలో సమగ్ర నివేదిక అందజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిజానికి ఇలాంటి ఆదేశాలివ్వటం ఇది మొదటిసారేమీ కాదు. నిరుడు జూలైలో హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన సందర్భంలో సైతం మౌలిక సదుపాయాల సమస్యను అధిగమించేందుకు మీ దగ్గరున్న ప్రణాళికేమిటో చెప్పాలంటూ ఇచ్చిన ఆదేశాలకు ఇంకా అతీగతీ లేదు.

హాస్టళ్లలో ఉంటున్న పిల్లలు శతాబ్దాలుగా విద్యాగంధానికి నోచుకోని బడుగు, బలహీనవర్గాలకు చెందినవారు. ఊరికి మాత్రమే కాదు, విద్యకు కూడా వెలిగా బతుకులు వెళ్లదీసిన ఆ వర్గాలవారికి ప్రామాణిక విద్యనందించటంతోపాటు మెరుగైన ఆహారం, ఇతర సదుపాయాలు కల్పించటం ప్రభుత్వాల బాధ్యత కావాలి. పిల్లల మరణానికి దారితీస్తున్న అనారోగ్య సమస్యలు మరీ పెద్దవేమీ కాదు. జ్వరం, కడుపు నొప్పి, వివిధ సాంక్రమిక వ్యాధులు. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే, పౌష్టికాహారం అందించగలిగితే, నిర్ణీత వ్యవధిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తుంటే... ఈ వ్యాధులు దరిచేరే అవకాశం ఉండదు. ఆ మాత్రం చేయటం కూడా చేతగాని ప్రభుత్వం రేపటి పౌరుల ఉసురు తీస్తోంది. ఈ మరణాలపై హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసిన రోజే అన్నమయ్య జిల్లా రాయవరం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 34 మంది పిల్లలు మధ్యాహ్న భోజనం తిని తీవ్ర అస్వస్థతకు లోనవటం బాబు నిర్వాకానికి అద్దం పడుతోంది.

వెలుగూ వికాసమూ లేక చీకట్లో మగ్గిన తమ మాదిరిగా పిల్లలుండొద్దని, వారు మెరుగైన జీవితం గడపాలన్న ఆరాటంతో తల్లిదండ్రులు తమ కంటిపాపలను దూరమైనా పంపుతున్నారు. అలాంటివారిని ఎంత సున్నితంగా చూసుకోవాలో, ఎంత సురక్షితమైన సదుపాయాలు కల్పించాలో తెలియని చర్మం మందం సర్కారిది. వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో మెరుగైన విద్యతోపాటు బడుల్లో, హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు నెలకొల్పారు. రుచికరమైన అల్పాహారం, భోజనం అందించారు. పరిశుభ్రమైన మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించారు. జిల్లాల్లో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ప్రతి 15 రోజులకూ హాస్టళ్లు సందర్శించి రాత్రి బస చేయాలన్న నియమం పెట్టారు. అందుకే సమస్యలున్నా వెంటనే పరిష్కారమయ్యేవి. ఇప్పుడు అధికారుల సందర్శన మాట అటుంచి, అడిగే దిక్కూ మొక్కూ లేక హాస్టళ్లు బావురుమంటున్నాయి.

ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల పప్పు, నాణ్యత లేని కూరగాయలతో వంట చేస్తుండటం వల్ల పిల్లల ఆరోగ్యం నాశనమై వారు అస్వస్థులవుతున్నారని ఆర్నెల్ల క్రితమే 'సాక్షి' కథనాలు వెల్లడించాయి. చాలామంది వార్డెన్లు సరుకులు అప్పు తెస్తున్నారని, సరైన స్నానపుగదులు, మరుగుదొడ్లు లేక విద్యార్థినులు సైతం ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆ కథనాలు తెలిపాయి. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ వంటి విద్యార్థి సంఘాలు ఉద్యమాలు చేశాయి. కానీ మారిందేమీ లేదు. మళ్లీ హైకోర్టు అక్షింతలు తప్పలేదు. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలన్న ఇంగితం కూడా కరవైంది. కార్పొరేట్లకూ, కాంట్రాక్టర్లకూ దోచిపెట్టే విధానాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వస్తి పలకాలి. హాస్టళ్లను సకల సదుపాయాలతో తీర్చిదిద్దాలి. లేనట్టయితే ప్రజలే ప్రభుత్వానికి బుద్ధి చెబుతారు.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం, **తిథి:** పౌర్ణమి సా.4.23 వరకు తదుపరి బహుళ పాడ్యమి, **నక్షత్రం:** ఆరుద్ర రా.6.50 వరకు తదుపరి పునర్వసు, **వర్జ్యం:** లేదు, **దుర్ముహూర్తం:** ఉ.6.38 నుండి 8.07 వరకు, **అమృత ఘడియలు:** ఉ.9.30 నుండి 10.59 వరకు.

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం: 5.34
రాహుకాలం : ఉ.9.00 నుండి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుండి 3.00 వరకు

సోషల్ టాక్

ఓర్పు

విజయానికి షార్ట్‌కట్‌లు లేనట్లే, ఫిట్‌నెస్‌కు కూడా సత్వర మార్గాలు ఉండవు. ఆటలోని గాయాలు నయం కావటానికీ సమయం పడుతుంది. తొందరపడి లాభం లేదు. జీవితంలోనైనా, ఆటలోనైనా ఓర్పు ముఖ్యం. ఓర్పును కూడా మీరు ప్రాక్టీస్ చేయాల్సిందే!

– చేతన్ శర్మ, మాజీ క్రికెటర్

అనుభవం

మిమ్మల్ని నిరుత్సాహపరచటం కాదు, అనుభవం మీద చెబుతున్నా, సక్సెస్ అవటం అనేది మీ కృషి, ప్రతిభ వలన మాత్రమే చేకూరదు. పరిస్థితులు చాలా 'ప్లే' చేస్తాయి. సరైన సమయంలో సరైన చోట ఉండటం అనేది కూడా మిమ్మల్ని సక్సెస్ వైపు మళ్లిస్తుంది.

– సంజయ్ ఖాన్, సినీ దిగ్గజం (86)

సమాచారం

ఎక్కువ సమాచారం అయోమయానికి గురి చేస్తుంది. అరకొర సమాచారం ముందుకు కదలనివ్వదు. పరిశోధకుల సమయాన్ని తినేసే అవరోధాలివి. ఇవి మార్గాలుగా కనిపిస్తాయి కానీ ఎటూ వెళ్లనివ్వవు. అప్పుడు దారులను వెతుక్కోవటం మాని, మనమే ఒక దారి కని పెట్టాలి.

– సురేష్ హెచ్. మూల్గావ్కర్, క్యాన్సర్ శాస్త్రవేత్త

క్యాలరీలు

మీరు ఏదైనా తింటున్న ప్రతిసారీ మిమ్మల్ని మీరు ఇలా ప్రశ్నించుకోండి: "నేను ఆకలై తింటున్నానా, లేక తినాలనిపించి తింటున్నానా?" అని. తినాలనిపించి తినే ప్రతిదీ దుష్ప్రభావం చూపుతుంది. క్యాలరీలు ఎక్కువ కాకుండా జాగ్రత్త పడండి.

– గుల్ పనాగ్, నటి – మారథాన్ రన్నర్

భాష

భాష ఎప్పుడూ అడ్డంకి కాదు. నేను ముంబైలో పుట్టాను. మలయాళం, తమిళంలో కూడా పాటలు పాడాను. తెలియని భాషలో ఏదైనా కష్టమే! కానీ అవకాశాలు వచ్చినప్పుడు అది ఏ భాషా రైలైనా వెళ్లి ఎక్కేయండి. అదే మిమ్మల్ని ముందుకు తీసుకెళుతుంది.

– నరేష్ అయ్యర్, గాయకుడు

కల



ఒకరి కలలు ఎప్పుడూ రాలిపోవు. కూలిపోవు. వారి ద్వారా మరొక కాలంలో అంకురిస్తాయి. నేను ఒలింపిక్ పతకం సాధించలేకపోయాను. నా ఆశను నెరవేర్చుకోటానికి నా విద్యార్థులను ఒలింపిక్ పతకం కోసం తీర్చిదిద్దుతున్నాను. నా కలకు కొనసాగింపు ఇది.

– పౌలోమీ ఘటక్, ఒలింపియన్ టెన్నిస్ ప్లేయర్

ఏఐలో మనమేం చేయాలి?

విశ్లేషణ

దినేశ్ సి. శర్మ

'డీప్‌సీక్' గుర్తుందా? గడచిన 2025 మొదట్లో ఈ చైనీస్ కంపెనీ కృత్రిమ మేధ రంగాన్ని కుదిపేసింది. తక్కువ ఖర్చుతో అమెరికన్ కంపెనీ ఓపెన్ ఏఐ అభివృద్ధి చేసిన 'ఛాట్ జీపీటీ'ని తలదన్నే లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌ను విడుదల చేసింది. కృత్రిమ మేధలో చైనా ఎంత ముందుందో ప్రపంచానికి చాటిన సందర్భం ఇది. తాజాగా అంతర్జాతీయ సైంటిఫిక్ జర్నల్ సైతం 'డీప్‌సీక్' ప్రాముఖ్యాన్ని గుర్తించింది. కంపెనీ వ్యవస్థాపకుడు లియాంగ్ వెన్‌ఫెంగ్‌ను గతేడాది టాప్ వ్యక్తుల్లో ఒకరిగా నిలిపింది.

ఒకే ఏడాదిలో డీప్‌సీక్ తాలూకూ జనరల్ పర్పస్ వీ–3 మోడల్ విప్లవాత్మకమైన మార్పునకు కారణమైంది. దీంట్లోని అడ్వాన్స్‌డ్ మోడల్ ఆర్–1 తర్కానికి సంబంధించినది. ఫలితంగా ఇది గణిత, సాఫ్ట్‌వేర్ కోడింగులకు సంబంధించిన సంక్లిష్టమైన విషయాలను కూడా మెరుగ్గా చేపట్టగలదు. పైగా ఇది ఓపెన్ మోడల్. అంటే ఎవరైనా స్వేచ్ఛగా దీన్ని వేర్వేరు రంగాల్లో ఉపయోగించుకోవచ్చు.

లాంగ్వేజ్ మోడళ్లకు శిక్షణ ఇవ్వాలంటే అపారమైన సమాచారం అవసరం. ఎంత సమాచారంతో శిక్షణ ఇస్తే అంత మెరుగైన ఫలితాలు రాబట్టుకోవచ్చు. గతేడాది చైనీస్ ఏఐ మోడళ్లు మార్కెట్లో అన్నింటి కంటే ముందున్నట్లు ఒక సర్వే ద్వారా తెలిసింది. అంతర్జాతీయంగా 33 శాతం మంది వీటిని వాడుతున్నట్లు అంచనా. ఇంగ్లీషు తరువాత అత్యధిక సంఖ్యలో టోకెన్లు అడిగింది కూడా చైనీస్ భాషలోనే కావడం గమనార్హం. చైనాతోపాటు అంతర్జాతీయంగానూ చైనా మోడళ్లు బాగా పనిచేస్తున్నాయనేందుకు ఇవి నిదర్శనాలు. శిక్షణ సమయంలో ఏఐ మోడళ్లు ప్రాసెస్ చేసి అర్థం చేసుకోవడం ద్వారా అంచనా కట్టే, తర్కాన్ని అభివృద్ధి చేసుకునే యూనిట్లనే 'టోకెన్లు' అని పిలుస్తారు.

ఏఐలో స్వావలంబన కోసం...

డీప్‌సీక్ ప్రకటన వెలువడిన వెంటనే భారత్ కూడా ఎల్ఎల్ఎంలతో పాటు స్మాల్ లాంగ్వేజ్ మోడల్స్, ప్రాథమిక ఏఐ మోడళ్ల అభివృద్ధి గురించి వివరాలు వెల్లడించింది. భారతీయ అవసరాలకు తగ్గట్టుగా ఏఐ ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. 'డిజిటల్ ఇండియా భాషిణి' (భారతీయ భాషలను అనువదించేది), 'భారత్ జెన్' (ప్రభుత్వ సేవలను అందించే మల్టీ మోడల్ ఎల్ఎల్ఎం), పదివరకూ భారతీయ భాషల ఏఐ ఎల్ఎల్ఎం మోడల్‌గా 'సర్వం–1', వీడియోలను సృష్టించే 'చిత్ర లేఖ', 35 వరకూ భారతీయ భాషలకు 'హనూమాన్ ఎవరెస్ట్ 1.0' పేరుతో ఓ ఏఐ వ్యవస్థ వంటివి ఈ ప్రణాళికలో ఉన్నాయి. ఐఐటీ బాంబే ఆధ్వర్యంలో 'భారత్ జెన్' అభివృద్ధికి పలు టెక్నాలజీ విద్యా సంస్థలు చేతులు కలిపాయి. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు కొన్ని నిధులు సమకూర్చాయి. జాతీయ ఏఐ మిషన్ కింద మరో రూ. 980 కోట్లు కూడా కేటాయించారు. ఈ రకమైన మద్దతు లభించిన, ఒక దేశ లక్ష్యం కోసం ఏర్పాటైన మొట్టమొదటి ప్రాజెక్టు భారత్ జెన్ మాత్రమే అయివుంటుంది.

◆ 'డీప్‌సీక్', 'ఛాట్ జీపీటీ'ల ముందున్న అతి పెద్ద సవాలు... సంక్లిష్టమైన భారతీయ భాషలను, సంస్కృతులను అర్థం చేసుకోవడం! ఈ అంతరాన్ని 'భారత్ జెన్' పూడ్చగలదని అంచనా.

భారత్ జెన్‌ను చాలామంది డీప్‌సీక్‌కు పోటీ అనుకుంటారు. కానీ రెండింటి మధ్య చెప్పుకోదగ్గ తేడాలున్నాయి. డీప్‌సీక్ పూర్తిగా వాణిజ్యపరమైంది. స్టార్టప్ మాదిరిగా మొదలైంది. భారత్ జెన్... వ్యూహాత్మకమైన జాతీయ మిషన్. సాంకేతిక రంగం విషయంలో స్వావలంబన కోసం ప్రభుత్వ మద్దతుతో మొదలైన ప్రాజెక్టు. డీప్‌సీక్, ఛాట్‌జీపీటీల ముందున్న అతి పెద్ద సవాలు... సంక్లిష్టమైన భారతీయ భాషలను, సంస్కృతులను అర్థం చేసుకోవడం. ఈ అంతరాన్ని 'భారత్ జెన్' పూడ్చగలదని అంచనా. 1970, 80లలో కేంద్ర ప్రభుత్వం స్థాపించిన సీఎంసీ, సీ–డాట్ కంపెనీల మాదిరిదే ఈ భారత్ జెన్. సీఎంసీ, సీ–డాట్లను దేశీ స్వావలంబన, ఆత్మనిర్భరత లక్ష్యాలతోనే ఏర్పాటు చేశారు. ఇవి విజయవంతం కావడం వెనుక ఐఐటీలు, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ వంటి సంస్థలు కూడా ఉన్నాయి.

అవసరమైన మార్గదర్శకాలు

ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే, భారతీయ టెక్ కంపెనీలేవీ ఏఐ ఫౌండేషనల్ మోడళ్లను అభివృద్ధి చేయకపోవడం. అదే సమయంలో ప్రైవేట్ కంపెనీలు అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఏఐ వ్యవస్థలకు అవసరమైన డేటా సెంటర్ల వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ఉత్సాహం చూపుతున్నాయి. భారతీయ టెక్ పరిశ్రమ మొత్తం సేవా రంగం ప్రధానంగానే నడుస్తోంది. సుమారు 200 బిలియన్ డాలర్ల ఆదాయమున్న ఈ రంగం ఏఐ విషయంలో ప్రేక్షక పాత్ర వహించడం అభిలషణీయం కాదు. నైపుణ్యం, అనుభవం, ఆర్థిక శక్తి కూడా కలిగిన భారతీయ టెక్ రంగం భారత్ జెన్ వంటి వాటి అభివృద్ధికి భాగస్వాములు కావాల్సిన అవసరముంది.

ప్రభుత్వ సహకారం లేదు కానీ డీప్‌సీక్ అభివృద్ధి చేసిన మోడళ్లు చైనా ప్రభుత్వ పర్యవేక్షణకు, నిబంధనలకు కట్టుబడి ఉన్నాయి. ప్రస్తుత చైనా నియంత్రణల ప్రకారం... అన్ని ఏఐ సేవలు కూడా సోషలిస్ట్ విలువలను పాటించాలి. జాతీయ ఏకతను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలి. అందుకే తియనాన్మెన్ స్క్వేర్ నిరసనలు, తైవాన్ పరిస్థితి, చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంపై వస్తున్న మానవ హక్కుల ఉల్లంఘనల ఫిర్యాదుల వంటి అంశాలపై ఈ మోడళ్లు కిమ్మనవు.

బాధ్యతాయుతమైన ఏఐ అభివృద్ధి అన్న నినాదంతో మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. పారదర్శకత, జవాబుదారీతనం, భద్రత, మానవ పర్యవేక్షణల ప్రాముఖ్యాన్ని, అవసరాన్ని ఈ మార్గదర్శకాలు నొక్కి చెప్పాయి. ప్రభుత్వ సహకారంతో నడుస్తోంది కాబట్టి, అటు ఈ మద్దతును కొనసాగించడం... ఇటు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవడం భారత్ జెన్‌కు కీలకం. పాశ్చాత్య దేశాల ఏఐ మోడళ్లలో మాదిరి అల్గరిథమ్‌ల పరమైన వివక్ష భారత్ జెన్‌లో ఉండకూడదు. రాజకీయ ప్రభావానికి గురిచేసేలా, తప్పుడు సమాచారం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ ప్రాజెక్టు మొత్తం సామాన్యుల పన్నుల డబ్బుతోనే నడుస్తోంది. వేర్వేరు భాషలకు సంబంధించిన ఎల్ఎల్ఎంలను అభివృద్ధి చేసే సందర్భంలోనూ పారదర్శకతకు, జవాబుదారీతనానికి పెద్ద పీట వేయాలి. భాషా శాస్త్రవేత్తలు, సోషల్ సైంటిస్టులు, వేర్వేరు రంగాల నిపుణులతో విస్తృత సంప్రదింపులు జరిపి అభివృద్ధి చేస్తేనే ఈ లక్ష్యం నెరవేరుతుందన్నది గుర్తుంచుకోవాలి.

వ్యాసకర్త సైన్స్ అంశాల వ్యాఖ్యాత

ఆస్క్ మీ... ఏనుగంత టాస్క్

వ్యూ పాయింట్:

పాడ్‌కాస్ట్: ఇండియన్ బిజినెస్

అతిథి: మానవ్ గార్గ్, 'టుగెదర్ ఫండ్' కో–ఫౌండర్ 'ఏక సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్' సీఈవో

హోస్ట్: గణేశ్ ప్రసాద్, 'థింక్ స్కూల్' ఫౌండర్,

ఓపెన్ ఏఐ రంగంలో విజేతగా నిలవాలంటే చిన్న చిన్న సమస్యల్ని కాకుండా, పరిష్కారానికి అత్యంత కష్టంగా ఉండేవాటిని ఎంచుకోవాలని వెంచర్ క్యాపిటల్ సంస్థ 'టుగెదర్ ఫండ్' కో–ఫౌండర్ మానవ్ గార్గ్ అంటున్నారు. ఏఐ రంగంలో స్టార్టప్ పెట్టుబడుల వేటలో ఉన్నవారు తమ విజన్ ప్రపంచాన్ని ఎలా మెరుగుపరచగలదో స్పష్టంగా చెప్పలేకపోతే వెంచర్ క్యాపిటలిస్టులను ఒప్పించటం చాలా కష్టం అని గార్గ్ సూచిస్తున్నారు. ఆయన ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలు:

వస్తున్నది 100... పోతున్నది 110

''ప్రస్తుతం దాదాపు అన్ని ఏఐ స్టార్టప్ కంపెనీలూ నష్టాల్లోనే నడుస్తున్నాయి. దీనర్థం ఏమిటంటే, మాకు వంద రూపాయల ఆదాయం వస్తే... కేవలం టెక్నాలజీ, కంప్యూటర్ సర్వర్ల కోసమే 110 రూపాయలు ఖర్చు అవుతోంది. ఇక మార్కెటింగ్, ఉద్యోగుల జీతాల ఖర్చులు దీనికి అదనం. అలాగని ఇది తెలివి తక్కువతనం కాదు, ఇదొక వ్యూహం. టెక్నాలజీ ఖర్చులు రానురానూ వేగంగా తగ్గిపోతాయి కాబట్టి, ఇప్పుడు నష్టమైనా సరే ఎక్కువ మంది వినియోగదారులను, డేటాను సంపాదించుకునే కంపెనీలే భవిష్యత్తులో లాభాలు వచ్చినప్పుడు మార్కెట్‌ను ఏలుతాయి.

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం భారీ ఖర్చు

''ఓపెన్–ఏఐ' సంస్థ వేల కోట్లు నష్టపోతోందని వినిపిస్తోంది. వారు సుమారు 5 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూడబోతున్నారని అంచనా. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఆ నష్టంలో కేవలం 20 శాతం మాత్రమే కొత్త ఏఐ మోడల్స్ తయారు చేయడానికి అయ్యే ఖర్చు వల్ల వస్తుంది. అసలైన భారీ ఖర్చంతా– దాదాపు 70 శాతం – ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసమే. పెద్ద ఎత్తున డేటా సెంటర్ల నిర్మాణం, ఎంత వ్యయమైనా గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్‌లను కొనడం, కరెంట్ బిల్లుల చెల్లింపు వంటివి. గూగుల్ సంస్థలా సొంతంగా చిప్స్ తయారీ, సొంత డేటా సెంటర్లు ఏర్పాటు, ప్రత్యేక విద్యుత్ ఒప్పందాలు ఉన్నప్పుడు మాత్రమే ఇంత పెద్ద స్థాయిలో ఏఐ వ్యాపారాన్ని లాభదాయకంగా నడపడం సాధ్యమవుతుంది.

గణేశ్ ప్రసాద్, మానవ్ గార్గ్

యాప్స్ స్థానంలో ఏఐ ఏజెంట్లు!

''మనం ఇప్పుడు వాడుతున్న సాధారణ యాప్స్ భవిష్యత్తులో మెల్లగా మరుగునపడిపోతాయి. రాబోయే కాలమంతా 'ఏఐ ఏజెంట్' (ఒక పర్సనల్ అసిస్టెంట్ లాంటి సాఫ్ట్‌వేర్)లదే. మనం గంటల కొద్దీ బ్రౌజింగ్ చేయటం ఉండదు. ఈ ఏఐ ఏజెంట్లకు మీ ఇష్టానిష్టాలు తెలుస్తాయి. మీ తరఫున అవి పనులు చేస్తాయి. మీ క్యాలెండర్ లేదా మీరు ధరించే వాచీలు వగైరాల నుంచి సమాచారాన్ని తీసుకుని ఎప్పటికప్పుడు మీకు సాయపడతాయి. ఒక్కసారి ఊహించండి: నా పర్సనల్ ఏఐ ఏజెంట్ నేరుగా అమ్మకాలు జరిపేవారి ఏఐ ఏజెంట్‌తో మాట్లాడుతుంది. నా బడ్జెట్ ప్రకారం బేరమాడుతుంది, నా ఆరోగ్యానికి తగిన, నా సమయానికి అనుకూలమైన వస్తువును ఎంచుకుంటుంది. ఆపై నేరుగా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తుంది. ఇదంతా నేను ఒక్క వెబ్‌సైట్ కూడా ఓపెన్ చేయకుండానే జరిగి పోతుంది.

కొత్తవాటిపై కసరత్తు చేయాలి!

''మీరు ఏఐ రంగంలో విజేతగా నిలవాలంటే, అందరికీ తెలిసిన చిన్న చిన్న సమస్యలు కాకుండా, పరిష్కరించడానికి కష్టంగా ఉండే కొత్త సమస్యలను ఎంచుకోవాలి. అప్పుడే మీ పోటీదారులు మిమ్మల్ని త్వరగా కాపీ కొట్టలేరు. మీ దగ్గర ఉన్న ప్రత్యేకమైన డేటా ఆధారంగా ఇతరులు సులభంగా తయారు చేయలేని విధంగా మీ వ్యాపారాన్ని నిర్మించుకోవాలి. ఏఐ రేసులో భారతదేశం శక్తిని చాలామంది తక్కువగా అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 'ఓపెన్–ఏఐ'ని ఎక్కువగా వాడుతున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. మన దగ్గర అద్భుతమైన ఇంజనీర్లు ఉన్నారు. అంతేకాకుండా, ఇక్కడ చాలా రకాల వ్యాపారాలు ఇంగ్లిష్‌లోనే జరుగుతాయి కాబట్టి, భారతీయ కంపెనీలు మొదటి రోజు నుండే ప్రపంచ స్థాయిలో కొత్త ఏఐ ఉత్పత్తులను తయారు చేసే గొప్ప అవకాశం ఉంది.

❑ ఎడిటోరియల్ టీమ్

విద్యే విముక్తి మార్గం

19వ శతాబ్దపు భారత సమాజం... మహిళల పట్ల అత్యంత కఠినంగా ఉండేది. స్త్రీ ఒక స్వతంత్ర వ్యక్తి కాదు, కేవలం కుటుంబ గౌరవ చిహ్నంగా మాత్రమే పరిగణించబడేది. చదువు స్త్రీకి స్వేచ్ఛను ఇస్తుందనీ, ఆ స్వేచ్ఛ వ్యవస్థకు ప్రమాదమనీ ఆనాటి పురుషాధిక్య సమాజం భయపడింది. అటువంటి చీకటి కాలంలో సావిత్రీబాయి పూలే విద్యా దీపాన్ని వెలిగించిన విప్లవమూర్తి. విద్యను ఒక ప్రాథమిక హక్కుగా ఆమె గుర్తించారు. ఇది కేవలం వ్యక్తిగత పోరాటం కాదు, వ్యవస్థ మూలాలను కుదిపేసిన చర్య.

1848లో పుణెలో తొలి బాలికల పాఠశాల ప్రారంభించినప్పుడు సావిత్రీబాయిపై దాడులు, అవమానాలు జరిగాయి. అయినా మొక్కవోని దీక్షతో ఆమె ముందడుగు వేశారు. భర్త జ్యోతీరావు–సావిత్రీబాయిల బంధం కేవలం దాంపత్యమే కాదు; అది సామాజిక మార్పు కోసం సాగిన ఒక సహపోరాటం. ప్రస్తుత రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను... రాజ్యాంగం రాకముందే పూలే దంపతులు ఆచరణలో చూపారు. ఆమె అద్భుత కవిత్వం రాశారు. అది అజ్ఞానాన్ని ప్రశ్నించే ఒక సామాజిక ఆజ్ఞాపత్రం. స్త్రీలు తమ అనుభవాలను రాయాలనీ, ప్రశ్నించాలనీ ఆమె ఆనాడే చాటిచెప్పారు. ఆమె దృష్టిలో విద్య అంటే అన్యాయాన్ని తిరస్కరించే ధైర్యం. 'విద్య ద్వారా విముక్తి' అనే ఆశయాన్ని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన పాలనలో కార్యరూపంలోకి తెచ్చారు. పేదరికం కారణంగా ఏ ఒక్క బిడ్డ కూడా చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో విద్యను ఒక హక్కుగా మార్చారు. 'నాడు–నేడు' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడంతో పాటు, ఇంగ్లీష్ మీడియం విద్యను పేద విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు.



సావిత్రీబాయి పూలే

ధనవంతుల పిల్లలకు మాత్రమే పరిమితమైన ఐబీ సిలబస్‌ను ప్రభుత్వ బడుల్లో ప్రవేశపెట్టడం ఒక చారిత్రక ఘట్టం. 'అమ్మ ఒడి', 'జగనన్న విద్యా కానుక' వంటి పథకాలు సావిత్రీబాయి కలగన్న మహిళా విద్యా ప్రాధాన్యానికి ప్రతిరూపాలుగా నిలిచాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్, 'వసతి దీవెన' ద్వారా ఉన్నత విద్యను సామాన్యులకు చేరువ చేశారు. విద్య కేవలం ఉపాధి కోసం మాత్రమే కాదు, అది సమాజ మార్పునకు పునాది అని నమ్మిన సావిత్రీబాయి బాటలో, ఏపీలో ఒక సామాజిక విప్లవం ఆరంభమైంది. ఈ రోజు మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారంటే దానికి పునాది సావిత్రీబాయి పూలే లాంటివారే కారణం. విద్యా సంస్కరణల ద్వారా ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆమెకు నిజమైన నివాళి. ఆమె జీవితం ఒక ముగిసిపోయిన అధ్యాయం కాదు, అది నిరంతరం కొనసాగే సామాజిక పాఠం!

– అంగిరేకుల ఆదినారాయణ యాదవ్ । ప్రకాశం జిల్లా గొబ్బూరు సర్పంచ్

(నేడు సావిత్రీబాయి పూలే జయంతి)



అసలు పెట్టుబడి

జ్యోతిర్మయం

జీవనయాత్ర సాగించటానికి మనుషులు ఉద్యోగమో, వ్యాపారమో ఏదో ఒక ఉపాధి రంగాన్ని ఎంచుకుని ముందుకు సాగుతుంటారు. పెట్టుబడి అనగానే మనకు వ్యాపారం, లాభనష్టాలు గుర్తుకు వస్తాయి. కొంత మూలధనం పెట్టుబడి పెట్టి వ్యాపారం చేసి లాభం పొందాలని జనులు అనుకుంటారు. అయితే అన్ని సమయాల్లోనూ అనుకున్నట్లుగా పెట్టుబడికి తగిన లాభాలు సిద్ధించవు. ఒక్కోసారి పరిస్థితులు కలిసి రాకపోతే పెట్టుబడికి తగిన లాభం రాకపోగా నష్టం కలగవచ్చు. ఓడలు బళ్ళు కావచ్చు. ఇది భౌతిక జీవితానికి సంబంధించినది.

పెట్టుబడిని డబ్బు దృష్టితోనే చూడనవసరం లేదు. ఆధ్యాత్మిక కోణంలో చూస్తే భగవంతునిపై పెట్టే అచంచల విశ్వాసమే గొప్ప పెట్టుబడి. దీని వల్ల పొందే లాభాలు... మనశ్శాంతి, నిరాడంబరత, స్థిత ప్రజ్ఞత, భగవంతుని కరుణ ఇత్యాదులు. ఈ విశ్వాసమనే పెట్టుబడి వల్ల ఒక్కోసారి సత్వర ఫలితాలు సిద్ధించవచ్చు, ఒక్కోసారి అనుకున్నవి జరగక కలత పొందవచ్చు. అయితే క్షణమాత్రం బాధ అనుభవించినా... మరుక్షణం దేవునిపై విశ్వాసమనే పెట్టుబడి కష్టకాలంలో ధైర్యాన్నిస్తుంది. నిరాశను దూరం చేసి ఆశావహ దృక్పథాన్ని కలిగిస్తుంది. ఒత్తిడిని ఉపశమింపజేస్తుంది.

లౌకిక పెట్టుబడి ద్వారా వచ్చే లాభం జీవనానికి అవసరం అయితే... ఆధ్యాత్మిక పెట్టుబడి జీవితానికో అర్థ, పరమార్థాలను ఇస్తుంది. మనిషితనాన్ని పెంచుతుంది. అలాగే మన తోటి మనుషుల పట్ల చూపించే ప్రేమ, మానవత్వం కూడా ఒక పెట్టుబడే! మనం మన ప్రేమను, అభిమానాన్ని ఇతరులకు ఎంత పంచితే అంత కన్నా ఎక్కువ తిరిగి పొందగలం. 'ప్రేమ నిచ్చిన ప్రేమ వచ్చును' అని మహాకవి గురజాడ ఉవాచ. మానవత్వం కోల్పోతే జీవితం శూన్యమై పోతుంది. భగవంతునిపై అచంచల విశ్వాసం, నమ్మకం; తోటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల మానవత్వం అనే పెట్టుబడులు మనుషులకు శాశ్వతానందం, సంతృప్తి, మనోబలం అనే ఫలితాలనిచ్చి సన్మార్గంలో నడవటానికి దోహదం చేస్తాయి.

– డా॥ చెంగల్వ రామలక్ష్మి

DMart®
Daily Discounts Daily Savings
సంక్రాంతికి షాపింగ్ మొత్తం ఇప్పుడు బడ్జెట్‌లో ఉంది
కనీసం 6% డిస్కౌంట్
₹34* మాత్రమే లూజు గోధుమ పిండి 1 కిలో
₹103* మాత్రమే లూజు మినప గుళ్ళు 1 కిలో
₹41.50* మాత్రమే లూజు చక్కెర 1 కిలో
₹49* మాత్రమే లూజు సోనా మసూరి కర్నూల్ రైస్ 1 కిలో
సంక్రాంతి స్పెషల్
₹34* మాత్రమే లూజు ఇడ్లీ రవ్వ 1 కిలో
₹165* మాత్రమే లూజు తెల్ల నువ్వులు 1 కిలో
₹75* మాత్రమే లూజు శనగపప్పు 1 కిలో
₹105* మాత్రమే లూజు పెసరపప్పు 1 కిలో
₹141* మాత్రమే లూజు వేరుశనగ 1 కిలో
₹42* మాత్రమే లూస్ మైదా 1 కిలో
₹105* మాత్రమే లూజు వేయించిన శెనగపప్పు 1 కిలో
₹69* మాత్రమే లూజు గుండ్రని బెల్లం 1 కిలో
₹449* మాత్రమే జీడిపప్పు 500 గ్రాములు ఎంఆర్‌పి ₹ 675
₹239* మాత్రమే దేశవాళీ కిస్మిస్ 500 గ్రాములు ఎంఆర్‌పి ₹ 374
₹399* మాత్రమే స్వాద్ బాదంపప్పు 500 గ్రాములు ఎంఆర్‌పి ₹ 503
₹299* మాత్రమే మిక్స్ డ్రై ఫ్రూట్స్ 500 గ్రాములు ఎంఆర్‌పి ₹ 407
₹37*/₹89* మాత్రమే ఇలాచి గ్రీన్ ఇకో 10/25 గ్రాములు ఎంఆర్‌పి ₹ 54/ ₹ 123
₹47* మాత్రమే ప్రీమియా బియ్యపు పిండి 1 కిలో ఎంఆర్‌పి ₹ 62
₹79* మాత్రమే ప్రీమియా శనగపిండి 1 కిలో ఎంఆర్‌పి ₹ 102
నిత్యావసర వస్తువులు
₹1,890* మాత్రమే సఫోలా యాక్టివ్ ఆయిల్ జార్ 12.75 కిలో ఎంఆర్‌పి ₹ 2,805
₹585* మాత్రమే క్రిమైకా జెర్సీ ఆవు నెయ్యి పౌచ్ 1 లీ ఎంఆర్‌పి ₹ 749
కొనండి 1 పొందండి 1 ఉచితంగా పావక్ బెల్లం క్యూబ్స్ జార్ 500 గ్రాములు ఎంఆర్‌పి ₹ 110*
₹49* మాత్రమే దావత్ పులావ్ బాస్మతి రైస్ 500 గ్రాములు ఎంఆర్‌పి ₹ 90
₹145* మాత్రమే ఆశీర్వాద్ మిరప పొడి 500 గ్రాములు ఎంఆర్‌పి ₹ 250
కొనండి 1 పొందండి 1 ఉచితంగా ఈస్టర్న్ చికెన్ మసాలా 100 గ్రాములు ఎంఆర్‌పి ₹ 63*
₹295* మాత్రమే బ్రూక్ బాండ్ తాజ్ మహల్ టీ 500 గ్రాములు ఎంఆర్‌పి ₹ 380
₹380* మాత్రమే బ్రూ ఇన్‌స్టంట్ కాఫీ 200 గ్రాములు ఎంఆర్‌పి ₹ 500
₹79* మాత్రమే సన్‌ఫీస్ట్ యిప్పీ మ్యాజిక్ మసాలా నూడుల్స్ 544 గ్రాములు ఎంఆర్‌పి ₹ 120
₹125* మాత్రమే ఎమ్ టి ఆర్ గులాబ్ జామున్ మిక్స్ 500 గ్రాములు ఎంఆర్‌పి ₹ 196
₹105* మాత్రమే బాంబినో వెర్మిసెల్లి 1.4 కిలో ఎంఆర్‌పి ₹ 145
₹145* మాత్రమే లోట్టే చాకో పై బిస్కట్లు 504 గ్రాములు ఎంఆర్‌పి ₹ 205
కొనండి 1 పొందండి 1 ఉచితంగా సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్ కాజు అండ్ బాదం బిస్కట్లు 584 గ్రాములు ఎంఆర్‌పి ₹ 142*
₹75* మాత్రమే థమ్స్ అప్ బాటిల్ 1.75 లీ ఎంఆర్‌పి ₹ 100
₹110* మాత్రమే అంబికా దర్బార్ బత్తి 220 గ్రాములు ఎంఆర్‌పి ₹ 135
₹117* మాత్రమే శుభ్ కార్ట్ దర్శన కాంఫర్ పూజ ఆయిల్ 900 మి.లీ ఎంఆర్‌పి ₹ 207
కొనండి 1 పొందండి 1 ఉచితంగా బెల్లా విటా పెర్ఫ్యూమ్ యూనిసెక్స్ గిఫ్ట్ ప్యాక్ 4N x20 మి.లీ ఎంఆర్‌పి ₹649*
₹509* మాత్రమే పారాచూట్ కొబ్బరి నూనె 1 లీ ఎంఆర్‌పి ₹ 713
₹240* మాత్రమే డాబర్ రెడ్ టూత్‌పేస్ట్ వ్యాల్యూ ప్యాక్ 600 గ్రాములు ఎంఆర్‌పి ₹ 351
కొనండి 1 పొందండి 1 ఉచితంగా వాసెలిన్ డీప్ మాయిశ్చర్ బాడీ లోషన్ 400 మి.లీ ఎంఆర్‌పి ₹515*
₹253* మాత్రమే పియర్స్ ప్యూర్ మరియు జెంటిల్ సోప్ సెట్టు 4x125 గ్రాములు + 125 గ్రాములు ఉచితంగా ఎంఆర్‌పి ₹ 363
₹235* మాత్రమే లైజోల్ సిట్రస్ సర్ఫేస్ క్లీనర్ 1 లీ ఎంఆర్‌పి ₹ 260
₹218* మాత్రమే హార్పిక్ పవర్ ప్లస్ ఒరిజినల్ టాయిలెట్ క్లీనర్ 1 లీ ఎంఆర్‌పి ₹ 235
₹235* మాత్రమే ఆల్ అవుట్ అల్ట్రా పవర్ + రీఫిల్స్ 4U x45 మి.లీ ఎంఆర్‌పి ₹ 325
కిచెనవేర్
₹29** నుంచి స్టీల్ ఫెస్టివల్ స్పెషల్
₹39** నుంచి ప్లాస్టిక్ కంటెయినర్ అసార్టెడ్
₹99* మాత్రమే ఈజీ లాక్ 300 మి.లీ 6 పీస్‌లు ఎంఆర్‌పి ₹ 150
₹19** నుంచి మెలమైన్ ట్రే 19.05 సెం.మీ x15.24 సెం.మీ
₹19** నుంచి గ్లాస్ జార్
₹445** మాత్రమే పిజియన్ స్టార్క్ ఇండక్షన్ బేస్ దోశ తవా ఎంఆర్‌పి ₹ 1,025
₹1,489** మాత్రమే బటర్‌ఫ్లై స్టైయిన్‌లెస్ స్టీల్ కుక్కర్ 3 లీ ఎంఆర్‌పి ₹ 3,415
₹1,749** నుంచి బ్రాండెడ్ మిక్సర్లు BAJAJ Crompton WONDERCHEF
వివాహ సీజన్‌కి సిద్ధమవ్వండి
శీతాకాలపు దుస్తులు అందుబాటులో ఉన్నాయి.
₹199** నుంచి గర్ల్స్ ఫ్యాషన్ ఫ్రాక్
₹299** నుంచి గర్ల్స్ కుర్తీ
₹79** నుంచి బాయ్స్ మరియు గర్ల్స్ టీ-షర్ట్
₹149** నుంచి బాయ్స్ షర్ట్
₹199** నుంచి బాయ్స్ డెనిమ్
₹99** నుంచి లేడీస్ టీ-షర్ట్
₹149** నుంచి లేడీస్ ఫ్యాన్సీ టాప్
₹349** నుంచి లేడీస్ జీన్స్
₹74** నుంచి లేడీస్ చెప్పులు మరియు శాండల్స్
₹199** నుంచి లేడీస్ లాంగ్ కుర్తీలు
₹99** నుంచి లేడీస్ దుపట్టా
₹199** నుంచి లేడీస్ యాంకిల్ కాటన్ స్ట్రెచ్ లెగ్గింగ్స్
₹599** నుంచి కుర్తీ సెట్
₹299** నుంచి మెన్స్ స్వెటర్
₹299** నుంచి మెన్స్ ఎత్నిక్ కుర్తా అండ్ పైజామా
₹449** నుంచి మెన్స్ కాటన్ చినోస్
₹499** నుంచి మెన్స్ జాగర్స్ అండ్ కార్గో
ఎంఆర్‌పిపై కనీసం 25% తగ్గింపు అన్ని బ్రాండెడ్ మెన్స్ అండర్‌గార్మెంట్స్
₹99** నుంచి మెన్స్ ఫ్యాన్సీ టీ-షర్ట్
₹199** నుంచి మెన్స్ ఫార్మల్ మరియు క్యాజువల్ షర్ట్
₹349** నుంచి మెన్స్ ఫార్మల్ ట్రౌజర్
₹349** నుంచి మెన్స్ ఫ్యాషన్ జీన్స్
₹299** నుంచి మెన్స్ క్యాజువల్ షూస్
₹365** నుంచి మెన్స్ ఫార్మల్ షూస్
1N
Impulse/01/26

స్వచ్ఛ నగరం కలుషితం

'ఇండోర్' పాపం...తలా పిడికెడు!?

- 15కు పెరిగిన కలుషిత నీటి మృతులు
- శుక్రవారం మరొకరి దుర్మరణం
- కమిటీ వేసి సరిపెట్టిన ఎంపీ సర్కారు
- 10 రోజులవుతున్నా మీనమేషాలే
- బాధ్యుల గుర్తింపు ఊసే లేదు
- కంటితుడుపుగా ఇద్దరి సస్పెన్షన్

కలుషితమై కనిపిస్తున్న నల్లా నీరు

మధ్యప్రదేశ్ రాజధాని ఇండోర్. దేశంలోనే అత్యంత స్వచ్ఛ నగరంగా వరుసగా ఎనిమిదేళ్లుగా కితాబు అందుకుంటూ వస్తున్న నగరం. ఆ కీర్తిలోని డొల్లతనాన్ని ఇటీవలి కలుషిత తాగునీటి ఉదంతం కళ్లకు కట్టింది. నగరంలోని పలు ప్రాంతాల్లో మంచినీటి నల్లాల్లో డ్రైనేజీ, మురుగుదొడ్ల నీరు కలిసి విషంగా మారింది. ఆ నీరు తాగి ఏకంగా 48,400 మంది సమస్యలకు గురయ్యారు. వారిలో 2,800 మందికి పైగా తీవ్ర అనారోగ్యాల పాలయ్యారు. అతిసారం బారిన పడి ఓ నవజాత శిశువుతో పాటు కనీసం 15 మందికి పైగా మృత్యువాత పడ్డారు. వాంతులు, విరేచనాలతో వందలాది మంది ఆస్పత్రుల్లో చేరారు. వారిలో పదుల సంఖ్యలో విషమ పరిస్థితుల్లో ఉన్నారు. ఐసీయూల్లో ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ఉదంతం దేశమంతటా సంచలనం రేపింది. తాజాగా శుక్రవారం వారిలో మరొకరు మృత్యువాత పడ్డారు. మంచినీటి సరఫరా వ్యవస్థలో మురుగు నీరు కలవడమే దీనంతటికీ కారణమని తాజాగా విడుదలైన ల్యాబ్ నివేదికలు కుండబద్దలు కొట్టాయి. ఘోరం జరిగి వారం దాటిపోయినా ఇప్పటికీ బాధ్యులను గుర్తించలేదు. పైగా సమస్య శాశ్వత పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల విషయంలో మోహన్ యాదవ్ సర్కారులో పెద్దగా చలనం కన్పించకపోవడం విమర్శలకు తావిస్తోంది. విధానపరమైన నిర్లక్ష్యం, వైఫల్యమే ఈ ఘోరానికి కారణమని తేటతెల్లమవుతున్నా మీనమేషాలు లెక్కిస్తుండటం అస్మదీయులను కాపాడుకునేందుకేనని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై విపక్షాలు మండిపడుతున్నా యి.

సకాలంలో స్పందిస్తే ముప్పు తప్పేదే

ఇండోర్‌లో తాగునీటి కాలుష్యంపై నిజానికి నెలల ముందునుంచే పలు రకాల హెచ్చరికలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అయినా మున్సిపల్ యంత్రాంగం గానీ, సంబంధిత అధికారులు గానీ కళ్లు తెరవలేదు. అదే ఈ ఘోరానికి ప్రధాన కారణమని తేలుతోంది. ఇండోర్‌లో సరఫరా అవుతున్న మంచినీటి నాణ్యత సరిగా లేదంటూ గతేడాది వందల ఫిర్యాదులందాయి. ముఖ్యంగా, తీవ్రంగా ప్రభావితమైన భగీరథ్‌పురా ప్రాంతం నుంచే 50కి పైగా ఫిర్యాదులు వచ్చాయి. అక్కడి ఆలయం వద్ద తాగునీటిలో డ్రైనేజీ నీళ్లు కలుస్తున్నట్టు రెండు నెలల క్రితమే ఒకరు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మంచినీటిలో ఏకంగా యాసిడ్ ఆనవాళ్లు కనిపిస్తున్నట్టు కొద్ది రోజులకే మరొకరు ఫిర్యాదు చేశారు. డిసెంబర్ 18కల్లా సమస్య తీవ్రత మరింత పెరిగింది. మంచినీళ్లు రావాల్సిన నల్లాల్లోంచి కంపు వాసన వస్తోందంటూ ఫిర్యాదులు పెరిగిపోయాయి. చివరికి పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందంటే, డిసెంబర్ 28వ తేదీ నాటికి భగీరథ్‌పురాతో పాటు 11వ వార్డులో ఏకంగా 90 శాతం మంది రోగాల బారిన పడ్డారు! చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ అధికారిక ప్రకటన ప్రకారమే కలుషిత తాగునీటి వల్ల 48,400 మంది ప్రభావితులయ్యారు! అయినా అధికారుల్లో చలనమే లేకుండా పోయింది. దీనికితోడు భగీరథ్‌పురాలో పైప్‌లైన్లను మార్చాలని ఏడాది క్రితమే నిర్ణయం జరిగినా, గత ఆగస్టులోనే టెండర్లు కూడా పిలిచినా ఆ తర్వాత అతీగతీ లేకుండా పోయింది. తీరా ఇప్పుడు ఘోరం జరగగానే ఆగమేఘాలపై టెండర్లను ఆమోదించి, పైప్‌లైన్ల మార్పిడి పనులు మొదలు పెడుతున్నారు! ఆర్నెల్లుగా ఎంత మొత్తుకున్నా, కాళ్లరిగేలా తిరిగినా పైప్‌లైన్ పనులను అధికారులు పట్టించుకోనే లేదంటూ స్వయానా స్థానిక కార్పొరేటర్ కమల్ వఘేలా వాపోతున్న పరిస్థితి! ఇంతటి ఘోరానికి బాధ్యులుగా పేర్కొంటూ ప్రభుత్వం కేవలం ఇద్దరు అధికారులను సస్పెండ్, ఒకరిని డిస్మిస్ చేసింది. షరామామూలుగానే ఘటనపై సీనియర్ ఐఏఎస్ సారథ్యంలో త్రిసభ్య కమిటీ వేసి చేతులు దులుపుకుంది!

– సాక్షి, నేషనల్ డెస్క్

పదేళ్లకు పుట్టిన నలుసు ఆర్నెల్లకే అనంత లోకాలకు!

కలుషిత తాగునీటికి ఆరు నెలల చిన్నారి బాబును కోల్పోయిన సునీల్ సాహు కుటుంబం ఆక్రోశానికి అంతులేదు! భార్యకు పాలు పడకపోవడంతో బాబుకు డబ్బా పాలు పడుతున్నారు. ప్రమాదం జరిగిన రోజు పాలలో కాసిన్ని నల్లా నీళ్లు కలిపారు. కాసేపటికే బాబుకు జ్వరం, విరేచనాలు మొదలయ్యాయి. స్థానిక వైద్యునికి చూపించినా లాభం లేకపోయింది. మర్నాడు పెద్దాసుపత్రికి తీసుకెళ్లినా అప్పటికే ఆలస్యమైపోయింది. ''పదేళ్ల ఎదురుచూపుల తర్వాత పుట్టిన బాబు. పట్టుమని పది నెలలు కూడా రాకుండానే నూరేళ్లూ నిండిపోయాయి. కేవలం అధికారుల నిర్లక్ష్యమే మా చిన్నారి మనవన్ని చిదిమేసింది'' అంటూ సాహు తల్లి గుండెలవిసేలా రోదిస్తోంది. బాధితుల బంధువుల్లో ఎవరిని కదిలించినా ఇలాంటి విషాదమే!

భగీరథపురలో తాగునీరు కలుషితమైన పైపులైను

రోదిస్తున్న మృతుల సంబంధీకులు

సిగ్గుచేటు: ఉమా భారతి

ఇండోర్ ఉదంతం నిజంగా సిగ్గుచేటని బీజేపీ సీనియర్ నాయకురాలు ఉమా భారతి అన్నారు. రాష్ట్ర బీజేపీ సర్కారు పనితీరుపై ఇది చెరపలేని మచ్చ అని ఆమె పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రకటించిన ఆర్థిక పరిహారం మరీ తక్కువ అంటూ ఆక్షేపించారు.

విషం సరఫరా చేశారు: రాహుల్

న్యూఢిల్లీ: మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వ చేతగానితనానికి ఇండోర్ కలుషిత నీటి ఉదంతమే నిదర్శనమని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. ''ఇండోర్‌లో నల్లాల ద్వారా తాగునీటికి బదులు విషం సరఫరా చేశారు. అమాయకుల ప్రాణాలు బలిగొన్నారు. ఇంత జరిగినా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికీ మేల్కొనలేదు. కలుషిత నీరు వస్తోందని నెలల తరబడి ఫిర్యాదులు చేస్తున్నా అటు అధికారులూ పట్టించుకోలేదు. ఇటు అధికార బీజేపీ నేతలూ వినిపించుకోలేదు. తీరా ఘోరం జరిగాక, ఒకరిద్దరు మామూలు ఉద్యోగులను బాధ్యులను చేసి చేతులు దులుపుకున్నారు. చేతగాని పాలనకు మధ్యప్రదేశ్ నిదర్శనంగా మారింది''అంటూ మండిపడ్డారు.

హైకోర్టు సీరియస్

ఇండోర్ కలుషిత నీటి ఘటనపై మధ్యప్రదేశ్ హైకోర్టు సీరియస్ అయింది. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా అంటూ మోహన్ యాదవ్ ప్రభుత్వాన్ని శుక్రవారం మరోసారి నిలదీసింది. బాధిత ప్రాంతాల్లో కానీ ట్యాంకర్లతో శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారా అని ప్రశ్నించింది. దాంతో ఈ ఉదంతంపై సర్కారు ఆగమేఘాల మీద స్టేటస్ రిపోర్టును కోర్టుకు సమర్పించింది. జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా దీనిపై మోహన్ యాదవ్ సర్కారుకు శుక్రవారం నోటీసులు జారీచేసింది. రెండు వారాల్లోగా సవివరమైన నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించింది.

అసభ్య కంటెంట్‌ను తక్షణమే తొలగించాలి

72 గంటల్లోగా నివేదిక ఇవ్వాలి ● సోషల్ మీడియా వేదిక ఎక్స్‌కు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ: ఎలాన్ మస్క్ సారథ్యంలోని సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో మహిళల అశ్లీల చిత్రాలు ప్రచురితమవ్వడంపై కేంద్ర ప్రభుత్వం గట్టి హెచ్చరికలు జారీ చేసింది. చట్ట వ్యతిరేక, అసభ్యకర కంటెంట్‌ను వెంటనే తొలగించాలని ఎక్స్‌ను ఆదేశించింది. ముఖ్యంగా ఏఐ యాప్ గ్రోక్‌తో ఇలాంటి కంటెంట్ జనరేట్ చేయడం, ప్రచురించడం వెంటనే ఆపేయడంతోపాటు తీసివేయాల్సిందేనంది. లేకుంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. భారత్‌లో ఎక్స్ ఆపరేషన్స్ బాధ్యతలు చూసే చీఫ్ కంప్లయెన్స్ అధికారికి శుక్రవారం కేంద్ర ఎల్రక్టానిక్స్, ఐటీ శాఖ ఈ మేరకు నోటీసు పంపింది. అభ్యంతరకర కంటెంట్‌ను తొలగించడానికి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించడానికి 72 గంటల గడువిస్తున్నట్లు పేర్కొంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం–2020, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిబంధనలు– 2021లోని నిబంధనలను పాటించడం లేదని తమ పరిశీలనలో తేలిందని అందులో పేర్కొంది. 'చట్టాలను ఉల్లంఘిస్తూ ఇప్పటికే రూపొందించిన, ప్రచురించిన మొత్తం కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని ఎక్స్‌ను ఆదేశిస్తున్నాం. అదేవిధంగా, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధారాలను ధ్వంసం చేయరాదని ఈ నెల 2వ తేదీనాటి ఉత్తర్వులో పేర్కొంది. నిబంధనలను ఉల్లంఘించిన పక్షంలో ఎలాంటి నోటీసు లేకుండానే ఎక్స్‌పైన, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. తమ ఆదేశాలను పాటించని పక్షంలో లీగల్ ఇమ్యూనిటీ సైతం రద్దవుతుందని పేర్కొంది. యూజర్లు చేసే తప్పులకు కూడా నేరుగా బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎక్స్‌కు తెలిపింది.

సోషల్ మీడియాదే బాధ్యత

సామాజిక మాధ్యమాల్లో వచ్చే కంటెంట్‌కు సంబంధిత వేదికలే బాధ్యత వహించాల్సి ఉంటుందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఇటువంటి కంటెంట్ ప్రసారమయ్యే సామాజిక వేదికలపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సైతం ఇటీవల సిఫారసు చేసిందన్నారు. ఏఐ యాప్ గ్రోక్ అసభ్యకర దృశ్యాలను జనరేట్ చేస్తోందంటూ వస్తున్న వార్తలపై ఆయన ఈమేరకు స్పందించారు.

ఇండోర్ మున్సిపల్ కమిషనర్‌పై వేటు

మరో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

ఇండోర్: తాగునీటి కాలుష్యంతో మరణాలు సంభవించిన నేపథ్యంలో ఇండోర్ మున్సిపల్ కమిషనర్‌ను తొలగించినట్లు శుక్రవారం సీఎం మోహన్ యాదవ్ తెలిపారు. మరో ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ విధించామన్నారు. మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ యాదవ్‌ను విధుల నుంచి తొలగించడంతోపాటు అదనపు మున్సిపల్ కమిషనర్ రోహిత్ సిస్సోనియా, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ ఇంజనీర్ (ప్రజా రోగ్యం) సంజీవ్ శ్రీవాస్తవను సస్పెండ్ చేసినట్లు సీఎం ఎక్స్‌లో ప్రకటించారు.

మనీ లాండరింగ్ కేసులో... గుజరాత్ ఐఏఎస్ అధికారి అరెస్ట్

అహ్మదాబాద్: లంచానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో గుజరాత్‌లో ఓ ఐఏఎస్ అధికారిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అరెస్ట్ చేసింది. 2015 బ్యాచ్ ఐఏఎస్ అయిన రాజేంద్ర కుమార్ పటేల్ సురేంద్రనగర్ కలెక్టర్‌గా పనిచేస్తుండగా వారం క్రితం హఠాత్తుగా ఎటువంటి పోస్ట్ ఇవ్వకుండానే ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది. మోరి తదితరులపై నమోదైన ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఈసీఐఆర్) ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసు దర్యాప్తు చేస్తోంది. ఈడీ ఫిర్యాదు మేరకు గుజరాత్ ఏసీబీ వేరుగా పటేల్, ఆయన వ్యక్తిగత సహాయకుడు జయరాజ్ ఝాలా తదితరులపై కేసు నమోదు చేసింది. డిసెంబర్ 23వ తేదీన మోరీ ఇంట్లో ఈడీ సోదాలు జరపగా రూ.67.5 లక్షలు దొరికాయి. అదంతా లంచం సొత్తేనని విచారణలో మోరి అంగీకరించాడు. భూ వినియోగానికి సంబంధించిన దరఖాస్తులను త్వరితంగా పరిష్కరించినందుకు గాను లంచం తీసుకుంటున్నట్లు అతడు వెల్లడించాడు. దర్యాప్తు మరింత చేపట్టిన ఈడీ..ఈ మొత్తం వ్యవహారంలో కలెక్టర్ సహా ఆ కార్యాలయంలోని అధికారుల అందరి ప్రమేయం ఉన్నట్లు తేల్చింది. వీరు భూమి చదరపు మీటర్ చొప్పున లెక్కకట్టి మరీ లంచం తీసుకుని లంచం తీసుకుంటున్నట్లు వెల్లడైంది. ఈ మేరకు శుక్రవారం ఈడీ బృందం రాజేంద్ర కుమార్ పటేల్‌ను అరెస్ట్ చేసింది.

సబ్ వే రైల్లో వార్తా పత్రికను చదువుతున్న మమ్దానీ

సుపరిపాలనే నా ఎజెండా

- ప్రజలకు మెరుగైన జీవితం అందించడమే లక్ష్యం
- ఎలాంటి సవాళ్లకైనా సిద్ధమే.. ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదు
- న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ స్పష్టీకరణ
- మేయర్‌గా ప్రమాణ స్వీకారం

న్యూయార్క్: నగర ప్రజల జీవనాన్ని మరింత సులభతరం చేయడం, వారికి మెరుగైన జీవితాన్ని అందించడమే లక్ష్యంగా మెరుగైన పరిపాలన సాగిస్తానని న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ ప్రకటించారు. విస్తృతంగా, సాహసోపేతంగా, ధైర్యంగా తన పాలన సాగుతుందని స్పష్టంచేశారు. న్యూయార్క్ అభివృద్ధే, ప్రజల సంక్షేమమే తన అసలైన ఎజెండా అని తేల్చిచెప్పారు. మమ్దానీ న్యూయార్క్ 112వ మేయర్‌గా సిటీ హాల్ ఎదుట గురువారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. సెనేటర్ బెర్నీ శాండర్స్ ఆయనతో ప్రమా ణం చేయించారు. ఈ సందర్భంగా న్యూయార్క్ ప్రజలను ఉద్దేశించి మమ్దానీ 25 నిమిషాలపాటు ప్రసంగించారు. ఉగాండా రాజధాని కంపాలా నుంచి భారత రాజధాని న్యూఢిల్లీ దాకా ఉన్న తన కుటుంబ సభ్యులు, బంధువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తల్లిదండ్రులు, భార్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి తోడ్పాడు వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని ఉద్ఘాటించారు. మేయర్‌గా కార్యాచరణ ఈరోజే ఆరంభిస్తున్నానని చెప్పారు. తన ప్రయత్నాల్లో ప్రతిసారీ విజయం సాధించలేకపోయినా సరే.. ప్రయత్నం చేసే ధైర్యం లేదన్న నింద తనకు వద్దని పేర్కొన్నారు. ప్రజలకు భద్రత, తక్కువ ఖర్చుతో కూడిన జీవితం అందించడమే ధ్యేయమని స్పష్టంచేశారు. జనం ఆకాంక్షల మేరకు పని చేస్తామన్నారు. కార్పొరేట్ శక్తుల దురాశను కచ్చితంగా ఎదుర్కొంటామని తేల్చి చెప్పారు. అన్ని రకాల సవాళ్లకు సిద్ధంగా ఉన్నామని, ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు.

ఇరాన్‌లో వెల్లువెత్తిన ప్రజాగ్రహం

- కరెన్సీ విలువ తగ్గిపోవడం, ధరల పెరుగుదలపై ఆందోళన
- దేశవ్యాప్తంగా నిరసన, హింసాకాండ
- ఘర్షణల్లో ఏడుగురి మృతి
- సుప్రీం లీడర్ ఖమేనీ తక్షణమే దిగిపోవాలని జనం డిమాండ్

టెహ్రాన్: ఇరాన్ ఆర్థిక వ్యవస్థ దారుణంగా పతనం కావడం, అమెరికా డాలర్‌తో ఇరానియన్ రియాల్ విలువ భారీగా పడిపోవడం, తద్వారా ధరలు ఎగబాకడం, జీవన వ్యయం పెరిగిపోవడం పట్ల జనం అసంతృప్తితో రగిలిపోతున్నారు. దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి, ప్రభుత్వ తీరుపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. గత ఆరు రోజులుగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇది క్రమంగా జెన్‌జీ ఉద్యమంగా రూపుదాలుస్తుండడం ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తోంది. ఈ ఉద్యమంలో యువత చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రధాన నగరాలు అట్టుడికిపోతున్నాయి. ప్రభుత్వ వాహనాలను దహనం చేస్తున్నారు. సుప్రీం లీడర్ అయాతొల్లా అలీ ఖమేనీ తక్షణమే పదవి నుంచి దిగిపోవాలని పట్టుబడుతున్నారు. బుధవారం, గురువారం నాలుగు నగరాల్లో నిరసనకారులకు, భద్రతా సిబ్బంది మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో కనీసం ఏడుగురు మరణించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం పట్టణాల నుంచి పల్లెలకు పాకుతోంది. మరోవైపు నిరసనకారులపై ఇరాన్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. భద్రతా దళాలు విరుచుకుపడుతున్నాయి. దాంతో రాజధాని టెహ్రాన్‌లో పరిస్థితి కొంత అదుపులోకి వచ్చినప్పటికీ ఇతర ప్రాంతాలకు ఉద్యమం విస్తరిస్తోంది. ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చాలని, ధరలు తగ్గించాలని జనం డిమాండ్ చేస్తున్నారు. వ్యాపార వర్గాలు సైతం ఈ పోరాటానికి అండగా నిలుస్తున్నాయి.

పాతాళానికి రియాల్ విలువ

డాలర్‌తో పోలిస్తే రియాల్ విలువ రోజురోజుకీ పడిపోతోంది. ప్రస్తుతం ఒక డాలర్ విలువ 42,125 రియాల్స్‌గా నమోదయ్యింది. ఇటీవలి కాలంలో ఇదే కనిష్టం. ఇరాన్‌పై అమెరికాతోపాటు పశ్చిమ దేశాల కఠిన ఆంక్షల ఫలితంగానే ఈ దుస్థితి ఏర్పడిందని నిపుణులు చెబుతున్నారు. ఇరాన్‌లో 2022 తర్వాత ప్రజా ఉద్యమం రగులుకోవడం ఇదే మొదటిసారి. అప్పట్లో హిజాబ్ ధరించనందుకు 22 ఏళ్ల మాషా అమీనీ అనే యువతిని పోలీసులు నిర్బంధించారు. ఆమె పోలీసు కస్టడీలో గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందడం సంచలనం సృష్టించింది. దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరిగాయి. పెద్ద ఎత్తున హింసాకాండ చోటుచేసుకుంది. ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి కనిపిస్తోంది.

నిరసనకారుల వద్ద అక్రమ ఆయుధాలు

భద్రతా సిబ్బంది దాడిలో ఏడుగురు మరణించడం పట్ల జనం మండిపడుతున్నారు. తమ పోరాటం ఉధృతం చేస్తామని తేల్చిచెబుతున్నారు. గురువారం లారెస్తాన్ ప్రావిన్స్‌లోని అజ్నా సిటీలో నిరసన కార్యక్రమం హింసాత్మకంగా మారింది. పోలీసుల కాల్పుల్లో ముగ్గురు మరణించారు. బక్తియారీ ప్రావిన్స్‌లోని లార్డెగాన్ నగరంలోనూ కాల్పుల్లో ఇద్దరు నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. ఇస్ఫాహాన్ ప్రావిన్స్‌లో ఉన్న ఫులద్ షహర్‌లో ఒకరు బలయ్యారు. మరోవైపు జనం దాడిలో ఇద్దరు పారామిలటరీ గార్డులు మృతిచెందినట్లు అధికారులు చెప్పారు. కొహదస్త్ నగరంలో 20 మందిని పోలీసులు అరెస్టు చేశారు. పలువురు నిరసనకారుల వద్ద అక్రమ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు.

విదేశీ జోక్యాన్ని సహించం: ఇరాన్

ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి తిప్పికొట్టారు. తమ దేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని తేల్చిచెప్పారు. తమ సమస్యలను శాంతియుతంగా చర్చలతో పరిష్కరించుకొనే సామర్థ్యం తమకు ఉందన్నారు. ఇరాన్ వ్యవహారాల్లో అనవసరంగా కలుగజేసుకోవాలని చూడడం సరైంది కాదని సూచించారు. ఇతర దేశాలు ఈ విషయం గుర్తించాలని పరోక్షంగా అమెరికాను హెచ్చరించారు. ఇరాన్‌లో అలజడికి అమెరికా, ఇజ్రాయెల్ దేశాలే కారణమని ఇరాన్ అత్యున్నత జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ లారిజానీ ఆరోపించారు. తమ అంతర్గత వ్యవహారాల్లో తలదూరిస్తే అమెరికా అంతిమంగా ప్రయోజనాలే దెబ్బతింటాయని స్పష్టంచేశారు. గత ఏడాది జూన్‌లో ఇరాన్‌లోని అణు కేంద్రాలపై అమెరికా సైన్యం దాడులకు దిగిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

చర్చలకు సిద్ధమన్న ప్రభుత్వం

ఇరాన్ కరెన్సీ విలువ పడిపోకుండా కాపాడే విషయంలో తాను చేయగలిగింది ఏమీ లేదని అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సంకేతాలిచ్చారు. పరిస్థితి త్వరలోనే చక్కబడుతుందని, ప్రజలు శాంతించాలని కోరారు. నిరసనకారులతో చర్చలకు సిద్ధంగా ఉన్న ట్లు ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఘర్షణలో మృతిచెందినవారి అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు. సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీకి చావు తప్పదంటూ ఈ సందర్భంగా జనం నినాదాలు చేశారు.

హద్దు మీరితే జోక్యం: ట్రంప్

శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నవారిపై ఆయుధాలు ప్రయోగిస్తే తాము జోక్యం చేసుకోక తప్పదని ట్రంప్ ఇరాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు సోషల్ మీడియాతో పోస్టు చేశారు. ప్రజా ఉద్యమం పట్ల ప్రభుత్వం సంయమనం పాటించాలని సూచించారు. ప్రజలపై హద్దు మీరి ప్రవర్తిస్తే తాము రంగంలోకి దిగాల్సి వస్తుందన్నారు. నిరసనకారులను కాపాడుకుంటామన్నారు. అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

మేమంతా నీ గురించే ఆలోచిస్తున్నాం

- జైల్లో ఉన్న ఉమర్‌కు మమ్దానీ సందేశం
- ఉమర్ విడుదల కోరుతూ భారత రాయబారికి అమెరికా ప్రతినిధులు లేఖ
- అభ్యంతరం తెలిపిన వీహెచ్‌పీ, బీజేపీ


ఉమర్ ఖలీద్

న్యూయార్క్: ఢిల్లీ అల్లర్ల కేసులో జైలులో ఉన్న ఉద్యమకారుడు ఉమర్ ఖలీద్‌కు అమెరికాలోని న్యూయార్క్ నూతన మేయర్ జొహ్రాన్ మమ్దానీ మద్దతు తెలపడం తీవ్ర వివాదం రేపుతోంది. 'డియర్ ఉమర్, విద్వేషం, చేదు అనుభవం గురించి నువ్వు చెప్పిన మాటలను, అది ఒక వ్యక్తిని పూర్తిగా దహించి వేయకుండా చూసుకోవడం ఎంత ముఖ్యమో నువ్వు వివరించిన తీరును నేను తరచూ గుర్తు చేసుకుంటూ ఉంటాను. మీ తల్లిదండ్రులను కలుసుకున్నందుకు నాకు చాలా సంతోషం వేసింది. మేమంతా నీ గురించే ఆలోచిస్తున్నాం'అని ఆ నోట్‌లో ఉంది. మమ్దానీ స్వయంగా రాసి సంతకం చేసిన ఆ నోట్‌ను ఆయన భాగస్వామి బనోజ్యోత్స్న లాహరి ఎక్స్‌లో.. 'జైళ్లు ఒంటరిని చేయడానికి ప్రయత్నిస్తే మాటలు ప్రయాణిస్తాయి. ఉమర్ ఖలీద్‌కు జొహ్రాన్ మమ్దానీ ఇలా రాశారు..'అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేశారు. ఢిల్లీలో 2020లో చెలరేగిన అల్లర్లలో 53 మంది ప్రాణాలు కోల్పోగా 700 మంది క్షతగాత్రులయ్యారు. ఈ గొడవలకు ఖలీద్, తదితరులు కుట్ర పన్నారనే ఆరోపణలపై అధికారులు కఠినమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం(ఉపా)తోపాటు ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

భారత రాయబారికి ప్రజా ప్రతినిధులు లేఖ

ఉమర్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ అమెరికా చట్ట సభల ప్రతినిధులు 8 మంది అక్కడి భారత రాయబారి వినయ్ క్వాత్రా ఒక లేఖ రాశారు. '2020 నాటి ఢిల్లీ హింసకు సంబంధించి అరెస్టయిన ఉమర్ ఖలీద్ సహా పలువురి సుదీర్ఘ నిర్బంధంపై ఆందోళనను వ్యక్తం చేస్తున్నాం. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా, స్వేచ్ఛ, చట్టబద్ధత, మానవ హక్కులను కాపాడాల్సిన బాధ్య ఉంది. ఇదే ఉద్దేశంతో ఖలీద్ నిర్బంధం అంశాన్ని ప్రస్తావిస్తున్నాం. ఉమర్ ఖలీద్ ఐదేళ్లుగా బెయిల్ లేకుండా జైలులో ఉండటం అంతర్జాతీయ ప్రమాణాలకు విరుద్ధమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు'అని వారు అందులో పేర్కొన్నారు.

అప్పుడెందుకు మాట్లాడలేదు?: వీహెచ్‌పీ

ఉమర్ ఖలీద్‌ను విడిచిపెట్టాలంటూ న్యూయార్క్ నూతన మేయర్ మమ్దానీ, అమెరికా ప్రజా ప్రతినిధులు చేసిన వినతిపై బీజేపీ, వీహెచ్‌పీ తీవ్రంగా అభ్యంతరం తెలిపాయి. భారత్ విభజన గురించి మాట్లాడిన నేరగాడికి మద్దతివ్వడం ఖురాన్‌ను అగౌరవపర్చడమే అవుతుందని వీహెచ్‌పీ వ్యాఖ్యానించింది. ఖురాన్‌పై ప్రమాణం చేసిన మమ్దానీ, ఉమర్ ఖలీద్‌కు మద్దతు తెలపడం ద్వారా ఆ ఖురాన్‌ను అవమానించారని పేర్కొంది. బీజేపీ కూడా మమ్దానీ నోట్‌పై అభ్యంతరం వ్యక్తం చేసింది. మమ్దానీతోపాటు అమెరికా చట్టసభల ప్రతినిధులు భారత్ అంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవడం తగదని హితవు పలికింది.

గిన్నిస్ హ్యాట్రిక్ సాధించిన అహ్మదాబాద్ ఫ్లవర్ షో

అత్యద్భుతమని కొనియాడిన ప్రధాని మోదీ

అహ్మదాబాద్: గుజరాత్ అంతర్జాతీయ ఫ్లవర్ షో మరోసారి తన సత్తా చాటింది. సబర్మతి నదీతీరంలో అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న 14వ ఫ్లవర్ షో వరుసగా మూడోసారి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ దక్కించుకుంది. ఈ ఏడాది ఏకంగా రెండు ప్రపంచ రికార్డులను సాధించింది. 10 లక్షల పుష్పాలతో తయారు చేసిన ప్రపంచంలోనే అతి పెద్ద బొకేతోపాటు, అత్యధిక సందర్శకుల రికార్డును కూడా నెలకొల్పింది. ఈ ప్రదర్శన అత్యద్భుతమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. 'అహ్మదాబాద్ ఫ్లవర్ షో ఆకర్షణీయంగా ఉంది. మంత్ర ముగ్ధులను చేస్తోంది. ఇది సృజనాత్మకతతోపాటు ప్రజల భాగస్వామ్యానికి అద్భుతమైన ఉదాహరణ. ఇది నగరం స్ఫూర్తిని, ప్రకృతి పట్ల ప్రేమను ప్రతిబింబించింది.'అని ప్రధాని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈవెంట్ చిత్రాలను కూడా షేర్ చేశారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సైతం ఫ్లవర్ షో విశేషాలను ఎక్స్‌లో పంచుకున్నారు.

మన పొరుగున దుష్టులున్నారు

నీళ్లివ్వాలంటే కుదరదు: మంత్రి జైశంకర్

చెన్నై: మన పొరుగున దుష్టులున్నాయని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో పౌరులను కాపాడుకొనే హక్కు ప్రభుత్వానికి కచ్చితంగా ఉందని అన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సాహించినంత కాలం నీటిలో మనల్ని వాటా అడిగే హక్కు పొరుగు దేశానికి లేదని స్పష్టంచేశారు. అదే సమయంలో మంచి పొరుగువాళ్లను మనం అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. పెట్టుబడులు పెడతామని, వనరులు పంచుకుంటామని, అవసరమైన సాయం అందిస్తామని పేర్కొన్నారు. శ్రీలంక ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు 4 బిలియన్ డాలర్లు ఇచ్చామని గుర్తుచేశారు. మిత్రదేశాలకు కరోనా ఉధృతి సమయంలో వ్యాక్సిన్లు అందజేశామని వెల్లడించారు. ఇబ్బందుల్లో చిక్కుకున్న ఉక్రెయిన్‌కు ఇంధనం, ఆహారం సరఫరా చేశామని తెలిపారు. శుక్రవారం ఐఐటీ–మద్రాసులో ఓ కార్యక్రమం సందర్భంగా జైశంకర్ మాట్లాడారు. ''దౌత్యం అంటే సులభంగా అర్థం కాని రాకెట్ సైన్స్ అనుకోవద్దు. అది కనీస విచక్షణా జ్ఞానానికి సంబంధించినది. మన పొరుగువాళ్లు మంచివాళ్లు, ఎవరికీ హాని తలపెట్టనివాళ్లు అయితే వారి పట్ల మన ప్రవర్తన దయతో కూడుకొని ఉంటుంది. వారికి సాయం అందించడానికి ఎలాంటి సంకోచం ఉండదు. అదే మన సహజ ప్రవృత్తి. ఒకవేళ పొరుగువాళ్లు చెడ్డవాళ్లు అయితే వారిపట్ల మన ప్రవర్తన కూడా సరిగ్గా అదే రీతిలో ఉంటుంది. మంచివాళ్లతో స్నేహ సంబంధాలు నిర్మించుకోవడానికి ప్రయత్నిస్తాం. అవతలి వ్యక్తులు చెడ్డవాళ్లు అని తెలిసినప్పుడు స్నేహం చేయలేం. ఇప్పుడు మన పొరుగుదేశం పట్ల అలాగే వ్యవహరిస్తున్నాం''అని జైశంకర్ స్పష్టంచేశారు. పొరుగుదేశం మనపైకి ఉద్దేశపూర్వకంగా ఉగ్రవాదులను ఎగదోస్తూ ఉంటే.. ఆ ముష్కర మూకల నుంచి మనల్ని పౌరుల్ని రక్షించుకొనే హక్కు మనకు ఉంది. ఆ హక్కును తప్పనిసరిగా వాడుకుంటాం. ఎలా వాడుకోవాలన్నది మన ఇష్టం. ఇతరులెవరూ మనల్ని నిర్దేశించలేరు. మనల్ని కాపాడుకోవడానికి ఏం చేయాలో మనకు తెలుసు. కానీ, పొరుగు దేశం దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ ఉంటే నీళ్లు పంచుకోవడం ఎలా సాధ్యం'' అని ప్రశ్నించారు.

హైకోర్టు నిర్మాణ పనులను పరిశీలించిన సీజే

తాడికొండ: రాజధాని అమరావతిలో నిర్మాణంలో ఉన్న హైకోర్టు భవనాలను శుక్రవారం హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ పరిశీలించారు. సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు హైకోర్టు నిర్మాణం తీరును, జడ్జిలు, ఇతర నివాసాలతో పాటు ఆయా నిర్మాణాలకు సంబంధించిన ప్లాన్‌ని వివరించారు. జ్యుడీషియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌లో భాగంగా నిర్మించిన నమూనా బంగ్లాను చూపించి డిజైన్లను వివరించారు. 5 ఎకరాల్లో పిచుకలపాలెంలో నిర్మిస్తున్న జ్యుడీషియల్ అకాడమీ ప్లాన్‌ను కూడా వివరించారు. సీజే వెంట సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ నరసింహ, హైకోర్టు జడ్జి జస్టిస్ రఘునందనరావు తదితరులు ఉన్నారు.

వృద్ధురాలు సజీవ దహనం

మాణిక్యం(ఫైల్)

కోటవురట్ల: చలి నుంచి కాపాడుకునేందుకు ఏర్పాటు చేసిన కుంపటి ఓ వృద్ధురాలి ప్రాణాలను బలిగొంది. ఎస్‌ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలోని కైలాసపట్నానికి చెందిన వంకల మాణిక్యం(73)కు చలివేయకుండా గురువారం రాత్రి ఆమె మంచం కింద కుమార్తె పద్మ కుంపటి పెట్టింది. రాత్రి 9 గంటల సమయంలో వృద్ధురాలి చీర కుంపటిలో పడి నిప్పంటుకుంది. మంటలు చెలరేగి తాటాకు పాకకు వ్యాపించి, పూర్తిగా దగ్ధమైంది. మంటల్లో కాలిపోతూ వృద్ధురాలు కేకలు వేయడంతో ఆమె కుమార్తె పద్మ, స్థానికులు వెళ్లి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే పూర్తిగా కాలిపోవడంతో వృద్ధురాలు మృతి చెందింది. ఆమె పెద్ద కుమారుడు సూర్యారావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

జగ్గంపేట: అప్పుల బాధ తాళలేక అన్నదాత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గుర్రంపాలెంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముప్పల అప్పలరాజు(26) రెండేళ్లుగా పది ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నాడు. ఆశించిన దిగుబడులు రాక పెట్టిన పెట్టుబడి పోయి తీవ్ర అప్పుల పాలయ్యాడు. ప్రభుత్వం నుంచి కనీస మద్దతు లభించలేదు. రుణదాతల నుంచి ఒత్తిళ్లు అధికమవడంతో 6 లక్షలకు పైగా చేసిన అప్పులు తీర్చే దారి కనిపించక తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ప్రాణాపాయంలో ఉన్న అప్పలరాజును కుటుంబ సభ్యులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మరణించాడు. మృతుడి తండ్రి వీర్రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అరకు ఏరియా ఆస్పత్రిలో పసికందు మృతదేహం

అరకులోయ టౌన్ (అల్లూరి సీతారామరాజు జిల్లా): అరకులోయ ఏరియా ఆస్పత్రి అత్యవసర విభాగం బాత్‌రూమ్‌లో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పసికందును విడిచి వెళ్లారు. శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో పారిశుద్ధ్య కార్మికులు మరుగుదొడ్లు శుభ్రం చేస్తున్న సమయంలో పసికందు మృతదేహాన్ని గుర్తించి ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో సూపరింటెండెంట్ డాక్టర్ రాము పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గుంటూరులో నేటి నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు

దేశ, విదేశాల నుంచి తరలిరానున్న ప్రముఖులు

కవులు, భాషావేత్తలకు సన్మానాలు

తెలుగు సంస్కృతిని చాటేలా కార్యక్రమాలు

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరులో శనివారం నుంచి మూడురోజులు జరిగే మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుంటూరు–ప్రత్తిపాడు ప్రధాన మార్గంలో హైవే పక్కన ఉన్న శ్రీసత్యసాయి స్పిరిచ్యువల్ సిటీలో ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఈ మహాసభలు నిర్వహించనున్నారు. నందమూరి తారకరామారావు పేరుతో ఏర్పాటుచేసిన ప్రధాన వేదికపై సభాకార్యక్రమాలు జరగనున్నాయి. ఐదు ఉపవేదికలు.. శ్రీనాథ కవి వేదికపై సదస్సులు, శ్రీజాషువా కరుణశ్రీ వేదికపై కవి సమ్మేళనం, శ్రీకొప్పరపు కవుల వేదికపై అవధానాలు, శ్రీతూము నరసింహదాసు వేదికపై ఆధ్యాత్మిక కార్యక్రమాలు, డాక్టర్ ఘంటసాల–డాక్టర్ ఎస్పీ బాలు వేదికపై పాడనా తెలుగుపాట కార్యక్రమం నిర్వహిస్తారు. 23 భాషా ప్రక్రియలు, ఆధ్యాత్మిక వేదికలపై యజ్ఞయాగాదులు, పాడరా తెలుగుపాట గీతాలాపన, ప్రాచీన నాటకాలు, హస్తకళలు, కూచిపూడి నృత్యం, బుర్రకథ, హరికథలు, సాహితీ, సాంస్కృతిక రూపకాలు ప్రదర్శించనున్నారు. 350 మంది తెలుగు ప్రముఖుల ఫ్లెక్సీలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. 42 దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యే ఈ మహాసభల్లో పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. 60 విద్యాసంస్థలకు చెందిన 25 వేలమంది విద్యార్థులు సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. వెయ్యిమంది వలంటీర్లు సేవలు అందిస్తున్నారు.

మూడురోజుల మహాసభల్లో..

- శనివారం 10 గంటలకు ప్రధానవేదికపై ప్రపంచ తెలుగు మహాసభలను సుప్రీం కోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ ప్రారంభిస్తారు. వెయ్యిమంది గాయనీ, గాయకులచే అన్నమయ్య కీర్తనల సహస్రగళార్చన, కూచిపూడి నృత్యనీరాజనం ప్రదర్శిస్తారు. సాయంత్రం వివిధ రంగాల ప్రముఖులకు ఆంధ్రశ్రీ–పూర్ణకుంభ పురస్కారాలు ప్రదానం చేస్తారు.
- ఆదివారం ఉదయం తెలుగు వెలుగుల సభకు మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్‌బీర్ గోకుల్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. సాయంత్రం తెలుగువైభవ సభ, ఆంధ్ర సారస్వత సేవాపురస్కార ప్రదానోత్సవం నిర్వహిస్తారు.
- సోమవారం ఉదయం ఆంధ్రమేవ జయతే సభకు సీఎం చంద్రబాబునాయుడు, గోవా గవర్నర్ అశోక్‌గజపతిరాజు ముఖ్య అతిథులుగా హాజరవుతారు. 3వ ప్రపంచ తెలుగు మహాసభల పోస్టల్ కవర్ ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం మన తెలుగుభాష–అమృతభాష సభలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ప్రసంగిస్తారు. సాయంత్రం ముగింపు కార్యక్రమంలో సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొంటారు.

శ్రీవారిని దర్శించుకున్న న్యాయమూర్తులు

తిరుమల శ్రీవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్ చందొర్కర్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా, టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలు అందజేశారు. కాగా, జస్టిస్ ప్రవీణ్‌కుమార్ శ్రీకాళహస్తిలోని జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని కూడా దర్శించుకున్నారు. – తిరుమల/శ్రీకాళహస్తి

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్ చందొర్కర్

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్ కుమార్

ముక్కంటి సన్నిధిలో బాంబే హైకోర్టు జడ్జి

జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంతోష్ బీ చపాలగాంకర్ శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద ఆయన్ను వేదపండితులు ఆశీర్వదించగా, అధికారులు అమ్మవార్ల జ్ఞాపిక అందజేశారు. – శ్రీకాళహస్తి

కోనసీమ కలెక్టర్‌కు తప్పిన ప్రమాదం

కయాకింగ్ పడవ ఒరిగిపోవడంతో నీటిలో పడిన కలెక్టర్ మహేశ్

వెంటనే రక్షించిన గజ ఈతగాళ్లు

పడవ అదుపుతప్పి నీటిలో పడిపోతున్న కలెక్టర్ మహేశ్‌కుమార్

కొత్తపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేశ్‌కుమార్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. సంక్రాంతి సందర్భంగా బొబ్బర్లంక–లొల్ల ప్రధాన పంట కాలువలో ఏటా డ్రాగన్ పడవ పోటీలు నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మహేశ్‌కుమార్, ఎస్పీ రాహుల్ మీనా, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తదితరుల పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం కాలువలో ట్రయల్ రన్ నిర్వహించారు. కలెక్టర్ మహేశ్ స్వయంగా కయాకింగ్ పడవను నడిపారు. కొంతదూరం వెళ్లాక పులిదిండి వద్ద పడవ అదుపు తప్పి ఒరిగిపోవడంతో ఆయన కాలువలో పడిపోయారు. వెంటనే గజ ఈతగాళ్లు అప్రమత్తమై కలెక్టర్‌ను రక్షించి మరో బోటులోకి ఎక్కించారు. దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

టిప్పర్ లారీ బీభత్సం

భర్త మృతి, భార్య, పిల్లలకు గాయాలు

స్కూల్ పిల్లలకు తృటిలో తప్పిన ప్రమాదం

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): ఎన్టీఆర్ జిల్లా గుంటుపల్లి ఖాజీఎట వద్ద బూడిద రవాణా లారీ బీభత్సం సృష్టించింది. 65వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం స్కూటీని ఢీకొట్టింది. అంతటితో ఆగకుండా స్కూల్ పిల్లలతో వెళుతున్న ఆటోను సైతం ఢీకొని డివైడర్ పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో స్కూటీపై వెళుతున్న వ్యక్తి మృతి చెందగా, ఆయన భార్య, కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. తెలంగాణలోని మధిరకు చెందిన వెల్లంకి బాబురావు (55) తన భార్య మరియమ్మ, కుమారుడు వంశీతో కలిసి స్కూటీపై ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి బంధువుల ఇంటికి వెళుతున్నారు. ఖాజీపేట వద్ద డాన్ బాస్కో స్కూల్ సమీపంలో విజయవాడ నుంచి వెళుతున్న బూడిద టిప్పర్ లారీ స్కూటీని వెనుకవైపు ఢీకొట్టి, డివైడర్ పైకి ఎక్కగా, స్కూటీ లారీ కిందకు దూసుకుపోయింది. స్కూటీ నడుపుతున్న బాబురావు లారీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. భార్య మరియమ్మ, కుమారుడు వంశీ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులతో వస్తున్న ఆటోను సైతం టిప్పర్ లారీ ఢీకొనగా, అదృష్టవశాత్తు ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులు, డ్రైవరుకు ఎటువంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భారత ప్రభుత్వం
పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
ప్రాంతీయ కార్యాలయం
1వ అంతస్తు, అడిషినల్ ఆఫీస్ బ్లాక్ ఫర్ GPOA, శాస్త్రి భవన్,
హడ్డోస్ రోడ్, నుంగంబాక్కం, చెన్నై–600 006
F.No.A140261/ROCHN/NSC-RA&Consult/2025/1898 తేదీ : 17 డిసెంబర్, 2025
ఉద్యోగ ప్రకటన నం. 04/2025
విషయం : ప్రాంతీయ కార్యాలయం, పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పు, చెన్నై పరిధిలోని **ఉప కార్యాలయం, విజయవాడలో** కాంట్రాక్చువల్ ప్రాతిపదికన (i) **రీసెర్చ్ అసోసియేట్** మరియు (ii) **కన్సల్టెంట్ 'A'** (నాన్ సైంటిఫిక్ కన్సల్టెంట్) నియామకం కోసం ప్రకటన.
రీసెర్చ్ అసోసియేట్స్ కోసం రూ. 40,000/–, కన్సల్టెంట్ 'A' (నాన్ సైంటిఫిక్ కన్సల్టెంట్ కోసం రూ. 60,000/– కన్సాలిడేటెడ్ నెలవారీ చెల్లింపుపై ప్రాంతీయ కార్యాలయం, పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పు, చెన్నై పరిధిలోని **ఉప కార్యాలయం, విజయవాడ** వద్ద కాంట్రాక్చువల్ ప్రాతిపదికన **(i) రీసెర్చ్ అసోసియేట్** మరియు **(ii) కన్సల్టెంట్ 'A'** (నాన్ సైంటిఫిక్ కన్సల్టెంట్) ప్రతిది ఒక ఉద్యోగం నియామకం కోసం దరఖాస్తులు కోరబడుతున్నవి. ఉద్యోగ సర్క్యులర్‌కి సంబంధించి పూర్తి వివరాలు పర్యావరణం, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ వెబ్‌సైట్ **www.moef.nic.in** లోని **link Circular** క్రింద లభిస్తాయి. ఆసక్తి గల దరఖాస్తుదార్లు అనుబంధం–Iలోని ప్రొఫార్మా ప్రకారం దరఖాస్తులు దాఖలు చేయవలెను. దరఖాస్తులను దిగువ వారికి పంపవలెను.
ది అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ (సెంట్రల్)
ఉప కార్యాలయం, విజయవాడ
పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
గ్రీన్ హౌస్, గోపాలరెడ్డి రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్–520010
దరఖాస్తు స్వీకరణకు ఆఖరి తేదీ : వార్తా పత్రికలో ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 21 రోజులు.
సం/– (ఎస్.యువరాజ్)
డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్(C) &
ప్రధాన కార్యాలయం
CBC 13134/11/0006/2526

ముంచిన మద్యం మత్తు

వృద్ధుడి దారుణ హత్య

హత్యకు గురైన జయంపు కృష్ణయ్య

బేస్తవారిపేట: మద్యం మత్తులో వృద్ధుడిని దారుణంగా హత్య చేసిన ఘటన శుక్రవారం ప్రకాశం జిల్లాలో వెలుగు చూసింది. స్థానిక బేస్తవారిపేట బీసీకాలనీలో కొమరోలు చిన్న రంగయ్య, తర్లుపాడు మండలం తాడివారిపల్లెకు చెందిన జయంపు కృష్ణయ్య (68) గత నాలుగు నెలలుగా బీసీకాలనీలో ఒకే ఇంట్లో ఉంటున్నారు. పగలంతా ఎవరి పనులు వారు చేసుకుంటూ సాయంత్రం ఇంటికి చేరగానే రోజూ మద్యం తాగి అరుచుకునేవారు. అయితే గత రెండురోజులుగా చిన్నరంగయ్య కనిపించడం లేదు. అనుమానం వచ్చి ఎదురింటి వారు ఇంట్లోకి వెళ్లి చూశారు. మద్యం ఎక్కువై గొంతు ఎండిపోయి ఏమైనా జరిగి ఉంటుందా అనే అనుమానంతో చిన్నరంగయ్య దగ్గరి బంధువులకు సమాచారం అందించారు. అనంతరం దుప్పటి తీయగా మంచం మీద కృష్ణయ్య మృతదేహం ఉంది. రెండు చేతులు, మూతి, చేతి మణికట్టు వద్ద దారుణంగా నరికి చంపేసినట్లు గుర్తించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా మార్కాపురం డీఎస్పీ నాగరాజు, సీఐ మల్లికార్జున, ఎస్‌ఐ రవీంద్రారెడ్డి, ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. రెండు రోజులుగా కనిపించని చిన్న రంగయ్య కోసం గాలిస్తున్నారు.

కుమారుడిని హతమార్చిన తండ్రి

మద్యానికి బానిసై హద్దు దాటిన కుమారుడి వేధింపులు

వెంకటాచలం: విచ్చలవిడి మద్యం అమ్మకాలు కుటుంబాల్లో చిచ్చురేపుతున్నాయి. మరి కొన్ని కుటుంబాలకు పెద్ద దిక్కును దూరం చేస్తున్నాయి. చివరికి మద్యం మత్తులో వారు చేస్తున్న ఆగడాలు, విధ్వంసాలు భరించలేక ప్రాణాలు తీసే స్థాయికి చేరుతున్నాయి. తాజాగా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం కంటేపల్లిలో తండ్రి చేతిలోనే మద్యానికి బానిసైన కుమారుడు గురువారం రాత్రి హతమయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం కంటేపల్లి గ్రామానికి చెందిన దాసరి చిన రమణయ్య పెద్ద కుమారుడు రఘురామయ్య(45) మద్యానికి బానిసై నిత్యం కుటుంబ సభ్యులతో గొడవపడేవాడు. గురువారం రాత్రి కూడా రఘురామయ్య కుటుంబ సభ్యులతో గొడవపడుతుండగా అడ్డుకోబోయిన తండ్రి చిన రమణయ్యపై తిరగబడ్డాడు. ఈ వివాదం పెరగడంతో చిన రమణయ్య కత్తితో రఘురామయ్యపై దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావమై మృతి చెందాడు. విషయాన్ని కుటుంబ సభ్యులు గోప్యంగా ఉంచి గుండెపోటుతో మృతి చెందినట్టు చెప్పి, అంత్యక్రియలు చేసేందుకు సిద్ధమయ్యారు. సమాచారం పోలీసులకు తెలియడంతో అంత్యక్రియలను అడ్డుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. హతుడి భార్య ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడు మృతి

దుకాణం వద్ద ఆందోళనకు దిగిన గ్రామస్తులు

మృతి చెందిన దారా జగదీష్

తాడికొండ: గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం వైన్‌షాపు వద్ద మద్యం తాగుతూ దారా జగదీష్ (36) ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడు. స్థానికులు బంధువులకు సమాచారమివ్వగా వైన్‌షాపు ఎదుట గ్రామస్తులు ఆందోళనకు దిగారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు ఆందోళన చేయడంతో ఘటనా స్థలానికి తాడికొండ సీఐ వాసు వచ్చి సర్దిచెప్పేందుకు యత్నించారు. దుకాణ యజమానులతో చర్చల అనంతరం మృతదేహాన్ని తరలించేందుకు బంధువులు ఒప్పుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు. మృతుడు తాగిన మద్యం సీసాలు, పక్కన ఉన్న తినుబండారాలు, గ్లాసులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

KARNATAKA POWER TRANSMISSION CORPORATION LIMITED
(CIN: U40109KA1999SGC025521)
No. KPTCL/B36/1506/2019-20 తేది: 31.12.2025
నోటిఫికేషన్
1. సదరన్ రీజినల్ పవర్ కమిటీ, బెంగళూరు ద్వారా అంతర్‌రాష్ట్ర విద్యుత్తు తీసుకువెళుతున్నట్లుగా గుర్తించబడిన KPTCL కు సొంతమైన FY 2024-25 నుండి FY 2028-29 కోసం 1 నం. 110 KV SC లైన్ కోసం మరియు FY 2024-25 నుండి 2028-29 కోసం 6 నం.లు 220 KV లైన్స్ కోసం వార్షిక ట్రాన్స్‌మిషన్ చార్జీలను క్లెయిమ్ చేయడానికి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (షేరింగ్ ఆఫ్ ఇంటర్‌స్టేట్ ట్రాన్స్‌మిషన్ చార్జెస్ అండ్ లాసెస్) రెగ్యులేషన్స్, 2020తో చదువబడే విద్యుత్తు చట్టం, 2003లోని సెక్షన్ 62 & 64 కింద పిటీషన్ దాఖలు చేయబడింది.
2. ట్రాన్స్‌మిషన్ సిస్టం లబ్ధిదారులు: **(a)** కేరళ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ లిమిటెడ్ (KSEB Ltd), **(b)** తమిళనాడు ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (TANTRANSCO), **(c)** ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్, గోవా ప్రభుత్వం, **(d)** ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (TGTRANSCO) మరియు **(e)** ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (APTRANSCO), **(f)** మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ ట్రాన్స్‌మిషన్ కంపెనీ లిమిటెడ్ (MSETCL).
3. **టారిఫ్ వివరాలు:**

2025-29 బ్లాక్ కోసం ట్రాన్స్‌మిషన్ టారిఫ్
(రూ.లక్షలలో)

అస్సెట్	2024-25	2025-26	2026-27	2027-28	2028-29
అస్సెట్–1: 110 KV S/C లైన్ కొనాజి నుండి – మంజేశ్వర్ (కర్ణాటక – కేరళ)	17.87	18.78	19.75	20.78	21.84
అస్సెట్–2: 220 KV S/C లైన్ యరన్‌దనహళ్లి నుండి – హోసూర్ (కర్ణాటక – తమిళనాడు)	24.53	25.79	27.14	28.57	30.05
అస్సెట్–3: 220 KV S/C లైన్ అంబేవాడి నుండి – పోండా (కర్ణాటక – గోవా)	52.77	54.44	56.22	58.14	60.12
అస్సెట్–4: 220 KV S/C లైన్ అంబేవాడి నుండి – గ్జెల్‌డోమ్ (కర్ణాటక – గోవా)	52.77	54.44	56.22	58.14	60.12
అస్సెట్–5: 220 KV S/C లైన్ సేడం నుండి – తాండూర్ (కర్ణాటక – తెలంగాణ)	35.03	36.24	37.54	38.91	40.25
అస్సెట్–6: 220 KV S/C లైన్ కడకోల నుండి – కనియంపేట్ (కర్ణాటక – కేరళ)	178.26	173.81	169.52	165.44	161.42
అస్సెట్–7: a. 220 KV S/C లైన్ అలిపురా నుండి – రాగలపాడు (కర్ణాటక – ఆంధ్రప్రదేశ్),	24.90	0.00	0.00	0.00	0.00
b. 220 KV లైన్ సోమనముద్ర నుండి – రాగలపాడు (19.11.2024 నుండి)	177.42	300.95	291.70	282.56	273.50
మొత్తం	**563.55**	**664.46**	**658.08**	**652.54**	**647.41**

4. టారిఫ్ నిర్ధారణ కోసం చేసిన దరఖాస్తు కాపీ అప్లికేషన్ వెబ్‌సైట్ అంటే **www.kptcl.karnataka.gov.in** లో పోస్ట్ చేయబడింది.
5. అప్లికేషన్‌లో ఉన్న టారిఫ్ నిర్ధారణ కోసం ప్రతిపాదనపై ఏవేని సూచనలు మరియు అభ్యంతరములను Secretary, Central Electricity Regulatory Commission, 3rd & 4th floor, Chanderlok Building, Janpath, New Delhi - 110001 సమక్షంలో (లేదా కమిషన్ కార్యాలయం ఉన్న ఇతర చిరునామాలో), ఒక కాపీని అప్లికెంట్‌కు దాని కార్పొరేట్ ఆఫీస్ చిరునామా Kaveri Bhavan, K.G.Road, Bengaluru - 560009 కు ఈ ప్రచురణ తేదీ నుండి **30 రోజులలోగా** లబ్ధిదారులతో సహా ఎవరైనా వ్యక్తి దాఖలు చేయవలెను.

కర్ణాటక పవర్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ తరఫున
సం/–
మేనేజింగ్ డైరెక్టర్
KPTCL, కావేరి భవన్, బెంగళూరు – 560009
ప్రదేశం : బెంగళూరు
తేది : 03.01.2026

నిరాశ మిగిల్చిన 'లక్కీడిప్'

తిరుమల: లక్కీ డిప్ పేరుతో లక్షలాది మంది భక్తుల్లో ఆశలు రేకెత్తించిన టీటీడీ... అమలులో మాత్రం భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఫ్రీ దర్శనానికి అవకాశం కల్పిస్తామని ప్రకటించి, 'త్వరితగతిన దర్శనం' అంటూ విస్తృత ప్రచారం చేసినా, దర్శనానికి అనుమతి లభించిన భక్తులనే గంటల తరబడి క్యూ లైన్లలో తిప్పుతూ, కిలోమీటర్ల దూరం నడిపించడంతో తీవ్ర అవస్థలు పడ్డామని వాపోతున్నారు.

- ఎలక్ట్రానిక్ లక్కీ డిప్ విధానంలో ఎంపికైన వారిని వివిధ పాయింట్ల నుంచి వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌కు, అక్కడి నుంచి శ్రీవారి ఆలయానికి పంపుతామని టీటీడీ ప్రకటించింది. అయితే, ఇందులో సమయపాలన, సమన్వయం లోపం కొట్టొచ్చినట్టు కనిపించాయి. కృష్ణతేజ ప్రవేశ మార్గం నుంచి అర్ధరాత్రి 1 గంట నుంచి ఉదయం 11 గంటల వరకు, ఏటీజీహెచ్ అతిథి గృహం నుంచి ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, శిలాతోరణం మార్గం నుంచి సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు అనుమతులు ఇచ్చినా, క్షేత్రస్థాయిలో ఒక్కో పాయింట్ నుంచి దాదాపు 2 నుంచి 3 కిలోమీటర్ల దూరం వరకు భక్తులను తిప్పించారని వాపోయారు.
- 'త్వరిత దర్శనం' అన్న పేరుతో ఐదు గంటలకు పైగా క్యూ లైన్లలో నిలబెట్టడం ద్వారా భక్తుల సహనాన్ని పరీక్షించినట్టయిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భక్తుల సౌకర్యాలే లక్ష్యమని పదే పదే చెప్పే టీటీడీ, లక్కీ డిప్ విధానాన్ని పారదర్శకంగా, స్పష్టమైన ప్రణాళికతో అమలు చేయలేదని పలువురు విమర్శిస్తున్నారు. వ్యవహారాన్ని తక్షణమే చక్కదిద్దాలని భక్తులు కోరుతున్నారు.

సామాన్యులకు 8 వరకు సర్వదర్శనం

టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులను జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు పూర్తి స్థాయిలో అనుమతిస్తున్నట్లు టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని క్యూలైన్లు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లను శుక్రవారం అధికారులతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకుంఠ ద్వార దర్శనానికి వచ్చే భక్తులకు నాలుగో రోజైన శుక్రవారం నుంచి 8 వరకు పూర్తిగా సర్వదర్శనానికి కేటాయించినట్లు తెలిపారు. శ్రీవారి ఆలయంలో అన్ని ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు, ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసిందన్నారు. టీటీడీలోని అన్ని విభాగాలు పూర్తి స్థాయిలో భక్తులకు సేవలందిస్తున్నట్టు పేర్కొన్నారు. క్యూలైన్‌లలో వేచి ఉండే భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు నిరంతరాయంగా అందిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎప్పటికప్పుడు దర్శన సమయం, క్యూ క్యూలైన్లలోనికి నిర్దేశించిన ప్రవేశ మార్గాలను, పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా తెలియజేస్తున్నామన్నారు.

నేటి పౌర్ణమి గరుడ సేవ రద్దు

తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం జరగాల్సిన పౌర్ణమి గరుడ సేవను టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు జరుగుతున్న కారణంగా టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది.

మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్

సర్వదర్శనం క్యూలైన్ సమీపంలో మతిస్థిమితం లేని ఓ వ్యక్తి శుక్రవారం హల్‌చల్ చేశాడు. సిగరెట్ కావాలంటూ అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని, భక్తులను ఇబ్బంది పెట్టాడు. భద్రతా సిబ్బంది అతడిని పట్టుకోబోగా తానే దేవుడినని, శపిస్తానని హంగామా చేశాడు. ఎట్టకేలకు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని ఆస్పత్రికి తరలించారు.

పొగాకు రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి

పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్

కొరిటెపాడు(గుంటూరు): పొగాకు రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం పొగాకు బోర్డు నిరంతరం కృషి చేస్తోందని బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్‌కుమార్ స్పష్టం చేశారు. పొగాకు బోర్డు వ్యవస్థాపక దినోత్సవాన్ని గుంటూరు మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్‌లోని ఓ ఫంక్షన్ హాలులో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా పొగాకు బోర్డు వ్యవస్థాపకులు కొత్త రఘురామయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పొగాకు పంటలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి 26 మంది పొగాకు రైతులను సత్కరించి, మెమొంటోలను అందజేశారు.

ఈ సందర్భంగా యశ్వంత్‌కుమార్ మాట్లాడుతూ 2024–25లో పొగాకు వేలం సీజన్‌లో ఆంధ్రప్రదేశ్‌లో వేలం కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో 43,328 మంది రైతులు 240.64 మిలియన్ కిలోల పొగాకు విక్రయించినట్టు చెప్పారు. రైతులకు కిలోకు సగటున రూ.248.44లు పొందగలిగారని చెప్పారు. ఈ సీజన్‌లో అత్యధిక ధర కిలోకు రూ.456 నమోదు కావడం విశేషమన్నారు. కర్ణాటక రాష్ట్రంలో 2024–25లో కిలోకు సగటున రూ.257.62 ధర నమోదైందని తెలిపారు. వచ్చే రబీ సీజన్ నాటికి పొగాకు పంటకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని వర్తింపచేసేలా ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.విశ్వశ్రీ మాట్లాడుతూ ఏపీలో 43 వేల మందికి పైగా నాణ్యమైన వర్జీనియా పొగాకును సాగు చేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతిదారులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. ఐసీఏఆర్ డైరెక్టర్ డాక్టర్ శేషు మాధవ్ మాట్లాడుతూ విదేశీ మారక ద్రవ్యం రాబట్టడంలో పొగాకు ఉత్పత్తులు కీలక బాధ్యత పోషిస్తున్నాయన్నారు. ప్రపంచ మార్కెట్‌లో ఎదురవుతున్న సమస్యను అధిగమించడానికి పొగాకులో నాణ్యత తీసుకువచ్చేందుకు అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రం ఆక్షన్ డైరెక్టర్ బీసీ శ్రీనివాస్, ఇండియన్ టుబాకో అసోసియేషన్ కార్యదర్శి వై.అంకమ్మ చౌదరి, పలు పొగాకు కంపెనీల ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యే, పొగాకు వ్యాపారి షేక్ మొహమ్మద్ ముస్తాఫా, పొగాకు బోర్డు మాజీ చైర్మన్ యడ్లపాటి రఘునాథబాబు, ఏపీ, కర్నాటక రాష్ట్రాల వేలం కేంద్రాల రైతు ప్రతినిధులు, ఉత్తమ రైతులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

వల్లభనేని వంశీకి హైకోర్టులో ఊరట

సాక్షి, అమరావతి: విజయవాడ మాచవరం పోలీసులు నమోదు చేసిన కేసులో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వల్లభనేని వంశీకి హైకోర్టు ఊరటనిచ్చింది. తదుపరి విచారణ వరకు వంశీని అరెస్ట్ చేయవద్దని మాచవరం పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను సంక్రాంతి సెలవుల తరువాతకు వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ యడవల్లి లక్ష్మణ రావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత ఏడాది జూలైలో వంశీ అనుచరులు ఆయన సమక్షంలోనే తనపై మరణాయుధాలతో దాడి చేసి గాయపరిచారంటూ పోరంకికి చెందిన నూతక్కి సునీల్ గత నెల 17న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాని ఆధారంగా మాచవరం పోలీసులు వల్లభనేని వంశీని మొదటి నిందితునిగా చేరుస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మొత్తం 8 మందిని, ఇతరులను నిందితులుగా చూపారు. ఈ నేపథ్యంలో వంశీ ముందస్తు బెయిల్ కోసం ఇటీవల హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. తాజాగా శుక్రవారం ఈ వ్యాజ్యంపై జస్టిస్ లక్ష్మణరావు విచారణ జరిపారు. ఈ సందర్భంగా వంశీ తరఫు న్యాయవాది దేవీసత్యశ్రీ స్పందిస్తూ, అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. దీంతో న్యాయమూర్తి తదుపరి విచారణ వరకు వంశీని అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశించారు. 2024లో ఘటన జరిగితే 18 నెలల తర్వాత పోలీసులు కేసు నమోదు చేశారని న్యాయమూర్తి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రాజధాని జోన్-8లో లేఅవుట్ అభివృద్ధికి ఎకరానికి రూ.44 లక్షలే: ఏడీసీఎల్

సాక్షి, అమరావతి: రాజధాని అమరావతిలో జోన్-8లో రైతులకు ఇచ్చే నివాస, వాణిజ్య ప్లాట్ల లేఅవుట్ అభివృద్ధికి ఎకరానికి రూ.44 లక్షలే వ్యయం చేస్తున్నామని ఏడీసీ(అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) చైర్‌పర్సన్, ఎండీ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. శుక్రవారం 'దోపిడీ అంచనా' శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి స్పందించింది. ఈ పనులను కాంట్రాక్టు విలువ రూ.1305.39 కోట్ల కంటే 4.03 శాతం అధిక ధరకు అంటే రూ.1,358 కోట్లకు కాంట్రాక్టు సంస్థకు అప్పగించడం వల్ల ఖజానాకు పడే భారం, ఆ మేరకు రూ.52.61 కోట్ల మేర నష్టం వాటిల్లుతుందన్న అంశంపై దాటవేయడం గమనార్హం.

అనారోగ్యంతో మాజీ ఎమ్మెల్యే సుమన కన్నుమూత

నక్కపల్లి: అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన(63) శుక్రవారం మృతి చెందారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె విశాఖలోని కేర్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శుక్రవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. 1983లో ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ తరపున పాయకరావుపేట ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి పోటీచేసి విజయం సాధించింది. సుమన పాతికేళ్లకే ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టారు. సుమన మరణించిన విషయాన్ని తెలుసుకున్న రాజ్యసభ సభ్యుడు గొల్లబాబూరావు ఆమె భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. సుమన మృతి పట్ల హోంమంత్రి వంగలపూడి అనిత, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు, మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వీసం రామకృష్ణ, చిక్కాల రామారావు, జిల్లాగ్రంథాలయసంస్థ మాజీ చైర్మన్‌తోట నగేష్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

అవినీతిలో రెవెన్యూ శాఖ ఫస్ట్

2025లో రాష్ట్రంలో 115 అవినీతి కేసులు నమోదు

- అవినీతి అధికారులకు శిక్షలు మాత్రం తగ్గుదల
- ఏసీబీ నివేదిక విడుదల చేసిన డీజీ అతుల్ సింగ్
- వాట్సాప్ గవర్నెన్స్‌లో ఫిర్యాదులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి సూచన

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో అవినీతి పెరిగిపోతోంది. ఇదే సమయంలో అవినీతి అధికారులకు శిక్షలు మాత్రం తగ్గుతున్నాయి. 2025లో రాష్ట్రంలో అవినీతి కేసులపై ఏసీబీ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. అవినీతిలో రెవెన్యూ శాఖదే మొదటి స్థానమని తేల్చింది. ఏసీబీ డీజీ అతుల్‌సింగ్ శుక్రవారం విడుదల చేసిన ఆ నివేదిక రాష్ట్రంలో అవినీతి పెరుగుతోందని వెల్లడించింది. 2025లో ఏసీబీ అధికారులు రాష్ట్రంలో మొత్తం 115 అవినీతి కేసులను నమోదు చేశారు. వాటిలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న (ట్రాప్) కేసులు 69 ఉన్నాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు 8 నమోదు కాగా, వీటిలో కార్మిక శాఖకు చెందినవి రెండు.. విద్యుత్తు, వైద్య–ఆరోగ్య, పురపాలక – పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్– గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, గిరిజన సంక్షేమ శాఖల్లో ఒక్కో కేసు నమోదైంది. నేరపూరితమైన ప్రవర్తన కేసులు 7, సాధారణ విచారణ కేసులు 19, ఆకస్మిక తనిఖీల కేసులు 12 ఉన్నాయి. ట్రాప్ కేసుల్లో రెవెన్యూ శాఖ మొదటి స్థానంలో ఉంది. మొత్తం 69 కేసుల్లో అత్యధికంగా 19 కేసులు ఆ శాఖ అధికారులపై నమోదు చేసినవే. ఓ వైపు అవినీతి పెరుగుతూ ఉంటే మరోవైపు అవినీతికి పాల్పడిన అధికారులపై మాత్రం శిక్షలు తగ్గుతుండటం విస్మయ పరుస్తోంది. ఏసీబీ కేసుల్లో శిక్షల శాతం తగ్గడమే అందుకు నిదర్శనం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న చివరి సంవత్సరం 2023లో 48 శాతం కేసుల్లో అవినీతి అధికారులకు న్యాయస్థానాల ద్వారా శిక్షలు విధించారు. 2025లో టీడీపీ ప్రభుత్వ హయాంలో మాత్రం శిక్షల శాతం 46 శాతానికి తగ్గింది. న్యాయస్థానాల్లో విచారణ ముగిసిన 36 కేసుల్లో కేవలం 12 కేసుల్లోనే దోషులకు శిక్షలు పడ్డాయి.

ట్రాప్ కేసులు ఇలా

రెవెన్యూ శాఖ :	19
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ :	5
హోమ్ శాఖ :	4
ఆర్థిక శాఖ :	4
సర్వే సెటిల్‌మెంట్, భూ రికార్డుల శాఖ :	3
వాణిజ్య పన్నుల శాఖ :	2
స్టాంపులు - రిజిస్ట్రేషన్ల శాఖ :	1
దేవదాయ, ధర్మదాయ శాఖ :	1
ఇతర శాఖలు :	30

అవినీతి తగ్గించేందుకు కృషి: అతుల్ సింగ్, డీజీ, ఏసీబీ

'రాష్ట్రంలో అవినీతి పెరుగుతోంది. దాన్ని ఒక్క ఏసీబీనే కట్టడి చేయలేదు. ప్రజల సహకారం చాలా అవసరం' అని ఏసీబీ డీజీ అతుల్ సింగ్ పేర్కొన్నారు. అవినీతికి పాల్పడిన అధికారులపై 46 శాతం శిక్షల రేటుతో తాను సంతృప్తికరంగా లేనని చెప్పారు. శిక్షల రేటు 75 శాతం ఉండాలన్నారు. మధ్య స్థాయి, ఉన్నత స్థాయి అధికారులు బినామీల పేరుతో ఆస్తులను కూడగడుతుండటాన్ని గుర్తించడం ఏసీబీకి సవాల్‌గా మారిందన్నారు. అందుకోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్‌ను త్వరలో ప్రవేశ పెట్టబోతున్నామని తెలిపారు. అవినీతి అధికారులపై ఫిర్యాదు చేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ విధానంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి సూచించామని చెప్పారు.

జల వివాదాలపై కేంద్ర కమిటీ

- సీడబ్ల్యూసీ చైర్మన్ అధ్యక్షతన ఏపీ, తెలంగాణ అధికారులతో ఏర్పాటు
- కమిటీ సభ్యులుగా కృష్ణా, గోదావరి బోర్డుల చైర్మన్‌లు
- వివాదాల పరిష్కారానికి మూడు నెలల్లోగా నివేదిక
- కేంద్ర జల్ శక్తి శాఖ ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటైంది. ఈమేరకు ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో కమిటీని నియమిస్తూ కేంద్ర జల్ శక్తి శాఖ సీనియర్ జాయింట్ కమిషనర్ సంజయ్ కుమార్‌సింగ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సలహాదారుడు, ఈఎన్‌సీ(ఇరిగేషన్), అంతర్రాష్ట్ర జలవనరుల విభాగం చీఫ్ ఇంజనీర్ ఉంటారు. తెలంగాణ నీటిపారుదల శాఖ సలహాదారుడు, శాఖ ముఖ్యకార్యదర్శి, ప్రత్యేక కార్యదర్శి, ఈఎన్‌సీ (జనరల్)తోపాటు కృష్ణా, గోదావరి బోర్డుల చైర్మన్‌లు, జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) సీఈలను సభ్యులుగా నియమించారు. సీడబ్ల్యూసీలో ప్రాజెక్టుల మదింపు విభాగం(పీఏవో) సీఈని కమిటీ సభ్య కార్యదర్శిగా నియమించారు. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన గతేడాది జూలై 16న ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిర్వహించిన సమావేశంలో కమిటీని నియమించి సంప్రదింపుల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఆ మేరకు ఇప్పుడు కేంద్రం కమిటీని ఏర్పాటు చేసింది. కృష్ణా, గోదావరి జలాల పంపిణీ, వినియోగంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసి సమన్యాయంతో నీటి పంపకాల మార్గాలను సూచించేందుకు కమిటీని ఏర్పాటు చేసినట్లుగా కేంద్రం పేర్కొంది. జల వివాదాల పరిష్కారానికి మూడు నెలలులోగా నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించింది. ఇందుకోసం ఇతర విభాగాల అధికారులు, నిపుణుల సేవలను వినియోగించుకోవాలని సూచించింది.

పరిష్కారమయ్యేనా..?

కృష్ణా జలాలను ఉమ్మడి రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ చేసిన కేటాయింపుల ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌కు 512, తెలంగాణకు 299 టీఎంసీలను కేటాయిస్తూ 2015లో కేంద్రం తాత్కాలిక సర్దుబాటు కల్పించింది. అయితే కృష్ణా నదీ జలాల పంపిణీపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వెలువడి అమలులోకి వచ్చే వరకు, బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన కృష్ణా జలాల్లో తమకు 50 శాతం నీటిని కేటాయించాలని తెలంగాణ సర్కార్ డిమాండ్ చేస్తోంది. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం–బనకచర్ల/నల్లమలసాగర్‌పై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. కృష్ణా, గోదావరి బేసిన్‌లలో రెండు రాష్ట్రాలు చేపట్టిన ప్రాజెక్టులపై పరస్పరం కేంద్రానికి ఫిర్యాదు చేసుకున్నాయి. ఈ వివాదాలపై చర్చించి పరిష్కారాలను సూచిస్తూ కేంద్రానికి కమిటీ ఇచ్చే నివేదికతోనైనా జల వివాదాలు పరిష్కారమవుతాయా? లేదా? అన్నది తేలాల్సి ఉంది.

మరో మావో అగ్రనేత లొంగుబాటు!

- తిరుపతి, దామోదర్‌లలో ఒకరని ప్రచారం
- ఇప్పటికే బర్సె దేవా లొంగుబాటు వార్త హల్‌చల్
- తెలంగాణలో తలదాచుకుంటున్న మావోయిస్టులు?
- యూట్యూబర్ ద్వారా మొదలైన చర్చలు

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: సీపీఐ (మావోయిస్టు) బెటాలియన్ నంబర్ వన్ కమాండ్ బర్సె దేవా లొంగుబాటు వార్తలు హల్‌చల్ చేస్తుండగానే, మరో అగ్రనేత సైతం లొంగుబాటలో ఉన్నారనే అంశంపై వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు ఓ యూట్యూబ్ చానల్ నిర్వాహకుడి ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం. గతేడాది మే 21న మావోయిస్టు పార్టీ చీఫ్ సెక్రటరీ నంబాల మరణం తర్వాత కీలక మావోయిస్టు నేతలు దండకారణ్యం వదిలిపెట్టారు. దండకారణ్యం చుట్టూ విస్తరించిన తెలంగాణ, ఏపీ, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో అగ్రనేతలు రహస్య జీవితం గడుపుతున్నట్టు తెలుస్తోంది. నవంబర్‌లో హిడ్మా ఏపీలో ఎన్‌కౌంటర్ కావడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. అప్పటి నుంచి తెలంగాణ–ఛత్తీస్‌గఢ్‌తో సరిహద్దులు పంచుకుంటున్న ములుగు, భద్రాద్రి కొత్తగూడెంతోపాటు కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల అడవుల్లో మావోయిస్టు కీలక నేతలు తలదాచుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇందుకు తగ్గట్టే తెలంగాణలో షెల్టర్ తీసుకున్న ఓ కీలక నేత తన అభిప్రాయాలు, డిమాండ్లను బాహ్య ప్రపంచానికి తెలిపేందుకు ఓ యూట్యూబర్‌ను తమ స్థావరానికి పిలిపించారని సమాచారం. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని సదరు యూ ట్యూబర్ శుక్రవారం రాత్రి 10 గంటల సమయాన తన చానల్ ద్వారా వివరాలు వెల్లడించారు.

ఎవరా నేత ?

హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు తిప్పిరి తిరుపతి పోలీసుల అదుపులో ఉన్నట్టు రెండు వారాల పాటు ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఆయన క్షేమంగానే ఉన్నాడని పార్టీ ప్రకటించింది. అప్పటి నుంచి జార్ఖండ్‌లోని ఓ రహస్య ప్రాంతంలో తిరుపతి ఉన్నట్టుగా ప్రచారం జరుగుతోంది. అయితే, శాంతి చర్చలు–లొంగుబాట్ల సమయంలో కీలక సమాచారం బయటి ప్రపంచానికి తెలిపిన యూట్యూబర్ ఇప్పుడు తెలంగాణలో కీలక నేతను కలుసుకునేందుకు వచ్చినట్టు ప్రకటించడంతో ఆ కీలక నేత తిరుపతేనా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తిరుపతి కానీ పక్షంలో తెలంగాణ రాష్ట్ర కమిటీకి నేతృత్వం వహిస్తున్న దామోదర్ అయి ఉండే అవకాశం ఉందనే ప్రచారం కూడా జరుగుతోంది.

అనకాపల్లి జిల్లా మునగపాక సచివాలయ ప్రాంగణంలో యూరియా కోసం వేచి ఉన్న రైతులు

యూరియా కోసం పడిగాపులు

చంద్రబాబు పాలనలో రైతులను యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఖరీఫ్‌లో యూరియా కోసం నానా అవస్థలు పడిన రైతులకు రబీ సీజన్‌లోనూ అదేపరిస్థితి. శుక్రవారం అనకాపల్లి జిల్లా మునగపాక సచివాలయ ప్రాంగణంలో యూరియా పంపిణీ చేస్తామంటూ అధికారులు ప్రకటించడంతో రైతులు ఉదయం నుంచి బారులు తీరారు. ఎండలో గంటల కొద్దీ వేచి చూడాల్సి వచ్చింది. మొదటిలో యూరియా పంపిణీకి ఒక అధికారే అందుబాటులో ఉండడంతో రైతులకు చుక్కలు కనిపించాయి. తరువాత మరో అధికారి రావడంతో కొన్ని బస్తాల పంపిణీ జరిగింది. యూరియా కోసం మహిళా రైతులు కూడా చాలా సేపు నిరీక్షించాల్సిన వచ్చింది.

– మునగపాక

'రిజిస్ట్రేషన్' నిబంధనలకు సవరణ

- ఆచరణలోకి గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంస్కరణలు
- ఏపీ రిజిస్ట్రేషన్ల నిబంధనలు సవరిస్తూ ఉత్తర్వులు జారీ

సాక్షి, అమరావతి: రిజిస్ట్రేషన్ల వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలు తాజాగా అమల్లోకి వచ్చాయి. 2023 ఫిబ్రవరిలో అసెంబ్లీలో చేసిన సవరణల ప్రకారం రూపొందించిన నిబంధనలు ఇప్పుడు కార్యరూపం దాల్చాయి. ఈ మేరకు 1908 ఏపీ రిజిస్ట్రేషన్ నిబంధనల్ని సవరిస్తూ శుక్రవారం కూటమి ప్రభుత్వం జీఓ ఎంఎస్ నెంబర్ 2 జారీ చేసింది. రాష్ట్రంలో భూముల లావాదేవీలకు సంబంధించి రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలకు చరమగీతం పాడేలా 2023 ఫిబ్రవరిలో అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల చట్టాన్ని సవరించింది. అక్రమాలు నిరోధించేందుకు పలు సెక్షన్లు మార్చింది. అది కేంద్ర పరిధిలోని చట్టం కావడంతో ఆమోదం కోసం కేంద్రానికి పంపింది. కేంద్రం వెంటనే దాన్ని ఆమోదించకపోవడం, ఆ తర్వాత ఎన్నికలు రావడంతో ఆ వ్యవహారం మరుగున పడింది. తాజాగా ఇటీవల ఆ చట్ట సవరణలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అనంతరం రాష్ట్రపతి ఆమోద ముద్ర కూడా పడింది. ఈ నేపథ్యంలో ఆ చట్ట సవరణల ప్రకారం తాజాగా రిజిస్ట్రేషన్ల నిబంధనలను కూడా సవరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

ఫోర్జరీ డాక్యుమెంట్లపై ఉక్కుపాదం

- ఏదైనా డాక్యుమెంట్ ఫోర్జరీదని, మోసపూరితంగా సృష్టించినట్లు కోర్టు నిర్ధారించి ఆ విషయాన్ని రిజిస్ట్రార్‌కు సమాచారం ఇస్తే.. దాన్ని రిజిస్టర్ చేయకూడదు. ఆ డాక్యుమెంట్‌ను తిరస్కరించినప్పుడు అందుకు గల కారణాలను రిజిస్ట్రార్ తన రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాల్సి ఉంటుంది. తద్వారా అక్రమార్కులు ఫోర్జరీ పత్రాలతో ఆస్తులను కాజేసే ప్రయత్నాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుంది.
- కోర్టులు లేదా చట్టబద్ధమైన సంస్థల ద్వారా అటాచ్‌మెంట్‌లో ఉన్న స్థిరాస్తుల బదిలీని నిరోధించేందుకు కొత్త నిబంధన. అటాచ్‌మెంట్ ఆర్డర్ జారీ చేసే అధికారి సంబంధిత ఆస్తి పూర్తి వివరాలు (సర్వే నంబర్, సరిహద్దులు) తెలిపిన వెంటనే ఆ వివరాలను రిజిస్ట్రార్లు నిషేధిత ఆస్తుల రిజిస్టర్‌లో నమోదు చేయాలి. అటాచ్‌మెంట్ అమల్లో ఉన్నంత వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ బదిలీ చేయకూడదు.
- ఒకసారి రిజిస్టర్ అయిన సేల్ డీడ్ రద్దు చేయాలంటే, ఆ పత్రంలోని పార్టీలందరి పరస్పర సమ్మతి, లేనిపక్షంలో కోర్టు–ప్రభుత్వ ఉత్తర్వులు ఉండాలి. దీంతో ఏకపక్షంగా సేల్ డీడ్ రద్దు చేయడం ఇకపై కుదరదు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన నిషేధిత జాబితాలోని ఆస్తుల రిజిస్ట్రేషన్లను రద్దు చేసే అధికారం కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీలకు అప్పగింత.
- అక్రమ రిజిస్ట్రేషన్లపై ఎవరైనా జిల్లా రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేసే అవకాశం. దానిపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, జిల్లా రిజిస్ట్రార్‌లతో కూడిన ఒక కమిటీ ఏర్పాటు. కమిటీ కన్వీనర్‌గా ఉన్న జిల్లా రిజిస్ట్రార్ నివేదిక ప్రకారం తుది నిర్ణయం తీసుకుని సంబంధిత రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తారు.
- అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన సబ్ రిజిస్ట్రార్లపై విచారణ జరిపి, క్రిమినల్ ప్రాసిక్యూషన్ నిర్వహించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అక్రమ రిజిస్ట్రేషన్లపై వచ్చే ఫిర్యాదులు, జారీ చేసిన నోటీసులు, కమిటీ నివేదికలు, తీసుకున్న చర్యలన్నింటినీ ఫామ్–2 పేరుతో ప్రత్యేక రిజిస్టర్‌లో భద్ర పరచాలి. తద్వారా ప్రతి కేసు స్టేటస్ పారదర్శకంగా ఉంటుంది.

ఫ్లెక్సీ వివాదం.. బళ్లారి రణరంగం

- ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి ఇంటి వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్‌రెడ్డి అనుచరుల యత్నం
- అడ్డుకున్న జనార్దన్‌రెడ్డి వర్గం
- ఇంతలో భరత్‌రెడ్డి అనుచరుడు సతీష్‌రెడ్డి గన్‌మెన్ కాల్పులు.. పరిస్థితి ఉద్రిక్తం
- అదుపు చేసేందుకు పోలీసులూ ప్రతిగా కాల్పులు.. కాంగ్రెస్ కార్యకర్త మృతి
- ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి, శ్రీరాములు, గాలి సోమశేఖరరెడ్డి సహా 11 మందిపై కేసు

సాక్షి, బళ్లారి/శివాజీనగర: ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టడంలో తలెత్తిన వివాదం కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో రణరంగానికి దారితీసింది. గంగావతి ఎమ్మెల్యే, మాజీమంత్రి గాలి జనార్దన్‌రెడ్డి, బళ్లారి కాంగ్రెస్ ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి వర్గీయుల మధ్య ఈ వివాదం చెలరేగింది. ఇది చినికి చినికి గాలివానగా మారి చివరకు కాల్పులకు దారితీసింది. కాల్పుల్లో కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్‌రెడ్డి మృతిచెందాడు. స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసిన ఈ ఘటన వివరాలివీ..

స్థానిక ఎస్పీ సర్కిల్ వద్ద మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ చేయాలని నారా భరత్‌రెడ్డి నిర్ణయించారు. ఇందుకోసం నగరంలో పెద్దఎత్తున ఫ్లెక్సీలు, బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నారు. అయితే, గురువారం రాత్రి 8 గంటల సమయంలో గాలి జనార్దన్‌రెడ్డి ఇంటి ముందు కూడా బ్యానర్ కట్టాలని భరత్‌రెడ్డి అనుచరుడు, కాంట్రాక్టరు సతీష్‌రెడ్డి మరికొందరు వెళ్లారు. గాలి జనార్దన్‌రెడ్డి అనుచరులు వారిని అడ్డుకున్నారు. ఇక్కడ బ్యానర్ ఎందుకు కడుతున్నారని ప్రశ్నించారు. ఇదే విషయాన్ని జనార్దన్‌రెడ్డి కూడా వారికి చెప్పి బళ్లారి నుంచి గంగావతికి వెళ్లిపోయారు. కానీ, సతీష్‌రెడ్డి అక్కడే ఉండి బ్యానర్ కట్టాలని తన అనుచరులను ఆదేశించాడు. ఇది తెలిసి మాజీమంత్రి శ్రీరాములు అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. పెద్దఎత్తున జనం చేరడంతో గాలి జనార్దన్‌రెడ్డి రాత్రికి బళ్లారిలోని తన ఇంటికి చేరుకున్నారు. అదే సమయంలో బీజేపీ–కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరడంతో పరిస్థితి వేడెక్కింది. అంతలోనే ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. దీంతో..సతీష్‌రెడ్డి ప్రైవేటు గన్‌మెన్ తన తుపాకీతో కాల్పులు జరిపాడు. అంతే.. వందలాది మంది పోలీసులు, వేలాది మంది ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. పరిస్థితిని అదుపుచేసేందుకు పోలీసులు ఎనిమిది రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్‌రెడ్డి అక్కడికక్కడే చనిపోయాడు.

ప్రైవేట్ వ్యక్తి కాల్పులవల్లే మరణం..

పోలీసులు గాలి జనార్దన్‌రెడ్డి, శ్రీరాములు, గాలి సోమశేఖరరెడ్డికి ఉన్న మొత్తం ఏడుగురు గన్‌మెన్లను పిలిపించి విచారణ జరిపారు.ఈ కాల్పులు జరిపింది ప్రభుత్వం నియమించిన గన్‌మెన్లు కాదని తేల్చారు. అక్కడ ప్రైవేటు వ్యక్తి జరిపిన కాల్పులవల్లే రాజశేఖర్‌రెడ్డి మృతిచెందినట్లు ఇన్‌చార్జి ఎస్పీ రంజిత్ బండారి వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి, శ్రీరాములు, గాలి సోమశేఖరరెడ్డి తదితర 11 మందిపై పోలీసులు కేసు నమోదుచేశారు. ఇక కాల్పుల ఘటనపై విచారణ జరిపి తనకు నివేదిక ఇవ్వాలని సీఎం సిద్ధరామయ్య ఆదేశించారు.

తన ఇంటి వద్ద పడిన తూటాను చూపుతున్న గాలి జనార్దన్‌రెడ్డి

నన్ను చంపాలని కుట్రపన్నారు: జనార్దన్‌రెడ్డి

తన ఇంటిపై దాడులు చేసి గొడవలు సృష్టిస్తే పేరు, గుర్తింపు వస్తుందనే ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తనను అంతమొందించేందుకే కాల్పులు జరిపించారని గంగావతి బీజేపీ ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. తన ఇంటి ముందుకొచ్చి గొడవ సృష్టించి.. కాల్పులు జరిపింది ఎవరో మీడియాలో కళ్లకు కట్టినట్లుగా ఉందన్నారు. 25–30 ఏళ్ల క్రితం నారా భరత్‌రెడ్డి తండ్రి నారా సూర్యనారాయణ రెడ్డిది ఫ్యాక్షన్ మనస్తత్వమని ఆయన గుర్తుచేశారు. తన నివాసంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాల్పుల్లో ఓ యువకుడు మృతిచెందిన ఘటనలో ఆ తండ్రీకొడుకులు ఇద్దరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అనుచరుడు సతీష్‌రెడ్డి గన్‌మెన్ కాల్పులు జరపడంవల్లే యువకుడు మృతిచెందాడని, సిట్టింగ్ న్యాయమూర్తి లేదా సీబీఐతో విచారణ జరిపించాలని కోరారు.

బాధ్యతలు స్వీకరించిన కొద్ది గంటల్లోనే.. బళ్లారి ఎస్పీ సస్పెన్షన్

జిల్లా ఎస్పీగా పవన్ నిజ్జర్ బాధ్యతలు స్వీకరించిన కొన్ని గంటల్లోనే సస్పెన్షన్‌కు గురయ్యారు. బళ్లారిలో కాల్పుల ఘటన జరగడంతో ప్రభుత్వం ఆగ్రహించి ఆయన్ను సస్పెండ్ చేసింది.

ఢిల్లీలో ప్రమాదం.. బొండాడపేట జవాను మృతి

స్వగ్రామంలో అంత్యక్రియలు

కాళ్ల: ఢిల్లీలో మథురా వద్ద డిసెంబర్ 31న జరిగిన రైలు ప్రమాదంలో పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం బొండాడపేటకు చెందిన సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ బొర్రా సత్యనారాయణ (26) మృతిచెందారు. ప్రత్యేక విమానంలో శుక్రవారం రాజమహేంద్రవరం తీసుకొచ్చిన సత్యనారాయణ భౌతికకాయాన్ని సీఆర్‌పీఎఫ్ డిప్యూటీ కమాండర్ దినేష్‌కుమార్, ఎస్ఐ వెంకన్న బొండాడపేటకు తరలించారు. అనంతరం సీఆర్‌పీఎఫ్ అధికారుల ఆధ్వర్యంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మూడురౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపి అధికారులు, సిబ్బంది నివాళులర్పించారు. బొండాడపేటతో పాటు పరిసర గ్రామాలనుంచి పెద్దసంఖ్యలో ప్రజలు ఈ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ఉద్యోగం సాధించిన 9 నెలలకే..

కూలి పనులు చేసుకుని జీవించే బొర్రా నాగరాజు, జయ దంపతులకు కుమార్తె దుర్గ, కుమారుడు సత్యనారాయణ సంతానం. దుర్గకు వివాహం జరిగింది. బొర్రా సత్యనారాయణ (నాని) 9 నెలల కిందటే సీఆర్‌పీఎఫ్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సంపాదించాడు. ఇటీవలే గ్రామానికి వచ్చిన అతడు 15 రోజుల కిందట విధుల్లో చేరాడు. ఈ నేపథ్యంలో సత్యనారాయణ మృతివార్త రావడంతో తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు.

ముంచెత్తిన మంచు.. విమానాలకు అంతరాయం

హైదరాబాద్/విమానాశ్రయం(గన్నవరం): విస్తారంగా కురుస్తున్న మంచు కారణంగా విమాన, రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు విమానాలు రద్దు కాగా, రైళ్లు ఆలస్యంగా నడిచాయి. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైదరాబాద్ నుంచి కొచ్చిన్, బెంగళూరు, విశాఖపట్నం వెళ్లే మూడు విమానాలు రద్దు కాగా అక్కడి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు రావల్సిన విమానాలు కూడా పూర్తిగా రద్దు చేశారు. మస్కట్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టులో దిగాల్సిన రెండు విమానాలతో పాటు కువైట్ నుంచి మరో విమానాన్ని బెంగళూరుకు దారి మళ్లించారు. రియాద్ నుంచి బయలుదేరిన విమానాన్ని చెన్నై విమానాశ్రయానికి దారి మళ్లించారు. ఈ విమానాలు తిరిగి మధ్యాహ్నం తర్వాత శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా మొత్తం 30కి పైగా విమానాలు గంటల కొద్దీ ఆలస్యంగా రాకపోకలు సాగించినట్లు ఎయిర్ పోర్టు వర్గాలు తెలిపాయి.

గన్నవరంలో అత్యవసర ల్యాండింగ్

హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దిగాల్సిన రెండు విమానాలు గన్నవరం విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ అయ్యాయి. ముంబై, న్యూఢిల్లీ నుంచి శంషాబాద్ వచ్చిన ఇండిగో సంస్థకు చెందిన రెండు బోయింగ్ ఏ321 విమానాలను గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించారు. ఉదయం 9 గంటల సమయంలో దిగిన ఈ విమానాలు గంట తరువాత శంషాబాద్ తిరిగి వెళ్లాయి.

'గుండె'చెదిరి.. కలత చెంది

అప్పల బాధతో చేనేత కార్మికుడి బలవన్మరణం

ధర్మవరం అర్బన్: అనారోగ్యం, కుటుంబ పోషణకు చేసిన అప్పులు తీర్చలేక శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో చేనేత కార్మికుడు శుక్రవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. టూ టౌన్ సీఐ రెడ్డెప్ప తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని లక్ష్మీనగర్‌కు చెందిన చేనేత కార్మికుడు ఉడుముల గంగాధర్(62) కొంతకాలంగా గుండెజబ్బుతో బాధపడుతున్నాడు. ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం చేయించినా ఆరోగ్యం కుదుట పడలేదు. చేనేత మగ్గం నేసేందుకు ఇబ్బందిగా ఉండటంతో కుటుంబ పోషణ భారంగా మారింది. తెలిసిన వారి వద్ద రూ.5 లక్షల దాకా అప్పులు చేశాడు. వీటిని తీర్చలేక మనోవేదనకు గురయ్యేవాడు. ఈ క్రమంలో శుక్రవారం స్టోర్ బియ్యం తెచ్చేందుకు భార్య అనురాధ వెళ్లగా.. ఇంట్లో ఒంటరిగా ఉన్న గంగాధర్ మగ్గానికి పంచెతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఇంటికి వచ్చి తలుపులు తీసేందుకు యత్నించగా లోపల గడియ పెట్టి ఉండడంతో తెరుచుకోలేదు. తలుపులను గట్టిగా తోసి లోపలికి వెళ్లిన భార్య.. భర్త ఉరివేసుకుని ఉండడం చూసి చుట్టుపక్కల వారిని పిలిచి కిందకు దించి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే అతను మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య అనురాధతోపాటు కుమారుడు రంగనాయకులు ఉన్నారు. కుమారుడు బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

క్లుప్తంగా...

మాకు వేతన బకాయిలను ఇప్పించండి

హైకోర్టును ఆశ్రయించిన వైఎస్సార్ కడప జిల్లా జెడ్పీటీసీలు

సాక్షి, అమరావతి: తమకు రావాల్సిన గౌరవ వేతనం, రవాణా భత్యం(టీఏ), కరువు భత్యం(డీఏ) బకాయిలను చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన 27 మంది జెడ్పీటీసీ సభ్యులు హైకోర్టును ఆశ్రయించారు. ఒక్కో సభ్యునికి రూ.2.10 లక్షల మేర బకాయిలు రావాల్సి ఉందని, వీటిని చెల్లించాలని వినతిపత్రం సమర్పించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ముత్యాల చెన్నయ్య, మరో 26 మంది పిటిషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులకు సకాలంలో వేతనాలు అందుతున్నాయని, తమకు మాత్రం గౌరవ వేతనం, ఇతర భత్యాలను చెల్లించడం లేదని వారు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వం తమపట్ల వివక్ష చూపుతోందన్నారు. ఇది రాజ్యాంగంలోని అధికరణ 14, 21లకు విరుద్ధమని తెలిపారు. వేతనాలు అందకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తమ పిటిషన్‌లో వివరించారు. వేతన బకాయిలు చెల్లించాలంటూ అధికారులకు గత ఏడాది ఆగస్టులో వినతిపత్రం ఇచ్చామని, అయినా ప్రయోజనం లేకపోయిందన్నారు. అందువల్ల విధి లేని పరిస్థితుల్లో హైకోర్టును ఆశ్రయించామన్నారు. తమకు రావాల్సిన వేతన బకాయిలను వెంటనే చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని వారు కోర్టును కోరారు.

విద్యుత్ చార్జీలు తగ్గించండి

సీపీఎం నేత శ్రీనివాసరావు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటికైనా తన ప్రచార ఆర్భాటం ఆపి, ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ చార్జీల భారాలు తగ్గించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత 26 ఏళ్లలో ఏనాడూ లేని విధంగా చంద్రబాబు ప్రభుత్వం ట్రూ డౌన్ చేసిందని విద్యుత్‌శాఖ మంత్రి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అదనంగా వసూలు చేసిన దాంట్లో రూ.923 కోట్లు తగ్గించి ట్రూడౌన్ అని ప్రజలను మభ్యపెట్టడం తగదన్నారు. తప్పుడు లెక్కలతో మరో రూ.12,771 కోట్ల భారం వేయాలని ప్రభుత్వం తరఫున పంపిణీ సంస్థలు కుట్ర పన్నాయన్నారు. నియంత్రణ మండలి వీటిలో అత్యధిక భాగాన్ని తిరస్కరించిందని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు 18 నెలల పాలనలో అదనంగా మోపిన రూ.15,485 కోట్ల సర్దుబాటు చార్జీలు రద్దు చేసి చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలని కోరారు. నెలకు 40 పైసలు చొప్పున అదనపు వసూళ్లు, స్మార్ట్ మీటర్లు ఆపి ప్రజలను రక్షించాలన్నారు.

చికెన్ ముక్కలు రెండే.. నీళ్లలా చట్నీ

ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ ఎదుట వాపోయిన విద్యార్థులు

యలమంచిలి రూరల్: చికెన్ రెండు ముక్కలే పెడుతున్నారు..ఇడ్లీతో పెట్టే చట్నీ నీళ్లలా ఉంటోంది.. ఉప్మా, జీరా రైస్ తినలేకపోతున్నాం ..అన్నం ఉడకడం లేదు అని అనకాపల్లి జిల్లా యలమంచిలి మున్సిపాలిటీ కొక్కిరాపల్లి బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యార్థినులు ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్‌రెడ్డి ఎదుట వాపోయారు. దీంతో స్పందించిన ఆయన విద్యార్థినులకు ఇలాగేనా తిండి పెట్టేది? అని గురుకుల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ అమల్లో విద్యార్థులు తెలిపిన లోపాలను ఒక్కొక్కటిగా చదివి.. ఇలాగేనా భోజనం పెట్టేదని గురుకుల సిబ్బందిని నిలదీశారు. మెనూ పక్కాగా అమలు చేయాలని.. లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని ప్రిన్సిపాల్, సిబ్బందిని హెచ్చరించారు.

ఇంత తాగించినా మీ విజన్ అందుకోలేక పోతోంది..!

బాబు సూపర్ సిక్స్ వంచన ఖరీదు రూ.1,42,897.12 కోట్లు

'ఆరు'తేరిన మోసాలు!

ఎన్నికలకు 11 నెలల ముందే సూపర్ సిక్స్ హామీలు ప్రకటించిన చంద్రబాబు

త్రికరణశుద్ధిగా నెరవేరుస్తామని ప్రమాణం చేస్తూ బాండ్లలో చెప్పిన బాబు

సాక్షి, అమరావతి: సూపర్ సిక్స్ సహా ఎన్నికల హామీల అమలు 2024 జూన్ నుంచే ప్రారంభమవుతుందంటూ ఇంటింటికీ బాండ్లు పంచిన టీడీపీ కూటమి నయవంచనకు పాల్పడటంపై సర్వత్రా ఆగ్రహం పెల్లుబుకుతోంది. 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ..' అంటూ ఎన్నికల ముందు రాష్ట్రంలో ఇంటింటికీ పంచిన బాండ్ల ప్రకారం తమకు రావాల్సిన మొత్తాన్ని లెక్కగట్టి వడ్డీతో సహా కొత్త ఏడాదిలోనైనా చెల్లించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు 11 నెలల ముందే.. 2023 మే 28న రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడు వేదికగా సూపర్ సిక్స్ హామీలను చంద్రబాబు ప్రకటించారు. సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఇంటింటా ప్రచారం చేసి.. ఐదేళ్లలో చేకూరే లబ్ధిపై గ్యారంటీ ఇస్తూ బాండ్లు జారీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ'గా పేరు పెట్టుకుని అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా హామీలను నెరవేర్చకుండా కుచ్చుటోపీ పెట్టారు! చంద్రబాబు ప్రజలకు ఎగ్గొట్టిన ఆ మోసాల ఖరీదు ఏకంగా రూ.లక్షన్నర కోట్లు!!

ఆ మోసాలకు సాక్ష్యాలు.. ఇంటింటా బాబు బాండ్లు

మహానాడు ముగిసినప్పటి నుంచి ఎన్నికల ప్రచారం పూర్తయ్యే వరకూ టీడీపీ సమన్వయకర్తలు, నాయకులు ప్రతి నియోజకవర్గంలో ఇంటింటికీ వెళ్లి.. కుటుంబ సభ్యుల పేర్లు ఆరా తీసి, టీడీపీ మేనిఫెస్టో డాట్‌కామ్ వెబ్‌సైట్‌లో నమోదు చేశారు. కుటుంబ యజమాని ఫోన్ నంబర్ తీసుకుని టీడీపీ మేనిఫెస్టో డాట్‌కామ్ వెబ్ సైట్ ద్వారా ఓటీపీ పంపించారు. ఆ ఓటీపీ నంబరును టీడీపీ మేనిఫెస్టో డాట్‌కామ్ వెబ్‌సైట్‌లో నమోదు చేసి.. ఆ కుటుంబానికి సూపర్ సిక్స్‌సహా వివిధ పథకాల కింద ఏటా చేకూరే లబ్ధి.. ఐదేళ్లలో ఒనగూరే ప్రయోజనాలను హోరెత్తించారు. టీడీపీకి మద్దతు ఇస్తున్నట్లు మిస్డ్ కాల్ ఇప్పించారు. ఆ వెంటనే.. సూపర్ సిక్స్ సహా ఎన్నికల హామీల ద్వారా చేకూర్చే ప్రయోజనానికి గ్యారంటీ ఇస్తూ వారి ఫోన్ నంబర్‌కు బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో బాండ్లు పంపారు. ఆ బాండ్లను కుటుంబ సభ్యుల ముందే డౌన్‌లోడ్ చేయించారు. వివిధ పథకాల కింద ఆ కుటుంబానికి చేకూరే లబ్ధి, ఆ హామీలను అమలు చేస్తానని త్రికరణశుద్ధిగా ప్రమాణం చేసి చెబుతున్నానని బాండ్లలో చంద్రబాబు స్పష్టం చేశారు. సూపర్ సిక్స్‌సహా హామీలన్నీ 2024 జూన్ నుంచే అమలు ప్రారంభమవుతుందని ఆ బాండ్లలో చెప్పారు. కానీ ఇంతవరకు ఆ బాండ్లలో ఇచ్చిన హామీల మేరకు లబ్ధి చేకూరకపోవడంతో మోసపోయామని ప్రతి ఇంటా ప్రజలు ఆక్రోశిస్తున్నారు. సూపర్ సిక్స్ సహా వివిధ హామీల కింద చంద్రబాబు ప్రభుత్వం తమ కుటుంబానికి ఎంత ఎగ్గొట్టిందో లెక్కలు వేసుకుంటున్నారు.

తల్లులకు ఎగ్గొట్టింది రూ.19,848.64 కోట్లకుపైనే!

తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలను బడికి పంపిస్తే అంత మంది పిల్లలకు రూ.15 వేల వంతున తల్లి ఖాతాలో జమ చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 87,41,885 మంది పిల్లలు బడుల్లో చదువుతున్నారు. రూ.15 వేల వంతున వారికి ఏడాదికి రూ.13,112.82 కోట్లు ఇవ్వాలి. తొలి ఏడాది ఆ మేరకు ఇవ్వకుండా ఎగ్గొట్టారు. ఇక 2025–26లో 67,27,124 మందికి రూ.10,090 కోట్లను తల్లికి వందనం కింద పంపిణీ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. కానీ.. ఇప్పటికి 66 లక్షల మందికి రూ.6,377 కోట్లను మాత్రమే చెల్లించారు. అంటే... ఒక్కొక్కరికి రూ.8 వేలు, రూ.9 వేలు.. రూ.పది వేలు చొప్పున చెల్లించినట్లు స్పష్టమవుతోంది. ఆ అరకొర సొమ్మును కూడా 21 లక్షల మందికి ఎగ్గొట్టారు. మొత్తమ్మీద తల్లికి వందనం పథకం కింద ఇప్పటికే తల్లులకు రూ.19,848.64 కోట్లకుపైగా సీఎం చంద్రబాబు బకాయిపడ్డారు.

నిరుద్యోగులకు రూ.14,400 కోట్లు ఎగవేత..

సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా.. 20 లక్షల మందికి ఉద్యోగాలు లేదంటే ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ.. ఇంతవరకు నిరుద్యోగ భృతి జాడే లేదు. రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. వారికి నెలకు రూ.3 వేల చొప్పున 2024–25లో రూ.7,200 కోట్లు ఎగ్గొట్టారు. 2025–26 బడ్జెట్‌లోనూ నిరుద్యోగ భృతికి ఎలాంటి కేటాయింపులు చేయలేదు. అంటే.. ఈ ఏడాది నిరుద్యోగ భృతి ఎగ్గొట్టినట్లే. ఒక్కో నిరుద్యోగికి చంద్రబాబు రెండేళ్లలో ఇవ్వాల్సింది రూ.72 వేలు! ఇప్పటికే నిరుద్యోగ భృతి కింద యువతకు సీఎం చంద్రబాబు రూ.14,400 కోట్లు బకాయిపడ్డారు.

'దీపం'లో రూ.4,700.96 కోట్లు ఎగవేత..

దీపం పథకం కింద రాష్ట్రంలో 1,59,20,000 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సిలిండర్ ధర రూ.855 ఉంది. ఈ లెక్కన ఏడాదికి మూడు సిలిండర్లు ఇవ్వాలంటే.. రూ.4,083.48 కోట్లు అవసరం. కానీ.. తొలి ఏడాది ఒక సిలిండర్‌కు మాత్రమే రూ.865 కోట్లు ఇచ్చారు. అంటే.. రూ.3,218.48 కోట్లు ఎగ్గొట్టారు. ఇక 2025–26 బడ్జెట్‌లో ఆ పథకానికి రూ.2,601 కోట్లు కేటాయించారు. అంటే.. రెండో ఏటా రూ.1,482.48 కోట్లు బకాయిపడ్డారు. మొత్తమ్మీద దీపం పథకం కింద ఇప్పటికే మహిళలకు రూ.4,700.96 కోట్లను సీఎం చంద్రబాబు ఎగ్గొట్టారు.

సుఖీభవ బకాయిలు రూ.16,747.52 కోట్లు

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ పథకంతో సంబంధం లేకుండా అన్నదాతా సుఖీభవ పథకం కింద ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయంగా అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 53,58,266 మంది రైతులు ఉన్నారు. వారికి రూ.20 వేల చొప్పున ఇవ్వాలంటే ఏటా రూ.10,716.53 కోట్లు అవసరం. తొలి ఏడాది దీన్ని పూర్తిగా ఎగ్గొట్టారు. 2025–26లో 46,85,838 మంది రైతులకు రూ.10 వేల చొప్పున రూ.4,685.54 కోట్లు మాత్రమే విదిల్చారు. అంటే.. 6,72,428 మంది రైతులకు పూర్తిగా ఎగనామం పెట్టారు. రెండేళ్లలో రూ.40 వేలకుగానూ రూ.పదివేలే విదిల్చి.. ఏకంగా రూ.30 వేలు ఎగ్గొట్టారు. మొత్తమ్మీద అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు సీఎం చంద్రబాబు ఇప్పటికే రూ.16,747.52 కోట్లు బకాయిపడ్డారు.

ఆడబిడ్డ నిధితో ఎగ్గొట్టింది రూ.64,800 కోట్లు

సూపర్ సిక్స్ హామీల్లో ఆడబిడ్డ నిధి పథకం మరొకటి. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళలు 2.07 కోట్ల మంది ఉన్నారు. ఇందులో 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారు 1.80 కోట్ల మంది ఉంటారు. వీరికి ఏటా రూ.18 వేలు ఆడబిడ్డ నిధి కింద ఇస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీ అమలు చేయాలంటే ఏడాదికి రూ.32,400 కోట్లు అవసరం. కానీ.. 2024–25, 2025–26 బడ్జెట్‌లలో ఒక్క పైసా కూడా కేటాయించలేదు. ఏ ఒక్కరికీ పైసా ఇవ్వలేదు. ఆడబిడ్డ నిధి కింద మహిళలకు ఏటా రూ.18 వేలు చొప్పున చంద్రబాబు రెండేళ్లలో ఇవ్వాల్సింది రూ.36 వేలు! ఆడబిడ్డ నిధి కింద సీఎం చంద్రబాబు మహిళలకు ఇప్పటికి రూ.64,800 కోట్లు ఎగ్గొట్టారు.

50 ఏళ్లకే పెన్షన్ల పేరుతో వంచన..

50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు, పురుషులకు పెన్షన్ ఇస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు 20 లక్షల మంది ఉన్నారు. వారికి నెలకు రూ.4 వేల చొప్పున ఏడాదికి రూ.9,600 కోట్లు పెన్షన్ రూపంలో ఇవ్వాలి. తొలి ఏడాది వారికి పెన్షన్ ఇవ్వకుండా రూ.9,600 కోట్లు ఎగ్గొట్టారు. ఇక 2025–26 బడ్జెట్‌లోనూ ఆ పథకానికి పైసా కేటాయించలేదు. అంటే.. ఈ ఏడాది కూడా ఎగ్గొట్టినట్టే. ఈ వర్గాలకు చెందిన వారికి ఎన్నికల హామీని నెరవేర్చకుండా రెండేళ్లలో పెన్షన్ కింద చంద్రబాబు రూ.96 వేలు ఎగ్గొట్టారు. మొత్తమ్మీద ఇప్పటికే 50 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సీఎం చంద్రబాబు పెన్షన్ రూపంలో రూ.19,200 కోట్లు బకాయిపడ్డారు.

తుస్సుమన్న ఉచిత బస్సు..

మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీని అమలు చేయాలంటే ఏడాదికి రూ.3,200 కోట్ల మేర ఆర్టీసీకి ఇవ్వాలి. 2024–25లో ఆ హామీని అమలు చేయలేదు. అంటే.. తొలి ఏడాది ఉచిత బస్సు హామీ కింద రూ.3,200 కోట్ల మేర సీఎం చంద్రబాబు మహిళలకు బకాయిపడ్డారు. 2025–26లో ఆగస్టు 15 నుంచి పథకాన్ని అమలు చేసినట్లుగా ప్రకటించారు. ఆర్టీసీలో 16 రకాల సర్వీసులు ఉండగా.. అందులో ఐదు సర్వీసుల్లో మాత్రమే ఉచిత బస్సును అమలు చేస్తున్నారు. తొమ్మిది రకాల సర్వీసులను ఉచిత బస్సు పథకాన్ని వర్తింపజేయడం లేదు. సీఎం చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ఉచిత బస్సు సౌకర్యం అమలై ఉండి ఉంటే అటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురం వరకు మహిళలంతా అమరావతికి వెళ్లి చూసొచ్చేవారు. కడప, తిరుపతి, కర్నూలు తదితర ప్రాంతాల వాళ్లంతా విశాఖ నగరానికి వెళ్లొచ్చేవారు. వారి ఆశలు ఇప్పటి దాకా నెరవేర లేదు.

న్యాయవాదులకు శాశ్వత లీగల్ అకాడమీ ఉండాలి

- కక్షిదారులు ఎంతో విషయ పరిజ్ఞానంతో ఉంటున్నారు
- అందువల్ల ఆయా అంశాల్లో న్యాయవాదులు కక్షిదారుల కంటే ముందుండాలి
- న్యాయవాదుల్లో స్వీయ అవగాహన, నిరంతర అధ్యయనం, సంస్థాగత మార్గదర్శనం అవసరం
- పటిష్ట శిక్షణతో అవగాహన పెరుగుదల
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ ఉద్ఘాటన

హైకోర్టు సీనియర్ న్యాయవాదులతో జస్టిస్ నరసింహ

సాక్షి, అమరావతి: న్యాయాధికారులకు జ్యుడీషియల్ అకాడమీ ఉన్నట్లే... న్యాయవాదులకు శాశ్వత లీగల్ అకాడమీ ఉండాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ అన్నారు. సీనియర్, యువ న్యాయవాదులు కలిసి ఆంధ్రప్రదేశ్ లీగల్ అకాడమీ పేరుతో ఒక సంస్థను ప్రారంభించాలని, దీనికి మొదట సహకారం అందించే వ్యక్తిని తానే అవుతానని కూడా ఆయన ప్రకటించారు. న్యాయవాదులకు లీగల్ అకాడమీ ఉండటం వల్ల న్యాయ వ్యవస్థలో తాజా పరిణామాలను శిక్షణ కార్యక్రమాల ద్వారా తెలుసుకునేందుకు వీలవుతుందన్నారు. మారిన పరిస్థితుల్లో కక్షిదారులు ఎంతో విషయ పరిజ్ఞానంతో ఉంటున్నారని పేర్కొంటూ అందువల్ల ఆయా అంశాల్లో న్యాయవాదులు కక్షిదారుల కంటే ముందుండాలన్నారు. గుంటూరులో శనివారం జరిగే ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొనేందుకు వచ్చిన జస్టిస్ శ్రీనరసింహ శుక్రవారం హైకోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో న్యాయవాదులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. పెండింగ్ కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం మంచి అవకాశమని పేర్కొన్నారు. ఏఐ విప్లవాత్మక పరిస్థితుల నేపథ్యంలో న్యాయవాదుల్లో స్వీయ అవగాహన, నిరంతర అధ్యయనం, సంస్థాగత మార్గదర్శనం అత్యంత అవసరమన్నారు.

ఘన సన్మానం

ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కలిగినీడి చిదంబరం, ఉపాధ్యక్షుడు కేవీ రఘువీర్, ప్రధాన కార్యదర్శి చేజర్ల సుబోధ్, ఇతర కార్యవర్గం జస్టిస్ శ్రీనరసింహను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్, పలువురు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హైకోర్టు గ్రంథాలయాన్ని, హైకోర్టు నూతన భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. శుక్రవారం రాత్రి జస్టిస్ నరసింహ గౌరవార్థం హైకోర్టు న్యాయమూర్తులందరూ విందు ఏర్పాటు చేశారు. కాగా, హైకోర్టుకు వచ్చిన జస్టిస్ శ్రీనరసింహను ఆయన పూర్వీకుల గ్రామమైన ప్రకాశం జిల్లా, మేదేపల్లి గ్రామానికి చెందిన పలువురు కలిసి, ఆయన తండ్రి దివంగత కోదండరామయ్య చిత్రపటాన్ని అందచేశారు.

పుస్తకాలు ప్రాణం పోసుకున్న జీవులు: జస్టిస్ శ్రీనరసింహ

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పుస్తకాలు ప్రాణం పోసుకున్న జీవులని జస్టిస్ శ్రీనరసింహ పేర్కొన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన 36వ విజయవాడ పుస్తక మహోత్సవం శుక్రవారం ప్రారంభమైంది. ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ శ్రీనరసింహ జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక మహోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పుస్తక పఠనం గొప్ప సంస్కృతిగా అభివర్ణించారు. పిల్లలకు పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చాల్సిన బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలన్నారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకుని దుర్మార్గంగా దాడులా?

- విజయప్రతాప్‌రెడ్డిపై హత్యాయత్నం దారుణం
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపాటు
- అధికార పార్టీ అరాచకాన్ని ప్రజలు గమనిస్తున్నారు
- చేయకూడని తప్పులు చేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవు
- వైఎస్సార్‌సీపీ నేతలు ధైర్యంగా ఉండాలి.. పార్టీ అండగా ఉంటుంది
- బాధితుడి తండ్రితో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పిన జగన్

సాక్షి, అనంతపురం: అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ సభ్యుడు భోగతి విజయప్రతాప్ రెడ్డిపై టీడీపీ వర్గీయుల హత్యాయత్నం దారుణమని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. ఈ తరహా దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులతో వైఎస్సార్‌సీపీ నేతలను, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టడం ఎంత మాత్రం సరికాదని హెచ్చరించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలను, అనైతిక కార్యక్రమాలను, అరాచకాన్ని ప్రజలు గమనిస్తున్నారని, వారికి గట్టిగా బుద్ధి చెప్పే రోజు త్వరలోనే వస్తుందన్నారు. టీడీపీ వర్గీయుల చేతిలో గాయపడిన విజయ ప్రతాప్‌రెడ్డి ఆరోగ్యంపై ఆయన తండ్రి భోగతి నారాయణరెడ్డితో వైఎస్ జగన్ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. దాడి జరిగిన తీరును నారాయణరెడ్డి జగన్‌కు వివరించారు. పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని టీడీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడడం దారుణమని ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి నాయకుల వైఫల్యాలను ప్రశ్నిస్తే ఇలా భయోత్పాతం సృష్టిస్తుండటాన్ని ప్రజలు గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులంతా ధైర్యంగా ఉండాలని, పార్టీ అందరికీ అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు. రాజకీయాలు ఇంతలా దిగజారిపోవడం దురదృష్టకరమన్నారు. చేయకూడని తప్పులు చేస్తున్న వారిపై వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే చట్ట ప్రకారం తగిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రతాప్‌రెడ్డి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

దగదర్తి విమానాశ్రయం కోసం 418.14 ఎకరాల సేకరణ

సాక్షి, అమరావతి: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా దగదర్తి వద్ద నిర్మించే విమానాశ్రయం కోసం ప్రభుత్వం 418.14 ఎకరాలను సేకరించనుంది. ధర్మవరం గ్రామం సర్వేనంబర్ 1/1 వద్ద ఉన్న ఈ భూమి ఎకరానికి రూ.13 లక్షలు చొప్పున మొత్తం రూ.54.36 కోట్లు పరిహారం చెల్లించనుంది. ఈ నిధులను ఏపీ ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఏడీసీఎల్) సమకూర్చాలని రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ భూమిలో ఎక్కువ శాతం శాశ్వత లీజు విధానంలో ఇప్పటికే ఇచ్చి ఉండడంతో పరిహారం ఎవరికి ఎంత చెల్లించాలనే దానిపై భూయజమాని లేదా వారసులు, శాశ్వత లీజుదారుల మధ్య ప్రభుత్వం చర్చించి ఒప్పందం కుదుర్చింది. ఆ ప్రకారం భూయజమానికి 35 శాతం, శాశ్వత లీజుదారులకు 65 శాతం చొప్పున పరిహారం చెల్లించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

20 నుంచి ఏపీఈఆర్‌సీ బహిరంగ విచారణ

- రూ.15,651.83 కోట్లతో 2026–27కు ఏఆర్ఆర్ సమర్పించిన డిస్కంలు
- ఈ నెల 20, 22, 23, 27 తేదీల్లో డిస్కంల వారీగా ఏపీఈఆర్‌సీ బహిరంగ విచారణ

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు 2026–27 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన ఆదాయ, అవసరాల నివేదిక (అగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్–ఏఆర్ఆర్)పై ఈ నెల 20, 22, 23, 27 తేదీల్లో బహిరంగ విచారణ చేపట్టనున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) శుక్రవారం ప్రకటించింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నేరుగా, మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైబ్రిడ్ పద్ధతిలో బహిరంగ విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించింది. ఈ నెల 20న ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు తిరుపతిలోని ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో, 22, 23 తేదీల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో, 27న అదే సమయాల్లో కర్నూలులోని ఏపీఈఆర్‌సీ కార్యాలయంలో ప్రజల అభిప్రాయాలు, అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపింది. ఆన్‌లైన్ ద్వారా విచారణలో పాల్గొనేవారు సమీపంలోని విద్యుత్ ఎస్ఈ, ఏఈ, డీఈఈ కార్యాలయాలకు వెళ్లాల్సి ఉంటుంది.

ప్రభుత్వం చెల్లిస్తే సరి..

డిస్కంలు 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఖర్చులు, ఆదాయాలను లెక్కించి, వచ్చే ఏడాదికి అవసరమైన అంచనాలను రూపొందించాయి. దాని ప్రకారం ఏపీసీపీడీసీఎల్ రూ.3,465.35 కోట్లు, ఏపీఈపీడీసీఎల్ రూ.4,452.73 కోట్లు, ఏపీఎస్పీడీసీఎల్ రూ.7,733.85 కోట్లు కలిపి మొత్తం రూ.15,651.83 కోట్లను విద్యుత్ చార్జీల ద్వారా వసూలు చేస్తే ఆదాయ, వ్యయాల మధ్య లోటు భర్తీ అవుతుందని ఏపీఈఆర్‌సీకి ఇచ్చిన ప్రతిపాదనల్లో డిస్కంలు తెలిపాయి. దీనిపై విచారణ అనంతరం వచ్చిన సూచనల ఆధారంగా డిస్కంల ప్రతిపాదనలను పరిశీలించి కొత్త టారిఫ్‌లపై ఏపీఈఆర్‌సీ నిర్ణయాన్ని వెలువరిస్తుంది. దాని ప్రకారం ఏప్రిల్ 1 నుంచి కొత్త టారిఫ్ చార్జీలు అమల్లోకి వస్తాయి. అయితే, ఈ లోటు మొత్తం రూ.15,651.83 కోట్లను వివిధ వర్గాలకు ఇచ్చే ఉచిత, రాయితీ విద్యుత్ వ్యయంగా రాష్ట్ర ప్రభుత్వమే ప్రతిసారి చాలా వరకూ భర్తీ చేస్తుంది. ఈసారి కూడా అదే జరిగే అవకాశముందని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. పూర్తిగా భరిస్తామని ప్రభుత్వం ప్రకటిస్తే ప్రజలపై ప్రస్తుత భారం కొనసాగినా, కొత్త చార్జీల భారం తప్పుతుంది.

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా..
మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం.
1800 425 9899

క్లుప్తంగా...

దుగరాజపట్నంలో షిప్‌యార్డ్

సాక్షి, అమరావతి: నౌకల తయారీ రంగంలో ప్రపంచంలోనే మొదటి ఐదు స్థానాల్లో చోటు దక్కించుకోవాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభు త్వం షిప్‌బిల్డింగ్ డెవలప్‌మెంట్ స్కీం (ఎస్‌బీడీఎస్)ను ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద రాష్ట్రంలోని తిరుపతి జిల్లా దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయనుంది. సుమారు 2,000 ఎకరాల్లో 50 లక్షల టన్నుల సామర్థ్యంతో ఒక యాంకర్ షిప్‌యార్డ్‌తోపాటు గ్రీన్‌ఫీల్డ్ పోర్టును అభివృద్ధి చేస్తారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, ఏపీ మారిటైమ్ బోర్డు మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసే ఈ షిప్‌యార్డులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తితో వాటాలను కలిగి ఉండే విధంగా ఒక ప్రత్యేక కంపెనీని ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన 2,000 ఎకరాల భూమిని ఆ కంపెనీ పేరు మీదకు బదలాయించడంతోపాటు కేంద్ర, రాష్ట్రాలకు చెందినవారిని సమానంగా బోర్డు డైరెక్టర్లుగా నియమించడానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ పోర్టుతోపాటు షిప్‌యార్డ్ అభివృద్ధి చేయడానికి భాగస్వామ్య కంపెనీని ఎంపిక చేసుకోవడానికి కూడా అనుమతించింది.

కొత్త పట్టాదారు పాస్ పుస్తకంలో రెండు సెంట్లు కట్!

ప్రకాశం జిల్లా మూలగుంటపాడు రైతు ఆవేదన

సాంబశివరావు పట్టాదారు పాసు పుస్తకంలో నమోదైన భూ వివరాలు

సింగరాయకొండ: తనకు 46 సెంట్ల స్థలం ఉండగా.. కొత్త పట్టాదారు పాస్ పుస్తకంలో మాత్రం 44 సెంట్లు అని నమోదు చేశారంటూ ప్రకాశం జిల్లాకు చెందిన ఓ రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. చంద్రబాబు ప్రభుత్వం వెంటనే స్పందించి.. తనకు న్యాయం చేయాలని కోరాడు. సింగరాయకొండ మండలం మూలగుంటపాడులోని వెంకటేశ్వరకాలనీకి చెందిన రైతు కసుకుర్తి సాంబశివరావుకు సర్వే నంబర్ 32-5బీలో 46 సెంట్ల స్థలం ఉంది. గతంలో ఉన్న రెవెన్యూ పట్టాదారు పాస్ పుస్తకంలో, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన పాస్ పుస్తకంలోనూ 46 సెంట్లు అనే నమోదై ఉంది. కానీ చంద్రబాబు ప్రభుత్వం ఆదేశాలతో రెవెన్యూ అధికారులు తాజాగా ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకంలో 44 సెంట్ల స్థలమని మాత్రమే ఉంది. వెంటనే రెవెన్యూ అధికారులను కలిసి తన వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలను, పాత పాస్ పుస్తకాలను చూపించాడు. రెండు సెంట్ల స్థలం తగ్గించారంటూ వాపోయాడు. దరఖాస్తు చేస్తే.. ఆ భూమిని సర్వే చేసి 46 సెంట్లకు పట్టాదారు పుస్తకం వచ్చేలా చూస్తామని అధికారులు చెప్పడంతో సాంబశివరావు విస్తుపోయాడు.

పాస్ పుస్తకాలు సక్రమంగా పంపిణీ చేయండి

కలెక్టర్లకు సీఎస్ విజయానంద్ ఆదేశం

సాక్షి, అమరావతి: రీసర్వే పూర్తయిన గ్రామాల్లో శుక్రవారం నుంచి ఈ నెల 9 వరకు నిర్వహించనున్న రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం సక్రమంగా జరిగేలా కలెక్టర్లు పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) కె.విజయానంద్ ఆదేశించారు. సీఎస్ శుక్రవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాదిపాటు ప్రతి నెలా పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

హత్యలను ఎన్‌కౌంటర్లుగా చిత్రీకరిస్తున్నారు

మావోయిస్టు పార్టీ బీకే – ఏఎస్‌ఆర్ డివిజన్ కమిటీ కార్యదర్శి విప్లవ

చర్ల : మావోయిస్టు పార్టీ నాయకులపై జరుగుతున్న హత్యాకాండను బీజేపీ ప్రభుత్వాలు ఎన్‌కౌంటర్లుగా చిత్రీకరిస్తున్నాయని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అడవుల్లో ఖనిజ సంపదను ఎత్తుకెళ్లేందుకు అడ్డుపడుతున్నారనే కారణంతోనే హత్యలు చేస్తున్నారని మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం –అల్లూరి సీతారామరాజు జిల్లాల డివిజన్ కమిటీ కార్యదర్శి విప్లవ పేరిట శుక్రవారం విడుదలైన లేఖలో పేర్కొన్నారు. ఇటీవల మావోయిస్టు పార్టీ నేతలు హిడ్మా, రాజే తదితరులకు మాయమాటలు చెప్పి ఆస్పత్రికి తీసుకెళ్లిన కాంట్రాక్టర్‌ను గుర్తించగా, తప్పును ఆయన అంగీకరించడంతో ప్రజల తీర్పు మేరకు శిక్షించామని, మరికొందరు కాంట్రాక్టర్లకు కూడా త్వరలోనే శిక్ష ఉంటుందని హెచ్చరించారు. చర్ల మండలంలోని అధికార పార్టీకి చెందిన ఒక రాజకీయ నాయకుడు కూడా ఇందులో ఉన్నాడని, ఆయన కొండెవాయి – డోకుపాడు మధ్య కారు ఉంచి తమ నేతలను ఆంధ్ర ప్రదేశ్‌కు తీసుకెళ్లి శత్రువుకి అప్పగించాడని ఆరోపించారు. ఆయనకు గతంలో తాము ప్రాణబిక్ష పెడితే ఇప్పుడు పార్టీ నేతల ప్రాణాలు తీసినందున ప్రజల చేతిలో శిక్ష తప్పదని ఆ లేఖలో హెచ్చరించారు. అయితే, విప్లవ పేరిట వచ్చిన లేఖలు బూటకమంటూ గతంలో మావోయిస్టు పార్టీ వెంకటాపురం – వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి లచ్చన్న పేరిట లేఖలు విడుదలయ్యాయి. మళ్లీ ఇప్పుడు విప్లవ పేరిట వచ్చిన లేఖ విడుదల కావడంతో అసలు ఈయన ఎవరనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కాంగ్రెస్‌లోని నేతల మధ్య విభేదాలు, వర్గ తగాదాలే ఈ తరహా లేఖలకు కారణమని చర్చ జరుగుతోంది.

అంకెలు దాచి.. అబద్ధపు అరుపులు!

రాష్ట్ర ఆదాయం పడిపోతున్నా అదే భజన

- బాబు పాలనలో భారీగా తగ్గుతున్న జీఎస్టీ వసూళ్లు
- కానీ, పెరిగిందంటూ పచ్చ మీడియా మెచ్చుకోలు
- డిసెంబరులోనే 6 శాతం వసూళ్లు పెరిగాయంటూ గొప్పలు
- 2024 డిసెంబరులో 6 శాతం పైగా పడిపోయిన రాబడి
- ఈ ఏడాది 6 శాతం వృద్ధి... అంటే నష్టం పూడింది కాని, వృద్ధి శూన్యం
- వైఎస్ జగన్ హయాంలో ఏటా సగటున 14.97 శాతం పెరిగిన జీఎస్టీ ఆదాయం
- కోవిడ్‌తో రెండేళ్ల పాటు పారిశ్రామిక పరుగు ఆగినా తగ్గని రాబడి
- 2018–19లో బాబు దిగిపోయేనాటికి రాష్ట్ర జీఎస్టీ ఆదాయం రూ.25,331 కోట్లు
- 2023–24 నాటికి రూ.44,298 కోట్లకు తీసుకెళ్లిన జగన్ సర్కారు
- 2024లో మళ్లీ బాబు వచ్చాక తిరోగమన దిశలో జీఎస్టీ ఆదాయం
- 2024–25లో కేవలం ఒక శాతం వృద్ధితో రూ.44,824 కోట్లు
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 9 నెలల్లో 5.34 శాతం పడిపోయిన ఆదాయం
- నిరుటితో పోలిస్తే ప్రతి నెలా ఖజానాకు రూ.226 కోట్లు నష్టం

సాక్షి, అమరావతి : జీఎస్టీ వసూళ్లు..! రాష్ట్ర ప్రజల కొనుగోలు శక్తికి ప్రతీక. చంద్రబాబు సర్కారు అధికారం చేపట్టినప్పటి నుంచి ఈ ఆదాయం గణనీయంగా పడిపోతోంది. కానీ, పచ్చ పత్రికలకు మాత్రం అంతా బాగున్నట్లు కనిపిస్తోంది. కళ్లకు గంతలు కట్టుకుని... వాస్తవాలను మరుగునపరిచి బాబు పాలనలో జీఎస్టీ రాబడి పరుగులు తీస్తోందంటూ కథనాలు రాస్తూ భజన చేస్తున్నాయి. తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన గణాంకాల మేరకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డిసెంబరుతో ముగిసిన తొమ్మిది నెలల కాలానికి రాష్ట్ర జీఎస్టీ ఆదాయం 5.4 శాతం క్షీణించింది. కానీ, ఈ విషయాన్ని దాచిపెట్టి కేవలం డిసెంబరులోనే 6 శాతం వసూళ్లు పెరిగాయంటూ పచ్చ మీడియా గొప్పలు చెబుతోంది. వాస్తవం చూస్తే... 2024 డిసెంబరులో రాష్ట్ర జీఎస్టీ ఆదాయం 6 శాతం పైగా పడిపోయింది. ఈ ఏడాది 6 శాతం వృద్ధి నమోదయింది. అంటే, నిరుడు జరిగిన నష్టాన్ని పూడ్చుకున్నామే కానీ, ఈ ఏడాది ఎలాంటి వృద్ధిని చంద్రబాబు పాలన నమోదు చేయలేకపోయింది. దీన్ని దాచిపెట్టి పచ్చపత్రికలు బాబు హయాంలో జీఎస్టీ పరుగులు అంటూ ఆకాశానికెత్తుతున్నాయి.

ఏడాదికి రూ.2,712 కోట్ల ఆదాయం నష్టం

బాబు ఏలుబడిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ జీఎస్టీ ఆదాయం నేల చూపులు చూస్తోంది. తొమ్మిది నెలల కాలంలో అంతకుముందు ఏడాదితో పోలిస్తే 5.34 శాతం తగ్గింది. రూ.33,371 కోట్ల నుంచి రూ.31,586 కోట్లకు పడిపోయింది. 2024–25లో పూర్తి సంవత్సరానికి జీఎస్టీ ఆదాయం రూ.44,824.51 కోట్లు. ప్రతి నెలా సగటున రూ.3,735 కోట్లు. ప్రస్తుతం 9 నెలల ఆదాయం ప్రకారం చూస్తే సగటున రూ.3,509 కోట్లు మాత్రమే నమోదవుతోంది. గత ఏడాదితో పోలిస్తే ప్రతి నెలా రూ. 226 కోట్లు చొప్పున ఏడాది మొత్తానికి రూ.2,712 కోట్ల ఆదాయం నష్టపోయే అవకాశం ఉందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఎలాంటి వృద్ధి లేకుండా కనీసం గత ఏడాది ఆదాయాన్ని చేరుకోవాలన్నా వచ్చే మూడు నెలల్లో రూ.12,969 కోట్లు ఆదాయం రావాలి. నెలవారీగా చూస్తే కనీసం రూ.4,323 కోట్లు. నిజాలు ఇలా ఉంటే ఈనాడు వంటి పచ్చ పత్రికలు బాబు పాలనలో జీఎస్టీ గలగలలు అంటూ వార్తలు రాస్తున్నాయి. బాబు సేవలో ఏ స్థాయికైనా దిగజారుతారు అనేందుకు ఈ కథనాలే నిదర్శనమని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు.

తేటతెల్లం చేస్తున్న అంకెలు

వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో రెండంకెల వృద్ధి నమోదు చేసిన జీఎస్టీ ఆదాయం తర్వాత గణనీయంగా పడిపోయిందని రెండు నెలల క్రితం స్టేట్ ట్యాక్స్ కమిషనర్ ఎ.బాబు పత్రికా ప్రకటన ద్వారా స్వయంగా వెల్లడించారు. 2018–19 ఆర్థిక సంవత్సరంలో రూ.25,331.43 కోట్లుగా ఉన్న స్థూల జీఎస్టీ వసూళ్లు... వైఎస్ జగన్ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ.44,298.36 కోట్లకు పెరిగాయి. కోవిడ్ మహమ్మారి కారణంగా విధించిన లాక్ డౌన్‌తో ఆర్థిక కార్యకలాపాలు ఆగిపోయినా ఆ ఐదేళ్లలో రాష్ట్ర జీఎస్టీ ఆదాయం అదనంగా రూ.18,966.93 కోట్లు పెరిగింది. ఏటా సగటున 14.97 శాతం వృద్ధి నమోదు చేసింది. ఇదే సమయంలో చంద్రబాబు సర్కారు వచ్చిన తర్వాత నుంచి రాష్ట్ర జీఎస్టీ ఆదాయం నేలచూపులు చూస్తోందని... 2024–25లో రాష్ట్ర స్థూల జీఎస్టీ ఆదాయం కేవలం 1.2 శాతం వృద్ధితో రూ.44,824.51 కోట్లకే పరిమితమైందని స్టేట్ ట్యాక్స్ కమిషనరే ఒప్పుకొన్నారు.

ఆర్థిక సంవత్సరం	జీఎస్టీ వసూళ్లు (రూ.కోట్లలో)
2018–19	25,331
2019–20	27,108
2020–21	26,163
2021–22	32,710
2022–23	40,232
2023–24	44,298
2024–25	44,824.51
2025–26 (9నెలలు)	31,586

అప్పుల ఊబిలోకి రాష్ట్రం

- 18 నెలల్లోనే రూ.2.93 లక్షల కోట్ల అప్పులు
- ఆ సొమ్ముతో ప్రజలకు ఏం చేశారు చంద్రబాబూ?
- మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ కన్నబాబు

కాకినాడ రూరల్: చంద్రబాబు ప్రభుత్వం 18 నెలల్లోనే రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు విమర్శించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కంటే 89 శాతం ఎక్కువ అప్పులతో చంద్రబాబు రికార్డు సృష్టించారని ఎద్దేవా చేశారు. కాకినాడలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని శ్రీలంకగా మార్చేస్తున్నారని గత ప్రభుత్వంపైన, జగన్‌పైన దుష్ప్రచారం చేసిన చంద్రబాబు కేవలం 18 నెలల పాలనలో రూ.2,93,178 కోట్లు అప్పులు చేశారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 2019–24లో ఐదేళ్లకుగాను రూ.3,32,671 కోట్లు మాత్రమే అప్పుచేసిందన్నారు. ఆర్‌బీఐ నివేదిక ఆధారంగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేసిన ట్వీట్‌పై చంద్రబాబు నేటికి స్పందించలేదని చెప్పారు. ఆ నివేదిక ప్రకారం తయారీరంగంలో జగన్ హయాంలో 2019–24 మధ్య ఏపీ దక్షిణాది రాష్ట్రాల్లో మొదటిస్థానంలోను, దేశం మొత్తం మీద ఐదోస్థానంలోను నిలిచిందన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించిన జీవీఏ చూస్తే ఏపీ దక్షిణాదిలో మొదటి స్థానంలో, దేశంలో ఎనిమిదోస్థానంలో నిలిచిందని చెప్పారు. అటువంటప్పుడు రాష్ట్రం ఇమేజ్‌ని జగన్ దెబ్బతీశారని పచ్చి అబద్ధాలు ఎందుకు ప్రచారం చేశారని నిలదీశారు. చంద్రబాబు అప్పుతెచ్చిన రూ.2.93 లక్షల కోట్లు ఎక్కడకి పోయాయని, వాటితో ఏంచేశారని ప్రశ్నించారు.

రైతు చనిపోతే ఎందుకు పరామర్శించలేదు?

అమరావతికి భూమి ఇచ్చిన పాపానికి రైతు మంత్రి ముందు ఆవేదనతో ప్రాణాలు వదిలేస్తే కనీసం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడులో పార్టీ కార్యకర్త చనిపోతే పాడెమోసిన చంద్రబాబు.. రైతు కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని నిలదీశారు. మీ మోసం, నమ్మకద్రోహానికి రైతు ప్రాణాలు వదిలేశారన్నారు. అమరావతి రైతులు చంద్రబాబు మోసానికి బలైపోయే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. మీ అమరావతికి కేంద్రప్రభుత్వం రాజధానిగా గెజిట్ ఇవ్వడానికి నిరాకరించిందని గుర్తుచేశారు. మళ్లీ రెండోదశగా రైతుల భూములు లాక్కోవడానికి సిద్ధమవుతున్నారని దుయ్యబట్టారు. ద్రాక్షారామంలో శివలింగాన్ని ధ్వంసం చేస్తే సాయంత్రానికి మళ్లీ పెట్టేశామని చెబుతున్నారని, జగన్ సీఎంగా ఉన్నప్పుడు రామతీర్థంలో ఎవరో రాములువారి విగ్రహం తల పగలగొట్టినప్పుడు, అంతర్వేదిలో రథం కాలిపోయినప్పుడు ప్రభుత్వమే చేసినట్టుగా దారుణంగా ప్రచారం చేశారని గుర్తుచేశారు. శివలింగాన్ని ధ్వంసం చేస్తే రాయి పెట్టినట్టుగా పెట్టేశామని చెబుతున్నారని, ఇది శాస్త్రోక్తంగా చేశారా అని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన పథకాల పేర్లు మార్చడం కాదు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. హాస్టళ్లలో మంచినీరు ఇవ్వలేని దుస్థితికి తీసుకువచ్చారని న్యాయమూర్తులు ఆవేదన వ్యక్తం చేసినట్టు పేపర్లలో చూశామన్నారు. కొత్త సంవత్సరంలో తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల పక్షాన గళమెత్తి పోరాటం సాగిస్తారని చెప్పారు.

గోప్యత ఎందుకు?

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ పరిపాలనను గాలికి వదిలేసి విదేశీ పర్యటనకు వెళ్లారని విమర్శించారు. అదికూడా అధికారికమో, అనధికారికమో తెలియదన్నారు. విదేశీ పర్యటనపై గోప్యత ఎందుకని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు.

తండ్రీ కొడుకుల ఆచూకీ ఎక్కడ?

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి
- నాలుగు రోజులుగా పత్తాలేని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్
- విదేశీ పర్యటలపై ఎందుకంత గోప్యత?
- వీరు ఎక్కడికి వెళ్లారో సీఎస్, డీజీపీలే ప్రజలకు చెప్పాలి
- దోచుకున్న సొమ్మును దాచుకోవడానికే రహస్య పర్యటనలు
- రాయుడు హత్యపై పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు?

సాక్షి, అమరావతి : నాలుగు రోజులుగా సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్‌ల ఆచూకీ తెలియక పోవడంపై సోషల్ మీడియాలో, ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతోందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విదేశీ పర్యటనలపై తండ్రీ కొడుకులు ఎందుకు గోప్యత పాటిస్తున్నారని నిలదీశారు. వారు ఎక్కడికి వెళ్లారో సీఎస్, డీజీపీలే ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే రూ.2.93 లక్షల కోట్ల అప్పు చేసిన చంద్రబాబు ప్రభుత్వం.. ప్రజలకిచ్చిన ఒక్క హామీని నెరవేర్చకుండా దోచుకుంటోందని మండిపడ్డారు. ప్రతి మూడు నెలలకు చంద్రబాబు, రెండు నెలలకు లోకేశ్.. ప్రత్యేక విమానాల్లో దోచుకున్నది దాచుకోవడానికే ప్రతి ఒకసారి కూడా రహస్య పర్యటనలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి రహస్య పర్యటనలేంటని ఆక్షేపించారు. 'సీఎం చంద్రబాబు వైకుంఠ ఏకాదశి రోజున (30.12.2025) శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఉదయం 10.28 గంటలకు వీజేటీ 101 అనే స్పెషల్ ఫ్లైట్‌లో బాలి వెళ్లాడని తెలుస్తోంది. కానీ ఎల్లో మీడియా మాత్రం లండన్ వెళ్లాడని ప్రచారం చేస్తోంది. మంత్రి నారా లోకేశ్ కేబినెట్ మీటింగ్ కూడా వదిలేసి గత నెల 28న శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కేథ్ వే పసిఫిక్ ఎయిర్‌లైన్స్‌లో హాంకాంగ్ వెళ్లాడని తెలుస్తోంది' అని చెప్పారు.

ఇప్పటికే ఆరుసార్లు సీఎం విదేశీ పర్యటనలు

'గత ఏడాది చంద్రబాబు సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇప్పటికే దుబాయ్, అబుదాబి, లండన్, దావోస్, యూరప్, సింగపూర్ పర్యటనలకు వెళ్లొచ్చారు. సకల శాఖల విధ్వంస మంత్రి నారా లోకేశ్ యూరప్, అమెరికా, దావోస్, దుబాయ్, ఆస్ట్రేలియా, సింగపూర్, లండన్, డల్లాస్, కెనడా వెళ్లొచ్చారు. ఇప్పుడు ఏ దేశ పర్యటనలో ఉన్నాడో టీడీపీ నాయకులకే క్లారిటీ లేదు' అని వెంకటరెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు తదితర దారుణాలన్నీ చంద్రబాబు కూటమి ఎమ్మెల్యేల కేంద్రంగానే జరుగుతున్నాయన్నారు. 'శ్రీకాళహస్తి జనసేన నాయకురాలు కోట వినుత డ్రైవర్ రాయుడు హత్య కేసులో టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హస్తం ఉన్నట్టు తెలుస్తోంది. తమిళనాడు పోలీసులు ఆయనతోపాటు అతడి అనుచరుడు సుజిత్ రెడ్డి, జనసేన కార్యకర్త పేట చంద్రశేఖర్‌కు కూడా నోటీసులు జారీ చేశారు. ఆ హత్య కేసులో శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్, జనసేన నాయకుడు కొట్టే సాయి హస్తం కూడా ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. కోట వినుత ప్రైవేట్ వీడియోలు తీయించడానికి టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పూనుకున్నాడని అభియోగాలున్నాయి. ఆ కుట్రలో పావుగా మారిన డ్రైవర్ రాయుడు హత్యకు గురైనట్టు తెలుస్తోంది. రాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు వీరాభిమాని అయినా.. పవన్ కళ్యాణ్ ఇంత వరకు స్పందించకపోవడం దారుణం' అని కారుమూరి వెంకటరెడ్డి ఆక్షేపించారు.

విశాఖ ఉక్కుపై రాజకీయ కుట్రలు

సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

ఏయూ క్యాంపస్: ముడి సరుకు ఇవ్వకుండా, ఉత్పత్తి సక్రమంగా జరగనివ్వకుండా విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కుట్రలు చేస్తున్నారని, ప్లాంట్‌ను అమ్మేసేందుకే ఈ వాతావరణం సృష్టిస్తున్నారని సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మండిపడ్డారు. వేతనాలు పూర్తిగా ఇవ్వకపోవడం, కన్వేయర్ బెల్టు దెబ్బతింటుందనే ప్రచారం కుట్రపూరితం అని పేర్కొన్నారు. విశాఖ ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న 18వ సీఐటీయూ జాతీయ మహాసభల 3వ రోజు శుక్రవారం ఆయన పాల్గొన్నారు. సంఘం ఏపీ ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. స్టీల్ ప్లాంట్‌పై బీజేపీ రాజకీయ డైరెక్షన్‌లో సాగుతున్నారని ఆరోపించారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యుత్ సవరణ బిల్లుపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ బిల్లు కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేదని అభివర్ణించారు. లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక హక్కులపై దాడి చేస్తున్నారని, ఉపాధి హామీ చట్టాన్ని మార్చేసి పేదల ఉసురు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిపై త్వరలో క్షేత్రస్థాయి ఉద్యమం చేపడతామన్నారు. బీజేపీ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థలో పురోగతి లేదని, 40 శాతం ప్రజల సంపదను కార్పొరేట్లు గుప్పెట్లో పెట్టుకున్నారని అన్నారు. దేశ రక్షణ, ప్రజల జీవన ప్రమాణాల మెరుగు కోసం ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మెతో శంఖారావం పూరించబోతున్నామన్నారు. ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ పవర్ జనరేటర్ల (కార్పొరేట్ల)కు ఇచ్చి రూ.80 లక్షల కోట్ల విలువైన ఆస్తులను వారి చేతుల్లో పెట్టనుందని ఆరోపించారు. దీనిని దేశ ద్రోహంగా పేర్కొన్నారు. ఈ బిల్లు అమలైతే ప్రధానంగా రైతులు తీవ్రంగా నష్టపోతారని, తర్వాత ఇళ్ల వినియోగదారులపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని హెచ్చరించారు.

రాయచోటి ప్రజలకు చంద్రబాబు వెన్నుపోటు

రాయచోటి జిల్లా కేంద్రం తరలింపును నిరసిస్తూ శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టిన ముస్లింలు

జిల్లాకేంద్రం తరలింపుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి

రాయచోటిలో ముస్లిం మైనార్టీల శాంతియుత నిరసన ర్యాలీ

రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని కాదని మదనపల్లెను జిల్లాకేంద్రాన్ని చేయడంపై రాయచోటిలో ముస్లిం మైనార్టీలు భగ్గుమన్నారు. శుక్రవారం రాయచోటిలోని జామియా మసీదు ప్రభుత్వ సర్‌ఖాజీ షర్ఫుద్దీన్, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, మసీదు, ఈద్గా, దర్గా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం భారీస్థాయిలో శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక జామియా మసీద్, నాలుగు రోడ్ల కూడలి నుంచి చిత్తూరు జాతీయ రహదారి మీదుగా నేతాజీ సర్కిల్, వైఎస్సార్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయచోటి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. ఎన్నికల ప్రచార సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయచోటి జిల్లా కేంద్రంగానే నిలుపుతామని చెప్పి ఇప్పుడు మదనపల్లెకు తరలించడం ఏంటని ప్రశ్నించారు. గతంలో రామాపురం మండలానికి మంజూరైన సైనిక్ స్కూల్‌ను కలికిరికి తరలించారని, కడప–బెంగళూరు రైల్వేలైన్ నిర్మాణంలోనూ అన్యాయం జరుగుతోందన్నారు. జిల్లా కేంద్రం కోసం మెడికల్ కళాశాలను మదనపల్లెకు, స్కిల్ హబ్‌ను రాజంపేటకు త్యాగం చేశామన్నారు. తాజాగా రాయచోటికి మంజూరైన యునానీ మెడికల్ కాలేజీని కూడా మంత్రి సత్యకుమార్ ప్రొద్దుటూరుకు తరలించుకుపోయారంటూ మండిపడ్డారు. సర్‌ఖాజీ షర్ఫుద్దీన్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎంతో కష్టపడి రాయచోటిని అభివృద్ధి బాటలో నడిపిస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ర్యాలీకి కమ్యూనిస్టు పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు పలికాయి. అనంతరం రాయచోటి తహసీల్దార్ నరసింహ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పాత ఈద్గా కమిటీ అధ్యక్షుడు అఫ్తాబ్ బాష పాల్గొన్నారు.

గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కోసం
దశలవారీ ఆందోళన

అఖిలపక్ష సమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న నేతలు

చోడవరం: గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆదుకోకపోతే దశలవారీ ఆందోళనకు దిగుతామని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, చోడవరం సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్ హెచ్చరించారు. అనకాపల్లి జిల్లా చోడవరం (గోవాడ)సహకార చక్కెర కర్మాగారంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో శుక్రవారం చోడవరంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. అధికార టీడీపీ ఈ సమావేశంలో పాల్గొనలేదు. వైఎస్సార్‌సీపీ, బీజేపీ, జనసేన, సీపీఎం, సీపీఐ, రైతు సంఘాలు, చెరకు రైతు సంఘాలు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీమంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వానికి రైతులపై ప్రేమ, బాధ్యత లేవని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆధునికీకరించడంతోపాటు చెరకు రైతులకు గిట్టుబాటు ధర ఇస్తామని చెప్పిన చంద్రబాబు, టీడీపీ ఎమ్మెల్యేలు, జిల్లా మంత్రులు, ఎంపీ అందరూ ఇప్పుడు నిర్లక్ష్యంగా వదిలేశారని విమర్శించారు. జిల్లాలో హోం మంత్రి, స్పీకర్, ఎంపీ, ఎమ్మెల్యేలు ఇంతమంది ఉండి కూడా గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి ప్రభుత్వం నుంచి కనీసం ఒక్కపైసా తీసుకురాలేకపోయారని మండిపడ్డారు. ఈ ఏడాది క్రషింగ్ కూడా చేయకుండా ఫ్యాక్టరీని మూసేశారని విమర్శించారు. కనీసం గత ఏడాది చెరకు బకాయిలు కూడా ఇవ్వలేదన్నారు. కార్మికులకు కూడా జీతభత్యాలు ఇవ్వలేదని వివరించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో రూ.89కోట్లు సాయం చేసి గోవాడ ఫ్యాక్టరీని ఆదుకున్నామని గుర్తుచేశారు. గోవాడ ఫ్యాక్టరీని పరిరక్షించాలని కోరుతూ ఈనెల 7వ తేదీన కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడంతోపాటు అప్పటి నుంచీ రైతులు, కార్మికులు, ప్రజల సహకారంతో దశలవారీ ఆందోళనకు దిగుతామని అమర్‌నాథ్ చెప్పారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ సంక్రాంతిలోగా రైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ 60ఏళ్ల చరిత్రలో ఏ ఏడాదీ కూడా మహాజనసభ జరపకుండా లేదని, చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక గత ఏడాది మహాజనసభ కూడా జరపలేదని విమర్శించారు. సమావేశంలో మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, వైఎస్సార్ సీపీ అనకాపల్లి పార్లమెంటు సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, చోడవరం నియోజకవర్గం పరిశీలకుడు దంతులూరి దిలీప్‌కుమార్, సీపీఐ జిల్లా సంయుక్త కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, జనసేన నాయకుడు జెర్రిపోతుల నానాజీ, వ్యవసాయ కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్‌రావు, ఫ్యాక్టరీ కార్మిక సంఘాల అధ్యక్షులు భాస్కరరావు, రామునాయుడు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఏడువాక సత్యారావు, సంయుక్త కార్యదర్శి దొండా రాంబాబు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థుల్లో ఆత్మహత్యల నియంత్రణకు ప్రత్యేక శిక్షణ

క్యూపీఆర్ ఇండియా సంస్థతో ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ ఒప్పందం

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : వైద్య విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ఆత్మహత్యలను తగ్గించేందుకు అమెరికాకు చెందిన 'క్వశ్చన్–పరూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (క్యూపీఆర్ఐ) సంస్థతో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం శుక్రవారం ఒప్పందం చేసుకున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ శుక్రవారం వెల్లడించారు. దీని ప్రకారం ఎంబీబీఎస్ ఫస్టియర్ (2025–26)లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో చేరిన విద్యార్థుల్లో మానసిక వికాసం పెంపొందించేందుకు.. ఒత్తిడిని పారదోలేందుకు, ఆత్మహత్య ఆలోచనల నుంచి వారు బయటపడేలా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ సమక్షంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై క్యూపీఆర్ఐ సంస్థ ప్రతినిధి డాక్టర్ అపర్ణ ఉప్పలతో కలిసి ఒప్పందం కుదుర్చుకున్నారు. అనంతరం సౌరబ్ గౌర్ మాట్లాడుతూ.. ఎంబీబీఎస్ ఫస్టియర్‌లో చేరే విద్యార్థులకు 2025–26 నుండి ఐదేళ్లపాటు ఈ శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రైవేట్ వైద్య కళాశాలల్లోని విద్యార్థులకు అయ్యే వ్యయాన్ని వర్సిటీ భరిస్తుందని చెప్పారు. డా.అపర్ణ గత మూడేళ్లుగా తన సేవలను రాష్ట్రంలో అందిస్తున్నారన్నారు. విద్యార్థులతో నేరుగా మానసిక వైద్య నిపుణులు మాట్లాడి వారిలో నెలకొన్న సందేహాల్ని నివృత్తి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ పి. చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వేమిరెడ్డి రాధికారెడ్డితో పాటు క్యూపీఆర్ ఇండియా ముఖ్య ప్రతినిధి మార్క్స్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

Biology: Score Marks Easily!

Biology provides knowledge that is useful not just for the tenth-class exams, but throughout our entire lives. In this subject, we learn about the structure of the human body, various systems, and the functioning of organs. Furthermore, the processes of reproduction are very interesting. We learn how traits are inherited and why we are different from one another. We also understand why we must protect our environment. This is why students develop a great interest in Biology.

Exam Pattern and Strategy

The Biology exam is conducted as a separate paper for 50 marks with a duration of two hours. Let's explore the examination pattern, the nature of the questions, the topics to master, and how the Blueprint serves as a helpful guide.

Changes in Evaluation

There have been significant changes in this year's examination system. Previously, exams were conducted based on "Academic Standards" under Continuous Comprehensive Evaluation (CCE). However, evaluation is now based on the Learning Objectives designed by the educationist Benjamin Bloom. While there are similarities between the old standards and these objectives, important changes have been made.



Learning Objectives

A) **Remembering:** This objective relates to knowledge—recalling and recognizing facts.
Example: What is Photosynthesis?

B) **Understanding:** Grasping the meaning of the facts.
Example: Understanding how the process of photosynthesis occurs.

C) **Application:** Using the learned facts, rules, concepts, and principles in new situations.
Example: What is the role of sunlight in photosynthesis?

D) **Analysis:** Breaking down information into smaller parts to examine them.
Example: What are the various components of photosynthesis, and how do they help the process?

E) **Evaluation:** Determining the value of information and principles.
Example: Does photosynthesis happen at all times? Does it happen in all living organisms? (Judging and Commenting).

F) **Creating:** Using learned elements to form a new whole or provide a unique explanation.
Example: How can you justify that photosynthesis is the most important biological process?

The question paper is designed based on these specific objectives.

Chapters in Biology:

1. Life Processes: This includes Nutrition, Respiration, Circulatory System, and Excretory System.
2. Control and Coordination
3. Reproduction
4. Heredity
5. Our Environment

Weightage and Question Paper Pattern

The question paper is designed based on a specific weightage given to different learning objectives. Understanding this will help you prioritize your preparation.

Weightage by Learning Objectives

S.No	Learning Objective	Percentage	Marks
1	Knowledge (Remembering)	20%	10
2	Understanding	25%	13
3	Application	20%	10
4	Analysis	15%	7
5	Evaluation	10%	5
6	Creating (Synthesis)	10%	5

Difficulty Level: The paper consists of 40% Easy questions, 40% Average questions, and 20% Difficult questions.

Question Paper Structure

There are a total of 17 questions in the paper, ranging from objective type to essay questions.

Section	Type of Question	Distribution	Total Marks
Section 1	Objective Type	6Q × 1M	6
Section 2	Very Short Answers	4Q × 2M	8
Section 3	Short Answers	5Q × 4M	20
Section 4	Long Answers (Essay)	2Q × 8M	16

Note: Internal choice (options) is available only for question numbers 12, 16, and 17. All other questions are mandatory.

Chapter-wise Weightage

Questions are asked from all chapters based on the blueprint. However, there is no fixed marks-per-chapter. For example, you cannot assume that the "Life Processes" chapter will only have essay questions. While the weightage for Objectives (Knowledge, Understanding, etc.) remains fixed, questions from any chapter can appear in any section.

Identifying the Nature of Questions

Questions are framed using specific keywords. By identifying these, you can understand what the examiner expects.

- Knowledge/Remembering: Define, identify, state, label parts, match, or list.
- Understanding: Explain, summarize, compare, identify similarities, give reasons, or classify.
- Application: Apply, use, solve, predict, demonstrate, show how, or calculate.
- Analysis: Analyze, examine, explore, identify causes, or categorize information deeply.
- Evaluation: Comment, assess, evaluate, review, give opinions, or critically examine.
- Creating: Create, construct, compose, imagine, plan, or design.

Instructions for Understanding the Question Paper

1. Life Processes: This unit includes Nutrition, Respiration, Circulation, and Excretion. You can expect at least 15 marks from these topics alone.
2. Total Marks with Choice: The question paper includes choices that bring the total possible marks to 70 (though you only score out of 50). Therefore, focus heavily on Life Processes and Reproduction chapters.
3. Choice Limitation: Internal choices are provided only for questions 12, 16, and 17. All other questions are compulsory.
4. Diagram Practice (Q.12): Question number 12 is dedicated to drawing diagrams. Practice drawing and labeling parts accurately.
5. Experiments (Q.16): Question number 16 focuses on experiments. To score full marks, learn the procedure and draw the experimental setup diagrams.

Important Diagrams to Practice:

1. Female Reproductive System
2. Human Excretory System
3. Longitudinal Section (LS) of a Flower
4. Human Respiratory System
5. Structure of a Neuron (Nerve Cell)
6. Fertilization in Flowers

Important Experiments:

1. Chlorophyll is necessary for Photosynthesis.
2. How to prove CO_2 necessary for photosynthesis.
3. Light is essential for Photosynthesis.
4. Observation of spores in Bread Mould (Rhizopus).
5. Action of Saliva on Carbohydrates (Starch).
6. Demonstrating Phototropism in plants.
7. Observation of Budding in Yeast.

Important 4/8 Mark Questions:

1. How is the structure of Alveoli designed for gas exchange?
2. Depletion of the Ozone layer and ways to prevent it.
3. Reducing problems arising from waste disposal.
4. Sex Determination – Explanation with a flowchart.
5. Monohybrid Cross – Explanation with a flowchart.
6. Trophic levels and examples of Food Chains.
7. Methods of Asexual Reproduction in animals.
8. Stimuli in plants (Plant movements).
9. Dihybrid Cross explanation using a Punnett Square (Checkerboard).
10. Differences between Arteries and Veins.
11. Differences between Aerobic and Anaerobic Respiration.
12. What questions would you ask a Dentist during a visit?
13. Questions to ask a Cardiologist (Heart specialist).

Conclusion

Scoring high marks in Biology is very easy. With a proper plan and hard work, you can achieve 100% marks.

1. LIFE PROCESSES

Life processes are the basic activities that keep living organisms alive. Among them, **nutrition** and **respiration** are vital for supplying energy needed for growth, repair, and maintenance of the body.

Nutrition is the process by which organisms obtain food and utilize it for energy, growth, and repair. In humans, nutrition involves ingestion, digestion, absorption, assimilation, and egestion. Plants show autotrophic nutrition by preparing their own food through photosynthesis using sunlight, carbon dioxide, and water. Proper nutrition ensures good health and prevents deficiency diseases.

Respiration is the process of releasing energy from food. It involves the breakdown of glucose in the presence (aerobic respiration) or absence (anaerobic respiration) of oxygen. In humans, respiration includes breathing, gas exchange in lungs, and cellular respiration in mitochondria. The energy released during respiration is stored in the form of ATP, which powers all life activities.

Together, nutrition provides food materials, and respiration releases energy from them, making both processes essential for sustaining life.

1 MARK QUESTIONS:

1. **What are the materials required for photosynthesis**.
   →Carbon dioxide, Water, Sunlight, Chlorophyll
2. **Digestion does not occur in which part of alimentary canal?**
   large intestine
3. **Expand ATP?**
   ATP – Adenosine Triphosphate
4. **Finger like projections in small intestine are called…………**
   villi.
5. **Why are cartilaginous rings present in trachea?**
   to prevent it from collapsing and to keep the airway open for free passage of air.
6. **Which one will have longer small intestine. A goat or a tiger. Why?**
   A goat has a longer small intestine than a tiger because goats are herbivores
7. **What will happen if the respiratory tract is not moist or there is no mucus?**
   Dust and germs will not be trapped, the air passages may dry out and get irritated,
8. **Give an example for parasitic nutrition in plants.**
   Cuscuta
9. **1 ATP molecule releases energy in K.J.**
   1 ATP molecule releases approximately 30.5 kJ of energy
10. **How many carbon atoms are in each pyruvate molecule?**
    3 atoms
11. **Name the different types of heterotrophic nutrition**.
    Holozoic, Saprophytic, Parasitic
12. **What type of chemical reactions take place in our body to break down the food materials?**
    catabolic reactions.
13. **Herbivores: Very long intestine: Carnivores:**
    small intestine

2 MARKS QUESTIONS:

1. **Write equation for photosynthesis**.

$$6CO_2 + 12H_2O \xrightarrow[\text{Sunlight, Enzymes}]{\text{Chlorophyll}} C_6H_{12}O_6 + 6H_2O + 6O_2\uparrow$$

Carbon dioxide, Water, Glucose

2. **What is the role of HCl in human digestive system?**
   → Hydrochloric acid (HCl) in the stomach kills harmful microorganisms present in food
   → Provides an acidic medium for the activation of pepsin to digest proteins.
3. **What is the role of saliva in the digestion of food?**
   Saliva moistens and softens food, making it easy to chew and swallow.
   It contains the enzyme salivary amylase (ptyalin), which begins the digestion of starch into simple sugars.
4. **Define nutrition. What are the different types of nutrition?**
   Nutrition is the process by which living organisms **take in food and utilize it** for energy, growth, repair, and maintenance of the body.

Types of nutrition:

1. Autotrophic nutrition – Organisms prepare their own food (e.g., green plants).
2. Heterotrophic nutrition – Organisms depend on others for food. It includes:
- o **Holozoic** (humans, animals)
- o **Saprophytic** (fungi)
- o **Parasitic** (tapeworm, lice)

5. **Why do carnivores have shorter small intestine**?
   Carnivores have a **shorter small intestine** because **animal food (meat)** is easier and faster to digest than plant food, so it does not require a long intestine for digestion and absorption
6. **What is fermentation? Give two examples**.
   Fermentation is a biological process in which microorganisms break down organic substances (like sugars) to release energy in the absence of oxygen.

Ex: Yeast fermenting sugar to produce alcohol and carbon dioxide
Bacteria fermenting milk sugar to produce lactic acid

4 MARKS QUESTIONS:

1. **How is small intestine designed to absorb digested food ?**
→ The inner lining of the small intestine has numerous **finger-like projections called villi**, which greatly increase the surface area for absorption.
→ Each villus contains **blood capillaries** to absorb glucose, amino acids, vitamins, and minerals.
→ Villi also have lymph vessels for absorption of fatty acids and glycerol.
→The intestinal wall is **thin and moist**, allowing easy and rapid absorption of nutrients.
→ The long and coiled structure of the small intestine provides **sufficient time** for complete absorption

2. **What are the similarities between Aerobic and anaerobic respiration?**
» Both are processes of **cellular respiration** used to release energy from food.
» Both begin with **glycolysis**, which occurs in the cytoplasm.
» Both involve the **breakdown of glucose** to release energy.
» In both processes, **ATP is produced** to meet the energy needs of the cell.

3. **What questions would you like to pose if you get a chance to meet a pulmonologist?**
» What are the most common causes of lung diseases in children and adults today?
» How can we keep our lungs healthy in polluted environments?
» What are the early warning signs of serious lung problems?
» How does smoking or passive smoking affect lung function?
» What lifestyle changes help improve lung capacity and breathing efficiency?

4. **Raju is a 13 years old boy and only 22 kg only. The weight is not sufficient he has to meet and what type of questions he should ask?**
» Is my weight normal for my age and height?
» What could be the reasons for my low body weight?
» What type of **balanced diet** should I follow to gain healthy weight?
» Do I need any **medical tests** to check for nutritional deficiencies or health problems?
» What physical activities or exercises will help me gain weight safely?

5. **What type of questions you would like to ask if you get a chance to meet a gastro enterologist?**
1. How can I keep my digestive system healthy?
2. What foods should I eat or avoid for good digestion?
3. What are the common causes of stomach pain or acidity?
4. How can I prevent constipation or diarrhea?
5. How often should I get my digestive health checked?

P. NEELAKANTAIAH
ZPHS Karakambadi,
Tirupati Dist.

Daily Quiz 3

1. **The digestive juice without enzymes is**
   A) Pancreatic juice B) Bile juice
   C) Gastric juice D) Salivary juice
2. **Which pigment is important for photosynthesis?**
   A) Xanthophyll B) Chlorophyll
   C) Haemoglobin D) Erythrin
3. **Amoeba takes food through**
   A) Cytostome B) Pseudopodia
   C) Cytopharynx D) Haustoria
4. **In mohl's half leaf experiment KOH solution is used for the absorption of**
   A) Oxygen B) Carbon di oxide
   C) Water. D) Sunlight
5. **End products of light reaction are**
   A) O_2, ATP B) ATP, NADPH
   C) O_2, ATP, NADPH D) Glucose

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
573	182
85,762	26,329

విదేశీ సూచీలు

సూచీ		మార్పు	
నాస్‌డాక్	23,232	▽	8
డోజోన్స్	48,220	▲	157
ఎఫ్‌టీఎస్‌ఈ 100	9,957	▲	26
డాక్స్	24,603	▲	112
షాంఘై	3,969	▲	4
నికాయ్	50,339	▽	187

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.50	90.52
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	119.60	122.54
€	యూరో	ఎస్‌బీఐ	104.20	107.02
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	56.69	58.07
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	58.89	61.20
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	67.62	71.37
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.09	24.60
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.60	24.86
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.99	13.81

దేశీ ఫైనాన్స్‌కు విదేశీ జోష్

- భారీగా ఇన్వెస్ట్ చేస్తున్న బ్లాక్‌స్టోన్, ఎస్ఎంబీసీ, వార్‌బర్గ్ పింకస్
- ఆర్‌బీఎల్, ఫెడరల్, యస్‌బ్యాంకుల్లో వాటాల షాపింగ్
- 2025-26లో ఇప్పటివరకూ రూ. 54,000 కోట్ల పెట్టుబడులు

దేశీ ప్రయివేట్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ వ్యవస్థలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి(2025-26) అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. ఇప్పటికే పలు బ్యాంకులలో విదేశీ ఇన్వెస్ట్‌మెంట్ దిగ్గజాలు భారీగా ఇన్వెస్ట్ చేయగా మరికొన్ని ఎన్‌బీఎఫ్‌సీలలోనూ వాటాలు సొంతం చేసుకుంటున్నాయి. ఈ బాటలో మార్చికల్లా ఐడీబీఐ బ్యాంక్‌లోనూ మెజారిటీ వాటా కొనుగోలు చేసే వీలుంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ ప్రయివేట్ ఫైనాన్షియల్ రంగం 6 బిలియన్ డాలర్ల(రూ. 54,000 కోట్లు) విదేశీ పెట్టుబడులను ఆకట్టుకోవడం విశేషం! వివరాలు చూద్దాం..

- సాక్షి, బిజినెస్ డెస్క్

కొద్ది నెలలుగా దేశీ ఫైనాన్షియల్ రంగం విదేశీ పెట్టుబడులతో కళకళలాడుతోంది. ప్రయివేట్ రంగ బ్యాంకులతోపాటు ఎన్‌బీఎఫ్‌సీలు విదేశీ ఇన్వెస్ట్‌మెంట్ దిగ్గజాలను ఆకట్టుకుంటున్నాయి. సానుకూల నిబంధనలు, నియంత్రణా వ్యవస్థలకుతోడు.. మొండిబకాయిల తగ్గుదలతో బ్యాంకుల బ్యాలెన్స్‌షీట్లు పటిష్టంకావడం, దేశ ఆర్థిక పురోభివృద్ధికున్న అవకాశాలు, దీర్ఘకాలంలో మధ్యస్థాయి బ్యాంకులు ఆకర్షణీయ పనితీరు చూపగలవన్న ధీమా తదితర అంశాలు ఇందుకు దోహదం చేస్తున్నాయి. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరం(2026-27)లోనూ ఈ ట్రెండ్ కొనసాగవచ్చునని పరిశ్రమవర్గాలు భావిస్తున్నాయి. వెరసి దేశీ ప్రయివేట్ ఫైనాన్షియల్ రంగ సంస్థలు మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకట్టుకునే వీలున్నట్లు అంచనా వేస్తున్నాయి. ఐడీబీఐ బ్యాంకులో మెజారిటీ వాటా కొనుగోలుకి దేశీ సంస్థలతో కెనడియన్ దిగ్గజం ఫెయిర్ ఫాక్స్ పోటీపడే అవకాశమున్నట్లు పేర్కొన్నారు.

నిధుల ఆవశ్యకత

దేశీయంగా పలు ప్రయివేట్ రంగ ఫైనాన్షియల్ సంస్థలు డిజిటల్, సైబర్ సెక్యూరిటీ, డేటా విశ్లేషణ తదితర ఆధునిక టెక్నాలజీలను అందిపుచ్చుకునేందుకు విదేశీ పెట్టుబడులు సహకరించగలవని తెలియజేశారు. దీంతో వాటా విక్రయానికి ఆసక్తి చూపుతున్నట్లు పేర్కొన్నారు. ఇది ఇటు దేశీ సంస్థలకు, అటు విదేశీ ఇన్వెస్టర్లకు జోష్‌నిస్తున్నట్లు బ్యాంకింగ్ రంగ విశ్లేషకులు తెలియజేశారు.

వాటా కొనుగోలుకి క్యూ

- ప్రపంచఆల్టర్నేట్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్లాక్‌స్టోన్ ఇటీవల ఫెడరల్ బ్యాంక్‌లో 9.99 శాతం వాటా కొనుగోలుకి ప్రతిపాదించింది. ఇందుకు దాదాపు రూ. 6,192 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది.
- ఇప్పటికే యస్ బ్యాంక్‌లో 24% పైగా వాటా కొనుగోలు చేసేందుకు జపనీస్ దిగ్గజం సుమితోమొ మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్(ఎస్ఎంబీసీ) ముందడుగు వేసింది. ఇందుకు 1.6 బిలియన్ డాలర్లు(రూ. 14,400 కోట్లు)పైగా వెచ్చిస్తోంది.
- ఆర్‌బీఎల్ బ్యాంక్‌లో యూఏఈ దిగ్గజం ఎన్‌బీడీ బ్యాంక్ 60 శాతం వాటా కొనుగోలుకి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందుకు 3 బిలియన్ డాలర్లు(దాదాపు రూ. 27,000 కోట్లు) వినియోగించనుంది. ఇది దేశీ ప్రయివేట్ బ్యాంకింగ్ రంగంలోనే అత్యధిక పెట్టుబడుల్లో ఒకటి కావడం విశేషం!

భారీ డీల్స్ హవా

దేశీ బ్యాంక్	విదేశీ సంస్థ	వాటా(%)
ఆర్‌బీఎల్	ఎన్‌బీడీ	60.00
యస్ బ్యాంక్	ఎస్ఎంబీసీ	24.21
ఐడీఎఫ్‌సీ ఫస్ట్	వార్‌బర్గ్, ఏడీఐఏ	14.58
ఫెడరల్	బ్లాక్‌స్టోన్ గ్రూప్	9.99

- ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో అబు ధాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ(ఏడీఐఏ)తో కలసి యూఎస్ పీఈ దిగ్గజం వార్‌బర్గ్ పింకస్ 14.58 శాతం వాటా కొనుగోలు చేసింది. ఇందుకు రూ. 7,500 కోట్లు వెచ్చించింది.

రికార్డ్ ఎఫ్‌డీఐ..

- శ్రీరామ్ ఫైనాన్స్‌లో డీల్ తదుపరి విస్తరించనున్న ఈక్విటీలో 20% వాటాను జపనీస్ దిగ్గజం ఎంయూఎఫ్‌జీ బ్యాంక్ సొంతం చేసుకుంటోంది. ఇందుకు ప్రిఫరెన్షియల్ షేర్ల జారీ మార్గాన్ని ఎంచుకుంది. తద్వారా 4.4 బిలియన్ డాలర్లు(సుమారు రూ. 39,618 కోట్లు) వెచ్చించనుంది. ఇది దేశీ ఫైనాన్షియల్ రంగంలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి(ఎఫ్‌డీఐ)కావడం విశేషం!
- అవెండస్ క్యాపిటల్‌లో 60% వాటాను జపనీస్ దిగ్గజం మిజుహో ఫైనాన్షియల్ గ్రూప్ కొనుగోలు చేయనుంది. ఇందుకు యూఎస్ పీఈ దిగ్గజం కేకేఆర్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకుంది.
- సమ్మాన్ క్యాపిటల్‌లో అబుధాబి దిగ్గజం ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ(ఐహెచ్‌సీ) 42% వాటా చేజిక్కించుకోనుంది. ఇందుకు బిలియన్ డాలర్లు (రూ. 9,000 కోట్లు) వినియోగించనుంది.

నిఫ్టీ సరికొత్త రికార్డు

- ఇంట్రాడేలో 26,340 పాయింట్లకు
- సెన్సెక్స్ లాభం 573 పాయింట్లు

ముంబై: సంస్థాగత ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో దేశీయ స్టాక్ మార్కెట్ శుక్రవారం అరశాతానికి పైగా లాభపడింది. సెన్సెక్స్ 573 పాయింట్లు పెరిగి 85,762 వద్ద స్థిరపడింది. వరుసగా మూడోరోజూ పెరిగిన నిఫ్టీ 182 పాయింట్లు ఎగసి 26,329 వద్ద నిలిచింది. ఇంట్రాడేలో నిఫ్టీ 193 పాయింట్లు దూసుకెళ్లి 26,340 వద్ద సరికొత్త రికార్డు నెలకొల్పింది. సెన్సెక్స్ 624 పాయింట్లు ఎగసి 85,812 వద్ద గరిష్టాన్ని తాకింది.

- సిగరెట్ ఉత్పత్తుల కంపెనీల షేర్లు రెండో రోజూ డీలాపడ్డాయి. ఐటీసీ 4% నష్టపోయి రూ.350 వద్ద, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ 2% నష్టపోయి రూ.2,251 వద్ద, వీఎస్‌టీ ఇండస్ట్రీస్ షేరు 1.50% నష్టపోయి రూ.251 వద్ద నిలిచింది.
- బ్యాంకింగ్ రంగ షేర్లకు డిమాండ్ లభించడంతో ఎన్ఎస్ఈలో బ్యాంకింగ్ రంగ షేర్లకు ప్రాతినిధ్యం వహించే 'బ్యాంక్ నిఫ్టీ' సరికొత్త రికార్డు నమోదు చేసింది. దాదాపు 1% లాభపడి తొలిసారి 60 వేల స్థాయిపైన 60,151 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 60,204 వద్ద రికార్డును లిఖించింది.

మళ్లీ 90 స్థాయికి రూపాయి..

డాలర్ మారకంలో రూపాయి విలువ 22 పైసలు క్షీణించి 90.20 వద్ద స్థిరపడింది. అమెరికా కరెన్సీ విలువ బలపడటం దేశీయ కరెన్సీపై ఒత్తిడి పెంచాయి. ఉదయం ఫారెక్స్ మార్కెట్లో రూపాయి 89.95 వద్ద ట్రేడింగ్ మొదలైంది. ఇంట్రాడేలో 90.25 వద్ద కనిష్టాన్ని, 89.92 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..
రెండేళ్ల కనిష్టానికి తయారీ రంగం
ఎలక్ట్రిక్ కార్లలో బీవైడీ టాప్

ఎగుమతిదారులకు రూ.7,295 కోట్ల ప్యాకేజీ

- రుణాలపై వడ్డీ రాయితీ
- ప్రకటించిన కేంద్ర వాణిజ్య శాఖ

న్యూఢిల్లీ: ఎగుమతిదారులకు రూ.7,295 కోట్లతో ప్రత్యేక ప్యాకేజీని కేంద్ర వాణిజ్య శాఖ ప్రకటించింది. ఇందులో రూ.5,181 కోట్లు రుణాలపై వడ్డీ రాయితీ పథకానికి, రూ.2,114 కోట్లు రుణ హామీల కోసం కేటాయించింది. తద్వారా ఎగుమతిదారులు సులభంగా రుణాలు పొందగలరని పేర్కొంది. 2025 నుంచి 2031 వరకు ఆరేళ్ల కాలానికి ఈ ప్యాకేజీని తీసుకొచ్చింది. ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న నిధుల సమస్యకు ఈ చర్యలు పరిష్కారం చూపిస్తాయని వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి అజయ్ బాదూ పేర్కొన్నారు. వడ్డీ రాయితీ పథకం కింద ఎగుమతిదారులు.. ఎగుమతులకు ముందు, తర్వాత తీసుకున్న రుణాలపై వడ్డీ రేటులో 2.75 శాతాన్ని సబ్సిడీ కింద పొందొచ్చు. ఏడాదిలో రూ.50 లక్షల వరకు వడ్డీ రాయితీకి ఒక ఎంఎస్ఎంఈకి అర్హత ఉంటుంది. ఒక్కో సంస్థకు రూ.10 కోట్ల వరకు రుణ హామీ కూడా ఈ పథకంలో భాగంగా లభిస్తుంది. 2025 నవంబర్‌లో కేంద్రం రూ.25,060 కోట్లతో ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌ను ప్రకటించడం తెలిసిందే. ఈ మిషన్‌లో భాగంగానే ఈ ప్రత్యేక ప్యాకేజీని తీసుకొచ్చింది. దీనికి సంబంధించి సవివర మార్గదర్శకాలను ఆర్‌బీఐ విడుదల చేయనుంది.

మేకిన్ ఇండియాకు మెగా పుష్

- 'ఎలక్ట్రానిక్స్' స్కీములో మరిన్ని ప్రాజెక్టులు
- 22 ప్రతిపాదనలకు కేంద్రం క్లియరెన్స్
- రూ. 41,683 కోట్ల పెట్టుబడులు; కొత్తగా 33,791 ఉద్యోగాలు
- లిస్టులో ఫాక్స్‌కాన్, డిక్సన్, టాటా, శాంసంగ్



న్యూఢిల్లీ: దేశీయంగా ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీని ప్రోత్సహించే దిశగా ప్రవేశపెట్టిన ఈసీఎంఎస్ స్కీము కింద కొత్తగా 22 ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్టుల కింద రూ. 41,863 కోట్ల పెట్టుబడులు రానుండగా రూ. 2,58,152 కోట్ల విలువ చేసే ఉత్పత్తులను కంపెనీలు తయారు చేయనున్నాయి. ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీ స్కీము (ఈసీఎంఎస్) కింద ఆమోదించిన ప్రతిపాదనల్లో ఫాక్స్‌కాన్, డిక్సన్, టాటా ఎలక్ట్రానిక్స్, శాంసంగ్ మొదలైన దిగ్గజ కంపెనీల ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ స్కీము కింద ఆమోదం లభించిన ప్రాజెక్టుల జాబితాలో ఇది మూడోది. దీనితో కొత్తగా 33,791 ఉద్యోగాల కల్పన జరగనుంది. అలాగే, కీలకమైన ఎలక్ట్రానిక్ విడిభాగాలకు దిగుమతులపై ఆధారపడటం తగ్గనుండగా, దేశీయంగానే అత్యంత విలువైన ఉత్పత్తులను తయారు చేసే సామర్థ్యాలకు వీలవుతుంది. కొత్త పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనలో సింహభాగం వాటా అమెరికన్ టెక్ దిగ్గజం యాపిల్‌కి సంబంధించిన కొత్త వెండార్లదే ఉంటుంది. వీటిలో కొన్ని సంస్థలు, యాపిల్ ఉత్పత్తులను అంతర్జాతీయంగా కూడా సరఫరా చేయనున్నాయి. మదర్సన్ ఎలక్ట్రానిక్ కాంపొనెంట్స్, టాటా ఎలక్ట్రానిక్స్, ఏటీఎల్ బ్యాటరీ టెక్నాలజీ ఇండియా, ఫాక్స్‌కాన్ (యుఝాన్ టెక్ ఇండియా), హిండాల్కో ఇండస్ట్రీస్ అనే అయిదు సంస్థలు యాపిల్‌కి వెండార్లుగా వ్యవహరిస్తున్నాయి.

మరిన్ని విశేషాలు...

- తాజాగా ఆమోదం పొందిన ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర తదితర 8 రాష్ట్రాల్లో రానున్నాయి. ప్రాంతాలవారీగా పారిశ్రామిక వృద్ధి సమతూకంతో ఉండేలా చూసేందుకు, ఎలక్ట్రానిక్స్ తయారీని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి.
- స్మార్ట్‌ఫోన్స్‌లాంటి వాటిల్లో ఉపయోగించే మొబైల్ ఎన్‌క్లోజర్స్ తయారు చేసే మూడు ప్రాజెక్టుల్లో అత్యధికంగా రూ. 27,166 కోట్ల పెట్టుబడులు రానున్నాయి.
- కన్జూమర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ కంట్రోల్స్, ఆటోమోటివ్ సిస్టంలు మొదలైన వాటిలో ఉపయోగించే పీసీబీల విభాగంలో తొమ్మిది ప్రాజెక్టుల ద్వారా రూ. 7,377 కోట్ల పెట్టుబడులు రానుండగా, కన్జూమర్ ఎలక్ట్రానిక్స్‌కి పవర్ బ్యాకప్‌గా పని చేసే లిథియం అయాన్ సెల్స్ ప్రాజెక్టుపై రూ. 2,922 కోట్ల ఇన్వెస్ట్‌మెంట్ రానుంది.
- తమిళనాడులో ఫాక్స్‌కాన్ (యుఝాన్ టెక్ ఇండియా) మొబైల్ ఫోన్ ఎన్‌క్లోజర్ల ప్రాజెక్టుతో అదనంగా 16,200 మందికి ఉపాధి లభించనుంది. ఇక అదే రాష్ట్రంలో టాటా ఎలక్ట్రానిక్స్ తలపెట్టిన మొబైల్ ఫోన్ ఎన్‌క్లోజర్ల ప్రాజెక్టుతో మరో 1,500 మందికి ఉపాధి లభించనుంది.
- ఈ విడతలో మొబైల్స్, టెలికం, ఆటోమోటివ్, ఐటీ హార్డ్‌వేర్ మొదలైన 11 సెగ్మెంట్ల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి పెట్టారు.
- 2025 నవంబర్‌లో ప్రకటించిన విడతలో రూ. 7,172 కోట్ల పెట్టుబడులు, 11,808 ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పించే 17 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది.
- అక్టోబర్‌లో ప్రకటించిన తొలి విడతలో రూ. 5,532 కోట్ల విలువ చేసే ఏడు ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

సాక్షి స్పోర్ట్స్

ఆస్ట్రేలియన్ ఓపెన్ సింగిల్స్ బరిలో వీనస్ విలియమ్స్

అమెరికా స్టార్ టెన్నిస్ క్రీడాకారిణి వీనస్ విలియమ్స్ 45 ఏళ్ల 7 నెలల వయసులో ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ సింగిల్స్ విభాగంలో బరిలోకి దిగనుంది. టోర్నీ నిర్వాహకులు 'వైల్డ్ కార్డ్' ఇచ్చి ఆమెకు ఆడే అవకాశం కల్పిస్తున్నారు. 2021లో చివరిసారిగా ఈ టోర్నమెంట్ బరిలోకి దిగిన వీనస్ ఐదేళ్ల తర్వాత మళ్లీ మెల్‌బోర్న్‌లో తన ఆటను ప్రదర్శించేందుకు సిద్ధమైంది. వీనస్ 1998లో మొదటిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ సింగిల్స్ ఆడింది. సింగిల్స్ కెరీర్‌లో 7 గ్రాండ్‌స్లామ్ గెలిచిన ఆమెకు ఆస్ట్రేలియన్ ఓపెన్ చిక్కలేదు. రెండు సార్లు (2003, 2017)లో ఫైనల్ చేరిన ఆమె... ఈ రెండు సందర్భాల్లోనూ చెల్లెలు సెరెనా విలియమ్స్ చేతిలో పరాజయంపాలైంది. అయితే డబుల్స్‌లో ఆమె నాలుగు సార్లు విజేతగా నిలిచింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ మెయిన్ డ్రాలో ఆడిన అతి పెద్ద వయస్కురాలిగా వీనస్ రికార్డు సృష్టించనుంది. 2015లో జపాన్‌కు చెందిన కిమికా డేట్ 44 ఏళ్ల వయసులో టోర్నీలో ఆడింది. వీనస్ ఇటీవలే నటుడు, మోడల్ ఆండ్రియా ప్రెటీని వివాహమాడింది.

సిరాజ్, పంత్‌లకు చోటుందా?

పాండ్యా, బుమ్రాలకు విశ్రాంతి! • కివీస్‌తో వన్డే సిరీస్‌కు నేడు జట్టు ఎంపిక

న్యూఢిల్లీ: స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్ కోసం నేడు భారత జట్టు ఎంపిక జరగనుంది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ 15 మంది సభ్యుల టీమ్‌ను ప్రకటిస్తుంది. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 2–1తో గెలుచుకుంది. ఈ నేపథ్యంలో మార్పులు లేకుండా అదే జట్టును కొనసాగిస్తారా లేక ఏవైనా మార్పులు చేస్తారా అనేది చర్చనీయాంశం. వికెట్ కీపర్ స్థానం కోసం రిషభ్ పంత్ పేరును పరిశీలిస్తారా అనేది ఆసక్తికరం. చాలా కాలంగా వన్డేల్లో కేఎల్ రాహుల్ ప్రధాన కీపర్‌గా కొనసాగుతున్నాడు. గత సిరీస్‌లో పంత్, జురేల్ జట్టులో ఉన్నా వీరికి మ్యాచ్‌లు ఆడే అవకాశం రాలేదు. ఇప్పటికే వన్డే తుది జట్టులో పంత్‌కు చోటు కష్టంగా మారగా...ఇప్పుడు బయటి నుంచి ఇషాన్ కిషన్ రూపంలో పోటీ ఎదురవుతోంది. దేశవాళీ క్రికెట్‌లో జార్ఖండ్ తరఫున ఇషాన్ కిషన్ సత్తా చాటగా...యూపీ తరఫున జురేల్ కూడా రాణిస్తున్నాడు. మరో వైపు పంత్ వరుసగా విఫలమయ్యాడు. నిజానికి గంభీర్ కోచ్‌గా వచ్చాక చూస్తే జులై 2024 నుంచి ఇప్పటి వరకు పంత్ ఒకే ఒక్క వన్డే ఆడాడు! ఏడేళ్ల కెరీర్‌లో అతను ఆడినవి 31 వన్డేలే కాగా...బ్యాటింగ్‌లో 34 సగటు చెప్పుకోదగ్గది కాదు. ఇలాంటి స్థితిలో పంత్‌కు మరిన్ని అవకాశాలు ఇస్తారా లేక పక్కన పెడతారా చూడాలి. మరో వైపు పేస్ బౌలర్ ఎంపికపై కూడా చర్చ నెలకొంది. హైదరాబాదీ పేసర్ మొహమ్మద్ సిరాజ్‌ను తగిన కారణం లేకుండా సెలక్టర్లు వన్డేల నుంచి పక్కన పెడుతూ వస్తున్నారు. చాంపియన్స్ ట్రోఫీలో అవకాశం దక్కని అతను ఆ తర్వాత ఆస్ట్రేలియాతో సిరీస్ ఆడాడు. అయితే స్వదేశంలో దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు సిరాజ్‌ను మళ్లీ ఎంపిక చేయలేదు. విజయ్‌హజారే ట్రోఫీలో హైదరాబాద్ ఆడిన తొలి నాలుగు మ్యాచ్‌లలో సిరాజ్ బరిలోకి దిగలేదు. టి20 ప్రపంచ కప్‌ను దృష్టిలో పెట్టుకొని హార్దిక్ పాండ్యా, బుమ్రాలకు సెలక్టర్లు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. మరో ఇద్దరు పేసర్లు హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌లను కూడా పక్కన పెట్టి సిరాజ్‌ను ఎంపిక చేస్తారా అనేది ఆసక్తికరం. సీనియర్ పేస్ బౌలర్ మొహమ్మద్ షమీ పరిస్థితి కూడా ఇబ్బందికరంగానే ఉంది. దేశవాళీలో అతను అన్ని ఫార్మాట్‌లలో ఆడుతూ నిలకడగా రాణిస్తున్నా... షమీ అంతర్జాతీయ స్థాయిలో తన అత్యుత్తమ దశను దాటేశాడనేది సెలక్టర్ల అభిప్రాయంలా కనిపిస్తోంది. బ్యాటింగ్‌లో చూస్తే మిడిలార్డర్‌లో సర్ఫరాజ్ ఖాన్ తన అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. అయితే దక్షిణాఫ్రికాతో సెంచరీతో రుతురాజ్ తన స్థానాన్ని దాదాపు ఖాయం చేసుకున్నట్లే. ఓపెనర్‌గా గిల్, రోహిత్, జైస్వాల్‌ల స్థానాలకు ఢోకా లేదు కాబట్టి విజయ్‌హజారేలో సత్తా చాటుతున్న పడిక్కల్‌కు కూడా చోటు కష్టమే.

బంగ్లాలో భారత జట్టు పర్యటన

ఢాకా: బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) తమ జట్టు 2026 సీజన్‌లో స్వదేశంలో ఆడే సిరీస్‌ల వివరాలను ప్రకటించింది. దీని ప్రకారం ఈ ఏడాది సెప్టెంబరులో భారత జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తుంది. ఇరు జట్ల మధ్య మూడు వన్డేలు, మూడు టి20 మ్యాచ్‌లు జరుగుతాయి. సెప్టెంబర్ 1, 3, 6లలో వన్డేలు...9, 12, 13 తేదీల్లో టి20లు నిర్వహిస్తామని బీసీబీ ప్రకటించింది. అయితే ప్రస్తుతం ఆ దేశంలో నెలకొని ఉన్న పరిస్థితులు, భారత ప్రభుత్వంతో సంబంధాల నేపథ్యంలో ఈ పర్యటన ఎంత వరకు జరుగుతుందనేది చర్చనీయాంశం. నిజానికి గత ఏడాది జులైలోనే భారత జట్టు బంగ్లాదేశ్ గడ్డపై ఆడాల్సి ఉంది. అయితే దీనిని బీసీసీఐ నిరవధికంగా వాయిదా వేసింది. ఒప్పందం ప్రకారం సెప్టెంబర్ 2026లోగా ఈ షెడ్యూల్‌ను పూర్తి చేయాల్సి ఉంది. ప్రస్తుతం ప్రకటించిన టూర్ వివరాలు బహుశా వాయిదా పడిన సిరీస్‌ను ఆడటం గురించే కావచ్చని సమాచారం. బంగ్లా బోర్డు ప్రకటించిన తాజా షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ కూడా అక్కడికి వెళ్లి వన్డే, టి20 సిరీస్‌లు ఆడాల్సి ఉంది.

జోయెర్డ్ మరీన్ మళ్లీ వచ్చాడు...

- భారత మహిళల హాకీ జట్టు చీఫ్ కోచ్‌గా ఎంపిక
- నాలుగున్నరేళ్ల తర్వాత మరోసారి బాధ్యతలు

న్యూఢిల్లీ: నెదర్లాండ్స్‌కు చెందిన జోయెర్డ్ మరీన్‌కే భారత మహిళల హాకీ జట్టు కోచింగ్ బాధ్యతలు అప్పజెప్పారు. దాదాపు నాలుగున్నరేళ్ల తర్వాత మళ్లీ చీఫ్ కోచ్‌గా 51 ఏళ్ల నెదర్లాండ్స్ మాజీ ఆటగాడిని నియమిస్తున్నట్లు హాకీ ఇండియా (హెచ్ఐ) ప్రకటించింది. ఆయన కోచింగ్‌లోనే 2021లో జరిగిన టోక్యో ఒలింపిక్స్‌లో భారత మహిళల హాకీ జట్టు తృటిలో కాంస్య పతకం కోల్పోయి నాలుగో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత చీఫ్ కోచ్ బాధ్యతల నుంచి ఆయన తప్పుకోగా... గత పారిస్ ఒలింపిక్స్‌కు అసలు అర్హతే సాధించలేకపోయింది. ఆ తర్వాత కూడా మహిళల జట్టు పరిస్థితిలో ఏ మార్పూ లేదు. నానాటికీ తీసికట్టుగా పడిపోతూనే వచ్చింది. కానీ పురోగతి కనిపించలేదు. దీంతో జట్టు వైఫల్యాలకు, ఫలితాలకు బాధ్యత వహిస్తూ హరేంద్ర సింగ్ డిసెంబర్‌లో తన చీఫ్ కోచ్ పదవికి రాజీనామా చేశారు. నిజానికి ఆయన ఒంటెద్దు పోకడలు కూడా కారణమని, అందుకనే రాజీనామా తో తప్పుకునేలా చేశారని వార్తలు వినిపించాయి. ఇలాంటి పరిస్థితుల్లో తిరిగి మరీన్ అండ్ టీమ్‌నే తీసుకురావాలని హెచ్ఐ నిర్ణయించింది. జోయెర్డ్ మరీన్ బృందంలో అప్పటి మథియాస్ విల (అనలిటికల్ కోచ్), వేన్ లాంబార్డ్ (సైంటిఫిక్ అడ్వైజర్)గా ఉంటారు. 'మరోసారి భారత మహిళ హాకీ జట్టు కోచ్‌గా రానుండటం సంతోషంగా ఉంది. కొత్త ఉత్సాహంతో, సానుకూల దృక్పథంతో ప్లేయర్లు రాణించేందుకు నా వంతు కృషి చేస్తాను' అని మరీన్ అన్నారు.

అప్పుడు ఐదేళ్లు సేవలు...

నెదర్లాండ్స్‌కు చెందిన మాజీ ఫీల్డ్ హాకీ ప్లేయర్ జోయెర్డ్ మరీన్ గతంలోనూ భారత హాకీ జట్టుకు కోచ్‌గా సేవలందించారు. 2017 నుంచి 2021 వరకు ఐదేళ్ల పాటు ఆయన మహిళల హాకీ కోచింగ్ బాధ్యతలు చక్కబెట్టారు. వాయిదా పడిన టోక్యో ఒలింపిక్స్‌లో భారత జట్టుకు చక్కని ఫలితాలు అందించారు. ఆయన కృషి వల్లే పతకం రాకపోయినా మెరుగైన నాలుగో స్థానంతో హాకీ జట్టు సంతృప్తి చెందింది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్–10లోకి ఎగబాకింది. ఇంటా బయటా పలు టోర్నీల్లోనూ రాణించింది. కుటుంబ కారణాలతో కోచింగ్‌కు గుడ్‌బై చెప్పిన ఆయన ఇక్కడి (భారత్) నుంచి వెళ్లిపోయారు.

గాయాలు... వైఫల్యాలు...

టోక్యో ఈవెంట్‌లో రాణి రాంపాల్ సేన రాణించింది. కానీ తదనంతరం ఆమెతో పాటు పలువురు సీనియర్లు గాయాలతో జట్టుకు దూరమయ్యారు. అప్పటిదాకా నాణ్యమైన కోచింగ్ ఇచ్చిన మరీన్ వెనుదిరగడంతో ఒక్కసారిగా సరైనా మార్గదర్శనం కూడా కొరవడింది. 2022 కామన్వెల్త్ క్రీడలు, 2023 ఆసియా క్రీడల్లో కాంస్య పతకాలు తెచ్చినప్పటికీ ఆ తర్వాత జట్టు చెప్పుకోదగిన విజయాలే సాధించలేదు. గతేడాది అయితే ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో 16 మ్యాచ్‌లాడి రెండే విజయాలతో అట్టడుగుకు పడిపోయింది. ఆసియా కప్‌లో రజతం నెగ్గినప్పటికీ ఈ ఆగస్టులో జరిగే ప్రపంచకప్‌కు ఆ ప్రదర్శన అర్హతను తెచ్చిపెట్టలేకపోయింది.

ఇప్పుడున్న సవాళ్లు...

మరీన్ మళ్లీ మొదటి నుంచే ప్రారంభించాలి. ఎందుకంటే అప్పుడున్నట్లుగా జట్టు లేదు. తను తీర్చిదిద్దిన రాణి రాంపాల్, వందన కటారియా, దీప్ గ్రేస్ ఎక్కాలాంటి వెటరన్ ప్లేయర్లు అందుబాటులో లేరు. వీళ్లంతా రిటైరయ్యారు. దీంతో మరీన్‌కు సవాళ్లు తప్పవు. ముందుగా ప్రపంచ కప్ క్వాలిఫయర్స్ కోసం జట్టును సన్నద్ధం చేయాలి. హైదరాబాద్‌లో మార్చి 8 నుంచి 14 వరకు ఈ క్వాలిఫయింగ్ పోటీలు జరుగుతాయి. ఇందుకోసం అమ్మాయిల జట్టుకు ఈ నెల 19 నుంచి బెంగళూరులోని స్పోర్ట్స్ అథారిటీ (సాయ్) కేంద్రంలో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పోటీలకు ముందు ఆయన కోచింగ్ పాఠాలు ఇక్కడే మొదలవుతాయి. సరిగ్గా ఐదు రోజుల ముందే ఈ నెల 14న మరీన్ భారత్‌కు చేరుకుంటారు. నేరుగా బెంగళూరుకు బయల్దేరి జట్టును సిద్ధం చేసే బాధ్యతలు చేపట్టనున్నారు.

మరిన్ని క్రీడా వార్తలు
సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

కెప్టెన్‌గా మార్క్‌రమ్

టి20 ప్రపంచకప్‌కు దక్షిణాఫ్రికా జట్టు

జొహన్నెస్‌బర్గ్: రెండేళ్ల క్రితం జరిగిన టి20 వరల్డ్ కప్‌లో రన్నరప్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా జట్టు మరో సారి టైటిల్ వేటకు సిద్ధమైంది. వచ్చే నెలలో మొదలయ్యే టి20 వరల్డ్ కప్ కోసం 15 మంది సభ్యుల జట్టును సెలక్టర్లు శుక్రవారం ప్రకటించారు. 2024లో టీమ్‌ను ఫైనల్‌కు చేర్చిన ఎయిడెన్ మార్క్‌రమ్ నాయకత్వంలోనే ఈ సారి కూడా సఫారీలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. గాయంతో పది వారాల పాటు ఆటకు దూరమై ఇటీవలే కోలుకున్న ప్రధాన పేసర్ కగిసో రబాడకు జట్టులో చోటు దక్కింది. రబాడతో పాటు నోర్జే, ఎన్‌గిడి, మఫాకా ఇతర పేసర్లు కాగా... యాన్సెన్, బాష్ రూపంలో మరో ఇద్దరు పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్లు టీమ్‌లో ఉన్నారు. తాను మళ్లీ టీమ్‌కు అందుబాటులో ఉంటానని డి కాక్ ప్రకటించడంతో సెలక్టర్లు అతడిని కూడా ఎంపిక చేశారు. టీమ్‌లోని ఏడుగురు సభ్యులకు ఇదే మొదటి ప్రపంచ కప్ కానుండటం విశేషం. 2024 వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరిన టీమ్‌నుంచి ఏడుగురు ఆటగాళ్లు

మరోసారి ఈ వరల్డ్ కప్ బరిలోకి దిగుతున్నారు. గత ప్రపంచ కప్ ఆడినవారిలో క్లాసెన్ రిటైర్ కాగా...హెన్‌డ్రిక్స్, రికెల్టన్, స్టబ్స్, బార్ట్‌మన్, కొయెట్జీ, ఫార్చ్యూన్, షమ్సీ తమ స్థానాలు కోల్పోయారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఏ20లో ఈ జట్టులోని ఆటగాళ్లంతా పాల్గొంటుండగా... స్వదేశంలో వెస్టిండీస్‌తో మూడు టి20ల సిరీస్ తర్వాత దక్షిణాఫ్రికా వరల్డ్ కప్‌కు బయల్దేరుతుంది. గ్రూప్ 'డి'లో లీగ్ దశలో న్యూజిలాండ్, కెనడా, అఫ్గానిస్తాన్, యూఏఈలతో దక్షిణాఫ్రికా తలపడుతుంది.

జట్టు వివరాలు

మార్క్‌రమ్ (కెప్టెన్), బాష్, బ్రెవిస్, డికాక్, జోర్జి, ఫెరీరా, యాన్సెన్, లిండే, కేశవ్ మహరాజ్, మఫాకా, మిల్లర్, ఎన్‌గిడి, నోర్జే, రబాడ, జేసన్ స్మిత్.

బంగ్లాదేశ్ చెర నుంచి ఏపీ జాలర్లను విడిపించండి

కేంద్ర విదేశాంగమంత్రి జైశంకర్‌కు వైఎస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి లేఖ

సాక్షి, న్యూఢిల్లీ: పొట్టకూటి కోసం చేపలవేటకు వెళ్లి బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ చేతికి చిక్కిన తొమ్మిది మంది ఏపీ మత్స్యకారులను రక్షించాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్రాన్ని కోరారు. విజయనగరం జిల్లాకు చెందిన ఆ మత్స్యకారులను, వారి పడవలను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు దౌత్యపరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కేంద్ర విదేశాంగశాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్‌కి, ఆ శాఖ కార్యదర్శి, బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషనర్ ప్రణయ్‌వర్మకు లేఖ రాశారు. గత ఏడాది అక్టోబర్ 21న పశ్చిమబెంగాల్ తీరంలో మెకనైజ్డ్ బోటులో వేటాడుతూ పొరపాటున బంగాళాఖాతంలో మన సరిహద్దు దాటడంతో బంగ్లాదేశ్

కోస్ట్ గార్డ్ అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. తమ కుటుంబ పెద్దలు నెలల తరబడి నిర్బంధంలో ఉండటంతో జాలర్ల కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయని పేర్కొన్నారు.

ఒప్పందం మేరకు విడుదల చేయాలి

బంగ్లాదేశ్ కూడా ఐక్యరాజ్యసమితి సముద్ర చట్టాల ఒప్పందంలో భాగస్వామిగా ఉందని గుర్తుచేశారు. ఈ ఒప్పందం ప్రకారం సరిహద్దులు దాటిన మత్స్యకారులను, వారి పడవలను బాండ్ సమర్పించిన వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. ద్వైపాక్షిక ఒప్పందాలు లేనప్పుడు వారిని జైలులో నిర్బంధించకూడదన్న నిబంధనలున్నాయని గుర్తుచేశారు. బంగ్లాదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి మన మత్స్యకారులను విడిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



డీఏఈ-రాజారామన్న చైర్‌కు హెచ్‌సీయూ ప్రొఫెసర్ రాధాకృష్ణన్ ఎంపిక

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) రిటైర్డ్ ప్రొఫెసర్, వర్సిటీ రసాయనశాస్త్ర విభాగం గౌరవ ప్రొఫెసర్‌గా వ్యవహరిస్తున్న టి.పి.రాధాకృష్ణన్ ప్రతిష్టాత్మక 'డీఏఈ-రాజారామన్న చైర్'పథకానికి ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పరిశోధకుడి హోదాలో ఆయన హెచ్‌సీయూలో జనవరి ఒకటి నుంచి మూడేళ్లపాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు ప్రొఫెసర్లు అభినందించారు. ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) ఆధ్వర్యంలో కార్యకలాపాలు చేపట్టే అణు శక్తి విభాగం (డీఏఈ)... అణుశక్తి సంబంధిత రంగాల్లో పరిశోధనల కోసం క్రియాశీల రిటైర్డ్ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణుల నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడానికి డీఏఈ-రాజారామన్న చైర్ పథకం కింద ఎంపిక చేస్తోంది. కాగాప్రొఫెసర్ రాధాకృష్ణన్ 2025 మేలో రెగ్యులర్ సర్వీసు నుంచి రిటైరయ్యారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి గుంటూరు

శనివారం । 3 । జనవరి । 2026

ఆలయానికి రూ.5లక్షల విరాళం

వినుకొండ: కొండపై నూతనంగా నిర్మిస్తున్న రామలింగేశ్వరస్వామి ఆలయానికి వినుకొండకు చెందిన చలవాది రాధాకృష్ణ దంపతులు రూ.5లక్షలు విరాళంగా అందజేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్:నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 561.50 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 23,593 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

గోదా అమ్మవారి నగరోత్సవం

రేపల్లె: రైలుపేటలోని పట్టాభిరామస్వామి ఆలయంలో శుక్రవారం గోదా అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నగరోత్సవం నిర్వహించారు.

న్యూస్‌రీల్

సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు పరిశీలించిన మంత్రి నారాయణ

తాడికొండ: రాజధానిలో వెంకటపాలెం నుంచి విజయవాడ వెళ్ళే సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ పరిశీలించారు. నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వచ్చిన 1.5 కి.మీ సీడ్ యాక్సిస్ రోడ్డు పనులను పరిశీలించిన ఆయన విజయవాడ నుంచి అమరావతికి వెళ్లేందుకు కరకట్టపై దూరం తగ్గిందన్నారు. గుంటూరు ఛానల్‌పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి పనులను పరిశీలించి ఈ నెలాఖరుకు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థకు ఆదేశాలిచ్చారు. రోడ్డు నిర్మాణం పూర్తయినందున వాహన రాకపోకలు కొనసాగుతున్నాయని ఇకపై కరకట్టపై వెళ్లే అవసరం లేకుండా ప్రయాణాలు సాగించవచ్చన్నారు. త్వరలోనే బ్రిడ్జి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బ్రిడ్జి కోర్సుకు దరఖాస్తు చేసుకోండి

తెనాలి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ రావి చిన్న వెంకటేశ్వర్లు

తెనాలిఅర్బన్: ఐటీఐ రెండేళ్ళ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు పాలిటెక్నిక్, డిప్లొమా ద్వితీయ సంవత్సరంలో నేరుగా చేరేందుకు ప్రభుత్వం బ్రిడ్జి కోర్సుకు అనుమతి ఇచ్చిందని తెనాలి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ రావి చిన్న వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు (10వ తరగతి, ఐటీఐ) లతో పాటు ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో కళాశాలలో ఈ నెల 4వ తేదీ లోపు సంప్రదించాలని సూచించారు. 5వ తేదీ నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు తరగతులు జరుగుతాయని చెప్పారు. వివరాలకు సెల్ నెంబర్ 80194 53604, 63045 72793లో సంప్రదించాలని సూచించారు.

మద్యం మత్తులో నడిరోడ్డుపై బైక్‌కు నిప్పు

కారెంపూడి: మద్యం మత్తులో ఉన్న ఓ యువకుడు బైక్‌ను నడిరోడ్డుపై తగలబెట్టిన ఘటన కారెంపూడిలో శుక్రవారం చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న యువకుడు చిన పీర్లసావిడి వద్ద బైక్‌ను ఆపి దానికి నిప్పు పెట్టాడు. సాయంత్రం పాఠశాలలు విడిచిపెట్టే సమయం కావడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పెద్ద ఎత్తున నడిరోడ్డుపై మంటలు చెలరేగడంతో వాహనాదారులు ఇబ్బందులుపడ్డారు.

రేపు మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

గుంటూరు మెడికల్: బీజేపీ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా గుంటూరు లక్ష్మీపురం సెంటర్‌లో ఈనెల 4వ తేదీన ఆయన విగ్రహావిష్కరణ జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు తెలిపారు. శుక్రవారం గుంటూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విచ్చేసి వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, కూటమి నేతలు పాల్గొంటారని వెల్లడించారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిట్రా శివన్నారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ తాడువాయి రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాస్, దేసు సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని ఓ గ్రామీణ పశు వైద్యశాలకు ఓ పాడిరైతు అనారోగ్యంతో ఉన్న తన జీవాన్ని తీసుకుని వచ్చాడు. పరీక్షించిన వైద్యులు జ్వరం తగ్గేందుకు తమ వద్ద ఉన్న తక్కువ డోస్ మాత్రలు ఇచ్చి పంపారు. నాలుగైదు రోజులైనా తగ్గకపోవడంతో మరలా ఆస్పత్రికి తీసుకువచ్చాడు. హైడోస్ యాంటీ బయాటిక్స్ వాడాలని, అవి స్టాక్ లేదని బయటకు చీటీ రాసిచ్చారు. ఆయన ప్రైవేట్ మెడికల్ షాప్‌కు వెళ్లి ఇంజెక్షన్ కొనుగోలు చేయాల్సి వచ్చింది.

మరో పశు వైద్యశాలకు అదే గ్రామానికి చెందిన ఓ రైతు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పశువును తీసుకుని వెళ్లాడు. పరీక్షించిన వైద్యాధికారి వాతంగా నిర్ధారించారు. వెంటనే చీటీ తీసుకుని వాతానికి సంబంధించిన మందులు రాసిచ్చాడు. ఇదేమిటని ఆ రైతు డాక్టర్‌ను అడిగితే వాతం మందులు లేవని దయచేసి పరిస్థితి అర్థం చేసుకుని బయట కొనుగోలు చేసుకోమని సూచించాడు.

మూగజీవాల అరణ్యరోదన

- పశు వైద్యశాలల్లో మందుల కొరత
- గతేడాది ఏప్రిల్ నుంచి నిలిచిన సరఫరా
- పశుపోషకులపై ఆర్థిక భారం
- పట్టించుకోని చంద్రబాబు ప్రభుత్వం

ప్రత్తిపాడు: పై రెండు ఘటనలు పశు వైద్యశాలల్లో మందు కొరతకు అద్దం పడుతున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం మూగ జీవాల ఆరోగ్యం పట్ల ఎంత అశ్రద్ధను చూపుతుందో కళ్లకు కడుతుంది. మూగజీవాల సంరక్షణను చంద్రబాబు ప్రభుత్వం గాలికొదిలేసింది. పశు వైద్యశాలలకు నిర్ణీత సమయంలో మందులను సరఫరా చేయకుండా చోద్యం చూస్తూ మూగజీవాల ఆరోగ్యంతో ఆటలాడుతుంది. అనారోగ్యం బారిన పడి పశువులు 'అంబా' అని అరిచినా ఇసు'మాత్ర'మైనా ఆలకించే దిక్కులేకుండా పోతుంది. ఫలితంగా మందుల కోసం పశు పోషకులు ప్రైవేటు మెడికల్ షాపులకు చీటీలు పట్టుకుని పరుగులు పెట్టాల్సిన దుస్థితి జిల్లాలో కనిపిస్తుంది.

అనేక మందులు నిల్..

అనేక ఆస్పత్రుల్లో హైడోస్ యాంటీబయాటిక్స్, సెఫలోస్పోరిన్స్, లివర్ టానిక్‌లు, మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, వాతపు పొడులు ఇలా అనేక రకాల మందులు స్టాక్ లేని పరిస్థితి. జ్వరాలకు, సీజనల్‌గా సంక్రమించే అనేక రకాల వ్యాధులకు సంబంధించిన మాత్రలు కూడా కొన్ని ఆస్పత్రుల్లో లేని పరిస్థితి. దీంతో సమీపంలోని ఆస్పత్రుల నుండి అరువు తెచ్చుకుని పాడిరైతులకు మందులు అందించాల్సిన దుర్గతి వైద్యాధికారులకు పట్టింది. జిల్లాలో వేల మంది పాడి పశువులను నమ్ముకుని, పాలను విక్రయించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శీతాకాలం రావడంతో పశువులు, గొర్రెలు, మేకలకు వ్యాధులు ఎక్కువగా సంక్రమించే అవకాశం ఉంటుంది. జబ్బున పడిన జీవాలతో పశు వైద్యశాలలకు వచ్చిన వారు, మందులు రాయించుకుని ప్రైవేట్ మెడికల్ షాపులకు వెళుతున్నారు.

ప్రత్తిపాడులోని ప్రాంతీయ పశువైద్యశాల

తొమ్మిది నెలలుగా సరఫరా చేయని మందులు

సాధారణంగా ప్రతి మూడు నెలలకొకసారి (క్వార్టర్లీ) ప్రభుత్వం మందులు సరఫరా చేయాల్సి ఉంది. కానీ చంద్రబాబు ప్రభుత్వం గద్దెనెక్కిన నాటి నుంచి ఇప్పటి వరకు పశువైద్యశాలలకు ఒక్కటంటే ఒక్కసారే మందులు వచ్చినట్లు తెలుస్తుంది. చివరిగా గతేడాది ఏప్రిల్‌లో మందులు సరఫరా చేశారు. నాటి నుంచి నేటి వరకు అంటే సుమారుగా తొమ్మిది నెలల నుంచి మందుల సరఫరా జరగలేదు. మందుల సరఫరా చేసే దిశగా కూడా చర్యలకు ఉపక్రమించకపోవడంతో పాడి రైతుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతుంది.

జిల్లావ్యాప్తంగా...	
గ్రామీణ పశు వైద్యశాలలు	39
వెటర్నరీ డిస్పెన్సరీలు	45
ప్రాంతీయ పశు వైద్యశాలలు	09
పశువులు	1,61,551
తెల్ల పశువులు	16,171
గొర్రెలు	1,34,398
మేకలు	24,922
పందులు	1,688
కోళ్లు	32,97,896

ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడులోని వెటర్నరీ ఆస్పత్రిలో అరకొరగా ఉన్న మందులు

అరకొరగానే బడ్జెట్

వాస్తవానికి పశువుల సంఖ్య ఆధారంగా రాష్ట్ర పశు వైద్యశాఖ మందులు సరఫరా చేయాల్సి ఉంది. ప్రాంతీయ పశువైద్యశాలలకు రూ.1.25 లక్షలు, డిస్పెన్సరీలకు రూ. 75 వేలు, రూరల్ లైవ్ స్టాక్ యూనిట్లుకు రూ.45 వేలు చొప్పున బడ్జెట్‌ను నిర్ణయించింది. నిర్ణీత బడ్జెట్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో పశువులు, జీవాలకు వస్తున్న వ్యాధుల ఆధారంగా బడ్జెట్‌కు లోబడి ఇండెంట్‌లను ఎంఎంఎస్ (మెడిసిన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ద్వారా పెట్టాల్సి ఉంటుంది. వాస్తవానికి ప్రాంతీయ పశువైద్యశాలల సంగతి ఎలా ఉన్నా.. రూరల్ లైవ్ స్టాక్ యూనిట్లు, డిస్పెన్సరీలకు మాత్రం తక్కువగా బడ్జెట్ కేటాయించడంతో.. చేసేదేమీ లేక స్థానిక వైద్యాధికారులు తక్కువ ధరలో ఎక్కువ యాంటీబయోటిక్స్, ఇతర మందులు, ఇంజెక్షన్లు వచ్చే మందులనే ఇండెంట్‌లుగా పెట్టుకోవాల్సిన పరిస్థితి. ఉదాహరణకు కాల్షియం లీటరు రూ.400 నుంచి రూ.500 వరకు ఉంటుంది. ఖరీదైన హైడోస్ యాంటీబయాటిక్స్ రూ.200 నుంచి రూ.300 వరకు ఉంటుంది. ఇంత మొత్తంతో మందులు ఇండెంట్ పెడితే పట్టుమని నెల రోజులు కూడా స్టాక్ వచ్చే పరిస్థితి ఉండదు. దాంతో తక్కువ ఖర్చు ఉన్న మందులను ఇండెంట్ పెడుతున్నారు. పశువుల సంఖ్య ఆధారంగా బడ్జెట్ కేటాయించకుండా ఆస్పత్రుల వారీగా బడ్జెట్ కేటాయిస్తుండటంతో సరిపోని పరిస్థితి.

వారంలో మందులొస్తాయి..

ఆస్పత్రులకు కావలసిన మందులకు సంబంధించిన ఇప్పటికే ఆయా వైద్యశాలల వైద్యాధికారులు ఇండెట్లు పెట్టారు. వారంలో మందులు జిల్లా స్టోర్‌కు వస్తాయి. అక్కడి నుంచి డివిజన్ స్టోర్ ద్వారా అన్ని ఆస్పత్రులకు పంపిస్తాం. ప్రాంతీయ పశు వైద్యశాలల ఏడీలు వారి పరిధిలో ఉన్న ఆస్పత్రుల్లో మందుల వినియోగాన్ని గమనిస్తూ, ఎప్పటికప్పుడు వైద్యులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలిచ్చాం.

–కె.వి.వి.సత్యనారాయణ, జేడీ, పశుసంవర్థకశాఖ, గుంటూరు జిల్లా

ప్రజల ఆకాంక్ష మేరకే ప్రభుత్వ పాలన

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

గుంటూరువెస్ట్: ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ కింద పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెమ్మసాని మాట్లాడుతూ శనివారం నుంచి 9వ తేదీ వరకు గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించి 35,690 పట్టాదారు పుస్తకాల పంపిణీ చేస్తామన్నారు. భూ రికార్డుల వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలేనని తెలిపారు. సంస్కరణల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఇన్సెంటివ్ ప్రోగ్రామ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచి, ఇప్పటివరకు రూ.490 కోట్ల ఇన్సెంటివ్స్ పొందిందని చెప్పారు. పట్టణాల్లో పైలట్ ప్రోగ్రాంగా భూ సర్వేలు జరుగుతున్నాయని, గుంటూరు, మంగళగిరి నగరాలు ఇందులో భాగమని, జిల్లాలో ఇప్పటికే 30 గ్రామాల్లో ఈ కార్యక్రమం పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లో కూడా మూడు నుంచి నాలుగు నెలల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. రైతులకు మనశ్శాంతి, భూమిపై పూర్తి భరోసా కల్పించడమే ఈ సంస్కరణల ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం పెమ్మసాని, ఎమ్మెల్యేతో కలసి రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రెవెన్యూ డైరెక్టర్ కూర్మనాధం, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, నగర మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు, కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషాలతో కలసి పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో షేక్ ఖాజావలి, ఆర్డీఓ కె.శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

పుస్తకాల వైపు యువత దృష్టి



పుస్తకాలను తిలకిస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి నరసింహ తదితరులు

- సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి
- విజయవాడలో 36వ పుస్తక మహోత్సవం ప్రారంభం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):యువత దృష్టి పుస్తకాలపై మరలుతోందని సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యాన స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన 36వ విజయవాడ పుస్తక మహోత్సవం శుక్రవారం ప్రారంభమైంది. ప్రారంభ సభకు అతిథిగా హాజరైన రామచంద్రమూర్తి ఇతర అతిథులతో కలిసి రచయిత బీవీ పట్టాభిరామ్‌కు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పట్టాభిరామ్ వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా, రచయితగా తాను ప్రోత్సహించానన్నారు. ఆ తర్వాత ఆయన అనేక అద్భుత పుస్తకాలు తీసుకొచ్చారని వివరించారు. సాహితీవేత్త, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక ఎలక్ట్రానిక్ మాధ్యమాలు పుస్తకాలకు ప్రత్యామ్నాయాలు కాలేవన్నారు. ఆత్మీయ అతిథి సీపీఐ జాతీయ నాయకుడు కె.నారాయణ మాట్లాడుతూ అమరావతిలో పుస్తక మహోత్సవానికి పది ఎకరాల స్థలాన్ని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏడాదిలో రెండు సార్లు పుస్తక మహోత్సవాన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. సీనియర్ పాత్రికేయులు అప్పరసు కృష్ణారావు మాట్లాడుతూ సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న ఘనత పుస్తకాలదేనన్నా రు. పుస్తక మహోత్సవ సంఘ కార్యదర్శి కె.లక్ష్మ య్య స్వాగతోపన్యాసం చేయగా, ఎమెస్కో అధినే త డి.విజయకుమార్ సభను నిర్వహించారు. అధ్యక్షుడు టి. మనోహర్‌నాయుడు వందన సమర్పణ చేశారు.

నా నోరు కట్టేశారు : రఘురామకృష్ణంరాజు

సభకు అధ్యక్షత వహించిన ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ తన నోరు కట్టేశారన్నారు. దానికి ముందు సీపీఐ నేత నారాయణ చేసిన ప్రసంగంపై ఆయన స్పందించారు. నారాయణ చెప్పినట్లు ఆయనకు తనకు నోరు కొంచెం జాస్తి అని కానీ తన నోరును కట్టేశారనడం నిజమేనన్నారు. బుక్ ఫెస్టివల్ సొసైటీకి అమరావతిలో స్థలాన్ని కేటాయించడానికి సహకారం అందిస్తానన్నారు.

మాట్లాడుతున్న కె.రామచంద్రమూర్తి

స్మృతి వనంపై 'నిర్లక్ష్యం' నీడ

- గత ప్రభుత్వంలో.. బెజవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు
- ఏడాదిన్నరగా పట్టించుకోని చంద్రబాబు ప్రభుత్వం
- ఆడిటోరియంతోపాటు అసంపూర్తిగా పనులు
- తగ్గుతున్న పర్యాటకుల సంఖ్య

అంబేద్కర్ స్మృతి వనం

అంబేద్కర్ విగ్రహం వెనుక భాగం వైపు పనులు చేస్తున్న కార్మికులు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: రాష్ట్రానికే తలమానికంగా విజయవాడలో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అంబేద్కర్ స్మృతి వనంపై చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యపు నీడ పడుతోంది. దీని నిర్వహణను వదిలేసి.. పెండింగ్ పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. గతంలో సందర్శకులతో కళకళలాడిన స్మృతి వనం ప్రస్తుతం వెలవెలబోతోంది. గతంలో నామమాత్రంగా ప్రభుత్వం రూ.5 టికెట్ ధరను నిర్ణయించింది. దీంతో నెలకు సుమారు రూ.మూడు లక్షలకు పైగా ఆదాయం వచ్చేది. ప్రస్తుతం నెలకు రూ.30 వేలు ఆదాయం కూడా రాని పరిస్థితి నెలకొంది.

నిర్వహణ ఏదీ

మొదట్లో అంబేద్కర్ స్మృతి వనం నిర్వహణను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చూసేది. చంద్రబాబు సర్కార్ అధికారంలోకి రాగానే నిర్వహణను చేపట్టలేమంటూ చేతులెత్తేసింది. పైగా ఓ ప్రైవేటు సంస్థ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకొనేందుకు అనుమతి ఇచ్చింది. ఆ ప్రాంగణంలో గ్రీనరి పూర్తిగా దెబ్బతింది. అక్కడ కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నిర్వహణ భారం అంటూ ప్రభుత్వం ప్రైవేటుకు అప్పగించేందుకు యత్నించింది. వైఎస్సార్ సీపీతో పాటు, ప్రజా సంఘాల సభ్యులు ఆందోళన చేపట్టా రు. దీంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం నిర్వహణ బాధ్యతను కల్చరల్ డిపార్ట్‌మెంట్‌కు అప్పజెప్పింది. కొంత మేర ఉద్యోగులకు జీతాలు చెల్లించారు. నిర్వహణ బకాయిలు రూ.1.5కోట్లకుపైగా ఉన్నట్లు సమాచారం. స్మృతివనం నిర్వహణతోపాటు, కొంతమేర పెండింగ్ పనులు చేయడానికి సాంస్కృతిక శాఖ చర్యలు తీసుకుంటున్నా నిధుల లేమి పట్టి పీడిస్తోంది.

గత ప్రభుత్వంలో ..

గత ప్రభుత్వ హయాంలో నగరానికే సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచేలా అంబేద్కర్ స్మృతి వనాన్ని తీర్చిదిద్దారు. మొదటి దశలో 18.18 ఎకరాల్లో దాదాపు రూ.404.35 కోట్లతో పనులు చేపట్టారు. ఆ ప్రాంగణాన్ని గ్రీనరీతో ముస్తాబు చేశారు. కారిడార్ మొత్తం గ్రానైట్ ఫుట్‌పాత్, ప్రాంగణంలో అందమైన మొక్కలతో ప్లాంటేషన్ చేశారు. ప్రత్యేక లైటింగ్ సిస్టం ఏర్పాటుతోపాటు అందంగా గార్డెన్ రూపొందించారు. గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా ఈ ప్రాజెక్టును పర్యవేక్షించి అద్భుతంగా ప్రాజెక్టును రూపొందిండానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నిత్యం అధికారులతో మాట్లాడుతూ పనులు పరుగులు పెట్టించారు. అరుదైన భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం పనులు 2022 మార్చి 21న ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024 జనవరి 19 తేదీన ఆవిష్కరించారు. నాటి ప్రభుత్వంలో జనకళతో సందడిగా కనిపించిన ఆ ప్రాంగణం చంద్రబాబు పాలనలో కళావిహీనంగా కనిపిస్తోంది.

వెలవెల..

ప్రస్తుతం అంబేడ్కర్ విగ్రహం ప్రాంగణంలో ఏసీలు పని చేయడం లేదు. పైన రెండవ గ్యాలరీ పనులు ప్రారంభం కాలేదు.అంబేద్కర్ విగ్రహం వెనుక రాతిని అతికించే పనులను నిలిపివేశారు. ప్రాంగణంలో ఫౌంటెన్లు పని చేయడం లేదు. 70 మంది సామర్థ్యంతో నిర్మించిన మిని థియేటర్ వినియోగంలోకి తీసుకురావడం లేదు. రెండో దశలో పెండింగ్ పనులు ఏ ఒక్కటి పూర్తి కాలేదు. ప్రస్తుతం కేవలం 6,340 చదరపు అడుగుల విస్తీర్ణంలో 2,000 మంది సామర్థ్యంతో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ పనులు మాత్రమే జరుగుతున్నాయి. ఫుడ్‌కోర్టు 8000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాల్సింది. ఆడిటోరియం, మ్యూజియం, లిఫ్టులు బిల్డింగ్ చుట్టూ నీటి కొలను, చిల్డ్రన్ పార్కు, మినీథియేటర్లు వంటి పనులు ప్రారంభమే కాలేదు.

పొగాకుపై పన్నులు పెంచటం నష్టదాయకం

- ఫెడరేషన్ ఆఫ్ ఆలిండియా ఫార్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన
- జాతీయ రహదారిపై రైతుల ధర్నా

చిలకలూరిపేట: పొగాకు, పొగాకు సంబంధ ఉత్పత్తులపై భారీగా పన్నులు పెంచటం వలన రైతులు తీవ్రంగా నష్టపోతారని ఫెడరేషన్ ఆఫ్ ఆలిండియా ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీఎస్ మురళి ఆందోళన వ్యక్తం చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణం ఎన్ఆర్‌టీ సెంటర్ వద్ద జాతీయ రహదారిపై పొగాకు రైతులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సెంట్రల్ ఎక్సైజ్ సవరణ చట్టం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా పొగాకు ఉత్పత్తులపై భారీగా పన్నులు విధించటం జరిగిందన్నారు. దీని వలన పొగాకు ఉత్పత్తులపై 40శాతం జీఎస్టీ రేటుకు అదనంగా జాతీయ భద్రతా సెస్సు, హెల్త్ సెస్సు, ఎక్సైజ్ డ్యూటీ పెరుగుతుందన్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం పొగాకు ఉత్పత్తులపై పన్నులు పెంచుతున్నట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వాస్తవం వేరేగా ఉందని విమర్శించారు. ఒకవైపు మార్కెట్‌లో ఎలాంటి లైసెన్సులు లేకుండా చౌకబారు విదేశీ సిగరెట్లు విచ్చలవిడిగా లభిస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విధించే అదనపు పన్నుల వలన దేశీయంగా పొగాకు ఉత్పత్తుల రేట్లు మరింతగా పెరిగి, విదేశీ సిగరెట్లు మార్కెట్‌ను ముంచెత్తుతాయన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు భారీ బందోబస్తు

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): గుంటూరు–ప్రత్తిపాడు ప్రధాన మార్గంలో హైవే పక్కన ఉన్న శ్రీసత్యసాయి స్పిరిచ్యువల్ సిటీలో ఈనెల 3, 4, 5 తేదీల్లో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఇంటెలిజెన్స్ ఎస్పీ ఆరీఫ్‌హఫీజ్ పరిశీలించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే సభల్లో పాల్గొనేందుకు మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్‌బీర్ గోకుల్, ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో బందోబస్తును పరిశీలించారు. శనివారం సాయంత్రం గుంటూరులోని ఐటీసీ వెల్‌కమ్ హోటల్‌కు మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్‌బీర్ గోకుల్ రానున్నారు. తెలుగు మహాసభలకు హాజరై అనంతరం మంగళగిరిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో వీవీఐపీ ప్రొటోకాల్‌కు అనుగుణంగా బందోబస్తు, పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. భద్రత లోపాలకు తావులేకుండా జాగ్రత్తలు పాటిస్తున్నట్లు తెలిపారు. వీవీఐపీల రాక నేపథ్యంలో పర్యటనలో అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముగిసేలా కట్టుదిట్ట చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్

వాణిజ్యం

నిమ్మకాయల ధరలు

గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో శుక్రవారం నిమ్మకాయల క్వింటా ధర

కనిష్ఠం : రూ. **1200** గరిష్ఠం : రూ. **2400**

మోడల్ ధర రూ. **1800**

మిర్చి యార్డు సమాచారం

(శుక్రవారం ధరలు)

వచ్చిన బస్తాలు	30,095
అమ్మకాలు	36,136
నిల్వ	5,235

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,000–17,000
నంబరు–5	12,000–15,800
341	11,000–17,600

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,500–16,800
నంబరు–5	11,000–15,300
341	11,000–16,500
సూపర్ –10	12,000–16,300

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000 – 16,500
బాడిగ–355	11,000 – 17,000
దేవనూరు డీలక్స్	11,500 – 17,800
ఆర్మూర్	10,000 – 12,800
తాలుకాయలు	5,000 – 7,200

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000–14,800
బాడిగ – 355	10,000–16,700
తాలు	5,300 – 7,300

–కొరిటెపాడు (గుంటూరు)

పసుపు ధరలు

(శుక్రవారం)

యార్డుకు వచ్చిన బస్తాలు : **762**

కొమ్ములు :554 బస్తాలు

(ధర రూ॥ల్లో)

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
11,950	13,350	12,721

కాయలు : 208 బస్తాలు

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
11,950	12,721	12,500

మొత్తం అమ్మకాలు : **571.50** క్వింటాళ్లు

–దుగ్గిరాల

క్లుప్తంగా

శాంతిభద్రతల పరిరక్షణకు 30 పోలీస్ యాక్ట్

మంగళగిరి టౌన్: శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 30వ తేదీ వరకు ఈ యాక్ట్ అమలులో ఉంటుందని చెప్పారు. మంగళగిరి పట్టణం, రూరల్, దుగ్గిరాల, తాడేపల్లి, పెదకాకాని పోలీస్ స్టేషన్ల పరిధిలో యాక్ట్ అమలు చేస్తామని తెలిపారు. పోలీసుల అనుమతులు లేకుండా ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండేలా కార్యక్రమాలు నిర్వహించకూడదని వివరించారు. నిబంధనలు పాటించకుంటే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 48 గంటల ముందే అనుమతి తీసుకోవాలన్నారు. ఈ నిబంధనలు అంత్యక్రియలు, వాటి ఊరేగింపులకు వర్తించవన్నారు.

బీఈడీ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఏఎన్‌యూ(పెదకాకాని): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో బీఈడీ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ ను సీఈ ఆలపాటి శివప్రసాద్ శుక్రవారం విడుదల చేశారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 27వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు రూ.100ల అపరాధంతో 28వ తేదీ వరకు ఫీజు చెల్లించుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. అలాగే థియరీ పరీక్షలు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరీక్షల షెడ్యూల్ ఫీజు వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్ నుంచి పొందాలని సూచించారు.

ఎంసీఏ రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ(పెదకాకాని): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జులై 2025న జరిగిన ఎంసీఏ రెండవ సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల చేసినట్లు సీఈఓ ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. అలానే ఎంఎస్‌సీ మాక్స్ రెండవ సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలు, ఎంఎస్‌సీ ఫిజిక్స్ రెండవ సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలు, ఎంఎస్సీ ఆక్వాకల్చర్ మొదటి సెమిస్టర్ జనవరి 2025 పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను శుక్రవారం ఆయన విడుదల చేశారు. పూర్తి వివరాలకు వర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలన్నారు.

క్రికెట్ చాంపియన్‌గా ‘ఎంబీయూ’

విజేతగా నిలిచిన మోహన్‌బాబు యూనివర్సిటీ క్రికెట్ జట్టు సభ్యులు

చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 19వ ఎడిషన్ విజ్ఞాన్ మహోత్సవ్–2కే26లో భాగంగా జరిగిన జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్‌షిప్‌లో తిరుపతికి చెందిన మోహన్‌బాబు యూనివర్సిటీ (ఎంబీయూ) జట్టు విజేతగా నిలిచింది. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా వైస్ చాన్సలర్ పి.నాగభూషణ్ హాజరయ్యారు. ఆయన టాస్ వేసి ఫైనల్ మ్యాచ్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఫైనల్‌లో విజయవాడకు చెందిన సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీతో తలపడిన మోహన్‌బాబు యూనివర్సిటీ జట్టు 6 పరుగుల తేడాతో విజయం సాధించి, చాంపియన్‌గా నిలిచింది. విజేతకు ఫిబ్రవరి 7వ తేదీన ముగింపు వేడుకల్లో ప్రశంసా పత్రాలు, మెడల్స్‌తోపాటు నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధ్యాపక సిబ్బంది, పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బ్యాట్స్‌మెన్

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన మోహన్‌బాబు యూనివర్సిటీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 96 పరుగులు చేసింది. జట్టులో హర్ష 3 ఫోర్లు, 1 సిక్సర్‌తో 26 పరుగులు, పృథ్వీ యాదవ్ 2 ఫోర్లు, 1 సిక్సర్‌తో 20 పరుగులు, ఎ.గౌతమ్ 14 పరుగులు, కెప్టెన్ దినేష్ 12 పరుగులు చేశారు. సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ బౌలర్లలో డీకే, భవానీ ప్రసాద్ చెరో 2 వికెట్లు తీసి ఆకట్టుకున్నారు.

లక్ష్యం ఛేదించలేక..

అనంతరం 97 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 90 పరుగులు మాత్రమే చేసింది. 6 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. బ్యాట్స్‌మెన్‌లలో సోహన్ చౌదరి 5 ఫోర్లు, 1 సిక్సర్‌తో 39 పరుగులు, సాల్మన్ వెస్లీ 2 సిక్సర్‌లతో 25 పరుగులు చేసి పోరాడారు. మోహన్‌బాబు యూనివర్సిటీ బౌలర్లలో ప్రవీణ్ కుమార్, హర్ష, వివేక్ రెడ్డి తలో వికెట్ సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

అంతర్ జిల్లా ద్విచక్ర వాహన దొంగ అరెస్ట్

వినుకొండ: జల్సాలకు అలవాటు పడి ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఓ దొంగను వినుకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 16 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు కేసు వివరాలను వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. వినుకొండ పోలీసులు పట్టణంలోని వెల్లటూరు రోడ్డు జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బొల్లాపల్లి వైపు నుంచి వస్తున్న వడితే సర్దార్‌నాయక్ అనే యువకుడిపై అనుమానం కలిగింది. బైకుపై వచ్చిన అతడిని ఆపి విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.

ఆటో డ్రైవర్ నుంచి దొంగగా..

నిందితుడు గతంలో ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. మద్యానికి, ఇతర చెడు వ్యసనాలకు బానిస కావడంతో ఆటో కిస్తీలు కట్టలేకపోయాడు. ఫైనాన్స్ వారు ఆటోను తీసుకెళ్లిపోయారు. పాత బైక్ తాళాలను సేకరించి దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. వినుకొండ బస్టాండ్, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, మంగళగిరి, నాగార్జున సాగర్ వంటి ప్రాంతాల్లో ఇతను దొంగతనాలకు పాల్పడ్డాడు. దొంగిలించిన బైక్‌లను వెల్లటూరు గ్రామ సమీపంలోని రిజర్వ్ అటవీ ప్రాంతంలో దాచి ఉంచాడు. 10 వాహనాల వివరాలు లభ్యం కాగా, మిగిలిన వాటి సమాచారాన్ని పోలీసులు సేకరిస్తున్నారు. నిందితుడిని పట్టుకున్న వినుకొండ సీఐ బి.ప్రభాకర్, ఎస్సై ఎ.బాలకృష్ణ, కానిస్టేబుళ్లు చాన్ బాషా, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావులను డీఎస్పీ అభినందించారు. నగదు రివార్డులను అందజేశారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హనుమంతరావు

స్వాధీనం చేసుకున్న బైక్‌లు

జీవాలపైకి దూసుకెళ్లిన టాటా ఏస్ వాహనం

చిలకలూరిపేటటౌన్: జీవాలపైకి టాటా ఏస్ వాహనం దూసుకు వెళ్లడంతో 12 గొర్రెలు మృతి చెందాయి. పలు గొర్రెలు తీవ్రగాయాలైన పాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ...కట్టుబడివారిపాలెం పరిధిలోని మోపూరివారిపాలెం గ్రామానికి చెందిన ఉయ్యాల ఏడుకొండలు తమ గొర్రెల మందను తోలుకుని వెళ్తున్న క్రమంలో కోటప్పకొండ సమీపంలోని ఈటీ వద్ద ఈ ప్రమాదం జరిగింది. మేతకు ముగించుకుని మంద తిరిగి ఇంటికి తరలి పోతున్న క్రమంలో డోర్నాల నుంచి చిలకలూరిపేట వైపు వస్తున్న టాటా ఏస్ మినిలారీ ఒక్కసారిగా మందపైకి దూసుకువచ్చింది. ఈ ప్రమాదంలో 11 గొర్రెలు, ఒక పొట్టేలు మృత్యువాత పడగా, మరో 21 గొర్రెలు గాయాల పాలయ్యాయి. వాహనం నిలుపుదల చేయకుండా పరారయ్యే క్రమంలో స్థానికులు గమనించి సమాచారం ఇవ్వడంతో మద్దిరాల గ్రామస్తులు అప్రమత్తమై నిలపుదల చేశారు. దీంతో బాధితుడు రూరల్ పోలీసులను ఆశ్రయించాడు.

మృత్యువాత పడిన గొర్రెలు

రాజకీయ కక్షతోనే పిన్నెల్లి సోదరులపై అక్రమ కేసులు

నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

మాచర్ల రూరల్: రాజకీయంగా ఎదుర్కోలేక ఆధారాలు లేకుండా ప్రతీకార భావంతో అన్యాయంగా పిన్నెల్లి సోదరులను అరెస్టు చేయటం ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాయడమేనని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతురెడ్డి కోటిరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పిన్నెల్లి సోదరుల అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ శుక్రవారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి కుటుంబం 30సంవత్సరాలకు పైగా ప్రజలతో సత్సంబంధాలు కలిగి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన చరిత్ర వారిదన్నారు. వరుసగా నాలుగుసార్లు శాసనసభ్యునిగా గెలిచి ప్రజాభిమానాన్ని చూరగొన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలను రాజకీయంగా ఎదుర్కోలేక గ్రూపు తగాదాలో జరిగిన హత్య కేసులో అక్రమంగా ఇరికించి అరెస్టు చేయటం అన్యాయమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి అక్రమ, అన్యాయాలకు పాల్పడుతూ ప్రతిపక్ష నేతలను అణచివేయాలనే దుర్మార్గపు ఆలోచన మంచిదికాదన్నారు. పిన్నెల్లి సోదరులపై పెట్టిన అక్రమ కేసులను తామంతా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. న్యాయస్థానంపై మాకు ఎంతో నమ్మకముందని, న్యాయపోరాటం చేసి నిర్దోషిత్వాన్ని నిరూపించుకొని కడిగిన ముత్యంలా మా పిన్నెల్లి సోదరులు వస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓరుగంటి జయప్రకాశరెడ్డి, ఎంపీటీసీ తేళ్లూరి శ్రీనివాసరెడ్డి, నాయకులు గోగిరెడ్డి హనిమిరెడ్డి, పాదం లక్ష్మయ్య, దశబంధపు కొండలు, గాలి బాలిరెడ్డి, జయభారత్‌రెడ్డి, ఆరికట్ల పున్నారెడ్డి తదితరులున్నారు.

కొత్తపల్లి గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రుణం పేరిట టోకరా

- ఏటీఎం కార్డు నుంచి నగదు విత్ డ్రా
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు

మంగళగిరి టౌన్: ఆన్‌లైన్ యాప్‌లో రుణం ఇప్పిస్తానని నమ్మబలికి మోసగించిన ఘటన మంగళగిరిలో చోటు చేసుకుంది. సేకరించిన వివరాల మేరకు... మంగళగిరి నగరంలోని గౌతమ బుద్ధ రోడ్డు వెంబడి గల ఓ పాల బూత్‌లో రమేష్ బాబు తన భార్యతో కలిసి పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఓ గుర్తు తెలియని యువకుడు పాల బూత్ వద్దకు వచ్చి పేటీఎం ద్వారా రుణాన్ని ఇప్పిస్తానని నమ్మబలికాడు. దీంతో రమేష్ తన ఫోన్లో లోన్ యాప్ ఉందని, తనకు లోన్ అర్హత ఉందో లేదో పరిశీలించాలని సూచించి గుర్తుతెలియని యువకుడికి తన సెల్‌ఫోన్ ఇచ్చాడు. యాప్‌లో లోన్ ఆఫర్లు ఏమీ లేవని చెప్పి వేరే బ్యాంకులో చేద్దామని అతడు పేర్కొన్నాడు. బ్యాంక్ ఆఫ్ ఇండియా యాప్ ఇన్‌స్టాల్ చేశాడు. ఈ క్రమంలో ఏటీఎం కార్డు వివరాలు కావాలని అడగడంతో రమేష్ గుర్తు తెలియని యువకుడికి తన ఏటీఎం కార్డును ఇచ్చాడు. ఈలోగా పాల బూత్ వద్దకు కస్టమర్లు వచ్చారు. అదే సమయంలో యువకుడు టాయిలెట్‌కు వెళ్లి వస్తానని నమ్మబలికాడు. రమేష్ ఏటీఎం కార్డును అతడు జేబులో పెట్టుకుని వెళ్లిపోయాడు. కొద్దిసేపటి అనంతరం ఫోన్‌కి విడతల వారీగా నగదు డ్రా చేసినట్లు మెసేజ్ రావడంతో రమేష్ కంగుతిన్నాడు. మొత్తం రూ. 50 వేలు డ్రా చేసినట్లు మెసేజ్‌లు వచ్చాయని, సుమారు రూ.70 వేలకు పైగా విత్ డ్రా అయినట్లు ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నారు. జరిగిన ఘటనపై మంగళగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఖేలో ఇండియా కేంద్రాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా క్రీడాభివృద్ధి అధికారి నరసింహారెడ్డి

నరసరావుపేట ఈస్ట్: క్రీడల అభివృద్ధిలో భాగంగా నూతనంగా ఖేలో ఇండియా కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ సూచనల మేరకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్టు వివరించారు. ఖేలో ఇండియా సెంటర్ పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా 139 నూతన కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపిందన్నారు. దేశ వ్యాప్తంగా జిల్లాల స్థాయిలో పాఠశాలలు, క్రీడా సంస్థలు, అర్హత గల ఇతర ఏజెన్సీలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 15 క్రీడా విభాగాలలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంపుదల, అట్టడుగు స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించటం, క్రీడలు, శిక్షణ మార్గాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు 139 అదనపు కేంద్రాల ఏర్పాటుకు ఆమోదం లభించిందని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత గల మాజీ ఛాంపియన్లు, కోచ్‌లు, అసోసియేషన్స్ సంబంధిత ధ్రువ పత్రాలు, గుర్తింపు కార్డులతో ఈనెల 3 నుంచి 8వ తేదీ వరకు తమ దరఖాస్తులను సత్తెనపల్లిరోడ్డు స్టేడియంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో అందజేయాలని కోరారు. వివరాలకు 87126 22574 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

దుర్గగుడిలో విద్యుత్ నిలిపివేతపై ఏడీఈ సరెండర్

సాక్షి ప్రతినిధి, విజయవాడ: దుర్గగుడిలో విద్యుత్ సరఫరా నిలిపివేతకు సంబంధించి ఏడీఈ రామకృష్ణను బాధ్యుడిని చేస్తూ ఏపీసీపీడీసీఎల్ యాజమాన్యం కార్పొరేట్ ఆఫీసుకు సరెండర్ చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు అందాయి. గవర్నర్‌పేట ఏడీఈ బసవరాజుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ వ్యవహారంలో కింది స్థాయి అధికారిని, ఉన్నతాధికారులు బలిపశువును చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనకదుర్గమ్మ ఆలయానికి విద్యుత్ సరఫరా నిలిపివేతపై ఏడీఈ స్థాయి అధికారే నిర్ణయం తీసుకుంటారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో ఉన్నతాధికారుల పాత్ర ఉన్నా, వారిని రక్షించుకోవాలనే ఉద్దేశంతో, ఏడీఈ స్థాయి అధికారిపై చర్యలతో సరిపెట్టినట్లు ఆ శాఖ వర్గాల్లోనే చర్చ సాగుతోంది. దీనిపై స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయసంస్థతో విచారణ చేస్తే నిజాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

రంగుల మహోత్సవంపై సమీక్ష



పెనుగంచిప్రోలు: భక్తులకు అసౌకర్యం కలిగిస్తే ఉపేక్షించబోమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి జరిగే అమ్మవారి రంగుల మహోత్సవ ఏర్పాట్లపై శుక్రవారం ఆలయ సత్రంలోని కల్యాణ మండపంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు బాధ్యతగా, సమన్వయంతో పని చేసి తిరుపతమ్మ రంగుల మహోత్సవం, ఫిబ్రవరిలో కల్యాణ మహోత్సవం విజయవంతం చేయాలన్నారు. ఐవీఆర్ఎస్ సర్వేలో ఆలయంలో పారిశుద్ధ్యం, ప్రసాదాలపై భక్తుల నుంచి అసంతృప్తులు వచ్చాయని, ఆలయ అధికారులు వాటిని అధిగమించడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఆలయ ఈఓ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ అధికారులు సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చుంచు రమేష్‌బాబు, నందిగామ ఆర్డీఓ కె.బాలకృష్ణ, డీసీపీ బి.లక్ష్మీనారాయణ, నందిగామ ఏసీపీ తిలక్, తహసీల్దార్ ఎ.శాంతిలక్ష్మి, ఎంపీడీఓ జి.శ్రీను పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై ఆరుద్రోత్సవాలు

భవానీపురం(విజయవాడపశ్చిమ): శ్రీ శివ కామ సుందరీ సమేత నటరాజ స్వామివార్ల ఆరుద్రోత్సవ కల్యాణాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు శ్రీ శివ కామ సుందరీ సమేత నటరాజ స్వామి వార్లకు మంగళ స్నానాలు చేయించి వధూవరులుగా అలంకరించారు. ప్రత్యేక పూజల్లో ఆలయ ఈఓ వీకే శీనానాయక్, నటరాజ స్వామి ఆలయ నిర్మాణ దాతలు చెన్నాప్రగడ కోటంరాజు వంశీకులు లీలా నాగేశ్వరి దంపతులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు లింగంభొట్ల దుర్గాప్రసాద్, ఉప ప్రధాన అర్చకుడు కోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పోలీసు అధికారులతో సమావేశం

రేపల్లె: సబ్‌కోర్టు హాలులో శనివారం ఉదయం 10.30 గంటలకు కోర్టు పరిధిలోని పోలీసు స్టేషన్‌ల అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్టు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వెన్నెల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 14న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో అధిక కేసులు పరిష్కారమయ్యేలా అధికారులతో చర్చించటం జరుగుతుందని, సమావేశానికి పోలీసు అధికారులు హాజరుకావాలని చెప్పారు.

హైకోర్టు తీర్పు చంద్రబాబు ప్రభుత్వానికి చెంపపెట్టు

సీపీఐ అనుబంధ ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి

చిలకలూరిపేట: సంక్షేమ వసతి గృహాల విషయంలో హైకోర్టు తీర్పు చంద్రబాబు ప్రభుత్వానికి చెంపపెట్టు వంటిదని సీపీఐ అనుబంధ ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీనునాయక్ విమర్శించారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... సంక్షేమ శాఖ అధికారులతో ఒక ప్రత్యేక కమిటీ వేయాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించిందన్నారు. ఆ కమిటీ నెలకు ఒకసారి సమావేశమై ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలని చీఫ్ సెక్రటరీకి సూచన చేయాలని పేర్కొందన్నారు. 2023లో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 46 ప్రకారం జిల్లా అధికారులు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి సమస్యలు పరిష్కరించాల్సి ఉందన్నారు. అయినప్పటికీ అలా చేయకపోవడం వలన దారుణమైన పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న అన్ని వసతి గృహాల్లో ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పును ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలన్నారు.

కుక్కపిల్లను కాపాడబోయి బాలుడు గల్లంతు

అమరావతి: మండల పరిధిలోని వైకుంఠపురం ఘాట్‌లో అదే గ్రామానికి చెందిన బాలుడు కృష్ణానదిలో గల్లంతైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు ... వైకుంఠపురం ఎస్సీ కాలనీకి చెందిన నందూరు శివ (14) స్థానిక స్నానఘాట్ సమీపంలో దుస్తులు ఉతుకుతున్నాడు. ఇంతలో వెంట వచ్చిన పెంపుడు కుక్కపిల్ల నీటిలో మునిగిపోతుండటంతో రక్షించటానికి ప్రయత్నించాడు. ప్రమాదవశాత్తు అతడూ గల్లంతయ్యాడు. గ్రామస్తుల సమాచారంతో పోలీసులు గజ ఈతగాళ్లతో గాలిస్తున్నారు. శివకు మాటలు రావు. కొడుకు ఇలా నదిలో గల్లంతైన విషయం తెలుసుకుని శివ తల్లితండ్రులు చాణక్యరావు, ఝాన్సీలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

ఉచిత నర్సింగ్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

చిలకలూరిపేట: అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (నర్సింగ్) కోర్సు శిక్షణ ఉచితంగా ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధి కె. డేవిడ్ తెలిపారు. నర్సింగ్ కోర్సుతో పాటు 4 నెలల ఉచిత కంప్యూటర్ కోర్సు, స్పోకెన్ ఇంగ్లిషు కూడా నేర్పుతామన్నారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు యువతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదో తరగతి పాస్ సరిఫికెట్, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్‌లతో అడ్డరోడ్డు సెంటర్‌లో ఉన్న అసిస్ట్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని చెప్పారు. వివరాలకు ఫోన్ నంబర్లు 91826 34233, 89788 20317 లలో సంప్రదించాలన్నారు.

నాన్‌టీచింగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

డీఈఓ రామారావు

నరసరావుపేట ఈస్ట్: పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, ఏపీ మోడల్ స్కూల్స్ హాస్టల్స్‌లో ఖాళీగా ఉన్న టైప్–3, టైప్–4 బోధనేతర సిబ్బందిని పొరుగు సేవలు (ఔట్ సోర్సింగ్) ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జిల్లాలోని అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి పీవీజే రామారావు శుక్రవారం తెలిపారు. జిల్లా పరిధిలోని కేజీబీవీలలో టైప్–3లో 62, టైప్–4లో 38 పోస్టులు ఖాళీగా ఉన్నట్టు వివరించారు. కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అటెండర్, అకౌంటెంట్, కుక్, అసిస్టెంట్ కుక్, వాచ్ ఉమెన్, స్వీపర్ తదితర పోస్టులు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు. నియామకంలో రోస్టర్ పాయింట్స్ వర్తిస్తాయన్నారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ఈ నెల 3 నుంచి 11వ తేదీలోగా తమ దరఖాస్తులను డీఈఓ కార్యాలయంలోని సమగ్ర శిక్ష విభాగంలో సమర్పించాలని తెలిపారు.

జాతీయ షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపిక

అఖిల్‌రెడ్డి

ప్రవల్లిక

గుంటూరు వెస్ట్(క్రీడలు): ఈనెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మహారాష్ట్రలోని సోలాపూర్‌లో జరగనున్న జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు జిల్లా నుంచి వీవీ అఖిల్‌రెడ్డి, కె.లక్ష్మీసాయిప్రవల్లిక ఎంపికయ్యారని గుంటూరు షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి అనిల్ తెలిపారు. గతనెల 25, 26 తేదీల్లో నెల్లూరు జిల్లా కావలిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన వీరిద్దరూ జాతీయ పోటీలకు ఎంపికయ్యారన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ జిల్లా కేంద్రం నరసరావుపేటలో బైపాస్ రోడ్డుకు దగ్గరగా ఇంటి స్థలాలు లభించును. ఫోన్ : 7386948543

■ నూతనసంవత్సర శుభాకాంక్షలు, గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురంకాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDAఅప్రూవ్‌ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మీ లతీష్ గౌడ్ నం॥ 98489 86831

SERVICES

■ జనరేటర్స్ కావలెను. 82.5 Kv కెపాసిటీ గల Kirloskar, Cummins, Ashok Leyland కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించగలరు. మొబైల్ నెంబర్: 9248711160, 9248733306

BUSINESS OFFER

■ వ్యాపార భాగస్వాములు కావాలి. తక్షణం వ్యాపార భాగస్వాములు వెతుకుతున్నాము. సంప్రదించండి: RSJ Inspection Service Ltd. సెల్ : 85959 24917.

GOLD FINANCE

■ Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nlr Dt. 9150011538, 9750497504

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

WANTED

■ ఫ్రీ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సు 3నెలల శిక్షణఇచ్చి జాబ్ చూపబడును. ఫ్రీ భోజనం & హాస్టల్. 10th, ఇంటర్, డిగ్రీ. వ:18–20 సం॥లోపు ✆ 9133444985 / 89

■ ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు Telicallers (Female) & మార్కెటింగ్ స్టాఫ్ కావలెను: 9959852229, 9010550100

■ మంగళగిరి, కురగల్లులో పనిచేయుటకు జెంట్స్ సెక్యూరిటీ సూపర్వైజర్స్, గార్డ్స్, కావలెను. అ: డిగ్రీ, 12 గం॥ 22,000, 12 గం॥ 18,000 ✆ 95020 87373

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు జంగుటపాలెం, గుంటూరు, చిన్న పలకలూరు, నవభారత్‌నగర్ లో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 7386585946, 7386743664

■ గుంటూరు హాస్పిటల్‌లో స్టాఫ్ కావలెను. లేడి రిసెప్షనిస్ట్ లోకల్–2,ANM,GNM నర్సింగ్ M/F–2 10th క్లాస్ పాస్ అయిన బాయ్స్ లోకల్‌వారు–2, ఆయాలు లోకల్‌వారు–2. ✆ 73868 17172

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to Any Degree. జీతం: అర్హత అనుభవమును బట్టి 16 వేల నుండి 35 వేల వరకు. సంప్ర: 9394 66 77 88

■ టైటానిక్ శారీస్ + రెడిమేడ్స్ షోరూం నందు సేల్స్‌మెన్స్, హెల్పర్స్ (M/F)(P/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం+కమీషన్ కలదు. జిన్నా టవర్ సెంటర్ దగ్గర, గుంటూరు. 08632210927

■ Wanted Computer Hardware & Printer Engineers for Guntur For VLMS IT Solutions, Vja-12. www.vlms.in 9032908558,9701227778

■ Best Money Gold సంస్థ నందు పనిచేయుటకు డిజిటల్ మార్కెటింగ్, లాయర్, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ కావలెను. సెల్ : 6384002617

■ తుమ్మల పాలెం ప్రముఖ కంపెనీలోకి మేల్ సెక్యూరిటీ గార్డ్స్&ASO కావలెను .మంచి జీతం PF/ESI Q:10th, ఇంటర్ 26లో 8గం॥ వ.48లోపు 9441853786

సాక్షి క్లాసిఫైడ్స్

గుంటూరు

7075167663

7075167541

క్లుప్తంగా

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

దుగ్గిరాల: పెదపాలెం, చినపాలెం గ్రామాల రైతులకు శుక్రవారం కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అధికారులు పంపిణీ చేశారు. శుక్రవారం అడిషనల్ సీసీఎల్ ఎ.వెంకటమురళీ, మండల తహసీల్దారు ఐ.సునీత ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హత కలిగిన, రీ సర్వే పూర్తయిన రైతులకు పాసు పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్, పార్టీ మండల అధ్యక్షురాలు కె.శ్రీఅనిత, రైతులు పాల్గొన్నారు.

రోడ్డుపై వృథాగా తాగునీరు!

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని పాత జాతీయ రహదారి వెంబడి ఉండవల్లి సెంటర్ ప్రభుత్వ పాఠశాల వద్ద తాగునీటి పైపులైన్ పగలడంతో తాగునీరు వృథాగా రోడ్డుపై పారుతోంది. ఫలితంగా రోడ్డుపై నుంచి తాగునీరు డ్రైనేజీలో కలుస్తోంది. పోలకంపాడు, ఉండవల్లి సెంటర్ తదితర ప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఇదే రహదారి నుంచి ప్రయాణించాల్సి ఉంది. గత రెండు రోజుల నుంచి తాగునీరు లీకేజీ అయ్యి రోడ్డుపై పారుతుండడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి లీకేజీను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 2026 యూటీఎఫ్, నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ, జీవో పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతినేని భీమిరెడ్డి ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు మూడు భాషల్లో చదవడం, రాయడం నేర్చుకోవాలని సూచించారు. 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో నూరుశాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ తాడేపల్లి మండల అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, నాయకులు షేక్ అన్వర్, డాక్టర్ ఆర్ శ్రీనివాసరావు, కె.రాంబాబు, యోగానంద్, ధూళిపాళ్ల పద్మజ, నాగ శేషులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మేడికొండూరు: పేరేచర్ల సమీపంలోని ఎన్నారై ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం కళాశాలలో నిర్వహించారు. వైద్య శిబిరానికి ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఈశ్వర్ హాజరై వైద్య సేవలు అందించారు. శిబిరంలో కళాశాల విద్యార్థులు, బోధనా బోధనేతర సిబ్బందికి పలు వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్నారై కళాశాల ప్రిన్సిపల్ డి.సంజయ్ కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్ బాబు, ఏవో సీతారామయ్య బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి

తెనాలిఅర్బన్: నిబంధనలు పాటిస్తూ బస్సులను నడపాలని టూ టౌన్ సీఐ రాములు నాయక్ పేర్కొన్నారు. తెనాలి ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఏర్పాటు చేసిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను పాటించడం వల్ల ప్రమాదాలను నియంత్రించవచ్చని చెప్పారు. అలానే డ్రైవర్లు విధుల్లో ఉన్నప్పుడు మాద్యానికి దూరంగా ఉండాలన్నారు. అతివేగం ప్రమాదమని, నిదానమే ప్రధానమని చెప్పారు. డ్రైవింగ్ చేసే సమయంలో సెల్‌ఫోన్‌లు మాట్లాడటం వంటివి చేయరాదన్నారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ ఐజే ప్రసాదరావు మాట్లాడుతూ చేయి ఎత్తిన చోట బస్సులు ఆపాలని సూచించారు. ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమన్నారు. ప్రయాణికుల సంఖ్య పెరిగేందుకు ఉద్యోగులు కృషి చేయాలన్నారు. సమావేశంలో గ్యారేజ్ ఇన్‌చార్జి కె.అప్పారావు, సెక్యూరిటీ గార్డ్ పి.శ్రీనివాసరావు, టూ టౌన్ ఎస్ఐ లలిత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లోపించిన పోలీసుల నిఘా!

దుండగులు పగలగొట్టిన ద్విచక్రవాహనాల డిక్కీలు

చోరీకి గురైన వాహనాలను పరిశీలిస్తున్న సీఐ వీరేంద్రబాబు

- రెచ్చిపోతున్న చిల్లర దొంగలు
- ఒకేరోజు 16 ద్విచక్రవాహనాలలో చోరీలు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో పోలీసుల నిఘా తగ్గడంతో దురాలవాట్లకు అలవాటు పడ్డ కొందరు యువకులు తమదైన శైలిలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. తాజాగా శుక్రవారం తెల్లవారుజామున రాజధాని ముఖద్వారమైన ఉండవల్లి గ్రామంలో రెడ్ల రామమందిరం దగ్గర నుంచి క్రిస్టియన్ శ్మశాన వాటిక వరకు ఇద్దరు యువకులు రోడ్డుపై నడుచుకుంటూ వారికి కనబడ్డ ద్విచక్ర వాహనాల డిక్కీలు పగలకొట్టి అందులోని డబ్బులతో పాటు విలువైన వస్తువులను దొంగిలించారు. ఉదయం నిద్రలేచి ద్విచక్రవాహనాలు చూసుకున్న వారు ఒక్కసారిగా కంగుతిన్నారు. 16 ద్విచక్ర వాహనాల డిక్కీలు పగలగొట్టినట్లు పోలీసులు గుర్తించారు. ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. పలు స్కూటీల డిక్కీ తాళాలు వీక్‌గా ఉండడంతో వాటినే టార్గెట్ చేశారు. ఇద్దరు యువకులు అటువంటి స్కూటీల వద్దకు వెళ్లి బలవంతంగా సీటు పట్టుకుని లేపడంతో డిక్కీ ఊడి వస్తోంది. అందులోని వస్తువులు, ఇతర పేపర్లను కింద పడవేసి కళ్లజోళ్లు, నగదు, ఇతర వస్తువులను దొంగిలించి తెల్లవారకముందే అక్కడి నుంచి వెళ్లిపోయారు.

గాడితప్పిన పోలీసుల గస్తీ..

పోలీసులు గతంలో ఈ రహదారిలో రోజూ రాత్రి గస్తీ నిర్వహించేవారని.. గత కొంతకాలంగా పోలీసులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని.. దీంతో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు వాపోయారు. మత్తు పదార్థాలు, జల్సాలకు అలవాటు పడిన వారే ఈ ఘటనకు పాల్పడి ఉంటారని ఆ ప్రాంతాల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం అందుకున్న సీఐ వీరేంద్రబాబు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి డిక్కీ తాళాలు పగలగొట్టి ద్విచక్రవాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రోజూ ఈ మార్గంలో కూడా బీట్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. డిక్కీలు పగలగొట్టిన యువకుల ఆచూకీ కోసం సీసీ కెమెరాలను పరిశీలించామని పేర్కొన్నారు. దీంతో కొంత సమాచారం లభించిందని.. త్వరలోనే వారిని అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

పోలీసుల వాహనాల్లోనూ చోరీ..

రోడ్డుపై పార్క్ చేసిన పోలీసుల వాహనాలను కూడా గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టడం గమనార్హం. పోలీస్ అని ద్విచక్రవాహనంపై ముందు, వెనుక భాగాల్లో రాసి ఉన్నా కూడా వాటి డిక్కీలను పగలగొట్టి అందులోని కళ్లజోళ్లు, మొబైల్ ఛార్జర్‌లు, బ్యాటరీ ఛార్జర్‌లను దొంగిలించినట్లు సమాచారం. బయటకు చెబితే విమర్శలు వస్తాయని పోలీసులు కూడా మిన్నకుండిపోయారని విశ్వసనీయ సమాచారం.

నువ్వుల సాగుతో అధిక లాభాలు

మాట్లాడుతున్న ఏవో వాసంతి

ఫిరంగిపురం: నువ్వుల పంటతో అధిక లాభాలు సాధించవచ్చని ఏవో వాసంతి అన్నారు. ఏరువాక కేంద్రం గుంటూరు వారి ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా గొల్లపాలెంలో నువ్వుల పంట సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ.. ఒకే పంటను రైతులు వేయకుండా ప్రత్యామ్నాయ పంటలుగా నువ్వుల పంటను వేసుకోవాలని చెప్పారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎ.మనోజ్ మాట్లాడుతూ.. సాగు ఖర్చు పెరుగుతున్న సమయంలో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందేందుకు నువ్వుల పంట వేసుకోవాలని తెలిపారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నువ్వుల్లో కొత్తరకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా వైఎల్ఎం 66, వైఎల్ఎం 146 వంటి రకాలు ఎకరాకు 5 నుంచి 6 క్వింటాల దిగుబడిని ఇస్తాయని పేర్కొన్నారు. అనంతరం నువ్వు పంటలో వచ్చే ప్రధానమైన చీడపీడలు, వాటి నివారణ పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భూ వివాదాల పరిష్కారానికే 'నక్ష'

మాట్లాడుతున్న ఎంటీఎంసీ కమిషనర్ అలీమ్ బాషా

మంగళగిరి టౌన్: భూ వివాదాలను పరిష్కరించడానికి.. భూ పరిపాలన మెరుగుపరచడానికి నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే (నక్ష) పథకం ఉపయోగపడుతుందని ఎంటీఎంసీ కమిషనర్ అలీమ్ బాషా పేర్కొన్నారు. ఎంటీఎంసీ కార్యాలయంలో సచివాలయ అడ్మిన్, పంచాయతీ సెక్రటరీలు, విలేజ్ సర్వేయర్లు, ల్యాండింగ్ కార్యదర్శులతో శుక్రవారం నక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నక్ష వల్ల నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తుల వివాదాలకు అవకాశం ఉండదని, భూ రికార్డుల డిజిటలైజేషన్‌తో ప్రజలకు వారి ఆస్తులపై హక్కు దక్కుతుందని అన్నారు. నక్ష సర్వేతో ఇకపై భూమి రికార్డులు పారదర్శకంగా అందరికీ అందుబాటులోకి రానున్నాయని వివరించారు. ప్రజలు నక్ష సర్వేపై అపోహలు పెట్టుకోవద్దని తెలిపారు. ఈ ప్రక్రియను ఎటువంటి అవకతవకలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో డీసీపీ అశోక్‌కుమార్, ఏసీపీ, సర్వేయర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో కార్మిక మహా ర్యాలీ రేపు

జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న లక్ష్మణరావు

తాడికొండ: విశాఖలో ఈనెల 4న సీఐటీయూ ఆధ్వర్యంలో మహా కార్మిక ర్యాలీ జరగనుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు అన్నారు. ఈ సందర్భంగా విశాఖకు వెళుతున్న కార్మికుల బస్సును తుళ్లూరులో ఆయన జెండా ఊపి ప్రారంభించారు. బస్సు యాత్రలో రాజధాని నుంచి సీఐటీయూ రాజధాని డివిజన్ నాయకులు ఎం.భాగ్యరాజు, ఎం.రవి, జె.నవీన్ ప్రకాష్ రాజధాని కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ.. విశాఖలో జరిగే కార్మిక మహా ర్యాలీకి లక్షలాది మంది కార్మికులు తరలిరానున్నట్లు తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, నల్ల చట్టాలను తెచ్చి కార్మికులు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని పేర్కొన్నారు. కేంద్రం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లు కార్మికులకు ఉరి తాడులా మారాయని వివరించారు. కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చేందుకే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ గుంటూరు జిల్లా నాయకులు ముత్యాలరావు పలువురు రాజధాని నాయకులు పాల్గొన్నారు.

యువత సేవా కార్యక్రమాల్లో భాగం కావాలి

అవార్డులు అందుకున్న విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

మంగళగిరి టౌన్: యువత సేవా గుణంతో పాటు సేవా కార్యక్రమాల్లో భాగం కావాలని జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ (ఎన్ఎస్ఎస్) ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్‌బాబు పేర్కొన్నారు. 2024–25 విద్యా సంవత్సరానికి గానూ గతనెల డిసెంబరు 30న ఆచార్య నాగార్జునా యూనివర్సిటీలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు విశ్వవిద్యాలయ స్థాయిలో అవార్డులు దక్కించుకున్నారు. ఈ మేరకు బి.ఫార్మసీ 4వ సంవత్సరం చదువుతున్న బి.సంజన, సీహెచ్ కార్తికేయ శ్రీరామ్‌లను శుక్రవారం కళాశాల యాజమాన్యం అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా రేఖా నరేష్‌బాబు మాట్లాడుతూ.. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు, అధ్యాపకులు, వలంటీర్ల సహకారంతోనే ఈ విజయం సాధ్యమైందని అవార్డులు అందుకున్న విద్యార్థులు తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల అధ్యక్షులు సిస్టర్ డాక్టర్ యు.సౌరి, సెక్రటరీ, కరస్పాండెంట్ సిస్టర్ నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాములు రెడ్డి, పలువురు అధ్యాపకులు ఉన్నారు.

హిందూ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

తెనాలి: పట్టణంలో ఈనెల 12వ తేదీన జరగనున్న హిందూ సమ్మేళనం పోస్టర్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆవిష్కరించారు. స్థానిక చెంచుపేటలోని హిందూ సమ్మేళన సన్నాహక కమిటీ సభ్యులు శుక్రవారం గుంటూరులోని నివాసంలో మంత్రిని కలిశారు. 12వ తేదీన చెంచుపేటలోని పద్మావతి కల్యాణ మండపంలో సాయంత్రం 4 గంటలకు జరిగే హిందూ సమ్మేళన సమావేశానికి ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను మంత్రి అభినందించి, పోస్టర్‌ను ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళన సమావేశాలు జరుగుతున్నాయనీ, హిందువులంతా కుటుంబసమేతంగా ఈ సమ్మేళనంలో పాల్గొనాలని మంత్రి చంద్రశేఖర్ కోరారు. హిందూ సమ్మేళన సభకు మైసూరు దత్త పీఠాధిపతి శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ మూడు రాష్ట్రాల ఇన్‌చార్జి శ్రీరాం భరత్‌కుమార్ పాల్గొంటారని నిర్వాహకులు వివరించారు.

దుగ్గిరాలలో ఆధార్ క్యాంపులు

దుగ్గిరాల: ఈమని, చిలువూరు గ్రామాలలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయం నుంచి ఆయన క్యాంపు వివరాలు తెలియజేశారు. ఈమని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిలువూరు కేఆర్ఆర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో ఈనెల 5, 6, 7, 8, 9 తేదీల్లో ఐదు రోజుల పాటు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నారని అన్నారు. క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఆటో డ్రైవర్‌పై దాడి

మంగళగిరి టౌన్: మాట్లాడేందుకు సెల్‌ఫోన్ ఇవ్వలేదని ఆగ్రహించిన ఓ యువకుడు ఆటో డ్రైవర్‌పై దాడికి పాల్పడిన ఘటన శుక్రవారం మంగళగిరి పట్టణంలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం.. మంగళగిరి మండలం కాజా గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం మంగళగిరి బస్టాండ్ సెంటర్ వద్ద ప్రయాణికులను ఎక్కించుకునేందుకు ఆటోలో వేచి ఉన్నారు. అదే సమయంలో ఓ యువకుడు ఆటో డ్రైవర్ వద్దకు వచ్చి తన స్నేహితుడితో మాట్లాడేందుకు సెల్‌ఫోన్ ఇవ్వాలని కోరాడు. అందుకు నిరాకరించిన ఆటోడ్రైవర్‌పై ఆగ్రహించిన సదరు యువకుడు దాడికి పాల్పడ్డాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆటో డ్రైవర్‌పై దాడికి పాల్పడిన యువకుడిని అదుపులోకి తీసుకుని పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్‌లో సైతం ఆ యువకుడు ఆటో డ్రైవర్‌పై దాడికి పాల్పడడం కొసమెరుపు. ఆటో డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

తూములూరు(కొల్లిపర): మత్తు పదార్థాల వినియోగం వలన ఆరోగ్యానికి అనర్థదాయమని, ఎంత దూరంగా ఉంటే అంత విలువలతో కూడిన జీవితం ముందుకు సాగుతుందని కొల్లిపర ఎస్ఐ ఎన్.సి.ప్రసాద్ అన్నారు.మండల పరిధిలో తూములూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహిళ ఇంటర్ కళాశాలలోని విద్యార్థులకు సంకల్పం కార్యక్రమం ద్వారా మత్తు పదార్థాలు తీసుకోవటం వలన కలుగే నష్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్‌కు బానిసైన వారు ఎటువంటి పనులు చేయలేక, మత్తులో విచక్షణ కోల్పోయి దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వంటి నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. దీనివల్ల చదువుకొనే వయస్సులోనే జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. ఇటువంటి సంఘటనలు వారి జీవితాంతం ఒక చెరగని మచ్చగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. చెడు అలవాట్లు ఉన్న స్నేహితులకు దూరంగా ఉండాలని తెలిపారు. చుట్టుప్రక్కల ఉన్న ప్రదేశాలో డ్రగ్స్ సేవిస్తున్నా, అమ్ముతున్నారు అని తెలిసినా వెంటనే పోలీసులకు గాని పాఠశాలలో ఉపాధ్యాయులకు గానీ తెలియజేయాలన్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది డ్రగ్స్ వినియోగం వలన జీవితంలో జరిగే వివిధ నష్టాలు గురించి ప్రయోగాత్మకంగా వివరించారు. తొలుత విద్యార్థుల చేత డ్రగ్స్ లేని సమాజానికి దారి చూపుతానని ప్రమాణం, ప్రతిజ్ఞ చేయించారు.

ఘనంగా సామూహిక లక్ష్మీనారాయణ స్వామి పూజలు

తెనాలి: పట్టణానికి చెందిన ఆధ్యాత్మిక సంస్థ శ్రీశరణాగతి గోష్టి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి వీఎస్సార్ కాలేజీకి వెళ్లే మార్గంలోని ప్రత్యేక స్థలంలో 12వ ధనుర్మాస వ్రత మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆశ్రమ పీఠాధిపతి నరేంద్ర రామానుజదాస స్వామి పర్యవేక్షణలో 18వ రోజైన శుక్రవారం విశేష పూజలను జరిపించారు. మీగడ నుండి వెన్న తీయటమనే 'వెన్న తాళోత్సవం'లో వందలాది మహిళా భక్తులు పాల్గొన్నారు. శ్రీ అష్టాక్షరి జీయర్‌స్వామి సమక్షంలో సామూహిక లక్ష్మీనారాయణ పూజలనూ నిర్వహించారు.

బాధిత కుటుంబ సభ్యులకు వేమారెడ్డి పరామర్శ

ప్రేమ్‌కుమార్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వేమారెడ్డి

దుగ్గిరాల: మోరంపూడి గ్రామానికి చెందిన ఇత్తడి ప్రేమ్‌కుమార్(45) మృతదేహానికి మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి శుక్రవారం నివాళులర్పించారు. మోరంపూడి గ్రామ సర్పంచ్ రమేష్‌బాబు సోదరుడు పేమ్‌కుమార్(చంటి) గురువారం మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను వేమారెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. వేమారెడ్డి వెంట పార్టీ నాయకులు స్వామియేలు, జానీబాషా, షేక్ సుభాని, గడ్డేటి సురేంద్ర, వడ్డేశ్వరపు రజనీకాంత్ ఉన్నారు. కాగా దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉన్నం ఝాన్సీరాణి భర్త ఉన్నం వెంకయ్య(58) గురువారం మృతిచెందారు. శుక్రవారం వారి స్వగృహంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిష్టినా వెంకయ్య మృతదేహానికి పూలమాలతో నివాళి అర్పించారు. నాయకులు, అధికారులు సంతాపం తెలిపారు.

గంజాయి, మద్యం మత్తులో యువకుల హల్‌చల్

ఒకరిపై ఒకరు పిడిగుద్దులు కురిపించుకున్న వైనం

తాడేపల్లి రూరల్: ఎంటీఎంసీ పరిధిలోని మహానాడు 6వ లైన్ వద్ద గురువారం అర్ధరాత్రి 10 మంది యువకులు మద్యం, గంజాయి మత్తులో హల్‌చల్ చేశారు. మత్తులో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. మణిపాల్ హాస్పిటల్ నుంచి సీతానగరం వెళ్లే రహదారి రోజూ రద్దీగా ఉంటుంది. రాత్రి సమయంలో విజయవాడలో పనిచేసుకునే వారు ఈ రహదారిలోనే ప్రయాణిస్తారు. యువకులు గంజాయి, మద్యం మత్తులో ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటూ రోడ్డుపై తిష్ఠ వేయడంతో ఆ రోడ్డులో ప్రయాణించే వారు భయభ్రాంతులకు గురయ్యారు. ఎవరైనా ఆపడానికి వెళ్తే వారిని సైతం కొట్టేందుకు ప్రయత్నించారు. ఇదే సమయంలో విజయవాడలో విధులు నిర్వహిస్తూ మహానాడు రెండో లైన్‌లో నివాసం ఉండే ఓ కానిస్టేబుల్ తన ద్విచక్రవాహనంపై వచ్చారు. తనదైన శైలిలో స్థానికులతో కలిసి యువకులకు బుద్ధి చెప్పడంతో రెండు బ్యాచ్‌లుగా విడిపోయి కొట్టుకుంటున్నవారు ఒక బ్యాచ్ మణిపాల్ హాస్పిటల్ వైపు, మరో బ్యాచ్ రైల్వే ట్రాక్‌వైపు పరుగులు తీశారు. ఈ సమయంలో సదరు కానిస్టేబుల్ తాడేపల్లి పోలీస్‌స్టేషన్ ల్యాండ్ లైన్ నంబర్‌కు ఫోన్ చేసినా ఫలితం లేదని స్థానికులు తెలిపారు.

నీటి నిల్వలపై మూతలు తప్పనిసరి

రికార్డులను పరిశీలిస్తున్న చంద్రశేఖర్

ఫిరంగిపురం: తాగునీరు నిల్వ ఉండే పాత్రలపై మూతలు తప్పని సరిగా ఏర్పాటు చేయాలని సత్తెనపల్లి మలేరియా సబ్ యూనిట్ అధికారి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని 113.తాళ్లూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన ఫ్రైడే–డ్రైడే పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఆరోగ్య ఉపకేంద్రంలో మలేరియా రిజిష్టర్, ఆశాలు నిర్వహించే పీడీపీ రిజిష్టర్లు తనిఖీ చేశారు. కాలనీలోని ఇళ్ల వద్దకు వెళ్లి నీటి నిల్వలు ఉండే సిమెంట్ తొట్లు, గాబులు, నీటి పీపాలు పరిశీలించారు. పలు ప్రాంతాల్లో దోమల లార్వాలను గుర్తించి ఎబెట్ ద్రావణాన్ని చల్లించారు. ఎక్కువ రోజులు నీటి నిల్వలు ఉంచుకోవద్దని.. నాలుగు రోజులకు ఒకసారి శుభ్రం చేసుకోవాలని సూచించారు. పాత్రలపై మూతలు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట మలేరియా హెల్త్ అసిస్టెంట్ జె.బాబురావు, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఏఎన్ఎం నిర్మల, నాగమణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రెయినేజీ, సిమెంట్ రోడ్లు వేయాలి

గ్రామ సభల్లో కోరిన రాజధాని రైతులు

గ్రామ సభలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

తాడికొండ: గ్రామ కంఠాల సమస్యను తీర్చి గ్రామాల్లో డ్రెయినేజీలు, సిమెంట్ రోడ్లు నిర్మించాలని మల్కాపురం, నేలపాడు గ్రామ రైతులు కోరారు. రాజధాని 29 గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా తుళ్లూరు మండలం నేలపాడు, మల్కాపురం గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌లు హాజరయ్యారు. కాగా పలువురు గ్రామస్తులు ప్రధాన సమస్యలు ప్రస్తావించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాజధాని అభివృద్ధిలో భాగంగా గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం చెప్పారని, కూటమి ప్రభుత్వం వచ్చాక రాజధాని సమస్యలపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. అధికారులు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీపై కసరత్తు చేశారని వివరించారు. ఎమ్మెల్యేతో మాట్లాడి గ్రామస్తులతో కలిసి సమస్యలపై దృష్టి పెట్టామని అన్నారు. 6 నెలల్లో 29 రాజధాని గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని.. ఈనెల 7 నుంచి రెండో విడత ల్యాండ్ పూలింగ్ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

రహదారిపై వరుసగా వాహనాలు ఢీ

టైర్ బరెస్ట్ అయ్యి అదుపు తప్పిన కారు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి 16వ నంబరు జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పలు వాహనాలు వరుసగా ఢీకొన్నాయి. సేకరించిన వివరాల ప్రకారం.. విజయవాడ నుంచి గుంటూరు వెళ్లే మార్గంలో మణిపాల్ ఎదురు జాతీయ రహదారిపై వీఐపీలు వెళ్లే సమయంలో పోలీస్ ఎస్కార్ట్ వాహనం నిలిపి ఉంది. అదే సమయంలో విజయవాడ వైపు నుంచి వస్తున్న ఓ కారు టైర్ బరస్ట్ కావడంతో అదుపు తప్పి ఎస్కార్ట్ వాహనాన్ని ఢీకొట్టింది. వెంటనే మరో ద్విచక్ర వాహనంతో పాటు వ్యక్తిని ఢీకొట్టింది. ఆ వ్యక్తి ఎదురుగా ఆగివున్న బస్సును ఢీకొన్నాడు. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న చిన్నపాపతో సహా కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు అయ్యాయి. బాధితులు మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందినట్లు సమాచారం. కాగా మణిపాల్ ఎదురు రహదారిపై రోజూ తిరుపతి, బెంగళూరు, చెన్నై వైపు వెళ్లే ప్రయాణికులు ప్రైవేటు బస్సుల కోసం వేచి ఉంటారు. టైర్ బరస్ట్ అయ్యి కారు అదుపు తప్పిన సమయంలో అక్కడ ఎస్కార్ట్ వాహనం నిలిపి ఉండకుంటే భారీగా ప్రాణనష్టం జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు.

నూతన ఆలోచనలతో ముందుకు వెళ్లాలి

క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న శాంతకుమారి

తాడేపల్లి రూరల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ నూతన ఆలోచనలతో ముందుకు వెళ్లాలని.. మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెనాలి డిప్యూటీ డీఈవో జి.శాంతకుమారి ఆకాంక్షించారు. శుక్రవారం తాడేపల్లి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాంతకుమారి యూటీఎఫ్ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తాడేపల్లి ఎంఈవో డి.నాగేశ్వరరావు, తాడేపల్లి యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు కె.వెంకటేశ్వరరావు, సత్యశివ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి డి.ఆంజనేయులు, నాయకులు షేక్ అన్వర్, రాజారావు, ప్రసాద్, వెంకట సుబ్బమ్మ, ప్రేమ సుధారాణి, బెన్హర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లపై దందా

తాడేపల్లి రూరల్: పట్టణ పరిధిలోని పలు రేషన్ డీలర్లను యూట్యూబర్ ఛానల్స్‌లకు చెందిన ఇద్దరు విలేకరులు శుక్రవారం రాత్రి బెదిరింపులకు పాల్పడి నగదు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ఒక రేషన్ డీలరు తాడేపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువురినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వారు గుంటూరుకు చెందిన ప్రశాంత్, ఆంజనేయులుగా గుర్తించారు. పట్టుబడిన యూట్యూబర్ విలేకరులనే విడిపించాలని కొందరు యూనియన్ నాయకులు తాడేపల్లి పోలీసులతో మంతనాలు జరిపారు. కాగా రాత్రి 10 గంటల వరకూ నిందితులను పోలీస్‌స్టేషన్‌లో ఉంచి కేసు నమోదు చేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

'రోమ్‌లో రోమన్‌లా ఉండాలి' అంటారు. అలా అని మన మూలాలను మరచి పోనక్కర లేదు. ప్రపంచంలో ఏ మూలన ఉన్నా మన మూలాలే మన బలం. తెలంగాణ బిడ్డ అనితారెడ్డి భర్తతోపాటు ఆస్ట్రేలియాలో స్థిరపడింది. తన ప్రాంతీయ, సాంస్కృతిక అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే రాజకీయ రంగంలో అడుగు పెట్టింది. వాక్చాతుర్యం, సామాజిక సేవ, రాజకీయాలపై ఆమెకు ఉన్నఅవగాహనను పరిగణనలోకి తీసుకున్న లిబరల్ పార్టీ త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇచ్చింది. ఆ అవకాశాన్ని అందిపుచ్చుకున్న అనితారెడ్డి సౌత్ ఆస్ట్రేలియాలోని అడిలైడ్ నుంచి పార్లమెంట్ సభ్యురాలిగా బరిలో దిగనుంది.

స్త్రీ శక్తి

అనితారెడ్డి

మన మూలమే బలం

హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరికి చెందిన అనితారెడ్డి అడిలైడ్‌లోని క్లైమ్‌జింగ్‌లో భర్తతో పాటు నివసిస్తోంది. ఎంబీఏ చేసిన అనితకు సీనియర్ మేనేజర్‌గా ప్రైవేట్ రంగంలో రెండు దశాబ్దాల అనుభవం ఉంది. ఆమె భర్త ఆదిరెడ్డి యారా అక్కడ మల్టీకల్చరల్ కమ్యూనిటీ లీడర్.

తన అత్తగారి ఊరైన హనుమకొండ జిల్లా రామకృష్ణాపూర్‌కు వచ్చిన అనితారెడ్డి యారాని 'సాక్షి' పలకరించింది. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే...

★ **ఇలా మొదలైంది...**

''మేము 2006లో ఆస్ట్రేలియా వెళ్లాం. అడిలైడ్‌లో మా జీవితాన్ని ప్రారంభించాం. ఆ టైమ్‌లో అక్కడ భారతీయ జనాభా చాలా తక్కువ. 2007 'ఇండియన్ మేళా' ఏర్పాటు చేశాం. తెలుగు అసోసియేషన్ (తాసా) ఏర్పాటు చేయాలనుకున్న రాజ్ కిరణ్ అక్కడ మాకు పరిచయమయ్యారు. ఆయనతో పాటు మరో మూడునాలుగు కుటుంబాల వారితో పరిచయం అయింది. వారు తెలుగు అసోసియేషన్ పెడదామనే ఆలోచనలో ఉన్నారు. అసోసియేషన్ ఏర్పాటు అయ్యాక మా ఆయన కమిటీ మెంబర్‌గా చేరారు. తను 'ఇండియన్ అసోసియేషన్' ప్రెసిడెంట్ అయ్యాక పూర్తి సమయం కమ్యూనిటీ సర్వీస్‌లోనే ఉండేవారు. ఆ సమావేశాలు మా ఇంట్లోనే జరిగేవి.

★ **ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో తొలిసారిగా బతుకమ్మ!**

తెలుగు వాళ్లమంతా మన పండుగలు ముఖ్యంగా బతుకమ్మ, దసరా, సంక్రాంతి జరుపుకునేవాళ్లం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 'అడిలైడ్ తెలంగాణ అసోసియేషన్' ఏర్పాటు చేశాం. తెలంగాణ సంస్కృతి, బతుకమ్మ పండుగలపై బాగా దృష్టి పెట్టాను. 2020లో 'అడిలైడ్ తెలంగాణ అసోసియేషన్'కు ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యాను. ఆ టైమ్‌లో పార్లమెంట్‌లో బతుకమ్మ ఆడాలన్న నా ప్రతిపాదనను మల్టీ కల్చరల్ మినిస్టర్ జోయ్ బెడిసన్ అంగీకరించారు. ఆ రకంగా ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో మొదటిసారి బతుకమ్మ ఆడింది మేమే అని గర్వంగా చెప్పుకోవచ్చు. ఇప్పుడు ప్రభుత్వమే చొరవ తీసుకొని ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలు జరుపుతోంది. సాధారణంగా పార్లమెంట్‌లోకి ఎవరినీ అనుమతించరు. కానీ, ఇప్పుడు దాదాపు 200 మంది మహిళలకు బతుకమ్మ సంబరాలు జరుపుకోవడానికి అవకాశం ఇచ్చారు. దీపావళి పండుగ రోజుల్లో ఆస్ట్రేలియన్ పార్లమెంట్ దీపతోరణాలతో వెలిగిపోతుంది.

లిబరల్ పార్టీ నేత, ఆస్ట్రేలియా మాజీ ప్రధాని టోనీ అబాట్‌తో అనితారెడ్డి, ఆదిరెడ్డి దంపతులు

రాజకీయాల్లోకి తొలి అడుగు

అక్కడి తెలుగువాళ్లందరికీ ఏ సమస్య ఉన్నా మా ఇంటికే రావడం అలవాటు. అసోసియేషన్‌లో పనిచేసిన అనుభవం ఉండడంతో రాజకీయాల్లోకి వెళ్లాలనుకున్నాం. 2011 నుంచి లిబరల్ పార్టీకి బలమైన మద్దతుదారులుగా ఉంటున్నాం. 2021లో లిబరల్ పార్టీలో టోరెన్స్ బ్రాంచ్ సభ్యత్వం తీసుకున్నాను. ఆ తరువాత టోరెన్స్ ఎస్ఈసీ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యాను. ప్రస్తుతం రెండో విడత ఆ పదవిలో కొనసాగుతున్నాను. 2022లో క్లైమ్‌జింగ్ వార్డ్ కౌన్సిలర్‌గా పోటీ చేసి కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయాను. అప్పుడు అనిపించింది... ఇంతవరకు వచ్చాం. మళ్లీ ఎందుకు పోటీ చేయకూడదు అని. అప్పుడే ఎంపీగా బరిలో నిలవాలని నిర్ణయించుకున్నాను. టికెట్ ప్రకటనకు ముందు మూడు దశల్లో ఎంపిక విధానం ఉంటుంది. గెలిస్తే ఏమి చేస్తావు? ఓడిపోతే ఎలా ఉంటావు? – మొదలైన ప్రశ్నలకు నిక్కచ్చిగా జవాబులు ఇచ్చాను. మార్చి 18న ఎన్నికలు జరగనున్నాయి.

★ **గెలిస్తే... ఇలా..**

యువత, మహిళా సాధికారత, నిరుద్యోగుల నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతాను. లిబరల్ పార్టీ విధానాలకు అనుగుణంగా పనిచేస్తాను. సమాజానికి మేలు చేసే అంశాలపై అసెంబ్లీలో మంచి నిర్ణయాలు తీసుకునే విధానాలకు మద్దతు ఇస్తాను. ప్రజల గొంతుగా ఉంటాను. ప్రజల సమస్యల పరిష్కారం కోసం వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటాను'' అని చెప్పారు అనితారెడ్డి.

– వర్ధెల్లి లింగయ్య, సాక్షి, వరంగల్

● సాహస పథం

సోలోగా సౌత్ పోల్‌కు!

సౌత్ పోల్‌కు స్కీయింగ్ చేసిన అతి పిన్న వయస్కురాలైన భారతీయురాలిగా, ప్రపంచంలో రెండవ అతి పిన్న వయస్కురాలైన మహిళగా చరిత్ర సృష్టించింది పద్దెనిమిదేళ్ల కామ్య కార్తికేయన్. నూట పదిహేను కిలోమీటర్ల సవాళ్లతో కూడిన రహదారి అది. అడుగడుగునా సవాళ్లు ఎదురైనా ఆమె వెనక్కి తగ్గలేదు. భారత నావికాదళ అధికారి కుమార్తె అయిన కామ్య చిన్న వయసు నుంచి ఎన్నో సాహసగాథలు విన్నది. ఆ గాథలే తనను సాహసానికి ప్రేరేపించాయి.

కామ్య సాధించిన విజయాన్ని భారత నావికాదళం 'ఎక్స్' వేదికగా ప్రశంసించింది.

'భూమిపై అత్యంత కఠినమైన వాతావరణాన్ని అధిగమించి ముందుకు సాగడం అనేది ఆమె ధైర్యాన్ని, దృఢసంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. వంట్లోని రక్తాన్ని గడ్డకట్టించేంత అత్యల్ప ఉష్ణోగ్రతలు, తుఫాను గాలులను ఎదుర్కొంటూ ఆమె తన ప్రయాణాన్ని విజయవంతంగా ముగించింది.

నేవీ చిల్డ్రన్ స్కూల్ పూర్వ విద్యార్థి అయిన కావ్య కార్తికేయన్ గతంలోనూ ఎన్నో సాహసాలు చేసింది.

నేపాల్ వైపు నుండి ఎవరెస్ట్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించింది. ప్రపంచంలోని అత్యంత కఠినమైన సాహసోపేతమైన సవాళ్లలో ఒకటైన 'ఎక్స్‌ప్లోరర్స్ గ్రాండ్‌స్లామ్'పై దృష్టి పెట్టింది. దీనికోసం ఏడు ఖండాలలోని ఎత్తైన శిఖరాలను అధిరోహించి, ఉత్తర, దక్షిణ ధ్రువాలకు స్కీయింగ్ చేయాల్సి ఉంటుంది.

సాహసాన్ని వెన్నెముకగా ధరించిన కామ్య కార్తికేయన్‌కు అది ఏమంత పెద్ద సవాలు కాకపోవచ్చు!

● సోషల్ మీడియా

కోతి పనులకు కోట్లు!

అల్లరి పనులు చేసే వారిని 'కోతి పనులు చేయకండి' అని పెద్దలు విసుక్కోవడాన్ని చూస్తుంటాం. ఈ మందలింపుల సంగతేమిటోగానీ 'కోతి పనులు చేస్తే కోట్ల రూపాయలు వస్తాయా?' అనే ప్రశ్నకు 'అవును' అని జవాబు ఇస్తోంది ఏఐ స్లాప్ యూట్యూబ్ చానల్ 'బందర్ ఆప్నా దోస్త్'

ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సాంకేతికతతో అసంబద్ధమైన చిన్న చిన్న వీడియోలను రూపొందిస్తుంటుంది బందర్ ఆప్నా దోస్త్. ఈ వీడియోలలో ప్రధాన పాత్ర ఒక కోతి. ఈ వీడియోలలో మాట్లాడే భాష ఉండదు. అర్థమయ్యే కథ ఉండదు. అయితే ఆసక్తికరంగా ఉంటుంది. అదే దాని అసలు సిసలు బలం. ఆ ఆసక్తే 'బందర్ ఆప్నా దోస్త్'కు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఏర్పడేలా చేసింది.

ఈ వీడియోలను చూసి ఎంజాయ్ చేయడానికి భాష అవరోధం కాబోదు. ప్రపంచవ్యాప్తంగా ఏ భాష మాట్లాడే వారికైనా ఇట్టే అర్థమైపోతుంది.

వీడియో ఎడిటింగ్ ప్లాట్‌ఫామ్ 'కాప్వింగ్' నిర్వహించిన సర్వేలో 'బందర్ ఆప్నా దోస్త్' సంవత్సరానికి సగటున 35 నుంచి 36 కోట్లు సంపాదిస్తున్నట్లు అంచనా. ప్రారంభమైన కొద్ది నెలల్లోనే ఈ ఛానల్ రెండు బిలియన్‌లకు పైగా వ్యూస్, సబ్‌స్క్రైబర్‌లను సాధించింది.

ఏఐతో రూపొందించిన కంటెంట్ కాబట్టి ప్రొడక్షన్ ఖర్చు శూన్యం. దీంతో వచ్చిన డబ్బంతా లాభమే!

ఒక్క ముక్కలో చెప్పాలంటే 'ఏఐ స్లాప్' హవాకు 'బందర్ ఆప్నా దోస్త్' పెద్ద ఉదాహరణ. ఇలాంటి చానల్స్ ప్రపంచ వ్యాప్తంగా 278 వరకు ఉన్నాయి. వీటికి దాదాపు 20 కోట్ల మందికి పైగా సబ్‌స్క్రైబర్‌లు ఉన్నారు.

● సమ్‌థింగ్ స్పెషల్

ఈ పెళ్లికి యాచకులే వీఐపీలు!

పెళ్లికి బంధువులు, స్నేహితులను పిలవడం కొత్తేమీ కాదు. అయితే ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘాజిపూర్‌కు చెందిన సిద్ధార్థ్ తన సోదరి వివాహానికి యాచకులను స్పెషల్ గెస్ట్‌లుగా ఆహ్వానించాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

తన సోదరి వివాహానికి హాజరైన యాచకులను సిద్ధార్థ్ ఆత్మీయంగా ఆహ్వానిస్తున్న దృశ్యం వీడియోలో కనిపిస్తుంది. వారు విందుభోజనాన్ని సంతోషంగా ఆస్వాదిస్తున్న దృశ్యాలు ఈ వీడియో క్లిప్‌లో కనిపిస్తాయి.

అలాంటి ఖరీదైన, రుచికరమైన భోజనాన్ని తినడం వారిలో చాలామందికి అదే మొదటిసారి.

కడుపు నిండా భోజనం చేసిన యాచకులలో కొందరు సంతోషంతో నృత్యం చేశారు!

వివాహానికి కొన్నిరోజుల ముందు సిద్ధార్థ్ వివిధ ప్రాంతాలకు పనిగట్టుకుని వెళ్లి మరీ యాచకులను ఆహ్వానించాడు.

'ఈ యాచకులలో ఎంతమంది అర్ధాకలితో ఉన్నారో, ఎంతమంది కొన్నిరోజుల పాటు భోజనానికి దూరమయ్యారో. ఇలాంటి దీనులకు వరంలాంటి పెళ్లివిందు ఇది'

'అంతులేని ఆడంబరాలతో, అనవసర ఖర్చుతో మన దేశంలో వివాహ వేడుకలు నిర్వహిస్తుంటారు. ఒక్క రోజైనా పెళ్లి విందు రూపంలో దీనుల కడుపు నింపడం అద్భుతమైన పని'

'విందు భోజనాల సమయంలో యాచకులు కనిపిస్తే విసుక్కుంటూ వారిని దూరంగా తరిమే దృశ్యాలను చాలా చూశాను. ఇలా మనసును కదిలించే దృశ్యం చూడడం ఇదే తొలిసారి'

'మానవత్వానికి అద్దం పట్టే అరుదైన వీడియో'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో నెటిజనుల నుంచి వెల్లువెత్తాయి.

● ముగ్గు ముచ్చట

దామరాజు లక్ష్మి
ఏలూరు

27 చుక్కలు,
27 వరుసలు



16 చుక్కలు
6 వరుసలు
6 వచ్చేవరకు

బెన్నూరి ఉమాదేవి
సికింద్రాబాద్

ముగ్గులకు ఆహ్వానం

ముగ్గులు పంపవలసిన చిరునామా:
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-34.
ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com

వంటిల్లు

హెల్దీ లడ్డు

జంక్ ఫుడ్, ప్యాకేజ్డ్ ఫుడ్ కాకుండా ఎదిగే వయసులో పిల్లలకు పోషకాలు సమృద్ధిగా లభించే ఆహారం తీసుకోవాలని చెబుతుంటారు పోషకాహార నిపుణులు. తక్కువ ఖర్చులోనే పుష్కలంగా పోషకాలు లభించే లడ్డూల తయారీ గురించి.. న్యూట్రిషనిస్ట్ చెప్పే హెల్దీ వాల్యూస్ గురించి...

అవిసె గింజల లడ్డు

కావలసినవి: అవిసె గింజలు – కప్పు (100 గ్రాములు); బాదం పప్పు – 30; రాగి పిండి – అరకప్పు; ఎండుకొబ్బరి ముక్కలు – అర కప్పు; ఖర్జూరం – 15; నెయ్యి – సరిపడా.

తయారీ: ● స్టౌ పైన కడాయి పెట్టి, అవిసెగింజలు దోరగా వేయించాలి. ● వాటిని ఒక ప్లేట్లోకి తీసుకొని, అదే పాన్‌లో బాదం పలుకులు వేయించుకోవాలి. బాదం పప్పుకు బదులుగా పల్లీలు కూడా ఉపయోగించవచ్చు. ● బాదం పప్పులు తీసి, తర్వాత అరకప్పు ఎండుకొబ్బరి ముక్కలు వేసి 2 నిమిషాలు వేయించి, తీయాలి. ● ఆ పై పాన్‌లో టేబుల్ స్పూన్ నెయ్యి వేసి కరిగించాలి. దాంట్లో అరకప్పు రాగిపిండి వేసి, కమ్మని వాసన వచ్చేంత వరకు వేయించి, ఒక ప్లేట్లోకి తీసుకోవాలి. ● మిక్సీజార్‌లోకి వేయించుకున్న బాదం, ఎండు కొబ్బరి ముక్కలు, యాలకులు వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఆ పై ఇందులో వేయించిన రాగి పిండి పోసి గ్రైండ్ చేసుకొని, ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ● తర్వాత మిక్సర్ జార్‌లో అవిసెగింజలు వేసి, పొడి చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని రాగి పిండిలో కలపాలి. ● అలాగే మిక్సీజార్‌లో గింజలు తీసేసిన ఖర్జూరాలు వేసి, గ్రైండ్ చేయాలి ● ఖర్జూరం మిక్సర్‌ని పిండిలో వేసి, చేతితో మిశ్రమం అంతా కలిసేలా బాగా మిక్స్ చేయాలి ● చేతికి నెయ్యి రాసుకొని, కొద్ది కొద్దిగా పిండి మిశ్రమం తీసుకొని, చిన్న చిన్న లడ్డూలు కట్టుకోవాలి ● ఈ అవిసె గింజల లడ్డూలు పిల్లలకు రుచిని, బలాన్ని ఇస్తాయి.

నువ్వులు - బెల్లం లడ్డు

కావలసినవి: తెల్ల నువ్వులు – కప్పు; బెల్లం – కప్పు; వేరుశెనగలు – కప్పు; యాలకుల పొడి – అర టీ స్పూన్; నెయ్యి – తగినంత.

తయారీ: ● నువ్వులను సన్నని మంటపై దోరగా వేయించి పక్కన పెట్టాలి. ● బెల్లం తరుగును గిన్నెలో వేసి, కరిగించి, మెత్తటి మిశ్రమం అయ్యే వరకు ఉడికించాలి. ●దాంట్లో వేయించిన నువ్వులు, ఇతర పదార్థాలు కలపాలి. కొద్దిగా వేడిగా ఉన్నప్పుడే చిన్న చిన్న ఉండలుగా చేయాలి.

కొబ్బరి లడ్డు

కావలసినవి: పచ్చికొబ్బరి తురుము – కప్పు; బెల్లం తరుగు – అరకప్పు; యాలకులు – 4 (పొడి చేయాలి); నెయ్యి – తగినంత.

తయారీ: ● ముందుగా పచ్చి కొబ్బరి తురుమును పాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి, వేయించుకోవాలి. తర్వాత బెల్లం తరుగు, యాలకుల పొడి కలిపి, వేడి చేయాలి ●ఈ మిశ్రమం ముద్దలా తయారైన తర్వాత, చిన్న ఉండలుగా చుట్టాలి.

పదేళ్ల లోపు పిల్లలకు...

ప్రొటీన్ – కేజీ బరువుకు 1 గ్రామ్.
క్యాల్షియం – 600 – 800 ఎం.జీ.
ఐరన్ – 13 –16 ఎం.జీ.
ఫైబర్ – 25 0 30 గ్రాములు
కొవ్వులు – 30–40 గ్రా.లు
శక్తి – 690 – 2000 కిలో క్యాలరీలు

మినప లడ్డు

కావలసినవి: మినప పప్పు – కప్పు; నెయ్యి – తగినంత; తరిగిన బెల్లం – కప్పు; జీడిపప్పు, బాదం, ఎండుద్రాక్ష; యాలకుల పొడి – తగినంత.

తయారీ: ● మినప పప్పు దోరగా వేయించి, చల్లారాక మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి. ● కడాయిలో నెయ్యి వేసి, డ్రై ఫ్రూట్స్ వేయించి పక్కన పెట్టాలి. ● ఒక గిన్నెలో బెల్లాన్ని కరిగించి, దాంట్లో మినపపిండి, డ్రై ఫ్రూట్స్, యాలకుల పొడి, నెయ్యి వేసి, కలిపి ఉండలు చుట్టాలి.

పదేళ్లలోపు పిల్లల్లో ఎముకల వృద్ధి, మెదడు పనితీరు వేగంగా ఉంటుంది. దీనికి తగిన విధంగా పోషకాలు గల ఆహారాన్ని అందిస్తే వారి శక్తి స్థాయిలు బాగుంటాయి. చదువు, ఆటలతో త్వరగా అలసిపోతుంటారు. ఇలాంటప్పుడు తక్షణ శక్తినిచ్చే పోషకాహారం వారిని వెంటనే రీచార్జ్ చేస్తుంది. పంచదార, మైదాతో తయారైన జంక్‌ఫుడ్‌కు బదులు రాగి పిండి, ఇతర చిరుధాన్యాలు, పప్పు దినుసులు, నట్స్, డ్రై ఫ్రూట్స్, అవిసెగింజలు, నువ్వులు, కొబ్బరితో పిల్లలకు చిరుతిండ్లు తయారు చేసి ఇవ్వచ్చు. దీనివల్ల వారికి తగినంత ఫైబర్, పొటాషియం, క్యాల్షియం, ప్రొటీన్లు, విటమిన్లు, కొవ్వులు లభిస్తాయి. బాల్యదశ శక్తిమంతంగా ఎదగడానికి ఇవి ఎంతగానో సహాయపడతాయి.

– సుజాతా స్టీఫెన్, న్యూట్రిషనిస్ట్

బులియన్
(బంగారం 10 గ్రా.; వెండి కిలో)
జనవరి 2న ముగింపు రూ.లలో

హైదరాబాద్		విజయవాడ		విశాఖపట్నం		రాజమండ్రి		ప్రొద్దుటూరు		చెన్నై	
బంగారం (24 క్యారెట్లు)	1,38,910	బంగారం (24 క్యారెట్లు)	1,38,600	బంగారం (24 క్యారెట్లు)	1,36,200	బంగారం (24 క్యారెట్లు)	1,38,600	బంగారం (24 క్యారెట్లు)	1,38,400	బంగారం (24 క్యారెట్లు)	1,37,240
బంగారం (22 క్యారెట్లు)	1,25,000	బంగారం (22 క్యారెట్లు)	1,24,850	బంగారం (22 క్యారెట్లు)	1,24,850	బంగారం (22 క్యారెట్లు)	1,28,600	బంగారం (22 క్యారెట్లు)	1,27,330	బంగారం (22 క్యారెట్లు)	1,25,800
వెండి	2,42,000	వెండి	2,43,000	వెండి	2,60,000	వెండి	2,43,000	వెండి	2,42,500	వెండి	2,60,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.



• ఫోటో కామెంట్

వెచ్చగా బతుకు

అన్నదానం, వస్త్రదానం మనకు తెలుసు. ఎండాకాలంలో కొందరు మంచినీరు, మజ్జిగ ఉచితంగా పంచుతారు. కాని ఉత్తరాదిలో టీ కూడా పంచుతారు. ఉత్తరాదిలో చలి తీవ్రత ఎక్కువ. ఉదయాన్నే ఎవరికీ లేచే, టీ పెట్టుకునే ఓపిక ఉండదు. వంట చేయబుద్ధి కాదు. పాపం పేదవాళ్లకు ఎలా? అందుకే అక్కడ ఎముకలు కొరికే చలిలో కనిపించే వారికంతా పొగలు కక్కే టీ, బిస్కెట్లు పంచే మహానుభావులు ఉంటారు. ఇది అమృత్‌సర్‌లో జనవరి 1న కనిపించిన దృశ్యం. బిస్కెట్లు తిని, టీ తాగి వాళ్లు ఏమంటారు? 'నూరేళ్లు వెచ్చగా బతుకు నాయనా'.

• మీకు తెలుసా

చక్రాల కుర్చీ ఎప్పుడు... ఎలా?

కాళ్లు లేని వారికి చక్రాల కుర్చీ ఓ వరం. దీన్ని ఇంగ్లీషులో 'Wheel Chair' అంటారు. కాళ్లు లేనివారు ఇందులో కూర్చుని ముందుకు సాగుతారు. వారికే కాకుండా రోగులు, వృద్ధులు, ఎక్కువ దూరం నడవలేని వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. ఇతరుల సాయం లేకుండా సొంతంగా ముందుకు సాగేందుకు తోడ్పాటును అందిస్తుంది. ఎందరి జీవితాల్లోనో వెలుగులు నింపిన ఈ చక్రాల కుర్చీ గురించి మీకు తెలుసా?

క్రీ.పూ. 5వ శతాబ్దంలో సంస్కృత వ్యాకరణవేత్త పాణిని తన అష్టాధ్యాయిలో 'పర్య' అనే సంస్కృత పదాన్ని ప్రస్తావించారు. అదే నేటి చక్రాల కుర్చీ అని భావిస్తారు. మంచానికి, కుర్చీలకు చక్రాలు బిగించిన ఆధారాలు చైనాలో ఒక రాతి పలకపై లభించాయి. ఇవి క్రీ.పూ. 6వ, 5వ శతాబ్దాల మధ్య కాలానికి చెందినవి.

యూరప్‌లో వీల్‌చైర్ 1595 వరకు ఉనికిలో లేదు. స్పెయిన్‌కు చెందిన ఒక వ్యక్తి ఫిలిప్ రాజు -II కోసం ఒక కుర్చీని తయారు చేశాడు. డిజైన్‌లో లోపాల కారణంగా దీన్ని నడపడం ఇబ్బందిగా మారింది. 1655లో స్టీఫన్ ఫార్ఫ్లర్ అనే వ్యక్తి 22 ఏళ్లుగా పక్షవాతంతో బాధపడుతూ, తను నడిచేందుకు మూడు చక్రాల చట్రంపై ఓ కుర్చీని తయారుచేశాడు. ఇది వీల్‌చైర్ కన్నా హ్యాండ్‌సైకిల్‌ను పోలి ఉంటుంది. 1760 ప్రాంతంలో ఇన్వాలిడ్ క్యారేజ్ /బాత్ చైర్ సాధారణ వాడుకలోకి వచ్చింది. 1887లో అట్లాంటిక్ నగరానికి వీల్‌చైర్‌లు వచ్చాయి. 1933లో హ్యారీ సి. జెన్నింగ్స్ సీనియర్, అతని దివ్యాంగ స్నేహితుడు హెర్బర్ట్ ఎవరెస్ట్ కలిసి మొదటిసారిగా ఉక్కుతో తయారు చేసిన పోర్టబుల్ వీల్‌చైర్‌ను కనుగొన్నారు. అనంతరం అనేక మార్పులు చెంది ప్రస్తుతం మనం చూస్తున్న వీల్‌చైర్ అందుబాటులోకి వచ్చింది. తోసే అవసరం లేకుండా కంట్రోల్ ద్వారా నడిచే వీల్‌చైర్‌లు సైతం ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి.

• పర్యావరణం

ఎరుపు నదుల హెచ్చరిక



మన దేశంలో నదులను చూశారు కదా. ఎంత లేత రంగుల్లో ప్రవహిస్తూ ఉంటాయో. వరద సమయంలో మాత్రమే అవి మట్టి రంగును పులుముకుంటాయి. అయితే ఇక్కడ ఉన్న నదులను చూడండి. ఎరుపు, నారింజ రంగుల్లో భయపెడుతున్నాయి. దీనికి కారణం ప్రపంచవ్యాప్తంగా వస్తున్న వాతావరణ మార్పులు. ఆ మార్పుల వల్ల అలాస్కా ప్రాంతంలోని నదుల రంగు ఇలా మారిపోతోంది.

ఆర్కిటిక్ ఖండం ప్రపంచ సగటుతో పోలిస్తే దాదాపు నాలుగు రెట్లు వేగంగా వేడెక్కుతోందట. ఈ వేడి వల్ల శతాబ్దాలుగా గడ్డకట్టి పోయిన పెర్మాఫ్రాస్ట్ కరుగుతోంది. ఆ మట్టిలో ఇనుము, జింక్, కాపర్ వంటి లోహాలు ఉంటాయి. వర్షాలు, మంచు కరుగుదలతో ఈ లోహాలు నదుల్లో కలిసి ముఖ్యంగా ఇనుము వల్ల నదీ జలాల రంగు మారుతోంది. అంతే కాదు నీరు విషమవుతోంది. సాల్మన్ చేపలపై దీని ప్రభావం తీవ్రంగా ఉండబోతోందిది. అలాస్కాలో సాల్మన్ కేవలం ఒక చేప మాత్రమే కాదు; అది స్థానిక ఆదివాసీ సంస్కృతి, ఆహార భద్రత, ఆర్థిక వ్యవస్థకు మూలాధారం. నీటిలో విషపదార్థాల స్థాయి పెరిగితే చేపలు పెరగలేవు, వాటి గుడ్లు నాశనమవుతాయి. శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం ఉత్తర అలాస్కాలో ఇప్పటికే 200కు పైగా నదులు వాతావరణ మార్పుల బారిన పడ్డాయి. ఇవి ఇప్పుడు లోహనదులు. వాతావరణ మార్పులను ఇకపై భవిష్యత్తు సమస్యగా చూడలేం. అవి ఇప్పుడే మన కళ్లముందు ప్రకృతిని మార్చేస్తున్నాయి. కాబట్టి మనమంతా పర్యావరణం పట్ల బాధ్యతగా ఉండాలి.

• మన పుస్తకాలు

బాల రచయితలు రాసిన 27 కథలు

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం చిరునోముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నారులు రాసిన కథలన్నీ కలిపి ప్రచురించిన పుస్తకం ఇది. పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పొత్తూరి సీతారామారావు విద్యార్థులకు పాఠాలతోపాటు సాహిత్యం గురించి సందర్భానుసారంగా చెబుతూ విద్యార్థుల్లో రచనాశక్తిని కలిగించారు. 18 మంది బాల రచయితలు రాసిన 27 కథలతో ఈ పుస్తకం రూపుదిద్దుకుంది.

కెవిన్ కథ



వినోదంతో కూడిన అందమైన కథ ఇది. జంతువులన్నీ స్వేచ్ఛగా ఆడుకునే ఓ ప్రదేశంలో కెవిన్ అనే కోలా (జంతువుల్లో ఓ రకం) ఒక చెట్టుకు అతుక్కుపోయింది. జీవితాన్ని ఒకే రీతిలో ఏమాత్రం ప్రత్యేకత లేకుండా గడపడం అలవాటైన కెవిన్ అప్పుడు ఏం చేశాడు? తన కంఫర్ట్ జోన్ నుంచి ఎలా బయటపడ్డాడు అనేది ఇందులోని కథ. ఈ పుస్తకం సైన్స్‌బరీస్ బుక్ అవార్డు, ఈవినింగ్ స్టాండర్డ్ ఆస్కార్ బుక్ ప్రైజ్‌లు అందుకుంది.

• మహనీయులు

సాంఘిక సంక్షేమానికి దివిటీ

ఈశ్వరీబాయి

తెలుగు నేల మీద ఎంతో మంది మహనీయులు పుట్టారు. ఇక్కడి ప్రజలకు ఎనలేని సేవలు అందించారు. అటువంటివారిలో ఒకరు జెట్టి ఈశ్వరీబాయి. ఆమె భారతీయ రిపబ్లికన్ పార్టీ నాయకురాలు, అంబేద్కరువాది, దళిత సంక్షేమకర్త. ఈశ్వరీబాయి 1918 డిసెంబరు 1న సికింద్రాబాదులోని చిలకలగూడలో ఒక సామాన్య కుటుంబంలో జన్మించారు. తల్లి రాములమ్మ, తండ్రి బల్లెపు బలరామస్వామి. ఈశ్వరీబాయి 13వ ఏటనే పూణేలోని ఒక సంపన్న కుటుంబానికి చెందిన దంత వైద్యుడు జెట్టి లక్ష్మీనారాయణతో వివాహం జరిగింది. కూతురు పుట్టిన అనంతరం భర్త మరణించారు.

కూతుర్ని తీసుకొని హైదరాబాదులోని పుట్టింటికి తిరిగి వచ్చిన ఈశ్వరీబాయి ఎవరి మీదా ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించేవారు. మెట్రిక్ పాసై ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా మారారు. ఆమెకు తెలుగుతోపాటు హిందీ, ఉర్దూ, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో మంచి పరిజ్ఞానం ఉండేది. ఉపాధ్యాయురాలిగా చేస్తూనే సాంఘిక సేవలో పాల్గొనేవారు. తన దగ్గరున్న కొద్ది డబ్బుతో గీతా ప్రైమరీ స్కూలు, గీతా మిడిల్ స్కూలు అనే విద్యాసంస్థలను మొదలు పెట్టారు. 1950లో ఏర్పడిన షెడ్యూల్డు కులాల ఫెడరేషన్‌కు ఈశ్వరీబాయి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1962 అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా శాసనసభకు పోటీచేసి ఓడిపోయారు. 1967లో జరిగిన ఎన్నికల్లో తిరిగి అదే స్థానం నుండి పోటీ చేసి విజయం సాధించారు.

1969 తెలంగాణ ఉద్యమంలో సెపరేట్ తెలంగాణ పోరాట సమితి (ఎస్‌టిపిఎస్) అనే పార్టీని స్థాపించారు. 1972లో తిరిగి ఎల్లారెడ్డి నుంచి పోటీ చేసి మరోసారి గెలిచారు. 1952 నుండి 1990 వరకు నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజాసేవా రంగంలో పనిచేస్తూ వెనుకబడిన, బలహీన, బడుగువర్గాల అభ్యున్నతికి ఈశ్వరీబాయి కృషి చేశారు. 1991 ఫిబ్రవరి 25న తేదీన హైదరాబాదులో మరణించారు. ఆమె కుమార్తె జె.గీతారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో కొంత కాలం మంత్రిగా పని చేశారు.

• రైల్వే చిల్డ్రన్

వీళ్లు పిల్లల్ని రక్షిస్తారు

తల్లిదండ్రుల మీద కోపంతోనో, చదువుకోవడం నచ్చకో, ఇతరేతర కారణాలతో చిన్నపిల్లలు ఇల్లు వదిలి పారిపోతుంటారు. మరికొందరు ప్రయాణాల సందర్భాల్లో తల్లిదండ్రుల నుంచి తప్పిపోతుంటారు. అటువంటివారు ఎక్కడెక్కడో తిరిగి రైల్వేస్టేషన్‌కు చేరుకుంటారు. వారిలో కొందరు తిరిగి సొంతవారిని చేరుకుంటే, చాలామంది అక్కడే జీవిస్తుంటారు. సొంతవారిని చేరుకోలేక దూరమయ్యేవారు కొందరైతే, అసాంఘిక శక్తుల చేతిలో పడి బాలకార్మికులుగా, బిచ్చగాళ్లుగా మారేవారు చాలామంది ఉంటారు. మరి వారికి ఎవరు రక్షణ కల్పిస్తారు? అలాంటి వారి కోసం ఓ సంస్థ ఉందని మీకు తెలుసా? అదే 'రైల్వే చిల్డ్రన్'.

'రైల్వే చిల్డ్రన్ ఇండియా' అనేది 2013లో ప్రారంభించిన ఎన్జీవో. 'ఏ బిడ్డ కూడా వీధుల్లో నివసించాల్సిన అవసరం లేని ప్రపంచాన్ని సృష్టించడం' అనే లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించారు. భారతదేశంలో ప్రతి ఐదు నిమిషాలకు ఒక పిల్లవాడు రైల్వే స్టేషన్‌కు ఒంటరిగా వస్తున్నాడని నిపుణులు అంచనా వేస్తున్నారు. అటువంటివారు దోపిడీదారుల బారిన పడి అక్రమ రవాణాకు గురవుతున్నట్లు గుర్తించిన కొందరు ఈ సంస్థను ప్రారంభించారు. ఈ సంస్థ దేశవ్యాప్తంగా 50 వేల మంది రైల్వే సిబ్బందికి శిక్షణ ఇచ్చింది. ఇప్పటివరకు సుమారు 15 లక్షల మంది పిల్లలను రక్షించింది. వారంతా ఇంట్లో సురక్షితంగా ఉన్నారు. చదువుకుంటూ తమ బంగారు భవితకు బాటలు వేసుకుంటున్నారు.

RAILWAY children
No child lost to the streets

ముందుగా వీరు రోడ్ల మీద, స్టేషన్ ప్లాట్‌ఫాంల మీద ఒంటరిగా ఉన్న చిన్నారుల్ని గుర్తిస్తారు. వారితో మాట్లాడతారు. వారి కుటుంబసభ్యుల వివరాలు సేకరిస్తారు. వారు వచ్చేలోగా పిల్లలకు తిండి, బట్టలు అందిస్తారు. వారు ఉండేందుకు ఏర్పాట్లు చేస్తారు. తల్లిదండ్రులు వచ్చాక వారికి కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లల్ని అప్పగిస్తారు. ఇలా నిత్యం వందలాది మంది చిన్నారుల్ని రక్షిస్తున్నారు. స్టేషన్‌లో తప్పిపోయిన పిల్లలెవరైనా వీరిని సంప్రదిస్తే వారు వివరాలు వెతికి పిల్లల్ని తమ తల్లిదండ్రుల వద్దకు చేరుస్తారు. దీంతోపాటు నిరుపేద చిన్నారులకు చదువు చెప్పడం, వారి హక్కుల కోసం పోరాడటం, వారి ఆరోగ్య కోసం పాటుపడటం చేస్తుంటారు. ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంది. అక్కడి నుంచి దేశవ్యాప్తంగా ఉన్న సభ్యుల ద్వారా వారు సేవలందిస్తున్నారు. ప్రజల నుంచి విరాళాలు సేకరించి సంస్థను నడుపుతున్నారు. వారి వల్ల ఎంతోమంది చిన్నారులు చెడ్డవారి నుంచి తప్పించుకొని అమ్మానాన్నల్ని చేరుకున్నారు.

• కథ

మందమతులు

అనగనగా ఓ ఊళ్లో రామశర్మ అనే పండితుడు ఉండేవాడు. అతని వద్ద కొందరు శిష్యులు ఉండేవారు. అయితే వారంతా మందమతులు కావడంతో భవిష్యత్తులో వారేమై పోతారో, ఎలా బతుకుతారో అని దిగులు పడుతూ ఉండేవాడు.

కొద్దికాలానికి పక్క ఊరిలోని బంధువు మరణించడంతో రామశర్మ అక్కడికి వెళ్లాడు. బంధువు అంత్యక్రియలు ఆయన కొడుకులు చేయడం చూశాడు. తాను మరణించిన తర్వాత తనకు అలా చేసేవారెవరూ లేరని అనుకుంటూ దిగులు చెందాడు. తిరిగి ఇంటికొచ్చినా అదే బాధ వెంటాడుతూ ఉంది. గురువు దిగులుగా ఉండటం చూసి శిష్యులు విషయమేమిటని కనుక్కున్నారు. రామశర్మ తన మనసులో బాధ బయటపెట్టాడు.

'గురువుగారూ! మేము మీ పిల్లలం కాదా? మీరు అనుకున్నట్లే మేమే ఆ కార్యక్రమాలు చేస్తాం' అని వారంతా అన్నారు.

'మీరు చేస్తారని నాకు తెలుసు. కానీ మీరు మందమతులు. ఆ కార్యక్రమాలు సరిగ్గా చేయకపోతే నాకు ఉత్తమ లోకాలు ప్రాప్తించవు. అదే నా బాధ' అని రామశర్మ దిగాలుగా అన్నాడు.

ఆ రాత్రి శిష్యులంతా కలిసి ఓ పథకం వేశారు. తెల్లారి గురువు కన్నా ముందే లేచి ఆయన పడుకున్న మంచానికి ఆయన్ని కట్టేశారు. శబ్దం చేయకుండా ఆయన నోట్లో గుడ్డలు కుక్కారు. మంచంతోసహా ఆయన్ని అలా బయటకు తీసుకెళ్లారు. ఆయన భార్య అరుస్తున్నా వినిపించుకోకుండా ఊరంతా అలాగే ఆయన్ని ఊరేగించారు.

ఆ శబ్దానికి రామశర్మకు మెలకువొచ్చి చూస్తే మంచం గాల్లో ఉంది. తనను కిందకు దించమని చెప్పాలని ప్రయత్నించినా చేతులకు కట్లు, నోట్లో గుడ్డలు ఉండటంతో చెప్పలేకపోయాడు.

శిష్యులు ఆయన్ని ఊరేగించి చివరకు శ్మశానం దగ్గరకు తీసుకొచ్చారు. అక్కడ ముందే సిద్ధం చేసిన చితి మీద ఆ మంచాన్ని ఉంచారు. తలకొరివి పెట్టాలని చూస్తున్న సమయంలో రామశర్మ భార్య ఊరి పెద్దల్ని తీసుకొని అక్కడికి వచ్చి వారిని అడ్డుకుంది. మంచం మీద ఉన్న రామశర్మ కట్లు విప్పారు. ఊరివారంతా కలిసి ఆయన శిష్యుల్ని కొట్టబోగా ఆయన అడ్డుకున్నారు.

'ఎందుకిలా చేశారు నాయనా? నా మీద ఏదైనా కోపమా?' అని రామశర్మ శిష్యుల్ని అడిగారు.

'లేదు గురువు గారూ! మీరు పోయాక ఆ కార్యక్రమాలు సరిగ్గా చేయకపోతే మీకు ఉత్తమ లోకాలు ప్రాప్తించవని నిన్న మీరు బాధపడ్డారు కదా! అందుకే రాత్రి ఈ ఆలోచన చేశాం. మీరు పోయాక ఆ కార్యక్రమాలు ఎలా చేస్తామో మీకు చూపించడానికే ఇలా చేశామండీ!' అని అమాయకంగా చెప్పారు. వారు చేసిన పనికి కోపం వచ్చినా, తన మీద వారి అభిమానానికీ రామశర్మ ఆనందపడ్డాడు. వారు మందమతులైనా తన మీద చూపిన ప్రేమకు తబ్బిబ్బయ్యారు.

బిజినెస్ రీల్

ఒలెక్ట్రా ప్లాంటులో ఉత్పత్తి ప్రారంభం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎలక్ట్రిక్ వాహనాల తయారీ దిగ్గజం ఒలెక్ట్రా గ్రీన్‌టెక్, హైదరాబాద్ దగ్గర్లోని తమ సీతారాంపూర్ ప్లాంటులో ఉత్పత్తి ప్రారంభించింది. తొలి దశలో వార్షికంగా షిఫ్టుకు 2,500 బస్సులు చొప్పున ఉత్పత్తి చేస్తారు. ఇది వార్షికంగా 5,000 బస్సుల పూర్తి స్థాయి ఉత్పత్తిలో (షిఫ్టుకి) సగమని కంపెనీ తెలిపింది. అటు రుణదాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి కూడా ఉత్పత్తి ప్రారంభ విషయాన్ని తెలియజేసినట్లు వివరించింది.

గురువారం బీఎస్ఈలో కంపెనీ షేరు స్వల్పంగా పెరిగి రూ. 1,200 వద్ద ముగిసింది.

హ్యుందాయ్ మోటార్ వాహన ధరలు 0.6% పెంపు

న్యూఢిల్లీ: హ్యుందాయ్ మోటార్ ఇండియా(హెచ్ఎంఐఎల్) వాహన ధరలు పెరిగాయి. కమోడిటీలు, ముడి సరుకు ధరలు నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. నిర్దిష్ట మోడల్, వేరియంట్ ఆధారంగా ధరల పెంపులో మార్పు ఉంటుందని పేర్కొంది. పెరిగిన వ్యయ భారం వినియోగదారులపై పడకుండా ఉండేందుకు వీలైనంత వరకు ప్రయత్నించినప్పటికీ.., కొంతభారాన్ని కస్టమర్లకు బదిలీ చేయాల్సి వచ్చిందని వివరించింది. హెచ్ఎంఐఎల్ హ్యాచ్‌బ్యాక్ ఐ10 నియోస్ నుంచి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఐఓఎన్ఐక్యూ 5 వరకు పలు మోడళ్ల వాహనాలను విక్రయిస్తోంది. వాటి ధరలు రూ.5.47 లక్షల నుంచి రూ.47 లక్షలకు పైగా ఉన్నాయి.

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ 99 ఏళ్ల ప్లాన్

న్యూఢిల్లీ: ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 'వెల్త్ ఫరెవర్' పేరుతో కొత్త జీవిత బీమా పాలసీని తీసుకొచ్చింది. ఇందులో పాలసీదారుడికి 99 ఏళ్లు వచ్చే వరకు ప్రతి నెలా జీవిత బీమా రక్షణ పెరుగుతూ వెళుతుంది. 99 ఏళ్లు నిండే లోపు పాలసీదారు మరణించినట్టయితే జీవిత బీమా కవరేజీని బీమా సంస్థ చెల్లిస్తుంది. ఈ మొత్తంపై ఎలాంటి ఆదాయ పన్ను ఉండదు. ఒకవేళ 99 ఏళ్ల వరకు జీవించి ఉంటే చెల్లించిన ప్రీమియంలు వెనక్కి వచ్చే స్థాయి. ఉదాహరణకు 55 ఏళ్ల వ్యక్తి ఈ ప్లాన్ తీసుకుని ఏటా రూ.30 లక్షల చొప్పున ఏడేళ్ల పాటు ప్రీమియం చెల్లించిన అనంతరం.. 85 ఏళ్ల వయసులో మరణించినట్టయితే రూ.10 లక్షల పరిహారం నామినీకి చెల్లిస్తారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

3-1-2026

విశాఖ	610-00
చిత్తూరు	693-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	625-00
విజయవాడ	640-00
రిటైల్ ధర (డజను)	90.00
హైదరాబాద్	630-00
వరంగల్	632-00
రిటైల్ ధర	5.60

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
COALINDIA	429.1	7.15
NTPC	351.65	4.56
HINDALCO	926.5	3.53
TRENT	4,400.00	2.39
SBIN	1,005.65	2.12

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
ITC	350.1	-3.78
KOTAKBANK	2,189.90	-1.26
NESTLEIND	1,280.40	-1.13
SHRIRAMFIN	1,010.10	-0.94
BAJAJ-AUTO	9,499.00	-0.62

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	6,237
ఎన్ఎస్ఈ	1,02,439
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,45,037
ఎఫ్ఐఐ	+ 290
డీఐఐ	+ 677

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	57.02 (రాత్రి 11.30కు)	$ 57.42 (శ్రీం ముగింపు)
బ్రెంట్	60.44 (రాత్రి 11.30కు)	$ 60.85 (శ్రీం ముగింపు)

కియా సెల్టోస్ కొత్త వెర్షన్

ఎక్స్ షోరూం ప్రారంభ ధర రూ.10.99 లక్షలు ● జనవరి రెండోవారం తర్వాత డెలివరీలు ప్రారంభం

హైదరాబాద్: నూతన సంవత్సర సందర్భంగా ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా కొత్త తరం సెల్టోస్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ ఎస్‌యూవీ ప్రారంభ ధర రూ.10.99 లక్షలుగా ఉంది. టాప్ ఎండ్ వేరియంట్ ధర రూ.19.99 లక్షల వరకు ఉంటుంది. హెచ్‌టీఈ, హెచ్‌టీఈ(ఓ), హెచ్‌టీకే, హెచ్‌టీకే (ఓ), హెచ్‌టీఎక్స్, హెచ్‌టీఎక్స్(ఏ), జీసీఎక్స్, జీఎస్ఎక్స్(ఏ), ఎక్స్–లైన్ వేరియంట్లలో లభిస్తుంది. ఇంజిన్ ఆప్షన్ల విషయానికి వస్తే, మూడు శక్తివంతమైన మోటార్లతో మార్కెట్లో ప్రవేశిస్తుంది. 1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్ 113బీహెచ్‌పీ పవర్‌ని అందిస్తుంది. మరో 1.5 లీటర్ టర్బో–పెట్రోల్ ఇంజిన్ 158బీహెచ్‌పీ పవర్‌తో డ్రైవింగ్ అనుభవాన్ని పంచుతుంది. 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ 118బీహెచ్‌పీ పవర్ ఇస్తుంది.

ఈ ఇంజిన్‌లకు మ్యాన్యువల్, ఓఎంటీ, సీవీటీ, 7–స్పీడ్ డీసీటీ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 6 ఎయిర్‌బ్యాగులు, లెవల్–2 ఏడీఏఎస్, ఈఎస్‌సీ, టీపీఎంఎస్(టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్), ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, 360–డిగ్రీ కెమెరా వంటి అత్యాధునిక భద్రతా ఫీచర్లలున్నాయి. 1,830 మి.మీ. వెడల్పు, 1,635 మి.మీ. ఎత్తు, 2,690 మి.మీ. వీల్‌బేస్‌తో వస్తోంది. కారు లోపల 12.3 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, 12.3 అంగుళాల హెచ్‌డీ టచ్ స్క్రీన్ సింగిల్ ప్యానెల్ విజువల్ కమాండ్ సెంటర్ ఉన్నాయి. ఫ్రంట్ వెంటిలేటెడ్ సీట్లు, 64 కలర్ యాంబియెంట్ మూడ్ లైటింగ్, డీ కట్ డ్యూయల్ టోన్ లెదర్ స్టీరింగ్ వీల్‌ను ఇచ్చారు. ఎనిమిది స్పీకర్లతో కూడిన బోస్ ప్రీమియం సౌండ్ సిస్టమ్, పనోరమిక్ సన్ రూఫ్ సౌకర్యాలు కలిగి ఉంది. జనవరి రెండో వారం తర్వాత వీటి డెలివరీలు ప్రారంభమవుతాయని కంపెనీ వెల్లడించింది. రూ.25వేల టోకెన్ అమౌంట్‌తో డిసెంబర్ 11 నుంచి బుకింగ్స్ ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ఎలక్ట్రిక్ కార్లలో బీవైడీ టాప్

న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా ఎలక్ట్రిక్ కార్ల విక్రయాల్లో అమెరికన్ దిగ్గజం టెస్లాను పక్కకు నెట్టి చైనా కంపెనీ బీవైడీ అగ్రస్థానం దక్కించుకుంది. 2025లో బీవైడీ 22.6 లక్షల వాహనాలను విక్రయించింది. 16.4 లక్షల వాహన విక్రయాలతో టెస్లా రెండో స్థానంతో సరిపెట్టుకుంది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే అమ్మకాలు 9 శాతం క్షీణించాయి. అమెరికా రాజకీయాల్లో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ పోకడలు కొన్ని వర్గాల కస్టమర్లకు నచ్చకపోవడం, ఇతర దేశాల్లో పోటీ పెరిగిపోవడంలాంటి అంశాల కారణంగా కంపెనీ వాహన విక్రయాలు వరుసగా రెండో ఏడాది క్షీణించాయి. డిసెంబర్ త్రైమాసికంలో టెస్లా కార్ల అమ్మకాలు 4,40,000 స్థాయిలో ఉంటాయని అంచనా వేయగా 4,18,227కి పరిమితమయ్యాయి.

బీవైడీ సీలయన్ 7 టాప్ వేరియంట్ ధర పెంపు

చైనా ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ తన ప్రీమియం ఎస్‌యూవీ 'సీలయన్ 7' టాప్ వేరియంట్ ధర్‌పై రూ.50,000 మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. పెరిగిన వ్యయాల దృష్ట్యా కార్ల ధరను పెంచినట్లు కంపెనీ వివరణ ఇచ్చింది. కొత్త ధరలు జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని, ఇకపై జరిగే అన్ని బుకింగ్‌లు సవరించిన ధరలకే స్వీకరించబడతాయని పేర్కొంది. ధర పరిగణలోకి తీసుకొంటే.,, బీవైడీ సీలయన్ 7 ప్రీమియం వేరియంట్ ధర రూ.48.9 లక్షల నుంచి రూ.49.4 లక్షలకు చేరింది.

ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

ఉద్యోగులకు మహీంద్రా గ్రూప్ సీఈవో షా సందేశం

న్యూఢిల్లీ: నూతన సంవత్సరంలో మరింత నిర్భయంగా, ఆత్మవిశ్వాసం, సమిష్టితత్వంతో పని చేయాలని మహీంద్రా గ్రూప్ సీఈవో, ఎండీ అనీష్ షా ఉద్యోగులకు సూచించారు. 'ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. కీలకమైన అంశాలపై ప్రధానంగా దృష్టి పెట్టాలి. లోపాలు లేకుండా పనులు పూర్తి చేయాలి. అన్నింటికన్నా ముఖ్యంగా ప్రయాణాన్ని ఆస్వాదించాలి' అని కొత్త సంవత్సరం సందర్భంగా సిబ్బందికి పంపిన సందేశంలో ఆయన పేర్కొన్నారు. మర్రి చెట్టు మహా వృక్షంగా విస్తరించే కొద్దీ మూలాలను మరింత పటిష్టం చేసుకుంటుందని, అదే విధంగా ఉద్యోగులు కూడా ఎదిగే కొద్దీ గ్రూప్ విలువలకు కట్టుబడి ఉండాలని సూచించారు. మర్రి చెట్టుకు ఉండే ఊడల తరహాలోనే గ్రూప్‌లో ఒక్కో వ్యాపార విభాగం భారీ స్థాయిలో విస్తరించిందని, కొత్తగా ప్రారంభమయ్యే వ్యాపార విభాగాలు రాబోయే రోజుల్లో ఆకాశాన్నంటే స్థాయికి ఎదుగుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2025లో అసాధారణ స్థాయిలో అనిశ్చితి తలెత్తినప్పటికీ గ్రూప్ ముందుకు సాగేలా ఉద్యోగులు వెన్నంటి నిల్చారని ఆయన ప్రశంసించారు. కఠిన పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా పోరాడి మహీంద్రా ముందుకు సాగుతుందనే నానుడిని నిజం చేస్తూ గ్రూప్‌లోని ప్రతి వ్యాపారం పటిష్టమైన ఫలితాలు సాధించిందని షా పేర్కొన్నారు.

రూ.1,100 పెరిగిన బంగారం

వెండి రూ.4,000 జంప్

న్యూఢిల్లీ: బంగారం, వెండి ధరలు మరోసారి ఎగిశాయి. ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత పసిడి శుక్రవారం రూ.1,100 పెరగడంతో రూ.1,39,440కు చేరింది. మరోవైపు వెండి ధర కిలోకి రూ.4,000 ఎగిసి రూ.2,41,000కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం స్పాట్ ధర ఔన్స్‌కు (31 గ్రాములు) 30 డాలర్లు (0.67 శాతం) పెరిగి 4,341 డాలర్లకు.. వెండి స్పాట్ ధర ఔన్స్‌కు 3 డాలర్లు (4.28 శాతం) పెరిగి 74.52 డాలర్ల స్థాయికి చేరాయి. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించొచ్చన్న అంచనాలు, మెటల్స్ పట్ల సానుకూల దృక్పథం ధరల పెరుగుదలకు కారణమని మిరే అసెట్ షేర్‌ఖాన్ కమోడిటీస్ హెడ్ ప్రవీణ్ సింగ్ తెలిపారు. సమీప కాలానికి బంగారం ఔన్స్‌కు 4,250–4,335 డాలర్ల శ్రేణిలో చలించొచ్చని చెప్పారు. 2025లో నాలుగు దశాబ్దాల్లోనే వార్షిక గరిష్ట పెరుగుదలను నమోదు చేసిన వెండి.. 2026ను సానుకూలంగా ప్రారంభించినట్టు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీ విభాగం సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యూఎస్ రుణ వ్యయాలు తగ్గుతాయన్న అంచనాలు, డాలర్ బలంగా ఉండడం ధరలకు మద్దతుగా నిలుస్తున్నట్టు చెప్పారు.

ఇక పిజ్జా హట్‌లో కేఎఫ్‌సీ

- దేవయానిలో శాఫైర్ ఫుడ్స్ విలీనం
- ఒకే గొడుగు కింద పలు బ్రాండ్లు

న్యూఢిల్లీ: క్విక్ సర్వీస్ రెస్టారెంట్ల(క్యూఎస్ఆర్) చైన్‌లు దేవయాని ఇంటర్నేషనల్, శాఫైర్ ఫుడ్స్ ఏకంకానున్నాయి. దీంతో 3,000 స్టోర్లతో దేశీయంగా ఫాస్ట్ ఫుడ్ దిగ్గజం అవతరించనుంది. ఫలితంగా సుప్రసిద్ధ బ్రాండ్లు కేఎఫ్‌సీ, పిజ్జా హట్, టాకో బెల్ ఒకే గొడుగు(నిర్వాహక సంస్థ) కిందకు చేరనున్నాయి. దేవయాని ఇంటర్నేషనల్‌తో విలీనమయ్యేందుకు బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు శాఫైర్ ఫుడ్స్ పేర్కొంది. మరోపక్క ఈ విలీనానికి బోర్డు అనుమతించినట్లు దేవయాని ఇంటర్నేషనల్ సైతం ప్రకటించింది. లీడింగ్ ఫాస్ట్ ఫుడ్ ఫ్రాంచైజీ సంస్థలు దేవయాని, శాఫైర్ విలీనం కారణంగా రూ. 8,000 కోట్ల టర్నోవర్‌తో సరికొత్త దిగ్గజం ఊపిరిపోసుకోనుంది. విలీనం కంపెనీ భారత్‌సహా.. నైజీరియా, నేపాల్, థాయ్‌లాండ్, శ్రీలంకకు కార్యకలాపాలను విస్తరించనుంది. అంతేకాకుండా ఆయా మార్కెట్లలో కోస్టా కాఫీ, టీ లైవ్, న్యూయార్క్ ఫ్రైస్, శసూక్ కిచెన్ తదితర క్యూఎస్ఆర్ బ్రాండ్లను సైతం నిర్వహించనుంది. దేశీయంగా క్యూఎస్ఆర్ చైన్‌లు వృద్ధి మందగమనం, మార్జిన్లలో క్షీణత, డిమాండ్ పడిపోవడం వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో భారీ విలీనానికి తెరతీయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

విలీన ప్రాతిపదిక

క్యూఎస్ఆర్ దిగ్గజాలు దేవయాని, శాఫైర్ ఫుడ్స్ తాజాగా విలీన పథక వివరాలు వెల్లడించాయి. ఒప్పందం ప్రకారం శాఫైర్ వాటాదారులకు తమ వద్దగల ప్రతీ 100 షేర్లకుగాను 177 దేవయాని ఇంటర్నేషనల్ షేర్లు జారీకానున్నాయి. ప్రస్తుతం శాఫైర్ ప్రమోటర్లు 25.35 శాతం వాటాను కలిగి ఉన్నారు. దీనిలో దేవయాని ప్రమోటర్ గ్రూప్ సంస్థ ఆర్కిటిక్ ఇంటర్నేషనల్ 18.5 శాతం వాటా కొనుగోలు చేయనుంది. మిగిలిన వాటా దేవయాని షేర్ల జారీతో స్వాప్ చేయనున్నారు. దేశీయంగా ప్రస్తుతం జూబిలెంట్ ఫుడవర్క్స్ క్యూఎస్ఆర్ చైన్ విభాగంలో లీడర్‌గా నిలుస్తోంది. భారత్‌తోపాటు.. టర్కీ, బంగ్లాదేశ్, శ్రీలంక, అజర్‌బైజాన్, జార్జియా మార్కెట్లలో కార్యకలాపాలు కలిగి ఉంది. డోమినోస్, పొపైయిస్, డంకిన్ బ్రాండ్ల కంపెనీ సుమారు 3,480 స్టోర్లను నిర్వహిస్తోంది.

విలీన వార్తల నేపథ్యంలో శాఫైర్ ఫుడ్స్ షేరు బీఎస్ఈలో 3.3% క్షీణించి రూ. 253 వద్ద నిలవగా.. దేవయాని దాదాపు యథాతథంగా రూ. 148 వద్ద ముగిసింది.

పరిశ్రమలకు మరిన్ని బ్యాంకు రుణాలు

- నవంబర్‌లో 9.6 శాతం వృద్ధి
- ఎంఎస్ఎంఈలకు మెరుగుపడిన సాయం

ముంబై: పరిశ్రమలకు బ్యాంకు రుణాలు నవంబర్‌లో 9.6 శాతం పెరిగినట్టు ఆర్‌బీఐ డేటా విడుదల చేసింది. 2024 నవంబర్‌లో పరిశ్రమలకు రుణాల్లో వృద్ధి 8.3 శాతంగా ఉన్నట్టు పేర్కొంది. ఆహారేతర బ్యాంక్ రుణాలు (ఆహార కొనుగోళ్లకు కాకుండా ఇతర అవసరాలకు బ్యాంక్‌లు ఇచ్చే రుణాలు) నవంబర్ 28తో ముగిసిన రెండు వారాల్లో 11.4 శాతం పెరిగాయి. అంతకుముందు రెండు వారాల్లో ఈ పెరుగుదల 10.6 శాతంగా ఉంది. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈలు) బ్యాంకుల రుణ వితరణ డబుల్ డిజిట్‌లో వృద్ధి చెందింది. ఇన్‌ఫ్రా, ఇంజనీరింగ్, టెక్స్‌టైల్స్, పెట్రోలియం, బొగ్గు, అణు ఇంధన రంగాలకు రుణసాయం 2024 నవంబర్‌తో పోల్చితే స్వల్పంగా పెరిగింది. వ్యవసాయం, అనుబంధ రంగాలకు సైతం 8.7 శాతం అధికంగా రుణాలు మంజూరయ్యాయి. సేవల రంగాలకు రుణ వితరణలో 11.7 శాతం వృద్ధి కనిపించింది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీలు), కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కంపెనీల విభాగంలోనూ రుణ వితరణ మెరుగుపడింది. ట్రేడ్, వాణిజ్య రియల్ ఎస్టేట్‌లకు సైతం బ్యాంకుల రుణ సాయం మెరుగైనట్టు ఆర్‌బీఐ నివేదిక వెల్లడించింది. ''వ్యక్తిగత రుణాల్లో వృద్ధి 12.8 శాతంగా ఉంది. కానీ, క్రితం ఏడాది ఇదే కాలంలో వృద్ధి 13.4 శాతంగా ఉంది. వాహన రుణాలు, బంగారం ఆభరణాలపై రుణాల్లో స్థిరమైన వృద్ధి కొనసాగుతోంది. గృహ రుణాలు, క్రెడిట్ కార్డు రుణాల్లో మోస్తరు పెరుగుదల కనిపించింది''అని ఆర్‌బీఐ తెలిపింది.

696 బిలియన్ డాలర్లకు ఫారెక్స్ నిల్వలు

3.29 బిలియన్ డాలర్లు పెరుగుదల

ముంబై: విదేశీ మారకం నిల్వలు డిసెంబర్ 26తో ముగిసిన వారంలో 3.29 బిలియన్ డాలర్లు పెరిగాయి. దీంతో మొత్తం విదేశీ మారకం నిల్వలు 696.61 బిలియన్ డాలర్లకు చేరాయి. కానీ అంతకు ముందు వారంలో విదేశీ మారకం నిల్వలు 4.36 బిలియన్ డాలర్లు పెరిగి 693.31 బిలియన్ డాలర్లకు చేరడం గమనార్హం. డిసెంబర్ 26తో ముగిసిన వారంలో విదేశీ కరెన్సీ ఆస్తుల రూపంలో నిల్వలు (మొత్తం నిల్వల్లో అధిక భాగం) 184 మిలియన్ డాలర్లు పెరిగి 559.61 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. యూఎస్ డాలర్లతోపాటు యూరో, పౌండ్, యెన్ తదితర రూపంలో విదేశీ కరెన్సీ ఆస్తులున్నాయి. అయినప్పటికీ వీటి విలువను యూఎస్ డాలర్ల రూపంలో ప్రకటిస్తుంటారు. బంగారం నిల్వల విలువ 2.95 బిలియన్ డాలర్లు పెరిగి 113.32 బిలియన్ డాలర్లకు చేరింది. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్) విలువ 60 మిలియన్ డాలర్లు పెరిగి 18.80 బిలియన్ డాలర్లకు చేరింది. ఐఎంఎఫ్ వద్ద భారత నిల్వలు 93 మిలియన్ డాలర్ల వృద్ధితో 4.87 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు ఆర్‌బీఐ డేటా వెల్లడించింది.

రెండేళ్ల కనిష్టానికి తయారీ

న్యూఢిల్లీ: తయారీ రంగం పనితీరు డిసెంబర్‌లో రెండేళ్ల కనిష్ట స్థాయికి పరిమితమైంది. ఈ రంగానికి సంబంధించి హెచ్ఎస్‌బీసీ ఇండియా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) 55 పాయింట్లకు పరిమితమైంది. నవంబర్‌లో ఇది 56.6గా ఉంది. కొత్త ఆర్డర్లలో వృద్ధి నిదానించడం.. దీంతో ముడి సరుకుల కొనుగోళ్లను కంపెనీలు తగ్గించడం పనితీరుపై, ఉపాధి కల్పనపై (తక్కువ పెరుగుదల) ప్రభావం చూపించినట్టు పీఎంఐ సర్వే వెల్లడించింది. తయారీ కంపెనీల 400 మంది పర్చేజింగ్ మేనేజర్లను సర్వే చేసి హెచ్ఎస్‌బీసీ ఇండియా ప్రతినెలా ఈ డేటాను విడుదల చేస్తుంటుంది. 50 పాయింట్లకు పైన విస్తరణగా, అంతకులోపు తగ్గుదలగా పరిగణిస్తుంటారు. వృద్ధి ధోరణి కాస్త నిదానించినప్పటికీ భారత తయారీ రంగం 2025లో మెరుగైన పనితీరు చూపించింది. ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో కొత్త ఆర్డర్లు కంపెనీలను తీరిక లేకుండా ఉంచుతాయి. ద్రవ్యోల్బణపరమైన ఒత్తిళ్లు లేకపోవడం డిమాండ్‌కు మద్దతునిస్తుంది''అని ఎస్ అండ్‌పీ గ్లోబల్ ఇంటెలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పాలియానా డీలిమా పేర్కొన్నారు. కొత్త ఎగుమతి ఆర్డర్ల పెరుగుదల 14 నెలల్లో తక్కువ వృద్ధికి పరిమితమైంది. 2024 మార్చి తర్వాత ఉద్యోగ కల్పనలో కనిష్ట వృద్ధి నమోదైంది. ముడి సరకుల ధరలు పెద్దగా పెరగలేదు. 2026లోనూ ఉత్పత్తి పెరుగుదల అన్నది ప్రస్తుత స్థాయిలోనే ఉంటుందని కంపెనీలు భావిస్తున్నాయి. పోటీ ధరలకే భారత కంపెనీలు ఉత్పత్తులు అందిస్తున్నందున కొత్త ఆర్డర్లు వస్తాయని అంచనా వేస్తున్నాయి. మొత్తం మీద సెంటిమెంట్ అన్నది మూడున్నరేళ్ల కనిష్ట స్థాయికి పరిమితమైనట్టు హెచ్ఎస్‌బీసీ సర్వే తెలిపింది.

ఉద్యోగాలకు పెరిగిన పోటీ

- అప్నా ప్లాట్‌ఫామ్‌పై 14 లక్షల జాబ్ పోస్టింగ్‌లు
- వీటికి 9 కోట్ల మంది దరఖాస్తు
- 40 శాతం మహిళల నుంచే

న్యూఢిల్లీ: ఈ ఏడాది ఉద్యోగ మార్కెట్ మంచి వృద్ధిని చూసినట్టు అప్నా డాట్ కో ప్లాట్‌ఫామ్ వెల్లడించింది. 9 కోట్లకు పైగా ఉద్యోగ దరఖాస్తులు తన ప్లాట్‌ఫామ్‌పై నమోదైనట్టు ప్రకటించింది. గతేడాదితో పోలిస్తే 29 శాతం అధికమని తెలిపింది. ముఖ్యంగా మహిళలు, ఫ్రెషర్స్ ఎక్కువగా ఉద్యోగాలకు దరఖాస్తు చేసినట్టు పేర్కొంది. సేవల రంగంలో ఉద్యోగాలు మెట్రో నగరాల నుంచి ద్వితీయ, తృతీయ (టైర్–2, 3) నగరాలకు విస్తరించినట్టు తెలిపింది.

- → 2025లో 14 లక్షల ఉద్యోగాలకు సంబంధించి అప్నా డాట్ కో ప్లాట్‌ఫామ్‌పై పోస్టింగ్‌లు నమోదయ్యాయి. 2024తో పోల్చితే 15% పెరిగాయి.
- → చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు సంబంధించి 10 లక్షల ఉద్యోగాలు ఇందులో ఉన్నాయి. పెద్ద కంపెనీలకు సంబంధించి 4 లక్షల ఉద్యోగాల పోస్టింగ్‌లు నమోదయ్యాయి.
- → 14 లక్షల ఉద్యోగాలకు గాను 9 కోట్ల మంది దరఖాస్తు పెట్టుకున్నారు.
- → దరఖాస్తు దారుల్లో 3.8 కోట్ల మంది మహిళలే ఉండడం గమనార్హం. అంటే 40 శాతంపైన అభ్యర్థులు మహిళలే ఉన్నట్టు తెలుస్తోంది. 2024తో పోల్చితే మహిళా దరఖాస్తుదారులు 36 శాతం పెరిగాయి.
- → మహిళ దరఖాస్తుల్లో టైర్ 1 నగరాల నుంచి 2 కోట్లు రాగా, టైర్ 2, 3 నగరాల నుంచి 1.8 కోట్ల దరఖాస్తులు దాఖలయ్యాయి.
- → మేనేజర్, లీడర్‌షిప్ రోల్స్‌కు మహిళల దరఖాస్తులు 2024తో పోల్చి చూస్తే 35 శాతం పెరిగాయి. 1.1 కోట్ల దరఖాస్తులు వచ్చాయి. ఫైనాన్స్, హెల్త్‌కేర్, ఎడ్యుకేషన్, రిటైల్ రంగాల్లో ఉద్యోగాల కోసం మహిళలు ఎక్కువగా పోటీపడ్డారు.
- → ఫ్రెషర్స్ (ఉద్యోగానికి కొత్త) నుంచి 2.2 కోట్ల ఉద్యోగ దరఖాస్తులు వచ్చాయి. 2024తో పోల్చితే ఫ్రెషర్ల దరఖాస్తులు 10% పెరిగాయి.
- → టైర్–2, 3 నగరాల నుంచి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి.
- → అడ్మినిస్ట్రేషన్, కస్టమర్ సపోర్ట్, ఫైనాన్స్, డిజిటల్ ఉద్యోగాలకు ఎక్కువ స్పందన వచ్చింది.
- → అప్నా ప్లాట్‌ఫామ్‌పై 2025లో 73 లక్షల ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇంటర్వ్యూలు చోటు చేసుకున్నాయి.
- → సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఉత్పత్తి అభివృద్ధి, డేటా అనలిస్ట్, అకౌంటింగ్, డిజిటల్ మార్కెటింగ్, సేల్స్ ఉద్యోగాలకు సంబంధించి అభ్యర్థుల్లో సన్నద్ధత ఎక్కువగా కనిపించింది.
- → గూగుల్, టెస్లా, స్విగ్గీ, మైక్రోసాఫ్ట్, జియో, ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగార్థులకు ప్రాధాన్య కంపెనీలుగా నిలిచాయి.

రామ్‌రాజ్ కాటన్ సంప్రదాయ దుస్తుల ఆవిష్కరణ

తిరుప్పూర్: పొంగల్ పండుగ, ధోతీ వీక్–2026 వేడుకలను పురస్కరించుకుని రామ్‌రాజ్ కాటన్ ప్రత్యేక సంప్రదాయ దుస్తుల కలెక్షన్‌ను ఆవిష్కరించింది. పురుషులు, పిల్లల కోసం రంగుల షర్టులతో పాటు ప్రీమియం ధోతీలు ఇందులో ఉన్నాయి. పురుషుల కోసం 'కల్చర్ క్లబ్' శ్రేణి రూ.595, రూ.695 ధరలకు, పిల్లల కోసం 'లిటిల్ స్టార్' కలెక్షన్ రూ.395, రూ.495 ధరలకు అందుబాటులో ఉంది. 2015లో తమిళనాడు ప్రభుత్వం జనవరి 6ను ధోతీ దినంగా ప్రకటించినప్పటి నుంచి రామ్‌రాజ్ కాటన్ ప్రతి ఏటా ధోతీ వీక్ నిర్వహిస్తోంది. తద్వారా జాతీయ వస్త్ర ప్రాచుర్యంతో పాటు చేనేతల జీవనోపాధికి తోడ్పాటు అందిస్తున్నట్లు అవుతుందని సంస్థ తెలిపింది. ఈ ఆఫర్లు తమిళనాడు, పుదుచ్చేరి ప్రాంతాల్లో మాత్రమే వర్తిస్తాయి.

ఖ్వాజా అల్విదా

రిటైర్మెంట్ ప్రకటించిన ఆస్ట్రేలియా ప్లేయర్ • 'యాషెస్' చివరి టెస్టే కెరీర్‌లో ఆఖరిది

సిడ్నీ: ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ ఉస్మాన్ ఖ్వాజా కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న 'యాషెస్' సిరీస్ చివరి టెస్టు ముగిసిన అనంతరం రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు శుక్రవారం వెల్లడించాడు. సిడ్నీ వేదికగా ఆదివారం నుంచి ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య ఆఖరిదైన ఐదో టెస్టు ప్రారంభం కానుండగా... అదే తనకు చివరి టెస్టు మ్యాచ్ అని ఖ్వాజా వెల్లడించాడు. ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన తొలి ముస్లిం ప్లేయర్‌గా నిలిచిన 39 ఏళ్ల ఖ్వాజా... ఫస్ట్ క్లాస్ కెరీర్, టెస్టు కెరీర్ ప్రారంభించిన సిడ్నీ మైదానంలోనే చివరి మ్యాచ్ ఆడనున్నాడు. ఈ గ్రౌండ్‌లో ఖ్వాజాకు చక్కటి రికార్డు ఉంది. కెరీర్‌లో తొలి యాషెస్ సెంచరీ నమోదు చేసుకున్న అతడు... ఓవరాల్‌గా ఈ మైదానంలో నాలుగు శతకాలు బాదాడు. కెరీర్‌లో క్లిష్ట సమయంలో సైతం ఈ మైదానంలోనే రెండు సెంచరీలతో ఇన్నాళ్లు జాతీయ జట్టులో కొనసాగగలిగాడు. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టులో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన ఖ్వాజా... గాయం కారణంగా రెండో టెస్టుకు దూరమయ్యాడు. దీంతో ఇక అతడి కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించగా... మూడో టెస్టుకు స్టీవ్ స్మిత్ అందుబాటులో లేకపోవడంతో అనూహ్యంగా అతడికి జట్టులో చోటు దక్కింది. ఆ మ్యాచ్‌లో 82 పరుగులతో సత్తా చాటిన ఖ్వాజా... నాలుగో మ్యాచ్‌లోనూ కొనసాగాడు. ఇప్పటికే ఆస్ట్రేలియా 3–1తో సిరీస్ చేజిక్కించుకోగా... ఆఖరి మ్యాచ్‌తో ఖ్వాజా కెరీర్‌కు ముగింపు పలకనున్నాడు. కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు అనుభవించిన ఖ్వాజా పాకిస్తాన్‌లో పుట్టి పెరిగిన కారణంగాను వివక్షనూ ఎదుర్కొన్నాడు. 2011లో ఇంగ్లండ్‌పై టెస్టు అరంగేట్రం చేసిన ఖ్వాజా... ఇప్పటి వరకు 87 మ్యాచ్‌లు ఆడి 43.39 సగటుతో 6206 పరుగులు చేశాడు. ఇందులో 16 సెంచరీలు, 28 అర్ధశతకాలు ఉన్నాయి. జాతీయ జట్టు తరపున 40 వన్డేలు ఆడిన ఖ్వాజా... 42.00 సగటుతో 1554 పరుగులు చేశాడు. 9 టి20ల్లో ఆసీస్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. గణాంకాల పరంగా ఖ్వాజా మెరుగైన ప్రదర్శనే చేసినా... క్రికెటేతర అంశాల ద్వారా వార్తల్లోకెక్కడం ద్వారా అతడిపై ఒకరకమైన ప్రతికూల ముద్ర పడింది. 'ఆస్ట్రేలియా క్రికెట్‌కు ఉస్మాన్ ఖ్వాజా ఎంతో చేశాడు. కెరీర్‌లో అతడు ఎన్నో మైలురాళ్లు అందుకున్నాడు. తన స్టైలిష్ ఆటతో ఆకట్టుకోవడంతో పాటు... ఉస్మాన్ ఖ్వాజా ఫౌండేషన్‌తోనూ ఎంతో సేవ చేస్తున్నాడు. టెస్టు క్రికెట్‌లో మంచి ఓపెనర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఖ్వాజా 2023లో ఆస్ట్రేలియా జట్టు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ గెలుచుకున్న ఏడాది ఐసీసీ టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు సైతం అందుకున్నాడు' అని సీఏ పేర్కొంది.

వివక్ష ఎదుర్కొన్నా

'కెరీర్ ఆరంభంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. పాకిస్తాన్‌లో పుట్టడం, ముస్లిం కావడం వల్ల కఠిన పరిస్థితులు దాటాల్సి వచ్చింది. వాటి గురించి ఇప్పుడు చెప్పాలని లేదు కానీ, నేను సాధించగలిగినప్పుడు ఎవరైనా తమ కలలను సాకారం చేసుకోవచ్చని చెబుతున్నా. మరో ఉస్మాన్ ఖ్వాజాకు మళ్లీ ఇలాంటి ఇబ్బందులు ఎదురు కాకూడదనే నా తాపత్రయం. మనుషులంతా ఒక్కటే అనేది నా అభిమతం. పుట్టిన ప్రాంతంతోనే, లేక మతంతోనో ఎవరినీ తక్కువ చేసి చూడాల్సిన అవసరం లేదు. ప్రపంచం అనేది ఆశల పొదరిల్లు. దాన్ని అందిపుచ్చుకునే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉండాలి. ఆస్ట్రేలియా జాతీయ జట్టులో చోటు దక్కించుకోవడం చాలా కష్టం. కష్టపడకుండా ఆ చాన్స్ ఎవరికీ రాదు. పదిహేనేళ్ల క్రితంతో పోల్చుకుంటే ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నం. అయినా సమస్య మొత్తం తొలగిపోయిందని చెప్పలేను. నేను నల్లజాతీయుడిని కాబట్టి ఆస్ట్రేలియా జట్టుకు ప్రాతినిధ్యం వహించలేనని విమర్శించేవారు. కానీ నేను అది సాధించాను. ఆటపై నా అంకితభావం, నిబద్ధతను శంకించడం... నా సన్నద్ధతను ప్రశ్నించడంతో చాలా ఇబ్బందిగా అనిపించేది. అలాంటి సమయంలో కనీస తోడ్పాటు దక్కేది కాదు. జట్టులో ఇతర ఆటగాళ్లు గాయపడితే... కనిపించే సానుభూతి నా విషయానికి వచ్చేసరికి పూర్తి భిన్నంగా ఉండేది. ముస్లింలందరూ మ్యాచ్‌లు ఫిక్స్ చేస్తారు అనుకోవడం తప్పు. ముందు అలాంటి ఆలోచన ధోరణి నుంచి బయట పడాలి. 2023లో పాలస్తీనాపై స్పందించింది కూడా అందుకే. స్వేచ్ఛ అనేది మానవులందరి హక్కు అని చెప్పాలనుకున్నా. అయితే క్రికెటేతర అంశాలను ప్రస్తావించడం చాలా మందికి నచ్చలేదు. అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు కృషి చేశా. యువతరానికి స్ఫూర్తిగా నిలిచానని అనుకుంటున్నా. ముఖ్యంగా మాకు అవకాశాలు దక్కవు అని నిరాశలో ఉండేవారికి నాకన్నా మంచి ఉదాహరణ ఇంకేముంటుంది'

–ఉస్మాన్ ఖ్వాజా

పడి లేచిన ప్రయాణం...

ఆస్ట్రేలియా జాతీయ క్రికెట్ జట్టులో చోటు దక్కించుకోవడమంటే అంత ఆషామాషీ విషయం కాదనేది జగమెరిగిన సత్యం. విపరీతమైన పోటీని తట్టుకొని ఆ అవకాశం పొందడంతో పాటు పుష్కర కాలం జట్టుతో కొనసాగడం అంటే మామూలు మాటలా! అందులోనూ పాకిస్తాన్‌లో పుట్టి అక్కడి నుంచి వలస వచ్చిన ముస్లిం ప్లేయర్‌కు ఇది సాధ్యమా అంటే ముమ్మాటికీ అసాధ్యం అనే చెప్పవచ్చు...

ఇలాంటి అసాధ్యాన్ని ఉస్మాన్ తారిఖ్ ఖ్వాజా సుసాధ్యం చేసి చూపాడు. చక్కటి టెక్నిక్, సొగసైన స్ట్రోక్ ప్లే, సుదీర్ఘ సమయం పాటు క్రీజులో నిలవగల సహనంతో జాతీయ జట్టులో చోటు దక్కించుకున్న ఖ్వాజా... ఆస్ట్రేలియా క్రికెట్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. అతడి కెరీర్‌ను ఓసారి పరిశీలిస్తే...

సిడ్నీలోనే మొదలు...

ఐదేళ్ల ప్రాయంలోనే పాకిస్తాన్ నుంచి కుటుంబంతో సహా ఆస్ట్రేలియాకు వలస వచ్చిన ఉస్మాన్ ఖ్వాజా... ఉపఖండంలో అందరు పిల్లల్లాగే చిన్నప్పటి నుంచి క్రికెట్‌ను ఎంతగానో ఆరాధించేవాడు. ప్రత్యక్షంగా మ్యాచ్‌లు చూసేందుకు వెళ్లాలనే కోరిక ఉన్నా... ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో... మైదానం బయటే ఉండిపోయిన ఖ్వాజా...ఆటపై తనకున్న మక్కువతో అద్భుతం చేసిచూపాడు. 2011 'యాషెస్'సిరీస్‌లో భాగంగా సిడ్నీ టెస్టుతో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన అతడు... ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన తొలి ముస్లిం ప్లేయర్‌గా నిలిచాడు. అది మొదలు కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన ఈ ఎడమ చేతి బ్యాటర్... సుదీర్ఘ ఫార్మాట్‌లో తన టెక్నిక్‌తో పాటు... ఉపఖండ పిచ్‌లపై సులువుగా బ్యాటింగ్ చేయగల నైపుణ్యంతో ఆసీస్ జట్టులో కొనసాగాడు. కెరీర్ ఇక ముగిసినట్లే అనుకున్న ప్రతిసారి... అలుపెరగని కెరటంలా పైకెగిసిన ఖ్వాజా... ఆస్ట్రేలియా తరపున అత్యధిక టెస్టు సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో 15వ స్థానంతో కెరీర్‌కు వీడ్కోలు ప్రకటించాడు.

రిటైర్మెంట్ ప్రకటన సందర్భంగా భార్యాపిల్లలతో ఉస్మాన్ ఖ్వాజా

మేటి ఇన్నింగ్స్‌లు...

15 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో మరపురాని ఇన్నింగ్స్‌లు ఆడిన ఉస్మాన్ ఖ్వాజా... 2023 సంవత్సరానికి గానూ అంతర్జాతీయ క్రికెట్ మండలి 'టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు దక్కించుకున్నాడు. 2015 బ్రిస్బేన్ టెస్టులో న్యూజిలాండ్‌పై చేసిన 174 పరుగులు... 2016 అడిలైడ్ టెస్టులో దక్షిణాఫ్రికాపై ఆడిన 145 పరుగుల ఇన్నింగ్స్... 2018 దుబాయ్ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై చేసిన 141 పరుగులు... 2022 సిడ్నీ టెస్టులో ఇంగ్లండ్‌పై ఆడిన 137 పరుగుల ఇన్నింగ్స్... పాకిస్తాన్‌పై కరాచీ టెస్టులో కొట్టిన 160 పరుగులు... ఇలా చెప్పుకుంటూ పోతే ఖ్వాజా కెరీర్‌లో చెప్పుకోదగ్గ ప్రదర్శనలెన్నో. టెక్నిక్‌తో పాటు సహనానికి మారుపేరుగా నిలిచిన అతడు... టెస్టు మ్యాచ్ ఐదు రోజుల పాటు క్రీజులో దర్శనమిచ్చిన అతి కొద్ది మంది క్రికెటర్‌లలో ఒకడిగా గుర్తింపు పొందాడు. ఇంగ్లండ్‌తో 2023 బర్మింగ్‌హామ్ టెస్టు మ్యాచ్‌లో... ఆట ఐదు రోజుల పాటు ఏదో ఒక దశలో బ్యాటింగ్ చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 321 బంతులు ఎదుర్కొని 141 పరుగులు చేసిన అతడు... రెండో ఇన్నింగ్స్‌లో 197 బంతులు ఎదుర్కొని 65 పరుగులతో జట్టుకు విజయం అందించడం విశేషం. శ్రీలంకపై గాలేలో తన కెరీర్‌లో ఏకైక డబుల్ సెంచరీ (232)ని సాధించి జట్టును గెలిపించాడు.

వన్డేల్లో ఇలా...

సుదీర్ఘ ఫార్మాట్‌లో మంచి ప్రదర్శనలతో ఆకట్టుకున్న ఖ్వాజా 2013లో శ్రీలంకపై వన్డే అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్‌లో విఫలమైన అతడు... ఆ తర్వాత కొన్ని మెరుగైన ప్రదర్శనలతో కెరీర్‌లో 42.00 సగటుతో 1554 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా వన్డే జట్టులో ఉన్న విపరీతమైన పోటీ కారణంగా సుదీర్ఘ కాలం జట్టులో కొనసాగలేకపోయాడు. ఇక స్వల్ప టి20 కెరీర్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్ తరపున 6 మ్యాచ్‌లు ఆడాడు. జాతీయ జట్టుకు దూరమైనా... బిగ్ బాష్ లీగ్‌తో పాటు విశ్వవ్యాప్తంగా జరుగుతున్న ఫ్రాంచైజీ క్రికెట్‌లో కొనసాగనున్నట్లు వెల్లడించాడు. స్పిన్‌ను ఎదుర్కోవడంలో మంచి పేరున్న ఖ్వాజాకు... భారత్‌పై మాత్రం చెప్పుకోదగ్గ రికార్డు లేదు. టీమిండియాతో 14 టెస్టు మ్యాచ్‌లాడిన అతడు 29.12 సగటుతో 728 పరుగులు చేశాడు.

– సాక్షి, క్రీడావిభాగం

నేడు పీడబ్ల్యూఎల్ రెజ్లర్ల వేలం

- వేలానికి 250 మంది రెజ్లర్లు
- ఈ నెల 15 నుంచి లీగ్

న్యూఢిల్లీ: ఈ నెల 15 నుంచి జరిగే ప్రొ రెజ్లింగ్ లీగ్ (పీడబ్ల్యూఎల్) పోటీల కోసం నేడు రెజ్లర్ల వేలంపాట నిర్వహించనున్నారు. సుమారు 250 మంది వేలం బరిలో ఉండగా... వీరిని నాలుగు కేటగిరీలుగా విభజించారు. అంతర్జాతీయ రెజ్లింగ్ పోటీల్లో ప్రదర్శన, ఫలితాల ఆధారంగా ఎ ప్లస్, ఎ, బి, సి... ఇలా నాలుగు కేటగిరీలుగా విభజించి వేలం నిర్వహిస్తారు. అన్నింటిలో 'ఎ ప్లస్' ప్రీమియం కేటగిరీ. ఇందులో ఉన్న రెజ్లర్ల ప్రాథమిక ధర రూ. 18 లక్షలు. ఇందులో భారత, విదేశీ స్టార్ రెజ్లర్లు ఉన్నారు. జపనీస్ మహిళా రెజ్లర్ యూ సుసాకి, పారిస్ ఒలింపిక్స్ రజత విజేత యుస్నేలిస్ గుజ్మన్ లోపెజ్ (క్యూబా), రెండు ఒలింపిక్స్ పతకాల విజేత ఇరినా కొలియడెంకో (ఉక్రెయిన్) సహా భారత రెజ్లర్లు అమన్ సెహ్రావత్, మహిళా రెజ్లర్, రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పతకాలు గెలిచిన అంతిమ్ పంఘాల్ ఉన్నారు. ఎ, బి, సి కేటగిరీలో మిగతా రెజ్లర్లు ఉన్నారు. మొత్తం ఆరు ఫ్రాంచైజీలు ప్లేయర్ల కొనుగోలు కోసం రూ. 2 కోట్లు చొప్పున రూ. 12 కోట్లు ఖర్చు చేయాల్సివుంటుంది. ఒక్కో ఫ్రాంచైజీ 9 నుంచి 12 మంది రెజ్లర్లను తీసుకోవాలి. తొలి సీజన్ పోటీలు ఈ నెల 15 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరుగుతాయి.

సాయి సుదర్శన్‌కు గాయం

విజయ్ హజారే, రంజీ ట్రోఫీలకు దూరం!

న్యూఢిల్లీ: భారత యువ ఆటగాడు సాయి సుదర్శన్ గాయం కారణంగా నెల రోజుల పాటు మైదానానికి దూరం కానున్నాడు. దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో మధ్యప్రదేశ్‌తో మ్యాచ్ సందర్భంగా ఈ తమిళనాడు బ్యాటర్ గాయపడ్డాడు. పరుగు పూర్తి చేసే క్రమంలో సుదర్శన్ క్రీజ్ సమీపంలో డైవ్ చేయగా... అతడి పక్కటెముకల్లో గాయం అయింది. దీంతో ఆ తర్వాతి రెండు మ్యాచ్‌లకు దూరమైన సుదర్శన్... ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో చికిత్స పొందుతున్నాడు. గాయం తీవ్రత అధికంగా ఉండటంతో అతడు సుమారు 6 వారాల పాటు బరిలోకి దిగడం కష్టమే అని వైద్య బృందం తెలిపింది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో భారత జట్టులో లేని సుదర్శన్... తమిళనాడు తరఫున విజయ్ హజారేతో పాటు రంజీ ట్రోఫీకి కూడా దూరం కానున్నాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సుదర్శన్ అప్పటి వరకు కోలుకుంటాడా వేచి చూడాలి. 'పక్కటెముకల కుడివైపు అతడికి గాయమైంది. ఎముకలో చీలిక ఏర్పడింది. ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డ చోటే తిరిగి ఈ గాయమైంది. ప్రస్తుతం అతడు త్వరగా కోలుకుంటూ స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ సెషన్స్‌లో పాల్గొంటున్నాడు. మరి కొన్ని రోజుల్లో శిక్షణ మరింత పెంచుతాం' అని సీఓఈ అధికారి తెలిపారు.

రాంచీ రాయల్స్ రెండో విజయం

రాంచీ: భారత మహిళల హాకీ లీగ్ (డబ్ల్యూహెచ్ఐఎల్)లో రాంచీ రాయల్స్ రెండో విజయం నమోదు చేసుకుంది. శుక్రవారం జరిగిన పోరులో రాంచీ రాయల్స్ 2–0 గోల్స్ తేడాతో సూర్మా హాకీ క్లబ్‌పై గెలుపొందింది. గత మ్యాచ్‌లో బెంగాల్ టైగర్స్‌పై ఘనవిజయం సాధించిన రాంచీ రాయల్స్... ఈ పోరులోనూ అదే జోరు కొనసాగించింది. రాయల్స్ తరపున రుతూజ డడాసో (30వ నిమిషంలో), సాక్షి రాణా (54వ నిమిషంలో) చెరో గోల్ చేశారు. తొలి క్వార్టర్‌లో సూర్మా హాకీ క్లబ్ ఆధిపత్యం కోసం తీవ్రంగా ప్రయత్నించింది. పదిహేను నిమిషాల వ్యవధిలో పదిసార్లు ప్రత్యర్థి సర్కిల్‌లోకి ప్రవేశించి ఒత్తిడి పెంచే ప్రయత్నం చేసింది. అయినా ఏమాత్రం తడబడని రాయల్స్... రెండో క్వార్టర్ చివర్లో గోల్‌తో ఖతా తెరిచింది. ఆఖరి క్వార్టర్‌లో మరో గోల్ చేసిన రాయల్స్ సునాయాసంగా విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల్లో రెండింట గెలిచి ఒక దాంట్లో ఓడిన రాంచీ రాయల్స్ 6 పాయింట్లతో పట్టిక రెండో స్థానంలో కొనసాగుతోంది. నేడు జరగనున్న మ్యాచ్‌లో సూర్మా హాకీ క్లబ్‌తో ఎస్‌జీ పైపర్స్ తలపడనుంది.

తమిళనాడు డ్రాగన్స్ X హైదరాబాద్ తూఫాన్స్

నేటి నుంచి పురుషుల హాకీ లీగ్

చెన్నై, రాంచీ, భువనేశ్వర్‌లలో పోటీలు • ఈ నెల 26న ఫైనల్
రా.గం. 7:30 నుంచి సోని టీవీ, సోని లివ్ యాప్‌లో ప్రసారం

చెన్నై: భారత హాకీలో ప్రతిష్టాత్మక టోర్నీ అయిన హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్)కు రంగం సిద్ధమైంది. మహిళల విభాగంలో ఇప్పటికే టోర్నీ జరుగుతుండగా... పురుషుల విభాగంలో పోటీలకు నేడు తెర లేవనుంది. మొత్తం ఎనిమిది ఫ్రాంచైజీల మధ్య హెచ్ఐఎల్ రెండో సీజన్ మ్యాచ్‌లను చెన్నై, రాంచీ, భువనేశ్వర్ వేదికలుగా నిర్వహిస్తారు. ఈ నెల 26న జరిగే ఫైనల్ తో పురుషుల ఈవెంట్ ముగియనుంది. నేడు (శనివారం) జరిగే తొలి మ్యాచ్‌లో గత సీజన్ రన్నరప్ హైదరాబాద్ తూఫాన్స్... తమిళనాడు డ్రాగన్స్‌ను వారి సొంతగడ్డపై ఢీకొట్టబోతోంది. గతేడాది డ్రాగన్స్ టీమ్ నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. మరోవైపు గత ఫైనల్లో విజేత శ్రాచి బెంగాల్ టైగర్స్ చేతిలో ఓడి త్రుటిలో టైటిల్ కోల్పోయిన హైదరాబాద్ జట్టు అదే పట్టుదలతో ఈ సీజన్‌లో విజేతగా నిలవాలని ఆశిస్తోంది. ఇక సీజన్ విషయానికొస్తే ఒకే ఒక రౌండ్ రాబిన్ మ్యాచ్‌లతోనే లీగ్ దశను ముగిస్తారు. ఇందులో టాప్–4లో నిలిచిన జట్లు నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి. భారత స్టార్లు హర్మన్‌ప్రీత్ సింగ్ (సూర్మా హాకీ క్లబ్), హార్దిక్ సింగ్ (హెచ్ఐఎల్ జీసీ), మన్‌ప్రీత్ సింగ్ (రాంచీ రాయల్స్), రూపీందర్ పాల్ (ఎస్‌జీ పైపర్స్)లతో పాటు పలువురు అంతర్జాతీయ ఆటగాళ్లు బరిలోకి దిగుతున్నారు. జూనియర్ ప్రపంచకప్‌లో భారత్‌కు కాంస్య పతక విజయంలో కీలక పాత్ర పోషించిన కెప్టెన్ రోహిత్, దిల్‌రాజ్ సింగ్‌లు కూడా సీనియర్ స్థాయిలో పోటీకి సై అంటున్నారు. వీరిద్దరు ఎస్‌జీ పైపర్స్‌కు ప్రాతినిధ్యం వహించనున్నారు. జూనియర్లలో అమీర్ అలీ, మన్‌మీత్ (రాంచీ), సునీల్ (కళింగ లాన్సర్స్), ప్రిన్స్‌దీప్ సింగ్ (తమిళనాడు డ్రాగన్స్)లు కూడా హెచ్ఐఎల్ బరిలో ఉన్నారు.

ప్రయాగ్‌రాజ్‌లో శుక్రవారం ఉదయం దట్టమైన మంచులో యమునా నదిపై నైని వంతెన కనిపించీ.. కనిపించకుండా..

జమ్మూలో శుక్రవారం ఉదయం ఇలా..

హైదరాబాద్‌లో శుక్రవారం ఉదయం వేళ కమ్మేసిన మంచు దుప్పటి

ఆచరణాత్మక ఇంధన పరిష్కారం అణుశక్తి

రైల్వేలకు కూడా వాడుకునేందుకు వీలు • రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ: కృత్రిమ మేధ ఆధారిత డేటా సెంటర్లతోపాటు రైల్వేలకు కూడా అణు శక్తి ఆధారపడదగిన, ఆచరణాత్మక ఇంధన పరిష్కారం కాగలదని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. చిన్న, మాడ్యులర్ అణు రియాక్టర్లు ఇంధన అవసరాలను తీరుస్తాయని చెప్పారు. అణు విద్యుత్‌తో ఎలాంటి కాలుష్యం ఉండన్నారు. 'డేటా సెంటర్లకు భారీగా విద్యుత్ అవసరం, అది కేవలం అణుశక్తి ద్వారానే సాధ్యమవుతుంది. కాలుష్యం లేకుండా స్థిరమైన బేస్ లోడ్, నిరంతరాయంగా విద్యుత్‌ను అందించగల ఏకైక వనరు అణుశక్తి మాత్రమే. కేవలం 14 ఎకరాల స్థలంలో, ఒక కంటైనర్‌లోనే అణు విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించే వీలున్న కొత్త డిజైన్లు అందుబాటులోకి వచ్చాయి. దేశంలోని రైల్వేలు 700 ప్రాంతాల్లో గ్రిడ్ నుంచి విద్యుత్తును తీసుకుంటున్నాయి. నౌకలకు శక్తినిచ్చే 15–30 మెగావాట్ల సామర్థ్యం గల అణు విద్యుత్ ప్లాంట్‌లను రైల్వే కార్యకలాపాలకు కూడా ఉపయోగించవచ్చు. చిన్న అణు విద్యుత్ ప్లాంట్లలో అనేక రక్షణ ఏర్పాట్లు సైతం ఉంటున్నాయని, వీటిని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం కూడా సాధ్యమే'అని అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఇలాంటి అవసరాలకు అణు విద్యుత్‌ను వి నియోగించుకునేందుకు వీలు కల్పించేలా ప్రభుత్వం శాంతి బిల్లును ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందని మంత్రి చెప్పారు.

సొరంగం పనులను వర్చువల్‌గా వీక్షించిన మంత్రి

బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టులో భాగంగా మహారాష్ట్రలోని పాల్ఘార్ జిల్లాలో నిర్మిస్తున్న టన్నెల్ చివరి దశ పనులను మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం ఢిల్లీలోని రైల్ భవన్ నుంచి వర్చువల్‌గా తిలకించారు. విరార్–బొయిసర్ మధ్య న ఒకటిన్నర కిలోమీటర్ల పొడవైన పర్వతప్రాంత టన్నెల్–5 నిర్మాణం పూర్తి కావడం ఒక మైలురాయిగా ఆయన అభివర్ణించారు. ఇప్పటికే థానె–బీకేసీ మధ్యనున్న 5 కిలోమీటర్ల టన్నెల్ పూర్తయిందని ఆయన గుర్తు చేశారు. ముంబై–అహ్మదాబాద్‌లను కలిపే 508 కిలోమీటర్ల రైల్వే ప్రాజెక్టు పనులు ప్రస్తుతం జరుగుతుండటం తెల్సిందే. ఈ ప్రాజెక్టు పూర్తయితే ముంబై నుంచి అహ్మదాబాద్‌కు కేవలం రెండు గంటల్లోనే చేరుకోవచ్చు.

అర్ధరాత్రి, వణికించే చలిలో క్యాబ్‌లోనే ప్రసవం

• కెనడాలో ఉదంతం
• క్యాబ్ డ్రైవర్‌పై ప్రశంసలు

టొరంటో: అర్ధరాత్రి. ఎముకలు కొరికే చలి. ఏకంగా మైనస్ 23 డిగ్రీల అతి శీతల వాతావరణం. వెనక సీట్లో నిండు గర్భిణి ప్రసవ వేదన. టైర్లకు అస్సలు పట్టు దొరక్క రోడ్డుపై నుంచి పక్కలకు జారిపోతున్న కారు. ఇంకోవైపు నొప్పులు భరించలేక సీటును తంతూ, కేకలు పెడుతూ ఆమె పడుతున్న వేదన. పక్కనే కూచుని బిక్కచచ్చిపోయి చూస్తున్న భర్త. ఆ అరుపుల్ని ఉంటూ, ఆమె బాధను వ్యూ మిర్రర్ లోంచి చూస్తూ, అత్యంత ప్రతికూలమైన ఆ పరిస్థితుల్లో తనను తక్షణం ఆస్పత్రికి చేర్చాల్సిన బాధ్యత. కెనడాలో భారత సంతతికి చెందిన హర్ దీప్ సింగ్ తూర్ అనే క్యాబ్ డ్రైవర్ తన వృత్తి జీవితంలోనే ఎదుర్కొన్న అతి పెద్ద సవాలు ఇది. దీనికి తోడు ప్రతి జంక్షన్ లోనూ రెడ్ సిగ్నల్స్. అయినా అన్నింటికీ తట్టుకుంటూ పళ్ల బిగువున దూసుకెళ్లారాయన. అయితే ఆస్పత్రి కనుచూపు మేరలో ఉండగానే కారు వెనక సీటులోనే ప్రసవించిందా మహిళ. అనంతరం కొన్ని క్షణాల్లోనే తల్లీబిడ్డా ఇద్దరినీ భద్రంగా ఆస్పత్రికి చేరవేసి ఊపిరి పీల్చుకున్నారు హర్ దీప్. ఒళ్లు గగుర్పొడిచే ఈ ఘటన గత శనివారం టొరంటోలో జరిగింది. ఆ అనుభవాన్ని ఆయన స్థానిక మీడియాతో పంచుకున్నారు. 'ఇక ఇంటిముఖం పడదామని అనుకుంటుండగా ఓ బుకింగ్ వచ్చింది. అర్జంటుగా ఆస్పత్రికి వెళ్లాలని చెప్పారు. తీరా పికప్‌కు వెళ్లాక నిండు గర్భిణిని ఆమె సహచరుడు అతి కష్టమ్మీద తీసుకొచ్చి వెనక సీట్లో పడుకోబెట్టాడు. కార్లో ప్రయాణం ఆమెకు సేఫ్ కాదనిపించింది. అంబులెన్స్ పిలుద్దామా అని ఆలోచించా. కానీ అర్ధరాత్రి, అంత చలిలో అది రావడానికి సమయం పడుతుంది. అంత ఆలస్యం చేస్తే ప్రమాదమని తెగించి బయల్దేరా. ఆ అరగంట డ్రైవ్ నా జీవితంలోనే అతి సుదీర్ఘమైనదిగా తోచింది. ఎలాగైతేనేం, చివరికి తల్లీబిడ్డా ఇద్దరూ క్షేమంగా ఉండటం ఎంతో సంతోషాన్నిచ్చింది' అంటూ చెప్పుకొచ్చారు. ఇద్దరిని ఎక్కించుకుని ముగ్గురిని దించిన ఘనత తనకే దక్కిందంటూ నవ్వులు పూయించారు.

వెరీ.. షారీ!

మత్తు దిగాక మ్యాండోలిన్లు తిరిగిచ్చేసిన దొంగ

మనూళ్లో తాగిన మైకంలో వేరే వాళ్ల చెప్పులు వేసుకుని వెళ్లేవారిని చూస్తుంటాం, అమెరికాలో ఒక ఘరానా దొంగ మందు మత్తులో మ్యూజిక్ దుకాణంలోకి దూరాడు. రెండు ఖరీదైన మ్యాండోలిన్లను లేపేశాడు. సీన్ కట్ చేస్తే.. కొన్ని రోజుల తర్వాత దొంగగారిలో జ్ఞానోదయం కలిగింది.

అసలేం జరిగిందంటే..

న్యూజెర్సీలోని ఒక పాత కాలపు మ్యూజిక్ దుకాణంలోకి డిసెంబర్ 22న ఒక దొంగ ప్రవేశించాడు. సుమారు రూ.7 లక్షల రూపాయల విలువైన రెండు మ్యాండోలిన్లను గుట్టుచప్పుడు కాకుండా తన కోటు లోపల దాచేసి చెక్కేశాడు.



మైకం దిగాక పశ్చాత్తాపం

పాపం, ఆ దొంగగారికి మత్తు దిగాక తాను ఏం చేశానో తెలిసి గుండె ఝల్లుమంది! వెంటనే ఆ రెండు వాయిద్యాలను రెండు క్యారీ బ్యాగుల్లో సర్దుకుని, నేరుగా మ్యూజిక్ దుకా ణం గుమ్మం ముందు పెట్టేసి పరుగు లంఘించుకున్నాడు. అంతేనా.. దాంతో పాటు క్షమాపణ లేఖ కూడా రాసి పెట్టాడు. అందులో మేటర్ చూసి షాపు యజమాని బజ్జీ లెవిన్ బుర్ర పాడైపోయింది. 'అయ్యా క్షమించండి! ఆ రోజు ఫుల్లుగా తాగి ఉన్నాను. అందుకే ఇలా జరిగింది. మెర్రీ క్రిస్మస్! మీరు చాలా మంచోళ్ళు సార్!'.. ఇదీ లేఖ సారాంశం.

ఎవడ్రా నువ్వు.. ఇంత టాలెంటెడ్‌గా ఉన్నావు

అది చూసిన యజమాని బజ్జీ లెవిన్, 'వీడెవడ్రా బాబూ ఇంత వెరైటీగా ఉన్నాడు'.. అని ఆశ్చర్యపోయాడు. వస్తువులు పెట్టేసి దొంగ పరిగెడుతుంటే, యజమాని కూడా వెనకాలే పరుగు అందుకున్నాడు. కానీ ఆ దొంగగారు ఉసేన్ బోల్ట్ కంటే వేగంగా మాయమైపోయారు. 'నా జీవితంలో ఇలాంటి వింత ఎప్పుడూ చూడలేదు బాబోయ్'.. అని యజమాని నెత్తీనోరు కొట్టుకుంటున్నాడు.

చిలిపి దొంగ కోసం గాలింపు

చివరికి 911కి ఫోన్ చేస్తే, పోలీసులు ఇప్పుడు ఆ మందుబాబు కోసం గాలిస్తున్నారు. మందులో ఉన్నప్పుడు మ్యాండోలిన్ గుర్తొచ్చింది.. మత్తు దిగాక మాత్రం మనస్సాక్షి గుర్తొచ్చింది'.. అని జనం నవ్వుకుంటున్నారు. పాపం.. మందు కొట్టి దొంగతనం చేసినా, 'మెర్రీ క్రిస్మస్' చెప్పడం మాత్రం మర్చిపోలేదు మన చిలిపి దొంగ.

– సాక్షి, నేషనల్ డెస్క్

మధ్యంతర భరణాన్ని కచ్చితంగా లెక్కించలేం

న్యూఢిల్లీ: వైవాహిక వివాదాల కేసుల్లో బాధితురాలికి చెల్లించాల్సిన మధ్యంతర భరణాన్ని కొలత కొలిచినట్టుగా నిర్దిష్టంగా లెక్కించడం అసాధ్యమని ఢిల్లీ హైకోర్టు అభిప్రాయపడింది. 2023 నాటి విడాకుల కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ అమిత్ మహాజన్ ఈ మేరకు స్పష్టం చేశారు. భర్త విదేశీ కరెన్సీలో సంపాదిస్తున్నాడన్న ఒకే ఒక్క కారణంగా, దాన్ని నేరుగా రూపాయల్లోకి మార్చి ఫలానా మొత్తం ఇవ్వాల్సిందేనంటూ తేల్చలేమని పేర్కొన్నారు. ఫ్యామిలీ కోర్టు అప్పట్లో నెలకు రూ.50 వేల మధ్యంతర భరణాన్ని నిర్ధారించింది. దాన్ని పెంచాలని భార్య, మళ్లీ సమీక్షించాలని భర్త వేర్వేరు పిటిషన్లు వేశారు. 'భర్త అమెరికాలో ఉంటున్నాడు. అమెజాన్ కంపెనీలో ఏటా రూ.176 కోట్లు సంపాదిస్తున్నట్టు భార్య చెబుతోంది. పైగా ఆమె నిరుద్యోగి. కానీ ఆయన ఖర్చులు కూడా అక్కడికి తగ్గట్టుగానే ఉంటాయన్నది మర్చిపోరాదు. వాటిని ఢిల్లీ పరిస్థితులతో పోల్చలేం కదా! అయినా మధ్యంతర విచారణ దశలోనే ఆర్థిక విషయాలను మరీ లోతుగా చూడాల్సిన అవసరం లేదు'అని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. అయితే, మధ్యంతర భరణాన్ని నెలకు రూ.లక్షకు పెంచుతూ ఉత్తర్వులిచ్చారు!

గుండెపోటుతో యూపీ బీజేపీ ఎమ్మెల్యే మృతి

బరేలీ: ఉత్తరప్రదేశ్‌కు చెందిన బీజేపీ శాసన సభ్యుడు శ్యామ్ బిహారీ లాల్ శుక్రవారం గుండెపోటుతో చనిపోయారు. ఫరీద్‌పూర్ ఎమ్మెల్యే శ్యామ్ బిహారీ లాల్ బరేలీలో శుక్రవారం మధ్యాహ్నం ఓ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. సమావేశం కొనసాగుతున్న సమయంలో 2.15 గంటల సమయంలో గుండెపోటుకు గురయ్యారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా, వైద్యులు వెంటిలేటర్‌పై ఉంచారు. అయితే, పరిస్థితి విషమించి 3 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. గురువారమే ఆయన 60వ పుట్టిన రోజు జరుపుకున్నారని కుటుంబసభ్యులు తెలిపారు. ఫరీద్‌పూర్ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యే అయిన శ్యామ్ బిహారీ లాల్ 1966లో జన్మించారు. హిస్టరీ ప్రొఫెసర్‌గా పనిచేస్తూనే 2017లో మొదటిసారిగా యూపీ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. లాల్‌కు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. ఆయన మృతిపై ప్రధాని మోదీ, సీఎం యోగి సంతాపం ప్రకటించారు.

చైనా క్షిపణి విధ్వంసక నౌక

బీజింగ్: చైనా రూపొందించిన అత్యాధునిక టైప్ 052డి క్షిపణి విధ్వంసక నౌక లౌడీ శుక్రవారం జల ప్రవేశం చేసింది. ప్రభుత్వ వార్తా సంస్థ గ్లోబల్ టైమ్స్ ఈ మేరకు పేర్కొంది. 'ఎయిర్ డిఫెన్స్, సముద్రతల దాడితో పాటు టాస్క్ ఫోర్స్ విధుల్లో కూడా దీనికి తిరుగు లేదు. అతి సుదూర లక్ష్యాలను కూడా లౌడీ సునాయాసంగా, అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదు' అని చెప్పుకొచ్చింది. నావిక దళ ఆధునీకరణలో కొంతకాలంగా చైనా అతి దూకుడుగా వెళ్తోంది. సగటున ఏకంగా నెలకో నౌక చొప్పున సమకూర్చుకుంటున్నట్టు రక్షణ పరిశీలకులు చెబుతున్నారు. బీబీసీ కథనం ప్రకారం 234 యుద్ధ నౌకలతో ప్రస్తుతం ప్రపంచంలో అతి పెద్ద నేవీ చైనాదే! 219 నౌకలతో అమెరికా రెండో స్థానంలో ఉంది.

ఢిల్లీ విమానాశ్రయంలో రూ. 21 కోట్ల కొకైన్ స్వాధీనం

న్యూఢిల్లీ: ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో దాదాపు రూ.21 కోట్ల విలువైన కొకైన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులను కూడా అరెస్టు చేశారు. గుజరాత్‌కు చెందిన ఈ ఇద్దరూ వేర్వేరు విమానాల్లో ఢిల్లీకి వచ్చారని, బుధవారం బ్యాంకాక్ నుంచి వచ్చిన నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు కస్టమ్స్ విభాగం తెలిపింది. వారి బ్యాగుల్లో పాలిథిన్ ప్యాకెట్లలో కొకైన్ దాచారు. రెండు బ్యాగుల్లో రెండు కిలోలకు పైగా బరువున్న పదార్థాన్ని పరీక్షలు నిర్వహించగా కొకైన్ అని తేలిందని అధికారులు పేర్కొన్నారు. విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ. 20.95 కోట్లు ఉంటుందని తెలిపారు.

త్వరలో డ్రోన్ శక్తి మిషన్

న్యూఢిల్లీ: డ్రోన్ల నిర్మాణ రంగంలో సాంకేతికంగా దేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో డ్రోన్ శక్తి మిషన్‌ను కేంద్రం ప్రారంభించబోతోంది. 'ఇందులో భాగంగా డ్రోన్ల విడిభాగాలను దిగుమతి చేసుకోవడానికి బదులుగా దేశీయంగా తయారు చేయడానికి ప్రాధాన్యం ఉంటుంది. అందుకు పలు ప్రోత్సాహకాలు కూడా ఉంటాయి'అని కేంద్ర ప్రభుత్వ ముఖ్య శాస్త్రీయ సలహాదారు అజయ్ కుమార్ సూద్ తెలిపారు. దానితోపాటు అత్యాధునిక డ్రోన్ల పరిశోధన, అభివృద్ధి కూడా ఈ మిషన్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని ఆయన వివరించారు. అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా ఈ మిషన్‌ను ప్రారంభిస్తామన్నారు.

మెక్సికోను వణికించిన భూకంపం

మెక్సికో సిటీ: మెక్సికో దక్షిణ, మధ్య ప్రాంతాల్లో శుక్రవారం శక్తివంతమైన భూకంపం సంభవించింది. ప్రకటనల తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.5గా నమోదైంది. అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ నూతన సంవత్సరంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి మీడియా సమావేశంలో మాట్లాడుతుండగా భూకంప హెచ్చరికలు మోగాయి. దీంతో, ఆమె సమావేశాన్ని నిలిపివేశారు. అనంతరం కొద్ది సేపటి తర్వాత ఆమె మీడియా భేటీని కొనసాగించారు. ప్రకంపనల కారణంగా ఎటువంటి నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. రాజధాని మెక్సికో సిటీ, అకాపుల్కోల్లో ప్రకంపనలతో భయపడిన జనం నివాసాలను వదిలి వీధుల్లోకి చేరుకున్నారు.

రన్‌వేను దాటి ప్రవాహంలోకి..

కఠ్మాండు: నేపాల్‌లో ఓ విమానం ల్యాండయ్యే క్రమంలో రన్ వే దాటి ముందుకు దూసుకెళ్లి, ఓ ప్రవాహం సమీపంలో ఆగిపోయింది. ఈ ప్రమాదం నుంచి ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. శుక్రవారం కఠ్మాండు నుంచి 50 మంది ప్రయాణికులతో బుద్ధా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం టేకాఫ్ తీసుకుంది. భద్రాపూర్ విమానాశ్రయంలో రాత్రి 9 గంటల సమయంలో దిగాల్సి ఉంది. ల్యాండయ్యే క్రమంలో అదుపుతప్పిన విమానం రన్ వేను దాటి 200 మీటర్ల మేర ముందుకు దూసుకెళ్లి, ఓ నీటి ప్రవాహం సమీపంలో నిలిచిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి అపాయం సంభవించలేదు. ప్రయాణికులంతా సురక్షితంగా కిందికి దిగారని అధికారులు తెలిపారు.

ఎస్ఐపై చేయి చేసుకున్న బీజేపీ కార్పొరేటర్ కుమారుడు

ఆయనకు దేహశుద్ధి చేసిన ప్రజలు

వారణాసి: పోలీసు అధికారిపై చేయి చేసుకున్న బీజేపీ నాయకుడి కొడుకుకు ప్రజలు దేహశుద్ధి చేశారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో గురువారం సాయంత్రం జరిగింది. హకుల్‌గంజ్ కార్పొరేటర్ బ్రిజేష్ చంద్ర శ్రీవాస్తవ కుమారుడు హిమాన్షు శ్రీవాస్తవ ఓ సబ్ ఇన్‌స్పెక్టర్ మీద చేయి చేసుకున్నాడు. పోలీసు అధికారి చెంపపై కొట్టాడు. అది చూసి ఆగ్రహించిన ప్రజలు నిందితుడిని చితకబాదారు. ప్రజల నుంచి అతడిని కాపాడేందుకు మళ్లీ పోలీసులే జోక్యం చేసుకున్నారు. హిమాన్షుపై కేసు నమోదు చేసి, జైలుకు పంపామని డీసీపీ గౌరవ్ బన్వాల్ తెలిపారు.

మృత్యువు అంచున మంచు ప్రయాణం

కళ్లు మూస్తే చావు.. కళ్లు తెరిస్తే ఏమీ కనిపించని శూన్యం.. చుట్టూ తెల్లటి మంచు దుప్పటి.. అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. కానీ ఆ కారు మాత్రం ముందుకు కదులుతోంది. అది కూడా డ్రైవర్ నమ్మకంతో కాదు.. కారు బోనెట్ మీద మృత్యువుకు ఎదురుగా కూర్చున్న ఒక వ్యక్తి ఇచ్చే సిగ్నల్స్ మీద! సోషల్ మీడియాను షేక్ చేస్తున్న ఈ విజువల్స్ చూస్తే మీ గుండె ఆగిపోయినంత పని అవుతుంది.

అసలేం జరిగిందంటే?

దక్ష్ దీద్ అనే ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారుడు షేర్ చేసిన ఈ వీడియోలో.. ఒక కారు దట్టమైన మంచు గుండా ప్రయాణిస్తోంది. విజిబిలిటీ దాదాపు సున్నా. కారు లోపల డ్రైవర్, పక్కన మరో మిత్రుడు ఉన్నారు. విడ్డూరం ఏమిటంటే.. కారు ముందు వెళ్లే దారి సరిగ్గా కనిపించడం లేదని, వారి స్నేహితుడు ఒకరు ఏకంగా కారు బోనెట్ మీద కూర్చుని డ్రైవర్‌కు దిశానిర్దేశం చేస్తున్నాడు.. 'మేము అసలు రోడ్డు మీద లేము, ఎటో వెళ్తున్నాం. మా వాడు బోనెట్ మీద కూర్చుని దిశానిర్దేశం చేస్తున్నాడు'.. అని డ్రైవర్ ఆ వీడియోలో వివరించాడు.

నెటిజన్ల ఫైర్..

ఈ వీడియో ఏకంగా 12 మిలియన్ల వీక్షణలను సొంతం చేసుకుంది. అయితే, ఈ సాహసాన్ని చూసి నెటిజన్లు ప్రశంసించడం లేదు సరే కదా, చీవాట్లు పెడుతున్నారు.' ప్రమాదం జరగకముందే ఆ చలికి అతను ప్రాణాలు వదిలేలా ఉన్నాడు!'.. అని ఒకరు కామెంట్ చేయగా.. 'ఒకవేళ ఎదురుగా ఏదైనా వాహనం వచ్చి ఢీకొంటే ఆ బోనెట్ మీద ఉన్న వ్యక్తి పరిస్థితి ఏంటి?'.. అని మరొకరు ప్రశ్నించారు.

ప్రాణాలతో చెలగాటాలొద్దు

ఇలాంటి స్టంట్లు ప్రాణాలకు ముప్పు తెచ్చిపెడతాయని రోడ్డు భద్రతా నిపుణులు హెచ్చరిస్తున్నారు. దట్టమైన మంచులో ప్రయాణించేటప్పుడు ఫాగ్ లైట్లు వాడటం, నెమ్మదిగా వెళ్లడం లేదా సురక్షిత ప్రాంతంలో వాహనాన్ని ఆపడం ఉత్తమం. సరదా కోసం లేదా తొందర కోసం చేసే ఇలాంటి పనులు నిమిషాల్లో విషాదంగా మారే ప్రమాదం ఉంది. – సాక్షి, నేషనల్ డెస్క్

మళ్లీ కిమ్ కుమార్తె హల్ చల్!

• కొత్త సంవత్సరం సందర్భంగా తాత, ముత్తాతల సమాధుల సందర్శన
• కిమ్ తరువాత పగ్గాలు ఆమెకేనని ఊహాగానాలు

సియోల్: ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ కూతురు కిమ్ జు యే మరోసారి బహిరంగంగా కనిపించారు. గురువారం కొత్త సంవత్సరం సందర్భంగా తల్లిదండ్రులతో కలిసి తాత, ముత్తాతల సమాధిని ఆమె తొలిసారి బహిరంగంగా సందర్శించారు. తల్లిదండ్రులతో ముందు వరుసలో నిలబడి 'కుముసుసన్'స్మారకానికి నమస్కరిస్తున్న చిత్రం శుక్రవారం ఆ దేశ ప్రభుత్వ మీడియాలో ప్రచురితమైంది. 41 ఏళ్ల కిమ్ జోంగ్ ఉన్ ఉత్తర కొరియాను పరిపాలిస్తున్న తన కుటుంబంలోని మూడోతరం నాయకుడు. 2022 నవంబర్‌లో మొదటిసారిగా కిమ్ కుమార్తె ప్రభుత్వ మీడియాలో కనిపించారు. అప్పటినుంచి సైనిక కవాతులు, క్షిపణి ప్రయోగాలతో సహా అనేక కార్యక్రమాల్లో తన తండ్రితో పాటు పాల్గొంటున్నారు. గతేడాది సెప్టెంబర్‌లోకిమ్ చైనా పర్యటనలోనూ ఆమె వెంట ఉన్నారు. కిమ్ ఇంకా చిన్న వయసులోనే ఉన్నారు. ఆయనకెలాంటి అనారోగ్య సమస్యలు కూడా లేవు. దానికి తోడు ఉత్తర కొరియా అత్యంత పురుషాధిక్య స్వభావం కలిగిన దేశం. అలాంటిది కిమ్ తన కుమార్తెను బయటి ప్రపంచానికి పదేపదే కనిపించేలా చేయడం ఆశ్చర్యం కలిగిండచంతోపాటు చర్చనీయాంశం కూడా అయ్యింది. కుటుంబ పాలనను విస్తరించాలనే ఆలోచనలకు ప్రజల మద్దతును పెంచుకోవడం కోసమే కిమ్ ఇలా కూతురును ముందుకు తెస్తున్నారని పరిశీలకులు అంటున్నారు.

భారతీయ మత్స్యకారులను అరెస్టు చేసిన శ్రీలంక

కొలంబో: శ్రీలంక నావికాదళం 11 మంది భారతీయ మత్స్యకారులను అరెస్టు చేసింది. వారి నుంచి ట్రాలర్‌ను స్వాధీనం చేసుకుంది. తమ జలాల్లో చేపలు పడుతుండటంతో అరెస్టు చేసినట్లు తెలిపింది. ఉత్తరప్రావిన్స్‌లోని కంకేసతురై సమీపంలో గురువారం రాత్రి జాలర్లను అరెస్టు చేసినట్లు శ్రీలంక నావికాదళ ప్రతినిధి కమాండర్ బుద్ధిక సంపత్ తెలిపారు. ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోవాలంటూ హెచ్చరికలు జారీ చేసినా.. చేపలు పట్టడం కొనసాగిచడంతో అరెస్టు చేసినట్లు వెల్లడించారు. తదుపరి విచారణకోసం వారిని మైలాడీ ఫిషరీస్ ఇన్‌స్పెక్టరేట్‌కు తీసుకొస్తున్నట్లు నావికాదళం తెలిపింది. మత్స్యకారుల మధ్య సమస్య ఇరు దేశాల మధ్య వివాస్పద అంశంగా కొనసాగుతోంది.

కలుషితాహారం తిని 200 చిలుకలు మృతి

ఖర్గోన్: కలుషిత ఆహారం తిని సుమారు 200 చిలుకలు మృతి చెందాయి. మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ జిల్లాలో నర్మదా నది ఒడ్డున ఈ ఘటన జరిగింది. బద్వా ప్రాంతంలోని నది ఒడ్డున ఉన్న అక్విడక్ట్ వంతెన సమీపంలో నాలుగు రోజులుగా చిలుకల మృతదేహాలు కనిపించాయి. బర్డ్ ఫ్లూ కారణ మై ఉంటుందని మొదట అధికారులు భావించారు. కానీ ఇన్ఫెక్షన్ జాడలేవీ కనిపించలేదు. దీంతో ఫుడ్ పాయిజనింగ్ చిలుకల మృతి కారణమై ఉంటుందని పశువైద్య శాఖ అధికారులు భావిస్తున్నారు. తదుపరి పరీక్షల కోసం పక్షుల విస్సెరా నమూనాలను జబల్‌పూర్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు. వంతెనను సందర్శించడానికి వచ్చే ప్రజలు ఆహారాన్ని పక్షులకు పెడుతున్నారని, ఇది చిలుకల జీర్ణ వ్యవస్థకు ప్రాణాంతకంగా మారుతోందని తెలిపారు. చనిపోయిన పక్షుల కడుపులో బియ్యం, చిన్న గులకరాళ్లు కనిపించినట్లు వైద్యాధికారులు తెలిపారు. పురుగుల మందులు స్ప్రేచేసిన పొలాల్లోని ఆహారం తినడం వల్ల, కలుషితమైన నర్మదా నది నీళ్లు తాగడం వల్ల పక్షులు మరణిస్తున్నాయన్నారు. దీంతో వంతెన అక్విడక్ట్ సమీపంలో ఆహార పదార్థాలను పక్షులకు పెట్టడాన్ని, పార వేయడాన్ని సైతం నిషేధించారు.

సింగపూర్ ఎంపీలుగా నామినేటైన ఇద్దరు భారత సంతతి వ్యక్తులు

సింగపూర్: వృత్తి, వ్యాపారాల రీత్యా సింగపూర్ వెళ్లిన భారతీయులు.. అక్కడి రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. సింగపూర్ పార్లమెంటు సభ్యులుగా ఇద్దరు భారత సంతతికి చెందిన వ్యక్తులు నామినేట్ కానున్నారు. పార్లమెంటు సభ్యులుగా తొమ్మిది మంది పేర్లను అధ్యక్షుడు థర్మాన్ షణ్ముగరత్నం ఈ నెల 8న ప్రకటించనుండగా.. వారిలో ఇద్దరు భారతీయులున్నారని, వీరు తదుపరి పార్లమెంటు సమావేశాల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారని పార్లమెంటు కార్యాలయం శుక్రవారం ప్రకటించింది. ఇద్దరిలో ఒకరు డాక్టర్ హరేష్ సింగరాజు. ఆయన నేషనల్ యూనివర్సిటీ పాలీక్లినిక్స్‌లో ఫ్యామిలీ ఫిజిషియన్‌గా పనిచేస్తున్నారు. మరొకరు సింగపూర్‌లో ప్రభుత్వోద్యోగుల యూనియన్ అయిన 'అమాల్గమేటెడ్ యూనియన్ ఆఫ్ పబ్లిక్ ఎంప్లాయీస్'జనరల్ సెక్రటరీ సంజీవ్ కుమార్ తివారీ. వీరి పదవీకాలం రెండున్నర సంవత్సరాలు ఉంటుంది.

నికోబార్‌లో అధునాతన రన్ వే

ప్రారంభించిన సీడీఎస్ చౌహాన్

శ్రీవిజయపురం: అండమాన్ నికోబార్ దీవుల్లోని కార్ నికోబార్ వైమానిక స్థావరంలో ఆధునీకరించిన రన్ వేను చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ శుక్రవారం ప్రారంభించారు. విమానాల సులువైన రాకపోకలకు వీలుగా రన్ వేను పలురకాలుగా విస్తరించారు. దీనితో తూర్పు ప్రాంతంలో తీర రక్షణ ఇకపై మరి బలోపేతం కానుంది. ప్రాంతీయ కనెక్టివిటీ స్కీమ్ (ఉడాన్) కు కూడా ఇది ఉపయోగపడనుంది. 2004 సునామీలో కార్ నికోబార్ ప్రాంతం దారుణం దెబ్బతింది.

అఫ్గాన్‌లో ఆకస్మిక వరదలు.. 17 మంది మృతి

కాబూల్: అఫ్గానిస్తాన్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో కనీసం 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 11 మంది గాయాలపాలయ్యారు. హెరాట్ ప్రావిన్స్‌లోని కబ్కాన్‌లో గురువారం ఓ ఇంటి పైకప్పు కూలి అందులో ఉన్న ఇద్దరు చిన్నారులు సహా కుటుంబంలోని ఐదుగురు మృత్యువాత పడ్డారు. ఆదివారం నుంచి దేశ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. దీంతో, పలు చోట్ల ఇళ్లు కూలడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. వర్షాలకు తోడు మంచు కూడా కురుస్తుండటంతో సామాన్యులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.

మహారాష్ట్రలో మరాఠీ తప్పనిసరి: సీఎం ఫడ్నవీస్

పుణె: మహారాష్ట్రలో మరాఠీ బోధనను మాత్రమే తప్పనిసరి చేస్తున్నామని, ఇతర భాషలను విద్యార్థులపై రుద్దబోమని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ చెప్పారు. ఫ్రెంచి, స్పానిష్ వంటి విదేశీ భాషలకు స్వాగతం పలుకుతూ భారతీయ భాషలను వ్యతిరేకించడం చాలా తప్పని ఆయన అభిప్రాయపడ్డారు. త్రిభాషా సూత్రంపై వివిధ రకాలైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయన్న ఆయన..విద్యార్థులు తమకు నచ్చిన భారతీయ భాషను నేర్చుకునే స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. మూడోభాషా బోధనను ఏ తరగతి నుంచి ప్రవేశ పెట్టాలనేదే కీలక ప్రశ్నగా మారిందని సీఎం చెప్పారు. మహారాష్ట్రలో ఒకటో తరగతి నుంచి హిందీని మూడో భాషగా ప్రకటిస్తూ బీజేపీ సారథ్యంలోని ప్రభుత్వం గతేడాది తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగా మారడం ..ఆ తర్వాత వెనక్కి తీసుకోవడం తెల్సిందే. దీనిపై ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. నివేదిక అందాక తగు నిర్ణయం తీసుకుంటామని ఫడ్నవీస్ వివరించారు.

భర్త ఆర్థిక ఆధిపత్య ధోరణి... క్రూరత్వం కాదు: సుప్రీం

న్యూఢిల్లీ: కేవలం భర్త ఆర్థికంగా ఆధిపత్య ధోరణి కనబరుస్తున్నాడనే కారణంగా దాన్ని వైవాహిక క్రూరత్వంగా పరిగణించలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇలాంటి సాకులతో క్రిమినల్ కేసులు వేసి వ్యక్తిగత కక్షలు తీర్చుకునేందుకు అనుమతించబోమని స్పష్టం చేసింది. భర్త నుంచి కొంతకాలంగా దూరంగా ఉన్న ఓ మహిళ పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. క్రూరత్వం, వరకట్న వేధింపుల ఆరోపణలతో భర్తపై పెట్టిన క్రిమినల్ కేసును కొట్టేసింది. సదరు ఎఫ్ఐఆర్‌ను కొట్టేసేందుకు నిరాకరిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కన పెట్టింది. ''మాజీ భర్త తాను పంపిన డబ్బులను ఎలా ఖర్చు చేసిందీ లెక్కలడిగాడన్నది పిటిషనర్ అభియోగం. అంతే తప్ప బాధితురాలికి ఇతరేతరా ఏ విధమైన మానసిక, భౌతిక హానీ జరగలేదు. అలాంటప్పుడు కేవలం మాజీ భర్త ఆర్థిక ఆధిపత్య ధోరణి చూపడాన్ని క్రూరత్వంగా పరిగణించలేం. ఇలాంటి వైవాహిక వివాదాల కేసుల విచారణలో కోర్టులు అత్యంత జాగరూకంగా వ్యవహరించాలి. ఒకరకంగా ఇది భారత సమాజ తీరుతెన్నులకు అద్దం పట్టే అంశం. పురుషులు స్త్రీల ఆర్థిక విషయాలపైనా తమ పెత్తనమే సాగాలనుకుంటూ ఉంటారు''అని తీర్పు రాసిన జస్టిస్ నాగరత్న గుర్తు చేశారు.

విష్ణుకుండినుల కాలంలో ఏర్పడిన బౌద్ధమత శాఖ?

జైన, బౌద్ధ మతాలు ఏకకాలంలో జన్మించి భారతదేశ చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించాయి. భారతీయ సంస్కృతిలో గణనీయ మార్పులకు కారణమయ్యాయి. భారతీయ ఆధ్యాత్మికతత్వాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడానికి దోహదపడ్డాయి. ఇవి భారతీయ సాహిత్య, శిల్ప కళలను అభివృద్ధి చేశాయి. జైనమతం ఆవిర్భవించిన కాలంలో తెలంగాణలో బృహత్ శిలాయుగ నాగరికత వర్ధిల్లుతోంది. భారతదేశంలో హిందూమతం తర్వాత అతి ప్రాచీన మతం జైనమతమే. దేశంలో చివరగా ఏర్పడింది సిక్కుమతం.



సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
తెలంగాణ హిస్టరీ

విష్ణుకుండినులు

పరిపాలనా విధానం

విష్ణుకుండినుల కాలంలో పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని రాష్ట్రాలు, విషయాలుగా విభజించారు. రాష్ట్రానికి అధిపతి రాష్ట్రికుడు, విషయానికి అధిపతి విషయాధిపతి. రాజాజ్ఞలకు లోబడి వీరు పాలన సాగించేవారు. వీరి కాలంలో భూమిని వివర్తనంలో కొలిచేవారు. విష్ణుకుండిన ప్రభువులు వారి వంశాభివృద్ధి కోసం దేవాలయాలు, వేద పండితులకు భూములు, అగ్రహారాలను దానం ఇచ్చేవారు. ముఖ్యంగా విజయయాత్రలకు బయలుదేరేటప్పుడు, యుద్ధ విజయానంతరం, సూర్య, చంద్ర, గ్రహణ సమయాల్లో బ్రాహ్మణులకు భూమి, సువర్ణం, అగ్రహారాలను దానం చేసేవారు. మాధవవర్మ గోదావరి నదిని దాటి తూర్పు తీర ప్రాంతాన్ని జయించే సందర్భంలో చంద్రగ్రహణ నిమిత్తం కున్రూరు గ్రామానికి చెందిన శివవర్మకు భూమిని దానం చేశాడు.

మత విధానం

విష్ణుకుండినుల కాలంలో బౌద్ధమతంలో వజ్రయాన శాఖ కృష్ణానదికి దక్షిణాన ఏర్పడింది. ఈ శాఖ ప్రచారం వల్ల బౌద్ధమతానికి ఉన్న కీర్తి, ప్రతిష్ఠలు, ప్రజాభిమానం నశించాయి. బౌద్ధులు అహింస పరమ ధర్మంగా భావించేవారు. కానీ ఈ వజ్రయాన శాఖకు చెందిన కొంత మంది వ్యక్తులు శక్తి పూజలు, తాంత్రిక పూజలు, రహస్య కలసాలు, మధుమాంస వినియోగం లాంటివాటిని ఆచరించారు. బౌద్ధ సంఘారామ విహారాలు (విశ్రాంతి మందిరాలు) నీతి బాహ్యమైన చర్యలకు నిలయం అయ్యాయి. దీంతో బౌద్ధమతం క్రమంగా ఆదరణ కోల్పోయింది. ఈ సమయంలో విష్ణుకుండిన పాలకులు బౌద్ధాన్ని ఆదరించి పోషించారు.

ఇక్ష్వాకు వంశం అంతరించిన తర్వాత పల్లవులు ఆంధ్రదేశాన్ని ఆక్రమించి వైదిక మత విస్తరణకు కారణమయ్యారు. బౌద్ధం రాజాదరణ కోల్పోయింది. బౌద్ధ సన్యాసులు ప్రజలను ఆకర్షించడానికి ఊరేగింపులు, సేవలు, పూజలు, ఆరాధనలు ప్రవేశపెట్టినా అంతగా ప్రభావం చూపలేదు. బౌద్ధారామ విహారాలు విలాస గృహాలుగా మారాయి. స్వదేశంలో ఆదరణలేకపోయినా బౌద్ధమతం ఖండాంతరాల్లో వ్యాపించింది.

విష్ణుకుండినుల్లో మొదటి మాధవవర్మ, మొదటి గోవిందుడు బౌద్ధమతాన్ని ఆదరించారు. 'ఇంద్రపాలనగర' తామ్ర శాసనాల ద్వారా విష్ణుకుండినులు బౌద్ధమతం అనుసరించారని తెలుస్తోంది. గోవిందవర్మ బౌద్ధాన్ని ఆదరించాడని, బౌద్ధ సంఘాలకు అగ్రహారాలు ఇచ్చాడని, తన పట్టమహిషి మహాదేవి పేరుతో 'విహారం' నిర్మించాడని ఈ శాసనాల్లో పేర్కొన్నారు.

శైవం: రెండో మాధవ వర్మ బలపరాక్రమ సంపన్నుడు. ఇతడు మొదట బౌద్ధ మతాన్ని అనుసరించాడు. వాకాటక మహాదేవిని వివాహం చేసుకున్న తర్వాత వైదిక మతాన్ని స్వీకరించాడు. కీసరలో రామలింగేశ్వరాలయం నిర్మించాడు. యజ్ఞ యాగాదులు నిర్వహించాడు. విష్ణుకుండినుల కాలంలో శైవ మతానికి మంచి ఆదరణ లభించింది. వీరి కాలంలో కీసర, కోటప్పకొండ, ఇంద్రపాలనగరం తదితర ప్రాంతాల్లో శైవ దేవాలయాలు నిర్మించారు. ముఖ్యంగా శ్రీశైల మల్లికార్జునుడిని ఎక్కువగా ఆరాధించారు.

జైనం: విష్ణుకుండినుల కాలంలో జైనమతం క్షీణ దశలో ఉంది. జైనుల్లో దిగంబరులు, శ్వేతాంబరులు అని రెండు వర్గాలు ఉండేవి. తెలంగాణలో జైనమతం క్షీణించడానికి 'కాపాలిక' జైనులు కారకులు. పల్లవులు వైదిక మతాన్ని ఉద్ధరించి జైన మతానికి నీడ లేకుండా చేశారు. జైనాలయాలు, బౌద్ధరామ విహారాలు రాజుల ప్రోత్సాహంతో శైవక్షేత్రాలుగా రూపుదిద్దుకున్నాయి.

విద్య, సాహిత్యం

విష్ణుకుండినులు మొదట 'ప్రాకృత' భాషను ఆదరించారు. గోవిందుడు తన పాలనా కాలంలో సంస్కృతాన్ని రాజభాషగా ప్రవేశపెట్టాడు. విక్రమేంద్ర భట్టారక వర్మ మహాకవి, పండిత పోషకుడు. విష్ణుకుండినులు సంస్కృతాంధ్ర భాషలను ప్రోత్సహించారు. తెలుగులో చంధోగ్రంథం 'జనాశ్రయచ్ఛంధో విచ్ఛిత్తి' వీరి కాలంలోనే వెలువడింది.

'ఘటికలు' పేరుతో బ్రాహ్మణ విద్యాసంస్థలను ప్రారంభించారు. ఈ కాలం నాటి ప్రసిద్ధ విద్యాకేంద్రం 'ఘటికేశ్వర్'. ఈ విద్యాకేంద్రాన్ని ఇంద్రభట్టారక వర్మ స్థాపించాడు. గోవిందరాజు విహార (చైతన్యపురి) శాసనంలో ప్రాకృత భాషను ఉపయోగించారు. వీరి శాసనాల్లో తెలంగాణా పదాలు కనిపిస్తాయి.

బౌద్ధ పండితుల్లో 'దశబలబలి' సర్వశాస్త్ర పారంగతుడని గోవింద వర్మ వేయించిన ఇంద్రపాలనగర తామ్రశాసనంలో పేర్కొన్నారు.

జనాశ్రయచ్ఛంధో విచ్ఛిత్తి: ఇది శాస్త్ర గ్రంథం. తెలంగాణ తొలి లక్షణ గ్రంథం ఇదే. కానీ ఇది అసంపూర్ణంగా ఉంది. అవతారిక పద్యాలు లేవు. దీన్ని 'గుణస్వామి' రచించి మాధవవర్మ పేరుతో ప్రకటించినట్లుగా చరిత్రకారులు భావిస్తున్నారు. జనాశ్రయుని కాలంలో వ్యాప్తిలో ఉన్న కవితలకు, పద్యాలకు వివరణ గ్రంథం ఇది. మాధవవర్మకు తప్ప ఆ కాలంలో ఏ రాజుకు 'జనాశ్రయ' అనే బిరుదు లేదు. ఈ గ్రంథంలోని ముఖ్యాంశాలు.

1) వివిధ జాతుల పద్యాలున్నాయి.
2) శీర్షికను ఏడు విధాలుగా పేర్కొన్నారు.
3) శీర్షిక అంటే 'సీసం'. పద్యాంతంలో 'గీత' పద్యం ఉంది.
4) 'ద్విపద', 'త్రిపదలు' కూడా ఉన్నాయి.

న్యాయపాలన

మాధవవర్మ వేయించిన 'పాలమూరు' శాసనంలో న్యాయపాలనకు సంబంధించిన ప్రస్తావన ఉంది. న్యాయ శాస్త్రాలను అధ్యయనం చేసి దివ్య మార్గాలను అనుసరించిన విష్ణుకుండిన రాజు మూడో మాధవవర్మ. రాజే న్యాయపాలనకు 'అత్యున్నత అధికారి'.

శిల్పకళ

ఉండవల్లి గుహాలయాలు: ఇవి నాలుగు అంతస్తుల్లో ఉన్నాయి. వీటిని గోవిందవర్మ నిర్మించాడు. ఇందులో మొత్తం 64 గుహలు ఉన్నాయి. మొదటి అంతస్తులో త్రిమూర్తుల విగ్రహాలు ఉన్నాయి. రెండో అంతస్తులో 'అనంతశయన' విష్ణువు దేవాలయం, మూడో అంతస్తులో 'త్రికూఠ ఆలయం' ఉన్నాయి. నాలుగో అంతస్తులో సన్యాసుల విశ్రాంతి మందిరాలు ఉన్నాయి. ఈ గుహల్లో 'పూర్ణకుంభం' ఉంది.

భైరవ కొండ: ఇది ఎనిమిది గుహలతో కూడిన సముదాయం. దీన్ని శివుడికి అంకితం చేశారు. ఇందులో కుంభ శీర్షం ఉన్న సింహపాద స్తంభాలు ఉన్నాయి.

విష్ణుకుండినుల కాలంలో నూతన వాస్తుశిల్ప రీతి వృద్ధి చెందింది. ఉండవల్లి, మొగల్రాజపురం, ఇంద్రకీలాద్రి (విజయవాడ), అక్కన్న, మాదన్న గుహలు, భైరవకొండ గుహల్లో వాస్తు, శిల్పకళకు సంబంధించిన ఆధారాలు లభించాయి. 2015 మే 6న నల్గొండ జిల్లాలోని ఇంద్రపాలనగరంలో ప్రాచీన కాలం నాటి బుద్ధుడి శిల్పకళకు చెందిన విగ్రహాలు బయటపడ్డాయి. ఇవి 2000 ఏళ్ల కిందటివిగా చరిత్రకారులు భావిస్తున్నారు..

తెలంగాణలో జైనమత అభివృద్ధి..

జైనంలో నాలుగు ప్రధాన సిద్ధాంతాలను 24వ తీర్థంకరుడైన పార్శ్వనాథుడు ప్రవేశపెట్టాడు. అవి.. అహింస, అసత్య, ఆస్తేయం (దొంగతనం చేయరాదు), అపరిగ్రహం (ఆస్తిపాస్తులు ఉండకూడదు). క్రీ.పూ. 6వ శతాబ్దంలో వర్ధమానుడు బ్రహ్మచర్యం అనే అయిదో సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టాడు. ఆ తర్వాత ఇతడు మహావీరుడిగా మారాడు. వర్ధమానుడు ఉత్తరభారతదేశంలో జైనమతాన్ని స్థాపించాడు. ఇది కుల వ్యవస్థ, యజ్ఞయాగాదులు, బలి, హింసలతో కూడిన వైదిక మతాన్ని ఖండించి, శాంతి, అహింస, సర్వసమానత్వాన్ని బోధించింది.

ఇటీవల జరుగుతున్న పరిశోధనల ఆధారంగా అతి ప్రాచీన కాలం నుంచే తెలంగాణలో జైనమతం ఉన్నట్లు తెలుస్తోంది. మహావీరుడి తండ్రి కళింగరాజుకు మిత్రుడని, అతడి ఆహ్వానం మేరకు మహావీరుడు కళింగ రాజధాని బాదలపురం (నేటి భద్రాచలం) సందర్శించాడని, ఆ సందర్భంలోనే జైనమతం తెలంగాణలోకి ప్రవేశించిందని చరిత్రకారులు భావిస్తున్నారు. 10వ జైన తీర్థంకరుడైన సీతలనాథుడు భద్రాచలవాసిగా గుర్తించారు. అంటే మహావీరుడి కంటే కొన్ని వందల ఏళ్ల కిందటే తెలంగాణలో జైనమతం ఉందని విశ్లేషకుల అభిప్రాయం. మహావీరుడు భద్రాచలాన్ని సందర్శించినట్లుగా 'ఎర్లీ హిస్టరీ ఆఫ్ దెక్కన్ అండ్ ప్రాబ్లమ్స్' గ్రంథంలో ఆధారాలు ఉన్నాయి.

నైనసేనుడు రాసిన 'ధర్మామృతం' కావ్యంలో, హరిసేనుడు రాసిన బృహత్‌కథాకోశం గ్రంథంలో తెలంగాణలో జైనం, బౌద్ధం రెండూ వ్యాప్తి చెందాయని పేర్కొన్నారు. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మహాపద్మనందుడు (రెండో పరశురాముడిగా ప్రసిద్ధి) తెలంగాణ ప్రాంతాన్ని మగధ రాజ్యంలో విలీనం చేశాడు. ఇతడు జైన మతస్థుడు. భారతదేశాన్ని సందర్శించిన తొలి గ్రీకు రాయబారి. మెగస్తనీస్ తన రచనల్లో తెలంగాణ ప్రాంతంలో నగ్న జైన సన్యాసులను ఎంతో మందిని చూశానని పేర్కొన్నాడు. మెగస్తనీస్ గ్రంథాన్ని ఆంగ్లంలోకి అనువదించిన 'మాక్ క్రిండాల్' ద్వారా ఈ విషయం తెలిసింది.

మహాపద్మనందుడు తెలంగాణలోని సీతలనాథుని విగ్రహాన్ని మగధకు తరలించాడు. తర్వాత కళింగరాజు ఖారవేలుడు పాటలీపుత్రంపై దండెత్తి సీతలనాథుని విగ్రహాన్ని తిరిగి తెచ్చి ఆయనకు జైన దేవాలయం నిర్మించాడని 'ది హిస్టరీ అండ్ ఇన్‌స్క్రిప్షన్స్ ఆఫ్ ది శాతవాహనాస్' గ్రంథంలో ఉంది.

తొలి శాతవాహనులు జైనమతాన్ని ఆదరించారు. శ్రీముఖుడు జైనమతాన్ని స్వీకరించినట్లుగా కాలకసూరి 'తంత్ర' అనే జైన గ్రంథంలో పేర్కొన్నాడు.

తెలంగాణలో ముఖ్యమైన జైన కేంద్రాలు

1. కొలనుపాక (నల్గొండ జిల్లా)
2. మునులగుట్ట (కరీంనగర్)
3. బోధన్ (నిజామాబాద్)

తెలంగాణలో వేములవాడ, ముదిగొండ చాళుక్య రాజుల కాలంలో, తొలి కాకతీయుల కాలంలోనూ జైనమతం వర్ధిల్లింది. వేములవాడ చాళుక్యులు జైన పండితులను పోషించారు. రాష్ట్రకూట రాజు మూడో కృష్ణుడి ఆస్థానానికి తెలంగాణ నుంచి కొంతమంది కవులు వలస వెళ్లారు. 'శాంతిపురాణం' గ్రంథాన్ని రచించిన 'పొన్న' మూడో కృష్ణుడి ఆస్థానంలో ఉన్నాడు. వేమలవాడ రాజైన రెండో హరికేసరి కన్నడంలో ప్రసిద్ధ కవి అయిన 'పంప'ను పోషించాడు. ఇతడు రాష్ట్రకూట రాజు ధ్రువుడి ఆస్థానంలోకి వలస వెళ్లాడు. పంప కన్నడంలో జైనభారతం రచించాడు. తర్వాతి కాలంలో జైనమతం బాగా ప్రజాదరణ పొందింది. పటాన్‌చెరువులో 500 జైన బసదులు (జైన విశ్రాంతి మందిరాలు), విగ్రహాలు ఉన్నాయి. ఈ విగ్రహాలను హైదరాబాద్ మ్యూజియంలో భద్రపరిచారు. పశ్చిమ చాళుక్య రాజులు కూడా జైనమతాన్ని పోషించారు. బోధన్, కొనకొండ్ల జైన తీర్థాలుగా వర్ధిల్లాయి. తొలి కాకతీయ రాజులు జైనమతాన్ని అవలంబించారు. హన్మకొండ జైనమతానికి కేంద్రమైంది. రుద్రుడి కాలం నుంచి జైనులకు వ్యతిరేకంగా ప్రచారం జరిగింది. చివరి కాకతీయ రాజైన రెండో ప్రతాపరుద్రుడు హన్మకొండను జైనులకు కేంద్రంగా మార్చాడు. చివరికి ఇస్లాం మత వ్యాప్తితో తెలంగాణలో జైనం తన ఉనికిని కోల్పోయింది.

సతతం.. హరితం.. జీవం!!

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం
భూగోళశాస్త్రం

భారతదేశ అటవీ సంపద

భారతదేశ సహజ ఉద్భిజ్జ సంపద ఎంతో వైవిధ్యభరితంగా ఉంటుంది. వివిధ శీతోష్ణస్థితులు, నైసర్గిక స్వరూపం దీనికి కారణం. దట్టమైన అరణ్యాలు మొదలుకొని చిట్టడవులు, పొదలు, తుప్పలు కూడా భారతదేశంలో కనిపిస్తాయి. ఉష్ణమండల అరణ్యాలే కాకుండా సమశీతోష్ణ, ఆల్పైన్ అరణ్యాలు కూడా భారతదేశంలో పెరుగుతున్నాయి. హిమాలయ ప్రాంతం మినహాయిస్తే భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో పెరిగే అరణ్య జాతులు ఆయా ప్రాంతాలు పొందే వర్షపాతంపై ఆధారపడి ఉంటాయి. అత్యధిక వర్షపాతం పొందే ప్రాంతాల్లో సతతహరిత అరణ్యాలు పెరుగుతాయి. అత్యల్ప వర్షపాత ప్రాంతాల్లో పొదలు, తుప్పలు మాత్రమే ఉంటాయి. హిమాలయాల్లో ఎత్తును బట్టి అరణ్యాల జాతులు మారతాయి. ఎక్కువ ఎత్తులో కోనిఫెరస్ అరణ్యాలు, ఆల్పైన్ వృక్షజాతులు దర్శనమిస్తాయి.

సతత హరిత అరణ్యాలు

అత్యధిక వర్షపాతాన్ని పొందే మలబార్ తీరం, కేరళ, కర్ణాటకలోని పశ్చిమ కనుమల్లోని పశ్చిమ వాలులు, అండమాన్-నికోబార్, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల్లోని ఆయనరేఖ ప్రాంతాల్లో సతతహరితారణ్యాలు విస్తరించి ఉన్నాయి. ఈ అరణ్యాల్లో మహాగని, ఎబోని, రోజ్‌వుడ్ ముఖ్య వృక్షజాతులు. ప్రవేశసౌలభ్యత లేకపోవటంతో ఈ అరణ్యాల్లో వాణిజ్య కలపను ఉత్పత్తి చేయటం కష్టం. ఈ అరణ్యాలు విస్తారమైన జీవవైవిధ్యాన్ని కలిగి ఉన్నాయి. ఈ కోవకు చెందిన కేరళలోని సైలెంట్‌వ్యాలీ ప్రాంతంలో సింహపుతోక లాంటి అందమైన కోతుల జాతి నివసిస్తోంది. పశ్చిమ కనుమల్లోని ఈ అరణ్య ప్రాంతాన్ని ప్రపంచంలోని 14 జీవ వైవిధ్య మండలాల్లో ఒకటిగా గుర్తించారు. అధిక వర్షపాతాన్ని పొందే తెరాయి ప్రాంతం, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, ఈశాన్య భారతంలోని కొండ ప్రాంతాల్లో ఆర్ద్ర ఆకురాల్చే అడవులు విస్తరించి ఉన్నాయి. వీటిని 'రుతుపవన అరణ్యాలు'గా పిలుస్తారు. టేకు, సాల్, గుర్జన్, మహుబా ముఖ్యమైన వృక్షజాతులు. వెదురు, సబాయి, సలాయి గడ్డిజాతులు కూడా ఈ అరణ్యాల్లో పెరుగుతాయి. దేశంలో వాణిజ్య కలపను ఉత్పత్తి చేసే ముఖ్యమైన అరణ్యాలు ఇవి.

60-100 సెం.మీ. మధ్యస్థ వర్షపాతాన్ని పొందే ప్రాంతాల్లో అనార్ద్ర ఆకురాల్చే అరణ్యాలు పెరుగుతున్నాయి. ఈ అరణ్యాల్లో టేకు, మద్ది, అడవిచింత, అడవి వేప ముఖ్య వృక్షజాతులు ఇక్కడ పెరుగుతాయి. వెదురు కూడా విస్తారంగా లభిస్తుంది. ఇవి పశ్చిమ మధ్యప్రదేశ్, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని నల్లమలై, ఎర్రమలై కొండ ప్రాంతాల్లో విస్తరించాయి. వ్యవసాయం విస్తరించడంతో ఈ అరణ్యాలు ఎక్కువగా కుచించుకపోతున్నాయి. ఈ అరణ్యాల్లో వాణిజ్య కలప ఉత్పాదకత తక్కువ.

చిట్టడవులు

చిట్టడవులు 40-60 సెం.మీ. అల్ప వర్షపాతాన్ని పొందే సహ్యాద్రి కొండల వర్షచ్ఛాయా ప్రాంతం, వాయవ్య భారతదేశంలో పెరుగుతాయి. పశ్చిమ తెలంగాణ, రాయలసీమ, ఉత్తర కర్ణాటక, మరఠ్వాడా, పంజాబ్, హర్యానా, ఉత్తర రాజస్థాన్ ప్రాంతాల్లో ఈ అరణ్యాలు విస్తరించి ఉన్నాయి. ముళ్లతో కూడిన తుమ్మ లాంటి అకేషియా జాతికి చెందిన తక్కువ ఎత్తు వృక్షజాతులు మాత్రమే ఇక్కడ ఉంటాయి. ఈ అరణ్యాల్లో వంటచెరకు మాత్రమే ఉత్పత్తి అవుతుంది. వాణిజ్య కలప లభించదు.

అత్యల్ప వర్షపాతాన్ని పొందే ఉత్తర గుజరాత్(కచ్), పశ్చిమ రాజస్థాన్(థార్ ఎడారి) ప్రాంతాల్లో వృక్షాలు పెరగటానికి కావలసిన తేమ లభించదు. శుష్క, అధిక ఉష్ణోగ్రతలను తట్టుకోగలిగే మెగాథర్మ్, జెరోఫైట్ తరానికి చెందిన కాక్టస్‌లాంటి పొదలు, తుప్పలు మాత్రమే పెరుగుతాయి. ద్వీపకల్ప భారతదేశంలోని పర్వత శిఖర భాగాల్లో ఉప ఆయనరేఖ అనార్ద్ర సతతహరిత అరణ్యాలు పెరుగుతాయి. మధ్యప్రదేశ్‌లోని మహదేవ కొండలు, అమర్‌కాంత్ ప్రాంతం, కేరళలోని పళని కొండలు, తమిళనాడులోని నీలగిరి, అన్నామలై కొండలు, కర్ణాటకలోని కూర్గ్ ప్రాంతాల్లోని అరణ్యాలు ఈ కోవకు చెందుతాయి. దక్షిణ భారతదేశంలో వీటిని 'షోలా' అరణ్యాలు అని పిలుస్తారు. ఇందులో యూకలిప్టస్, ఓక్, చెస్ట్‌నట్, మాపుల్ ముఖ్య వృక్షజాతులు.

ఎత్తును బట్టి వృక్ష జాతులు

హిమాలయ పర్వతాల్లో 2000 మీ. ఎత్తులో సమశీతోష్ణ మండల జాతులైన ఓక్, చెస్ట్‌నట్, వాల్‌నట్, మాపుల్, బీచ్ లాంటి వృక్షాలు ఉంటాయి. సుమారు 3000-3500 మీటర్ల ఎత్తులో కోనిఫెరస్ జాతికి చెందిన పైన్, ఫర్, స్ప్రూస్, సెడార్‌లాంటి వృక్షాలతో కూడిన టైగా అరణ్యాలు పెరుగుతాయి. 4500 మీటర్ల ఎత్తులో విల్లో జాతి వృక్షాలు, రోడోడెండ్రాన్ జాతికి చెందిన పుష్పజాతులు, పచ్చిక బయళ్లు విస్తారంగా పెరుగుతాయి. ఈ ప్రాంతం సహజసిద్ధ ఉద్యానవనంగా కనిపిస్తుంది.

మడ అడవులు

తీర ప్రాంతాల్లోని నదీ ముఖద్వారాలు, డెల్టాలు, ఉప్పునీటి కయ్యల వద్ద ప్రత్యేక రకమైన అరణ్యాలు పెరుగుతాయి. వీటిని 'మడ అడవులు' లేదా 'మాన్‌గ్రూవ్ అరణ్యాలు'గా పిలుస్తారు. లవణీయతను తట్టుకొని నీటిలో తేలియాడే వృక్షజాతులు ఇక్కడ పెరుగుతాయి. సుందరి, రైజోఫెరా, సూల్బాకేన్ మొదలైనవి ముఖ్య వృక్షజాతులు. ఈ మడ అడవులు సముద్ర ఉప్పునీరు తీరమైదానాల్లోని వ్యవసాయ భూముల్లోకి ప్రవేశించకుండా నిరోధిస్తాయి. ఎత్తయిన వేలా తరంగాలు, సునామీ తరంగాలు, చక్రవాతాలు తీరాన్ని దాటేటప్పుడు తీర ప్రాంతాల్లో ఎక్కువ నష్టం జరగకుండా ఈ అరణ్యాలు అడ్డుకుంటాయి. ఇవి జీవ వైవిధ్యానికి కూడా ప్రసిద్ధి. ఇటీవలి కాలంలో పర్యాటక కేంద్రాలు (రిసార్టులు, హోటల్స్) ఏర్పరచటానికి, వ్యవసాయాన్ని విస్తరించటానికి మడ అడవులను విచక్షణారహితంగా నరికివేస్తున్నారు.

అందువల్ల భారత ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన మాన్‌గ్రూ ప్రాంతాలను రక్షిత మండలాలుగా ప్రకటించింది. అందులో ముఖ్యమైనవి సుందరవనాలు (పశ్చిమ బెంగాల్), భిత్తర్ కనికా (ఒడిశా), కొరింగ(ఆంధ్రప్రదేశ్), పిచ్చవరం, పాయింట్ కాలిమోర్(తమిళనాడు), వెంబనాడు(కేరళ), కొండాపూర్ (కర్ణాటక), అచ్రా (మహారాష్ట్ర). భారతదేశంలో సగటున 23 శాతం భౌగోళిక ప్రాంతంలో మాత్రమే అరణ్యాలు విస్తరించి ఉన్నాయి.

ఇందులో 16 శాతం మాత్రమే దట్టమైన అరణ్యాల కోవకు చెందుతాయి. భౌగోళిక ప్రాంతంలో కనీసం 33 శాతం అరణ్యాలు ఉండాలని జాతీయ అటవీ విధానం నిర్దేశిస్తోంది. కొండలు ఎత్తయిన పీఠభూముల్లో కనీసం 60 శాతం, మైదాన ప్రాంతాల్లో కనీసం 20 శాతం అరణ్యాలు ఉండాలని కూడా జాతీయ అటవీ విధానం సూచిస్తోంది. కేవలం ఈశాన్య భారతదేశం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్, అండమాన్-నికోబార్ అరణ్య ప్రాంతాలు మాత్రమే జాతీయ అటవీ విధాన లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయి. ముఖ్యంగా ఉత్తరభారత మైదాన ప్రాంతాల్లో అరణ్యాల శాతం 10 కంటే తక్కువగా ఉంది.

పర్యావరణాన్ని పరిరక్షించటానికి భారత ప్రభుత్వం కొన్ని అరణ్య ప్రాంతాలను జాతీయ ఉద్యానవనాలు, అభయారణ్యాలు, జీవావరణ మండలాలుగా ప్రకటించింది. దండేలి, భద్ర (కర్ణాటక) పెంచ్(మహారాష్ట్ర) బోరి, సాత్పుర (మధ్యప్రదేశ్), పాకీబామేరా (అరుణాచల్ ప్రదేశ్) అరణ్య ప్రాంతాలను 'పులుల అభయారణ్యాలు'గా భారత ప్రభుత్వం ప్రకటించింది. దీంతో 1973లో ప్రారంభించిన ప్రాజెక్టు టైగర్ పథకం కింద స్థాపించిన పులుల అభయారణ్యాల సంఖ్య 29కి చేరింది. 'మ్యాన్ అండ్ బయోస్ఫియర్' పథకం కింద ఇప్పటి వరకు 14 రక్షిత జీవావరణ మండలాలను ఏర్పరిచారు. **అవి..**

రక్షిత జీవావరణ మండలం	రాష్ట్రం (ఉనికి)
1. అచనాకర్-అమర్‌కాంతక్	మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్
2. అగస్త్యమలై	కేరళ
3. దేహాంగ్-దిబాంగ్	అరుణాచల్ ప్రదేశ్
4. దిబ్రూ-సాయికోవా	అసోం
5. గ్రేట్ నికోబార్	అండమాన్-నికోబార్
6. మన్నార్ సింధు శాఖ	తమిళనాడు
7. కాంచనజంగ	సిక్కిం
8. మానస్	అసోం
9. నందాదేవి	ఉత్తరాంచల్
10. నీలగిరి	కేరళ, తమిళనాడు, కర్ణాటక
11. నాక్రిక్	మేఘాలయ
12. పచ్‌మాడి	మధ్యప్రదేశ్
13. సిమ్లిపాల్	ఒడిశా
14. సుందరవనాలు	పశ్చిమ బెంగాల్

అరణ్య సంపద.. జీవవైవిధ్యత, పర్యావరణానికి సంబంధించిన అంశం కావటంతో ప్రతి పోటీ పరీక్షలో ఈ అంశానికి సంబంధించి ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటాయి. ప్రశ్నలు సాధారణంగా కింది ఉప అంశాల నుంచి ఇచ్చే అవకాశం ఉంది.

- అరణ్యాల రకాలు – విస్తరణ
- అరణ్యాలు – ప్రధాన వృక్ష జాతులు
- జాతీయ ఉద్యానవనాలు, వన్య, మృగ సంరక్షణా కేంద్రాలు – ఉనికి, సంరక్షణ పొందుతున్న జంతుజాలం.
- జీవావరణ మండలాలు – ఉనికి
- పరిరక్షణ చట్టాలు – ఇతర చర్యలు

సాధారణంగా విద్యార్థులు భారతదేశంలో అరణ్యాలు అంశాల్లో అత్యధిక, అత్యల్ప శాతం అడవులు విస్తరించిన రాష్ట్రాలను, దేశంలో సగటు అరణ్య శాతాన్ని గుర్తుంచుకోవటంలో తమ ప్రిపరేషన్ ముగిసిందని భావిస్తుంటారు. కానీ విద్యార్థులను వడపోతకు అవసరమైన ఎగ్జామినర్స్ అనేక ఇతర కొత్త ఉప అంశాల మీద కొత్త తరహా ప్రశ్నలు రూపొందిస్తున్నారు. ఒక్కోసారి రాష్ట్రాలవారీగా అరణ్యశాతం విస్తరణ అంశంలోనే భిన్నంగా ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.

ఉదాహరణకు:

1. ఈశాన్య భారతదేశంలో అత్యధిక శాతం అరణ్య ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) మేఘాలయ 2) మిజోరాం
   3) నాగాలాండ్ 4) మణిపూర్
2. ఈశాన్య భారతదేశంలో అత్యల్ప శాతం అరణ్య ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) అసోం 2) త్రిపుర
   3) సిక్కిం 4) అరుణాచల్ ప్రదేశ్
3. దక్షిణ భారతదేశంలో అత్యధిక శాతం అరణ్య ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) తమిళనాడు 2) కర్ణాటక
   3) కేరళ 4) ఆంధ్రప్రదేశ్
4. దక్షిణ భారతదేశంలో అత్యల్ప శాతం అరణ్య ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) తమిళనాడు 2) కర్నాటక
   3) కేరళ 4) ఆంధ్రప్రదేశ్
5. భారతదేశంలో అరణ్య ప్రాంతం శూన్యంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?
   ఎ) లక్షదీవులు
   బి) డామన్-డయ్యు
   సి) పాండిచ్చేరి డి) ఛండీగఢ్
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, డి 4) ఎ, సి

సమాధానాలు

1) 2; 2) 1; 3) 3; 4) 1; 5) 4.

రాష్ట్రాలవారీగా అరణ్య ప్రాంతాల వివరాలను పరిశీలించేటప్పుడు కేవలం అత్యధిక, అత్యల్ప శాతం అరణ్య ప్రాంతం ఉన్న రాష్ట్రాల వివరాలే కాకుండా, పైన సూచించినట్లు వివిధ కోణాల్లో చదవాలి.

నమూనా ప్రశ్నలు

1. భారతదేశంలో సుమారుగా ఎంత శాతం అరణ్య ప్రాంతాన్ని 'రిజర్వ్ ప్రాంతం'గా గుర్తించారు?
   1) 30 2) 40 3) 50 4) 60
2. భారతదేశంలో అరణ్య ప్రాంతం ప్రధానంగా కింది నైసర్గిక విభాగంలో కేంద్రీకృతమై ఉంది?
   1) హిమాలయాలు
   2) ద్వీపకల్ప కొండలు – పీఠభూములు
   3) పశ్చిమ కనుమలు – పశ్చిమ తీర మైదానాలు
   4) తూర్పు కనుమలు – తూర్పు తీర మైదానాలు
3. శృంగాకార అరణ్యాలు మొత్తం భారతదేశ అరణ్య ప్రాంతంలో ఎంత శాతం వాటాను కలిసి ఉన్నాయి?
   1) 6 2) 15 3) 25 4) 35
4. శృంగాకార అరణ్యాలు భారతదేశంలో ఏ ప్రాంతంలో కేంద్రీకృతమై ఉన్నాయి?
   1) సహ్యాద్రి కొండలు
   2) జార్ఖండ్ 3) ఈశాన్య భారతదేశం
   4) హిమాలయ పర్వతాలు
5. సబాయి, సలాయి గడ్డి ఏ ప్రాంత అరణ్యాల్లో పెరుగుతున్నది?
   1) ఛోటా నాగపూర్
   2) పూర్వాంచల్ కొండలు
   3) తెరాయి ప్రాంతం
   4) మల్వా పీఠభూమి

సమాధానాలు

1) 3; 2) 2 ; 3) 1; 4) 4; 5) 3.

బహుళ అంశాల్లో వృద్ధి సాధనే లక్ష్యం..

సుస్థిర, విధాన నిర్ణయాల ఫలితంగా సాధించే ఆర్థికాభివృద్ధి ఒక ప్రత్యేక ప్రదేశం లోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తుంది. దీంతో పాటు ఆరోగ్యవంత మైన ఆర్థిక వాతావరణాన్ని కల్పిస్తుంది. ఆర్థికాభివృద్ధిని ఆర్థిక వ్యవస్థలో పరిమాణా త్మక, గుణాత్మక మార్పుగా పేర్కొనవచ్చు. మానవ మూలధనం, మౌలిక సౌకర్యాలు, ప్రాంతీయ పోటీతత్వం, భద్రత, అక్షరా స్యత, ఆరోగ్య ప్రమాణాలు లాంటి బహుళ అంశాల్లో అభివృద్ధి సాధించడం ఆర్థికాభి వృద్ధి ప్రక్రియలో భాగంగా ఉంటుంది.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ

ఆర్థికాభివృద్ధి

ఆర్థికాభివృద్ధి, ఆర్థికవృద్ధి మధ్య స్పష్టమైన వ్యత్యాసాలున్నాయి. ఆర్థిక, సాంఘిక శ్రేయస్సులో భాగంగా ఆర్థికాభివృద్ధి మొదటి దశలో ప్రభుత్వ జోక్యం అవసరమవుతుంది. ఆర్థిక వృద్ధి ప్రక్రియ అనేది మార్కెట్ ఉత్పాదకత, స్థూల దేశీయోత్పత్తి పెరుగుదలకు సంబంధించింది. ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త అమర్త్యసేన్ ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ఆర్థికవృద్ధిని ఒక అంశంగా పేర్కొన్నారు.

ఆర్థికాభివృద్ధి విధానాలు

1. ధరల స్థిరత్వం, అధిక ఉద్యోగిత, సుస్థిర వృద్ధి సాధన మొదలైనవి ప్రభుత్వ ఆర్థిక లక్ష్యాల్లో భాగంగా ఉంటాయి. వీటి సాధనలో ద్రవ్య విధానం, కోశ విధానం, విత్త సంస్థల నియంత్రణ, వాణిజ్యం, పన్నుల విధానం ప్రధాన పాత్ర పోషిస్తాయి.
2. అవస్థాపనా సౌకర్యాలైన హైవేస్, పార్కులు, గృహ వసతి, విద్య తదితర సదుపాయాల కల్పనతో పాటు నేరాలను నిర్మూలించడానికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టడం కూడా ఆర్థికాభివృద్ధి విధానాల్లో భాగం.
3. ఉపాధి కల్పన, శ్రామిక శక్తి అభివృద్ధి, చిన్న వ్యాపారాల అభివృద్ధి, వ్యాపార విస్తరణ, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ చేసుకోవడం, రియల్ ఎస్టేట్ అభివృద్ధి కోసం అవలంబించే విధానాలు ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి.

అంతర్జాతీయ వాణిజ్యం, వినిమయ రేటు అనేవి ఆర్థికాభివృద్ధిలో ప్రధానమైన అంశాలు. కరెన్సీ విలువలు తరచుగా ఒడుదొడుకులకు గురవడం వల్ల ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు వాణిజ్య మిగులు లేదా లోటును ఎదుర్కొంటున్నాయి. ఈ స్థితి ఆర్థికాభివృద్ధిపై ప్రభావం చూపుతోంది. ఆర్థిక కోణంలో చూసినప్పుడు ప్రపంచవ్యాప్తంగా నిర్దిష్ట ప్రదేశానికి ప్రాధాన్యం ఉంది. ఒక దేశం లేదా అందులోని ప్రత్యేక ప్రదేశం కాంపిటీటివ్ అడ్వాంటేజ్‌కు ఒక ముఖ్య సాధనంగా నిలిచిన పరిస్థితులు ఉండటమే దీనికి కారణం. మూడో ప్రపంచ దేశాలు ఆర్థికాభివృద్ధి ప్రక్రియ వేగవంతంపై దృష్టి సారించాయి.

ఒక దేశ స్థూల జాతీయోత్పత్తి అధిక రేటులో పెరిగినప్పటికీ అంటే అధిక ఆర్థికవృద్ధి సాధించినప్పటికీ దాని ఫలితాలు దేశంలో తక్కువ మందికి మాత్రమే అందవచ్చు. ఫలితంగా మిగిలిన ప్రజలు పేదరికంలో ఉంటారు. స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల వల్ల ప్రాంతీయ సమతౌల్య అభివృద్ధి సాధ్యం కాకపోవచ్చు. కొన్ని దేశాల్లో గ్రామీణ – పట్టణ ప్రాంతాలు, వివిధ సామాజిక వర్గాల మధ్య అసమానతలు పెరగవచ్చు. దీంతో ప్రజల ఆదాయంలో వ్యత్యాసాలు అధికమవుతాయి. ఈ కారణంగా అన్ని వర్గాల శ్రేయస్సు మెరుగుపడదు. ఈ విధమైన స్థితిని ఆర్థికాభివృద్ధిగా పరిగణించలేం. ఆదాయ అసమానతల నిర్మూలన; పేదరికం, నిరుద్యోగం తగ్గింపు; విద్య, ఆరోగ్య ప్రమాణాల మెరుగుదల; అవస్థాపనా సౌకర్యాల అభివృద్ధితో పాటు అధిక పారిశ్రామికీకరణ లాంటి అంశాలను ఆర్థికాభివృద్ధిలో భాగంగా పరిగణనలోకి తీసుకుంటారు.

ఆర్థిక వృద్ధి జాతీయోత్పత్తిలో పరిమాణాత్మక మార్పును మాత్రమే తెలుపుతుంది. ఆర్థిక వ్యవస్థలో జాతీయాదాయ పెరుగుదలతో పాటు సంస్థా పూర్వక, సాంకేతిక మార్పులతో కూడిన గుణాత్మక మార్పును ఆర్థికాభివృద్ధి వెల్లడిస్తుంది.

నిర్దిష్ట ప్రాంతం లేదా ఒక దేశంలో సాపేక్ష ఆర్థిక పురోగతిని పరిశీలించడానికి ఆర్థికవేత్తలు అనేక స్థూల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక సూచీలను ఉపయోగించారు. అవి:

1. తలసరి స్థూల దేశీయోత్పత్తి
2. ఆదాయ పంపిణీ
3. అక్షరాస్యత, విద్య
4. ఆరోగ్య సంరక్షణ అందుబాటు
5. సామాజిక భద్రత, పింఛన్లు
6. ఆధునిక రవాణా వ్యవస్థ

గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ ఇండెక్స్ (జీఎన్‌హెచ్‌ఐ)

ఒక దేశ ప్రగతిని కొలవడానికి స్థూల దేశీయోత్పత్తికి ప్రత్యామ్నాయంగా 'గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ ఇండెక్స్'ను తీసుకోవచ్చు. దేశ పురోగతిని అంచనా వేయడంలో జీడీపీ లాంటి ఒకే కొలమానంపై ఆధారపడటానికి బదులుగా జీఎన్‌హెచ్‌ఐని పరిగణనలోకి తీసుకోవడం కొంతవరకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ప్రజల ఆధ్యాత్మిక, భౌతిక, సాంఘిక, పర్యావరణ అంశాలతో పాటు ఆరోగ్యం తదితరాలు ఇమిడి ఉంటాయి. జీఎన్‌హెచ్‌ఐ కొలమానంలో పర్యావరణం ఒక ముఖ్య కారకంగా ఉంటుంది. 'గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ ఇండెక్స్' అనేది ఆర్థిక వ్యవస్థలోని ఆర్థిక ఉత్పత్తి విలువను మాత్రమే కాకుండా నికర పర్యావరణ ప్రభావం; పౌరుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రగతి; ప్రజల మానసిక, భౌతిక ఆరోగ్యం; కార్పొరేట్ల బలం; రాజకీయ వ్యవస్థ మొదలైనవాటి గురించి వెల్లడిస్తుంది. గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ ఇండెక్స్ ఆధారంగా సుస్థిర అభివృద్ధిలో భాగంగా ప్రగతికి సంబంధించిన అన్ని అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తూ ఆర్థికేతర అంశమైన శ్రేయస్సుకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని 'సెంటర్ ఫర్ భూటాన్ స్టడీస్' అభిప్రాయపడింది.

జీఎన్‌హెచ్‌ఐలో ఉండే ముఖ్యమైన అంశాలు (Domains):

1. ఆరోగ్యం
2. పర్యావరణ వైవిధ్యం, సామర్థ్యం
3. మానసిక శ్రేయస్సు
4. సామాజిక ప్రగతి
5. జీవన ప్రమాణాలు
6. కాలం వినియోగం
7. సాంస్కృతిక వైవిధ్యం, సామర్థ్యం
8. సుపరిపాలన 9. విద్య

1972లో జిగ్మే సింఘీ వాంగ్‌చుక్ జీఎన్‌హెచ్ సూచీని ప్రతిపాదించారు. భూటాన్ ప్రగతికి ప్రామాణికంగా స్థూల దేశీయోత్పత్తికి బదులు గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ కొలమానాన్ని ఉపయోగించడం ప్రయోజనకరమని ఆయన సూచించారు. 33 సూచీలను 9 డొమైన్ల కింద విభజించి ఈ సూచీని రూపొందించారు. ఈ ఇండెక్స్‌ను రూపొందించడంలో ఆల్కైరా–ఫోస్టర్ పద్ధతిని వినియోగించారు. అన్ని డొమైన్లకు ఒకేవిధమైన వెయిటేజీ ఇచ్చారు. ప్రతి డొమైన్‌లోనూ లక్షిత సూచీలకు అధిక వెయిటేజీ, సెల్ఫ్ రిపోర్టెడ్ సూచీలకు తక్కువ వెయిటేజీ ఇచ్చారు.

జీఎన్‌హెచ్‌ఐ ప్రధానంగా నాలుగు అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవి:

1. **సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడం**
2. **సాంస్కృతిక విలువలను కాపాడుకోవడం ద్వారా ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం**
3. **సహజ పర్యావరణాన్ని పరిరక్షించడం**
4. **సుపరిపాలన స్థాపన**

'సెంటర్ ఫర్ భూటాన్ స్టడీస్' సర్వేకు అవసరమైన ప్రశ్నావళిని మెరుగుపరుచుకొని గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ సర్వేను మొదటిసారిగా 2007 డిసెంబర్‌లో నిర్వహించింది. సర్వే బడ్జెట్‌లో వ్యయ పరిమితి దృష్ట్యా 12 జిల్లాల్లో మాత్రమే ఈ సర్వే నిర్వహించారు. ఇందులో శాంపుల్ పరిమాణాన్ని 950కి పరిమితం చేశారు.

రెండో సర్వే ఏప్రిల్ 2010లో ప్రారంభమై డిసెంబర్ 2010లో ముగిసింది. అన్ని ప్రాంతాల్లో సర్వే నిర్వహించడం ద్వారా ఇందులో 7142 శాంపుల్స్ తీసుకున్నారు.

మాదిరి ప్రశ్నలు

వృద్ధి - వ్యూహాలు

1. కొనుగోలు శక్తి సమానత సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారెవరు?
ఎ) షుంపీటర్ బి) గుస్తావ్‌కాసల్
సి) మిస్సెస్ జోన్‌రాబిన్‌సన్
డి) మిర్డాల్
2. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత, అల్ప ఉద్యోగిత పక్కపక్కనే ఉంటాయని ఎన్నో ప్రణాళిక డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు?
ఎ) 3 బి) 5 సి) 8 డి) 10
3. మార్కిషియన్ నిరుద్యోగిత (బహిరంగ నిరుద్యోగిత) అనే పదాన్ని ఉపయోగించినవారెవరు?
ఎ) లూయిస్ బి) అమర్త్యసేన్
సి) మాల్థస్ డి) మిస్సెస్ జోన్ రాబిన్‌సన్
4. వృద్ధి – సంక్షేమం మధ్య ఉన్న సంబంధం విషయంలో కింది ఏ అంశాన్ని పరిమితిగా పేర్కొనలేం?
ఎ) అధిక ధరలు బి) జనాభా పెరుగుదల
సి) అధిక శ్రామిక పనిగంటలు
డి) తక్కువ అనుత్పాదక వ్యయం
5. శ్రామిక దోపిడీ లేదా మిగులు విలువ రేటును ఏవిధంగా కనుగొనవచ్చు?
ఎ) మిగులు విలువ ÷ వేతనాలు (చర మూలధనం)
బి) మిగులు విలువ ÷ యంత్రాలపై వ్యయం (స్థిర మూలధనం)
సి) అవకాశ వ్యయం ÷ ద్రవ్య వ్యయం
డి) ఏదీకాదు
6. మార్క్స్ ఆర్థికాభివృద్ధి సిద్ధాంతాన్ని ఏ విధంగా చర్చించవచ్చు?
ఎ) మిగులు విలువ సిద్ధాంతం
బి) మూలధన కల్పన
సి) మూలధన సంక్షోభం డి) పైవన్నీ
7. రోస్టోవ్ అభిప్రాయంలో జాతీయాదాయంలో నికర పెట్టుబడి 10 శాతానికి మించి ఉండే దశ దేన్ని సూచిస్తుంది?
ఎ) సాంప్రదాయ సమాజం
బి) పరిపక్వ దశకు గమనం
సి) ప్లవన దశ
డి) సామూహిక వినియోగం
8. భూమిపై పుట్టే ప్రతి బిడ్డ నరకానికి దారి తీస్తాడు అని ఎవరు పేర్కొన్నారు?
ఎ) రోస్టోవ్ బి) మిర్డాల్
సి) మాల్థస్ డి) ఎవరూ కాదు
9. 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రీసెర్చ్' ఆర్థికాభివృద్ధి సూచీ నిర్మాణంలో కింద పేర్కొన్న ఏ సూచీని పరిగణనలోకి తీసుకోలేదు?
ఎ) విద్యాస్థాయి
బి) సాంకేతిక విజ్ఞానం సి) ఆరోగ్య వృద్ధి
డి) తలసరి స్థూల జాతీయోత్పత్తి
10. గినీ గుణకం విలువ 'ఒకటి' కావడం దేన్ని సూచిస్తుంది?
ఎ) సంపూర్ణ అసమానత్వం
బి) సంపూర్ణ సమానత్వం
సి) సంపద సమానత్వం
డి) తక్కువ నిరుద్యోగం
11. స్థూల దేశీయ పొదుపులో అధిక వాటాను కలిగిన రంగం ఏది?
ఎ) ప్రభుత్వ రంగం
బి) కార్పొరేట్ రంగం
సి) గృహ రంగం డి) విదేశీ వాణిజ్యం
12. హారడ్–డోమార్ ఆర్థికాభివృద్ధి నమూనాలో మూలధన కల్పన కింది ఏ దశను కలిగి ఉంటుంది?
ఎ) నిజ పొదుపు స్థాయిలో పెరుగుదల
బి) పరపతి సంస్థల ద్వారా పొదుపు సమీకరించడం
సి) పొదుపు మొత్తాన్ని పెట్టుబడిగా మార్చడం డి) పైవన్నీ
13. ప్రచ్ఛన్న నిరుద్యోగితపై అంచనాలను రూపొందించినవారు?
ఎ) శకుంతల మెహ్రా
బి) అమర్త్యసేన్
సి) మార్షల్ డి) జె.బి. సే
14. మార్కెట్ వ్యవస్థ ద్వారా అభివృద్ధి చెందిన దేశాలేవి?
ఎ) మొదటి ప్రపంచ దేశాలు
బి) రెండో ప్రపంచ దేశాలు
సి) మూడో ప్రపంచ దేశాలు
డి) నాలుగో ప్రపంచ దేశాలు
15. 'గ్రామీణ ప్రాంతాల్లోని ప్రచ్ఛన్న నిరుద్యోగులను ఇతర రంగాలకు తరలిస్తే జాతీయాదాయం పెరుగుతుంది' అని పేర్కొన్నది?
ఎ) మాల్థస్ బి) రాగ్నార్ నర్క్స్
సి) జె.బి. సే డి) ఆడమ్ స్మిత్
16. వ్యవస్థాపకుల కొరత వల్ల కూడా పెట్టుబడి స్థాయి తక్కువగా ఉంటుందని పేర్కొన్నవారెవరు?
ఎ) షుంపీటర్ బి) రాగ్నార్ నర్క్స్
సి) లెబన్ స్టీన్ డి) డోమార్
17. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడిదారీ వర్గం, కార్మిక వర్గం అనే రెండు వర్గాలుంటాయని పేర్కొన్నవారెవరు?
ఎ) లూయిస్ బి) నెల్సన్
సి) కార్ల్ మార్క్స్ డి) హారడ్

సమాధానాలు

1) బి; 2) ఎ; 3) డి; 4) డి; 5) ఎ; 6) డి; 7) బి; 8) సి; 9) బి; 10) ఎ; 11) సి; 12) డి; 13) ఎ; 14) ఎ; 15) బి; 16) ఎ; 17) సి.

Fire wire is usually used for...



1. The primary job of an operating system is to manage:
a) Commands b) Users
c) Programmes d) Resources
e) Process
2. Short cut key for Page Break in Ms Word?
a) Ctrl + Enterb) Ctrl + B
c) Alt + Enter d) Alt + B
e) None of these
3. What is Cache RAM?
a) Extra memory used for over-flow from your Hard Disk
b) A place to store secret information like passwords
c) It's the same as your Hard Disk Drive
d) Fast memory used for data that is accessed often
e) None of these
4. Fire wire is same as:
a) IEEE 1394 b) 56K Modem
c) Roadrunner d) DVD
e) All of the above
5. What are the limitations of the local user account?
a) Their passwords cannot be synchronized
b) They cannot be used to access resources across domains
c) They do not support the interactive logon process
d) All of the above
e) None of these
6. Which of the following are objects in an access data base?
a) Table, Form
b) Queries, Reports
c) Macros, Modules
d) All the above
e) None of these
7. Changing an existing document is called _____ the document
a) creating b) deleting
c) editing d) adjusting
e) None of these
8. In HTML document the tags:
a) Should be written in upper case
b) Should be written in lower case
c) Should be written in proper case
d) Can be written in both upper case or lower case
e) None of the above
9. The database language that allows you to access or maintain data in a database:
a) DCL b) DML c) DDL
d) DKL e) None of these
10. Which option enables automatic updates in destination documents?
a) Embedding b) Objects
c) Links d) Relationships
e) None of these
11. Which type of template provides a design concept, fonts & colour scheme for presentation?
a) Format b) Design
c) Content d) Normal
e) None of these
12. The two basic types of record access methods are _____ and ______.
a) sequential, random
b) direct, immediate
c) sequential, indexed
d) on-line, real-time
e) None of these
13. In Ms Word by default setting of Line spacing is?
a) 1 b) 1.15 c) 1.5
d) 2 e) 2.5
14. What technology of memory is Cache RAM usually?
a) DRAM b) SRAM
c) Flash d) EEROM
e) FSRAM
15. Fire wire is usually used for:
a) Connecting to the internet
b) Downloading Digital Camera pictures
c) Connecting to the printer
d) Interfacing to a Digital Camcorder
e) All of the above
16. What is the most common type of digital line used in most networks today?
a) 56 kbps b) T1 c) T3
d) E1 e) Asynchronous modems
17. The particular field of a record that uniquely identifies each record is called the
a) Key field b) Primary field
c) Master field d) Order field
e) None of these
18. Why has RAM been named like this?
a) Because it is read and write memory
b) Because it is volatile memory
c) Because any of the locations in chip can directly be selected for storing and retrieving data and instructions
d) Because it is non-volatile memory
e) None of these
19. What is a search engine?
a) A program that searches engines
b) A website that searches anything
c) A hardware component
d) A machinery engine that search data
e) None of these
20. The basic elements of a form or a report are called:
a) Controls b) Objects
c) Windows d) Properties
e) Icons
21. In Word, the mailing list is known as the _________.
a) data sheet b) source
c) data source d) sheet
e) work sheet
22. Gutter margin is _____ in Ms Word.
a) Bottom Margin
b) Top Margin c) Left Margin
d) Binding Margin
e) Right Margin
23. In Ms Word we can create same letter or mail etc., to many people with different address. This option is called?
a) Format painter b) Macro
c) Mail merge d) All of these
e) None of these
24. BIOS is stored in ________
a) DRAM b) SDRAM
c) Flash d) Hard Disk
e) None of these
25. What is USB?
a) A new Hard Disk standard
b) A new CD-ROM specification
c) A high-speed serial connection
d) A high-speed video connection
e) None of these
26. Which of the following is used for dial-up data communications protocols?
a) FTP b) TCP c) SLIP
d) PPP e) ATM
27. The _______ is a device that connects inputs to outputs.
a) Cross point b) Cross bar
c) Modem d) RAM
e) None of these
28. What does v link attribute mean?
a) visited link b) virtual link
c) very good link
d) active link e) None of these
29. Which of the following data type allows alphanumeric characters and special symbols?
a) Text b) Memo
c) Auto number
d) All of the above e) None
30. Which of the following is word processing software?
a) Word Perfect b) Easy Word
c) MS Word
d) All of the above e) None
31. Which is the shortcut key to jump to the first slide of the presentation?
a) Home b) Alt + Home
c) Ctrl + Home d) Shift + Home
e) None of these
32. To increase font size from the Keyboard we use:
a) Alt + C b) Ctrl +Shift+ <
c) Ctrl+Shift+ > d) Ctrl+Pageup
e) None of these
33. What is the use of Track changes in Ms Word?
a) We can accept or Reject Changes doing by others
b) We can protect our file by password
c) We can protect our content from the formatting
d) All of the above e) None
34. Where does the PC store the programs when the power is off?
a) DRAM b) Cache
c) Hard Disk Drive
d) Monitor e) None of these
35. What does DDR stand for?
a) DRAM Double Rate
b) Data DRAM Rate
c) Double Data Rate
d) Double DRAM Rate
e) None of these
36. Translating the data format is the responsibility of which layer of the OSI model?
a) Application b) Physical
c) Data Link
d) Communication
e) Presentation
37. In _____ each packet of a message follows the same path from sender to receiver.
a) Circuit switching
b) Message switching
c) The virtual approach to packet switching
d) The datagram approach to packet switching
e) None of these
38. Data that is copied from an application is stored in the ___
a) Driver b) Terminal
c) Prompt d) Clipboard
e) None of these
39. HTML documents are saved in
a) Special binary format
b) Machine language codes
c) ASCII text
d) All of the above e) None
40. The command centre of access file that appears when you create or open the MS Access database file.
a) Database Window
b) Query Window
c) Design View Window
d) Switchboard e) None

KEY

1) d; 2) a; 3) d; 4) a; 5) d; 6) c; 7) d; 8) d; 9) c; 10) c; 11) b; 12) a; 13) b; 14) b; 15) d; 16) b; 17) a; 18) c; 19) b; 20) a; 21) c; 22) d; 23) c; 24) b; 25) c; 26) d; 27) c; 28) a; 29) a; 30) d; 31) c; 32) c; 33) d; 34) c; 35) c; 36) e; 37) c; 38) d; 39) c; 40) a.

విష్ణుకుండినుల కాలంలో ఏర్పడిన బౌద్ధమత శాఖ?

జైన, బౌద్ధ మతాలు ఏకకాలంలో జన్మించి భారతదేశ చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించాయి. భారతీయ సంస్కృతిలో గణనీయ మార్పులకు కారణమయ్యాయి. భారతీయ ఆధ్యాత్మికతత్వాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడానికి దోహదపడ్డాయి. ఇవి భారతీయ సాహిత్య, శిల్ప కళలను అభివృద్ధి చేశాయి. జైనమతం ఆవిర్భవించిన కాలంలో తెలంగాణలో బృహత్ శిలాయుగ నాగరికత వర్ధిల్లుతోంది. భారతదేశంలో హిందూమతం తర్వాత అతి ప్రాచీన మతం జైనమతమే. దేశంలో చివరగా ఏర్పడింది సిక్కుమతం.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ హిస్టరీ

విష్ణుకుండినులు

పరిపాలనా విధానం

విష్ణుకుండినుల కాలంలో పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని రాష్ట్రాలు, విషయాలుగా విభజించారు. రాష్ట్రానికి అధిపతి రాష్ట్రికుడు, విషయానికి అధిపతి విషయాధిపతి. రాజాజ్ఞలకు లోబడి వీరు పాలన సాగించేవారు. వీరి కాలంలో భూమిని వివర్తనంలో కొలిచేవారు. విష్ణుకుండిన ప్రభువులు వారి వంశాభివృద్ధి కోసం దేవాలయాలు, వేద పండితులకు భూములు, అగ్రహారాలను దానం ఇచ్చేవారు. ముఖ్యంగా విజయయాత్రలకు బయలుదేరేటప్పుడు, యుద్ధ విజయానంతరం, సూర్య, చంద్ర, గ్రహణ సమయాల్లో బ్రాహ్మణులకు భూమి, సువర్ణం, అగ్రహారాలను దానం చేసేవారు. మాధవవర్మ గోదావరి నదిని దాటి తూర్పు తీర ప్రాంతాన్ని జయించే సందర్భంలో చంద్రగ్రహణ నిమిత్తం కున్నూరు గ్రామానికి చెందిన శివవర్మకు భూమిని దానం చేశాడు.

మత విధానం

విష్ణుకుండినుల కాలంలో బౌద్ధమతంలో వజ్రయాన శాఖ కృష్ణానదికి దక్షిణాన ఏర్పడింది. ఈ శాఖ ప్రచారం వల్ల బౌద్ధమతానికి ఉన్న కీర్తి, ప్రతిష్టలు, ప్రజాభిమానం నశించాయి. బౌద్ధులు అహింస పరమ ధర్మంగా భావించేవారు. కానీ ఈ వజ్రయాన శాఖకు చెందిన కొంత మంది వ్యక్తులు శక్తి పూజలు, తాంత్రిక పూజలు, రహస్య కలసాలు, మధుమాంస వినియోగం లాంటివాటిని ఆచరించారు. బౌద్ధ సంఘారామ విహారాలు (విశ్రాంతి మందిరాలు) నీతి బాహ్యమైన చర్యలకు నిలయం అయ్యాయి. దీంతో బౌద్ధమతం క్రమంగా ఆదరణ కోల్పోయింది. ఈ సమయంలో విష్ణుకుండిన పాలకులు బౌద్ధాన్ని ఆదరించి పోషించారు.

ఇక్ష్వాకు వంశం అంతరించిన తర్వాత పల్లవులు ఆంధ్రదేశాన్ని ఆక్రమించి వైదిక మత విస్తరణకు కారణమయ్యారు. బౌద్ధం రాజాదరణ కోల్పోయింది. బౌద్ధ సన్యాసులు ప్రజలను ఆకర్షించడానికి ఊరేగింపులు, సేవలు, పూజలు, ఆరాధనలు ప్రవేశపెట్టినా అంతగా ప్రభావం చూపలేదు. బౌద్ధారామ విహారాలు విలాస గృహాలుగా మారాయి. స్వదేశంలో ఆదరణలేకపోయినా బౌద్ధమతం ఖండాంతరాల్లో వ్యాపించింది.

విష్ణుకుండినుల్లో మొదటి మాధవవర్మ, మొదటి గోవిందుడు బౌద్ధమతాన్ని ఆదరించారు. 'ఇంద్రపాలనగర' తామ్ర శాసనాల ద్వారా విష్ణుకుండినులు బౌద్ధమతం అనుసరించారని తెలుస్తోంది. గోవిందవర్మ బౌద్ధాన్ని ఆదరించాడని, బౌద్ధ సంఘాలకు అగ్రహారాలు ఇచ్చాడని, తన పట్టమహిషి మహాదేవి పేరుతో 'విహారం' నిర్మించాడని ఈ శాసనాల్లో పేర్కొన్నారు.

శైవం: రెండో మాధవ వర్మ బలపరాక్రమ సంపన్నుడు. ఇతడు మొదట బౌద్ధ మతాన్ని అనుసరించాడు. వాకాటక మహాదేవిని వివాహం చేసుకున్న తర్వాత వైదిక మతాన్ని స్వీకరించాడు. కీసరలో రామలింగేశ్వరాలయం నిర్మించాడు. యజ్ఞ యాగాదులు నిర్వహించాడు. విష్ణుకుండినుల కాలంలో శైవ మతానికి మంచి ఆదరణ లభించింది. వీరి కాలంలో కీసర, కోటప్పకొండ, ఇంద్రపాలనగరం తదితర ప్రాంతాల్లో శైవ దేవాలయాలు నిర్మించారు. ముఖ్యంగా శ్రీశైల మల్లికార్జునుడిని ఎక్కువగా ఆరాధించారు.

జైనం: విష్ణుకుండినుల కాలంలో జైనమతం క్షీణ దశలో ఉంది. జైనుల్లో దిగంబరులు, శ్వేతాంబరులు అని రెండు వర్గాలు ఉండేవి. తెలంగాణలో జైనమతం క్షీణించడానికి 'కాపాలిక' జైనులు కారకులు. పల్లవులు వైదిక మతాన్ని ఉద్ధరించి జైన మతానికి నీడ లేకుండా చేశారు. జైనాలయాలు, బౌద్ధరామ విహారాలు రాజుల ప్రోత్సాహంతో శైవక్షేత్రాలుగా రూపుదిద్దుకున్నాయి.

విద్య, సాహిత్యం

విష్ణుకుండినులు మొదట 'ప్రాకృత' భాషను ఆదరించారు. గోవిందుడు తన పాలనా కాలంలో సంస్కృతాన్ని రాజభాషగా ప్రవేశపెట్టాడు. విక్రమేంద్ర భట్టారక వర్మ మహాకవి, పండిత పోషకుడు. విష్ణుకుండినులు సంస్కృతాంధ్ర భాషలను ప్రోత్సహించారు. తెలుగులో చంధోగ్రంథం 'జనాశ్రయచ్ఛందో విచ్ఛిత్తి' వీరి కాలంలోనే వెలువడింది.

'ఘటికలు' పేరుతో బ్రాహ్మణ విద్యాసంస్థలను ప్రారంభించారు. ఈ కాలం నాటి ప్రసిద్ధ విద్యాకేంద్రం 'ఘటికేశ్వర్'. ఈ విద్యాకేంద్రాన్ని ఇంద్రభట్టారక వర్మ స్థాపించాడు. గోవిందరాజు విహార (చైతన్యపురి) శాసనంలో ప్రాకృత భాషను ఉపయోగించారు. వీరి శాసనాల్లో తెలంగాణా పదాలు కనిపిస్తాయి.

బౌద్ధ పండితుల్లో 'దశబలబలి' సర్వశాస్త్ర పారంగతుడని గోవింద వర్మ వేయించిన ఇంద్రపాలనగర తామ్రశాసనంలో పేర్కొన్నారు.

జనాశ్రయచ్ఛందో విచ్ఛిత్తి: ఇది శాస్త్ర గ్రంథం. తెలంగాణ తొలి లక్షణ గ్రంథం ఇదే. కానీ ఇది అసంపూర్ణంగా ఉంది. అవతారిక పద్యాలు లేవు. దీన్ని 'గుణస్వామి' రచించి మాధవవర్మ పేరుతో ప్రకటించినట్లుగా చరిత్రకారులు భావిస్తున్నారు. జనాశ్రయుని కాలంలో వ్యాప్తిలో ఉన్న కవితలకు, పద్యాలకు వివరణ గ్రంథం ఇది. మాధవవర్మకు తప్ప ఆ కాలంలో ఏ రాజుకు 'జనాశ్రయ' అనే బిరుదు లేదు. ఈ గ్రంథంలోని ముఖ్యాంశాలు.

1) వివిధ జాతుల పద్యాలున్నాయి.
2) శీర్షికను ఏడు విధాలుగా పేర్కొన్నారు.
3) శీర్షిక అంటే 'సీసం'. పద్యాంతంలో 'గీత' పద్యం ఉంది.
4) 'ద్విపద', 'త్రిపదలు' కూడా ఉన్నాయి.

న్యాయపాలన

మాధవవర్మ వేయించిన 'పాలమూరు' శాసనంలో న్యాయపాలనకు సంబంధించిన ప్రస్తావన ఉంది. న్యాయ శాస్త్రాలను అధ్యయనం చేసి దివ్య మార్గాలను అనుసరించిన విష్ణుకుండిన రాజు మూడో మాధవవర్మ. రాజే న్యాయపాలనకు 'అత్యున్నత అధికారి'.

శిల్పకళ

ఉండవల్లి గుహాలయాలు: ఇవి నాలుగు అంతస్తుల్లో ఉన్నాయి. వీటిని గోవిందవర్మ నిర్మించాడు. ఇందులో మొత్తం 64 గుహలు ఉన్నాయి. మొదటి అంతస్తులో త్రిమూర్తుల విగ్రహాలు ఉన్నాయి. రెండో అంతస్తులో 'అనంతశయన' విష్ణువు దేవాలయం, మూడో అంతస్తులో 'త్రికూట ఆలయం' ఉన్నాయి. నాలుగో అంతస్తులో సన్యాసుల విశ్రాంతి మందిరాలు ఉన్నాయి. ఈ గుహల్లో 'పూర్ణకుంభం' ఉంది.

భైరవ కొండ: ఇది ఎనిమిది గుహలతో కూడిన సముదాయం. దీన్ని శివుడికి అంకితం చేశారు. ఇందులో కుంభ శీర్షం ఉన్న సింహపాద స్తంభాలు ఉన్నాయి.

విష్ణుకుండినుల కాలంలో నూతన వాస్తుశిల్ప రీతి వృద్ధి చెందింది. ఉండవల్లి, మొగల్రాజపురం, ఇంద్రకీలాద్రి (విజయవాడ), అక్కన్న, మాదన్న గుహలు, భైరవకొండ గుహల్లో వాస్తు, శిల్పకళకు సంబంధించిన ఆధారాలు లభించాయి. 2015 మే 6న నల్గొండ జిల్లాలోని ఇంద్రపాలనగరంలో ప్రాచీన కాలం నాటి బుద్ధుడి శిల్పకళకు చెందిన విగ్రహాలు బయటపడ్డాయి. ఇవి 2000 ఏళ్ల కిందటివిగా చరిత్రకారులు భావిస్తున్నారు..

తెలంగాణలో జైనమత అభివృద్ధి..

జైనంలో నాలుగు ప్రధాన సిద్ధాంతాలను 24వ తీర్థంకరుడైన పార్శ్వనాథుడు ప్రవేశపెట్టాడు. అవి.. అహింస, అసత్య, ఆస్తేయం (దొంగతనం చేయరాదు), అపరిగ్రహం (ఆస్తిపాస్తులు ఉండకూడదు). క్రీ.పూ. 6వ శతాబ్దంలో వర్ధమానుడు బ్రహ్మచర్యం అనే అయిదో సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టాడు. ఆ తర్వాత ఇతడు మహావీరుడిగా మారాడు. వర్ధమానుడు ఉత్తరభారతదేశంలో జైనమతాన్ని స్థాపించాడు. ఇది కుల వ్యవస్థ, యజ్ఞయాగాదులు, బలి, హింసలతో కూడిన వైదిక మతాన్ని ఖండించి, శాంతి, అహింస, సర్వసమానత్వాన్ని బోధించింది.

ఇటీవల జరుగుతున్న పరిశోధనల ఆధారంగా అతి ప్రాచీన కాలం నుంచే తెలంగాణలో జైనమతం ఉన్నట్లు తెలుస్తోంది. మహావీరుడి తండ్రి కళింగరాజుకు మిత్రుడని, అతడి ఆహ్వానం మేరకు మహావీరుడు కళింగ రాజధాని బాదలపురం (నేటి భద్రాచలం) సందర్శించాడని, ఆ సందర్భంలోనే జైనమతం తెలంగాణలోకి ప్రవేశించిందని చరిత్రకారులు భావిస్తున్నారు. 10వ జైన తీర్థంకరుడైన సీతలనాథుడు భద్రాచలవాసిగా గుర్తించారు. అంటే మహావీరుడి కంటే కొన్ని వందల ఏళ్ల కిందటే తెలంగాణలో జైనమతం ఉందని విశ్లేషకుల అభిప్రాయం. మహావీరుడు భద్రాచలాన్ని సందర్శించినట్లుగా 'ఎర్లీ హిస్టరీ ఆఫ్ దెక్కన్ అండ్ ప్రాబ్లమ్స్' గ్రంథంలో ఆధారాలు ఉన్నాయి.

నైనసేనుడు రాసిన 'ధర్మామృతం' కావ్యంలో, హరిసేనుడు రాసిన బృహత్కథాకోశం గ్రంథంలో తెలంగాణలో జైనం, బౌద్ధం రెండూ వ్యాప్తి చెందాయని పేర్కొన్నారు. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మహాపద్మనందుడు (రెండో పరశురాముడిగా ప్రసిద్ధి) తెలంగాణ ప్రాంతాన్ని మగధ రాజ్యంలో విలీనం చేశాడు. ఇతడు జైన మతస్థుడు. భారతదేశాన్ని సందర్శించిన తొలి గ్రీకు రాయబారి. మెగస్తనీస్ తన రచనల్లో తెలంగాణ ప్రాంతంలో నగ్న జైన సన్యాసులను ఎంతో మందిని చూశానని పేర్కొన్నాడు. మెగస్తనీస్ గ్రంథాన్ని ఆంగ్లంలోకి అనువదించిన 'మాక్ క్రిండాల్' ద్వారా ఈ విషయం తెలిసింది.

మహాపద్మనందుడు తెలంగాణలోని సీతలనాథుని విగ్రహాన్ని మగధకు తరలించాడు. తర్వాత కళింగరాజు ఖారవేలుడు పాటలీపుత్రంపై దండెత్తి సీతలనాథుని విగ్రహాన్ని తిరిగి తెచ్చి ఆయనకు జైన దేవాలయం నిర్మించాడని 'ది హిస్టరీ అండ్ ఇన్‌స్క్రిప్షన్స్ ఆఫ్ ది శాతవాహనాస్' గ్రంథంలో ఉంది.

తొలి శాతవాహనులు జైనమతాన్ని ఆదరించారు. శ్రీముఖుడు జైనమతాన్ని స్వీకరించినట్లుగా కాలకసూరి 'తంత్ర' అనే జైన గ్రంథంలో పేర్కొన్నాడు.

తెలంగాణలో ముఖ్యమైన జైన కేంద్రాలు

1. **కొలనుపాక (నల్గొండ జిల్లా)**
2. **మునులగుట్ట (కరీంనగర్)**
3. **బోధన్ (నిజామాబాద్)**

తెలంగాణలో వేములవాడ, ముదిగొండ చాళుక్య రాజుల కాలంలో, తొలి కాకతీయుల కాలంలోనూ జైనమతం వర్ధిల్లింది. వేములవాడ చాళుక్యులు జైన పండితులను పోషించారు. రాష్ట్రకూట రాజు మూడో కృష్ణుడి ఆస్థానానికి తెలంగాణ నుంచి కొంతమంది కవులు వలస వెళ్లారు. 'శాంతిపురాణం' గ్రంథాన్ని రచించిన 'పొన్న' మూడో కృష్ణుడి ఆస్థానంలో ఉన్నాడు. వేమలవాడ రాజైన రెండో హరికేసరి కన్నడంలో ప్రసిద్ధ కవి అయిన 'పంప'ను పోషించాడు. ఇతడు రాష్ట్రకూట రాజు ధ్రువుడి ఆస్థానంలోకి వలస వెళ్లాడు. పంప కన్నడంలో జైనభారతం రచించాడు. తర్వాతి కాలంలో జైనమతం బాగా ప్రజాదరణ పొందింది. పటాన్‌చెరువులో 500 జైన బసదులు (జైన విశ్రాంతి మందిరాలు), విగ్రహాలు ఉన్నాయి. ఈ విగ్రహాలను హైదరాబాద్ మ్యూజియంలో భద్రపరిచారు. పశ్చిమ చాళుక్య రాజులు కూడా జైనమతాన్ని పోషించారు. బోధన్, కొనకొండ్ల జైన తీర్థాలుగా వర్ధిల్లాయి. తొలి కాకతీయ రాజులు జైనమతాన్ని అవలంబించారు. హన్మకొండ జైనమతానికి కేంద్రమైంది. రుద్రుడి కాలం నుంచి జైనులకు వ్యతిరేకంగా ప్రచారం జరిగింది. చివరి కాకతీయ రాజైన రెండో ప్రతాపరుద్రుడు హన్మకొండను జైనులకు కేంద్రంగా మార్చాడు. చివరికి ఇస్లాం మత వ్యాప్తితో తెలంగాణలో జైనం తన ఉనికిని కోల్పోయింది.

సతతం.. హరితం.. జీవం!!

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

భూగోళశాస్త్రం

భారతదేశ అటవీ సంపద

భారతదేశ సహజ ఉద్భిజ్జ సంపద ఎంతో వైవిధ్యభరితంగా ఉంటుంది. వివిధ శీతోష్ణస్థితులు, నైసర్గిక స్వరూపం దీనికి కారణం. దట్టమైన అరణ్యాలు మొదలుకొని చిట్టడవులు, పొదలు, తుప్పలు కూడా భారతదేశంలో కనిపిస్తాయి. ఉష్ణమండల అరణ్యాలే కాకుండా సమశీతోష్ణ, ఆల్పైన్ అరణ్యాలు కూడా భారతదేశంలో పెరుగుతున్నాయి. హిమాలయ ప్రాంతం మినహాయిస్తే భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో పెరిగే అరణ్య జాతులు ఆయా ప్రాంతాలు పొందే వర్షపాతంపై ఆధారపడి ఉంటాయి. అత్యధిక వర్షపాతం పొందే ప్రాంతాల్లో సతతహరిత అరణ్యాలు పెరుగుతాయి. అత్యల్ప వర్షపాత ప్రాంతాల్లో పొదలు, తుప్పలు మాత్రమే ఉంటాయి. హిమాలయాల్లో ఎత్తును బట్టి అరణ్యాల జాతులు మారతాయి. ఎక్కువ ఎత్తులో కోనిఫెరస్ అరణ్యాలు, ఆల్పైన్ వృక్షజాతులు దర్శనమిస్తాయి.

సతత హరిత అరణ్యాలు

అత్యధిక వర్షపాతాన్ని పొందే మలబార్ తీరం, కేరళ, కర్ణాటకలోని పశ్చిమ కనుమల్లోని పశ్చిమ వాలులు, అండమాన్–నికోబార్, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల్లోని ఆయనరేఖా ప్రాంతాల్లో సతతహరితారణ్యాలు విస్తరించి ఉన్నాయి. ఈ అరణ్యాల్లో మహాగని, ఎబోని, రోజ్‌వుడ్ ముఖ్య వృక్షజాతులు. ప్రవేశసౌలభ్యత లేకపోవటంతో ఈ అరణ్యాల్లో వాణిజ్య కలపను ఉత్పత్తి చేయటం కష్టం. ఈ అరణ్యాలు విస్తారమైన జీవవైవిధ్యాన్ని కలిగి ఉన్నాయి. ఈ కోవకు చెందిన కేరళలోని సైలెంట్‌వ్యాలీ ప్రాంతంలో సింహపుతోక లాంటి అందమైన కోతుల జాతి నివసిస్తోంది. పశ్చిమ కనుమల్లోని ఈ అరణ్య ప్రాంతాన్ని ప్రపంచంలోని 14 జీవ వైవిధ్య మండలాల్లో ఒకటిగా గుర్తించారు. అధిక వర్షపాతాన్ని పొందే తెరాయి ప్రాంతం, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, ఈశాన్య భారతంలోని కొండ ప్రాంతాల్లో ఆర్ద్ర ఆకురాల్చే అడవులు విస్తరించి ఉన్నాయి. వీటిని 'రుతుపవన అరణ్యాలు'గా పిలుస్తారు. టేకు, సాల్, గుర్జన్, మహూబా ముఖ్యమైన వృక్షజాతులు. వెదురు, సబాయి, సలాయి గడ్డిజాతులు కూడా ఈ అరణ్యాల్లో పెరుగుతాయి. దేశంలో వాణిజ్య కలపను ఉత్పత్తి చేసే ముఖ్యమైన అరణ్యాలు ఇవి.

60–100 సెం.మీ. మధ్యస్థ వర్షపాతాన్ని పొందే ప్రాంతాల్లో అనార్ద్ర ఆకురాల్చే అరణ్యాలు పెరుగుతున్నాయి. ఈ అరణ్యాల్లో టేకు, మద్ది, అడవిచింత, అడవి వేప ముఖ్య వృక్షజాతులు ఇక్కడ పెరుగుతాయి. వెదురు కూడా విస్తారంగా లభిస్తుంది. ఇవి పశ్చిమ మధ్యప్రదేశ్, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లోని నల్లమలై, ఎర్రమలై కొండ ప్రాంతాల్లో విస్తరించాయి. వ్యవసాయం విస్తరించడంతో ఈ అరణ్యాలు ఎక్కువగా కుచించుకపోతున్నాయి. ఈ అరణ్యాల్లో వాణిజ్య కలప ఉత్పాదకత తక్కువ.

చిట్టడవులు

చిట్టడవులు 40–60 సెం.మీ. అల్ప వర్షపాతాన్ని పొందే సహ్యాద్రి కొండల వర్షచ్ఛాయా ప్రాంతం, వాయవ్య భారతదేశంలో పెరుగుతాయి. పశ్చిమ తెలంగాణ, రాయలసీమ, ఉత్తర కర్ణాటక, మరత్వాడా, పంజాబ్, హర్యానా, ఉత్తర రాజస్థాన్ ప్రాంతాల్లో ఈ అరణ్యాలు విస్తరించి ఉన్నాయి. ముళ్లతో కూడిన తుమ్మ లాంటి అకేషియా జాతికి చెందిన తక్కువ ఎత్తు వృక్షజాతులు మాత్రమే ఇక్కడ ఉంటాయి. ఈ అరణ్యాల్లో వంటచెరకు మాత్రమే ఉత్పత్తి అవుతుంది. వాణిజ్య కలప లభించదు.

అత్యల్ప వర్షపాతాన్ని పొందే ఉత్తర గుజరాత్(కచ్), పశ్చిమ రాజస్థాన్(థార్ ఎడారి) ప్రాంతాల్లో వృక్షాలు పెరగటానికి కావలసిన తేమ లభించదు. శుష్క, అధిక ఉష్ణోగ్రతలను తట్టుకోగలిగే మెగాథర్మ్, జెరోఫైట్ తరానికి చెందిన కాక్టస్‌లాంటి పొదలు, తుప్పలు మాత్రమే పెరుగుతాయి. ద్వీపకల్ప భారతదేశంలోని పర్వత శిఖర భాగాల్లో ఉప ఆయనరేఖ అనార్ద్ర సతతహరిత అరణ్యాలు పెరుగుతాయి. మధ్యప్రదేశ్‌లోని మహదేవ కొండలు, అమర్‌కాంత్ ప్రాంతం, కేరళలోని పళని కొండలు, తమిళనాడులోని నీలగిరి, అన్నామలై కొండలు, కర్ణాటకలోని కూర్గ్ ప్రాంతాల్లోని అరణ్యాలు ఈ కోవకు చెందుతాయి. దక్షిణ భారతదేశంలో వీటిని 'షోలా' అరణ్యాలు అని పిలుస్తారు. ఇందులో యూకలిప్టస్, ఓక్, చెస్ట్‌నట్, మాపుల్ ముఖ్య వృక్షజాతులు.

ఎత్తును బట్టి వృక్ష జాతులు

హిమాలయ పర్వతాల్లో 2000 మీ. ఎత్తులో సమశీతోష్ణ మండల జాతులైన ఓక్, చెస్ట్‌నట్, వాల్‌నట్, మాపుల్, బీచ్ లాంటి వృక్షాలు ఉంటాయి. సుమారు 3000–3500 మీటర్ల ఎత్తులో కోనిఫెరస్ జాతికి చెందిన పైన్, ఫర్, స్ప్రూస్, సెడార్‌లాంటి వృక్షాలతో కూడిన టైగా అరణ్యాలు పెరుగుతాయి. 4500 మీటర్ల ఎత్తులో విల్లో జాతి వృక్షాలు, రోడోడెండ్రాన్ జాతికి చెందిన పుష్పజాతులు, పచ్చిక బయళ్లు విస్తారంగా పెరుగుతాయి. ఈ ప్రాంతం సహజసిద్ధ ఉద్యానవనంగా కనిపిస్తుంది.

మడ అడవులు

తీర ప్రాంతాల్లోని నదీ ముఖద్వారాలు, డెల్టాలు, ఉప్పునీటి కయ్యల వద్ద ప్రత్యేక రకమైన అరణ్యాలు పెరుగుతాయి. వీటిని 'మడ అడవులు' లేదా 'మాన్‌గ్రూవ్ అరణ్యాలు'గా పిలుస్తారు. లవణీయతను తట్టుకొని నీటిలో తేలియాడే వృక్షజాతులు ఇక్కడ పెరుగుతాయి. సుందరి, రైజోఫెరా, సూల్పాకేన్ మొదలైనవి ముఖ్య వృక్షజాతులు. ఈ మడ అడవులు సముద్ర ఉప్పునీరు తీరమైదానాల్లోని వ్యవసాయ భూముల్లోకి ప్రవేశించకుండా నిరోధిస్తాయి. ఎత్తయిన వేలా తరంగాలు, సునామీ తరంగాలు, చక్రవాతాలు తీరాన్ని దాటేటప్పుడు తీర ప్రాంతాల్లో ఎక్కువ నష్టం జరగకుండా ఈ అరణ్యాలు అడ్డుకుంటాయి. ఇవి జీవ వైవిధ్యానికి కూడా ప్రసిద్ధి. ఇటీవలి కాలంలో పర్యాటక కేంద్రాలు (రిసార్టులు, హోటల్స్) ఏర్పరచటానికి, వ్యవసాయాన్ని విస్తరించటానికి మడ అడవులను విచక్షణారహితంగా నరికివేస్తున్నారు.

అందువల్ల భారత ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన మాన్‌గ్రూ ప్రాంతాలను రక్షిత మండలాలుగా ప్రకటించింది. అందులో ముఖ్యమైనవి సుందరవనాలు (పశ్చిమ బెంగాల్), భిత్తర్ కనికా (ఒడిశా), కొరింగ(ఆంధ్రప్రదేశ్), పిచ్చవరం, పాయింట్ కాలిమోర్(తమిళనాడు), వెంబనాడు(కేరళ), కొండాపూర్ (కర్ణాటక), అచ్రా (మహారాష్ట్ర). భారతదేశంలో సగటున 23 శాతం భౌగోళిక ప్రాంతంలో మాత్రమే అరణ్యాలు విస్తరించి ఉన్నాయి.

ఇందులో 16 శాతం మాత్రమే దట్టమైన అరణ్యాల కోవకు చెందుతాయి. భౌగోళిక ప్రాంతంలో కనీసం 33 శాతం అరణ్యాలు ఉండాలని జాతీయ అటవీ విధానం నిర్దేశిస్తోంది. కొండలు ఎత్తయిన పీఠభూముల్లో కనీసం 60 శాతం, మైదాన ప్రాంతాల్లో కనీసం 20 శాతం అరణ్యాలు ఉండాలని కూడా జాతీయ అటవీ విధానం సూచిస్తోంది. కేవలం ఈశాన్య భారతదేశం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్, అండమాన్–నికోబార్ అరణ్య ప్రాంతాలు మాత్రమే జాతీయ అటవీ విధాన లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయి. ముఖ్యంగా ఉత్తరభారత మైదాన ప్రాంతాల్లో అరణ్యాల శాతం 10 కంటే తక్కువగా ఉంది.

పర్యావరణాన్ని పరిరక్షించటానికి భారత ప్రభుత్వం కొన్ని అరణ్య ప్రాంతాలను జాతీయ ఉద్యానవనాలు, అభయారణ్యాలు, జీవావరణ మండలాలుగా ప్రకటించింది. దండేలి, భద్ర (కర్ణాటక) పెంచ్(మహారాష్ట్ర) బోరి, సాత్పుర (మధ్యప్రదేశ్), పాకీబామేరా (అరుణాచల్ ప్రదేశ్) అరణ్య ప్రాంతాలను 'పులుల అభయారణ్యాలు'గా భారత ప్రభుత్వం ప్రకటించింది. దీంతో 1973లో ప్రారంభించిన ప్రాజెక్టు టైగర్ పథకం కింద స్థాపించిన పులుల అభయారణ్యాల సంఖ్య 29కి చేరింది. 'మ్యాన్ అండ్ బయోస్పియర్' పథకం కింద ఇప్పటి వరకు 14 రక్షిత జీవావరణ మండలాలను ఏర్పరిచారు. **అవి..**

రక్షిత జీవావరణ మండలం	రాష్ట్రం (ఉనికి)
1. అచనాకర్–అమర్‌కాంతక్	మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్
2. అగస్త్యమలై	కేరళ
3. దేహాంగ్–దిబాంగ్	అరుణాచల్ ప్రదేశ్
4. దిబ్రూ–సాయికోవా	అసోం
5. గ్రేట్ నికోబార్	అండమాన్–నికోబార్
6. మన్నార్ సింధు శాఖ	తమిళనాడు
7. కాంచనజంగ	సిక్కిం
8. మానస్	అసోం
9. నందాదేవి	ఉత్తరాంచల్
10. నీలగిరి	కేరళ, తమిళనాడు, కర్ణాటక
11. నాక్రిక్	మేఘాలయ
12. పచ్‌మాడి	మధ్యప్రదేశ్
13. సిమ్లిపాల్	ఒడిశా
14. సుందరవనాలు	పశ్చిమ బెంగాల్

అరణ్య సంపద.. జీవవైవిధ్యత, పర్యావరణానికి సంబంధించిన అంశం కావటంతో ప్రతి పోటీ పరీక్షలో ఈ అంశానికి సంబంధించి ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటాయి. ప్రశ్నలు సాధారణంగా కింది ఉప అంశాల నుంచి ఇచ్చే అవకాశం ఉంది.

- అరణ్యాల రకాలు – విస్తరణ
- అరణ్యాలు – ప్రధాన వృక్ష జాతులు
- జాతీయ ఉద్యానవనాలు, వన్య, మృగ సంరక్షణా కేంద్రాలు – ఉనికి, సంరక్షణ పొందుతున్న జంతుజాలం.
- జీవావరణ మండలాలు – ఉనికి
- పరిరక్షణ చట్టాలు – ఇతర చర్యలు

సాధారణంగా విద్యార్థులు భారతదేశంలో అరణ్యాలు అంశాల్లో అత్యధిక, అత్యల్ప శాతం అడవులు విస్తరించిన రాష్ట్రాలను, దేశంలో సగటు అరణ్య శాతాన్ని గుర్తుంచుకోవటంలో తమ ప్రిపరేషన్ ముగిసిందని భావిస్తుంటారు. కానీ విద్యార్థులను వడపోతకు అవసరమైన ఎగ్జామినర్స్ అనేక ఇతర కొత్త ఉప అంశాల మీద కొత్త తరహా ప్రశ్నలు రూపొందిస్తున్నారు. ఒక్కోసారి రాష్ట్రాలవారీగా అరణ్యశాతం విస్తరణ అంశంలోనే భిన్నంగా ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.

ఉదాహరణకు:

1. ఈశాన్య భారతదేశంలో అత్యధిక శాతం అరణ్య ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) మేఘాలయ 2) మిజోరాం
   3) నాగాలాండ్ 4) మణిపూర్
2. ఈశాన్య భారతదేశంలో అత్యల్ప శాతం అరణ్య ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) అసోం 2) త్రిపుర
   3) సిక్కిం 4) అరుణాచల్ ప్రదేశ్
3. దక్షిణ భారతదేశంలో అత్యధిక శాతం అరణ్య ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) తమిళనాడు 2) కర్ణాటక
   3) కేరళ 4) ఆంధ్రప్రదేశ్
4. దక్షిణ భారతదేశంలో అత్యల్ప శాతం అరణ్య ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
   1) తమిళనాడు 2) కర్ణాటక
   3) కేరళ 4) ఆంధ్రప్రదేశ్
5. భారతదేశంలో అరణ్య ప్రాంతం శూన్యంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?
   ఎ) లక్షదీవులు
   బి) డామన్–డయ్యు
   సి) పాండిచ్చేరి డి) ఛండీగఢ్
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, డి 4) ఎ, సి

సమాధానాలు

1) 2; 2) 1; 3) 3; 4) 1; 5) 4.

రాష్ట్రాలవారీగా అరణ్య ప్రాంతాల వివరాలను పరిశీలించేటప్పుడు కేవలం అత్యధిక, అత్యల్ప శాతం అరణ్య ప్రాంతం ఉన్న రాష్ట్రాల వివరాలే కాకుండా, పైన సూచించినట్లు వివిధ కోణాల్లో చదవాలి.

నమూనా ప్రశ్నలు

1. భారతదేశంలో సుమారుగా ఎంత శాతం అరణ్య ప్రాంతాన్ని 'రిజర్వ్ ప్రాంతం'గా గుర్తించారు?
   1) 30 2) 40 3) 50 4) 60
2. భారతదేశంలో అరణ్య ప్రాంతం ప్రధానంగా కింది నైసర్గిక విభాగంలో కేంద్రీకృతమై ఉంది?
   1) హిమాలయాలు
   2) ద్వీపకల్ప కొండలు – పీఠభూములు
   3) పశ్చిమ కనుమలు – పశ్చిమ తీర మైదానాలు
   4) తూర్పు కనుమలు – తూర్పు తీర మైదానాలు
3. శృంగాకార అరణ్యాలు మొత్తం భారతదేశ అరణ్య ప్రాంతంలో ఎంత శాతం వాటాను కలిసి ఉన్నాయి?
   1) 6 2) 15 3) 25 4) 35
4. శృంగాకార అరణ్యాలు భారతదేశంలో ఏ ప్రాంతంలో కేంద్రీకృతమై ఉన్నాయి?
   1) సహ్యాద్రి కొండలు
   2) జార్ఖండ్ 3) ఈశాన్య భారతదేశం
   4) హిమాలయ పర్వతాలు
5. సబాయి, సలాయి గడ్డి ఏ ప్రాంత అరణ్యాల్లో పెరుగుతున్నది?
   1) ఛోటా నాగపూర్
   2) పూర్వాంచల్ కొండలు
   3) తెరాయి ప్రాంతం
   4) మల్వా పీఠభూమి

సమాధానాలు

1) 3; 2) 2 ; 3) 1; 4) 4; 5) 3.

బహుళ అంశాల్లో వృద్ధి సాధనే లక్ష్యం..

సుస్థిర, విధాన నిర్ణయాల ఫలితంగా సాధించే ఆర్థికాభివృద్ధి ఒక ప్రత్యేక ప్రదేశం లోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తుంది. దీంతో పాటు ఆరోగ్యవంత మైన ఆర్థిక వాతావరణాన్ని కల్పిస్తుంది. ఆర్థికాభివృద్ధిని ఆర్థిక వ్యవస్థలో పరిమాణా త్మక, గుణాత్మక మార్పుగా పేర్కొనవచ్చు. మానవ మూలధనం, మౌలిక సౌకర్యాలు, ప్రాంతీయ పోటీతత్వం, భద్రత, అక్షరా స్యత, ఆరోగ్య ప్రమాణాలు లాంటి బహుళ అంశాల్లో అభివృద్ధి సాధించడం ఆర్థికాభి వృద్ధి ప్రక్రియలో భాగంగా ఉంటుంది.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

ఆర్థికాభివృద్ధి

ఆర్థికాభివృద్ధి, ఆర్థికవృద్ధి మధ్య స్పష్టమైన వ్యత్యాసాలున్నాయి. ఆర్థిక, సాంఘిక శ్రేయస్సులో భాగంగా ఆర్థికాభివృద్ధి మొదటి దశలో ప్రభుత్వ జోక్యం అవసరమవుతుంది. ఆర్థిక వృద్ధి ప్రక్రియ అనేది మార్కెట్ ఉత్పాదకత, స్థూల దేశీయోత్పత్తి పెరుగుదలకు సంబంధించింది. ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త అమర్త్యసేన్ ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ఆర్థి కవృద్ధిని ఒక అంశంగా పేర్కొన్నారు.

ఆర్థికాభివృద్ధి విధానాలు

1. ధరల స్థిరత్వం, అధిక ఉద్యోగిత, సుస్థిర వృద్ధి సాధన మొదలైనవి ప్రభుత్వ ఆర్థిక లక్ష్యాల్లో భాగంగా ఉంటాయి. వీటి సాధనలో ద్రవ్య విధానం, కోశ విధానం, విత్త సంస్థల నియం త్రణ, వాణిజ్యం, పన్నుల విధానం ప్రధాన పాత్ర పోషిస్తాయి.
2. అవస్థాపనా సౌకర్యాలైన హైవేస్, పార్కులు, గృహ వసతి, విద్య తదితర సదుపాయాల కల్పనతో పాటు నేరాలను నిర్మూలించడానికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టడం కూడా ఆర్థికాభివృద్ధి విధానాల్లో భాగం.
3. ఉపాధి కల్పన, శ్రామిక శక్తి అభివృద్ధి, చిన్న వ్యాపారాల అభివృద్ధి, వ్యాపార విస్తరణ, సాం కేతిక పరిజ్ఞానం బదిలీ చేసుకోవడం, రియల్ ఎస్టేట్ అభివృద్ధి కోసం అవలంబించే విధా నాలు ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి.

అంతర్జాతీయ వాణిజ్యం, వినిమయ రేటు అనేవి ఆర్థికాభివృద్ధిలో ప్రధానమైన అంశాలు. కరెన్సీ విలువలు తరచుగా ఒడుదొడుకులకు గుర వడం వల్ల ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు వాణిజ్య మిగులు లేదా లోటును ఎదుర్కొంటు న్నాయి. ఈ స్థితి ఆర్థికాభివృద్ధిపై ప్రభావం చూపు తోంది. ఆర్థిక కోణంలో చూసినప్పుడు ప్రపం చవ్యాప్తంగా నిర్దిష్ట ప్రదేశానికి ప్రాధాన్యం ఉంది. ఒక దేశం లేదా అందులోని ప్రత్యేక ప్రదేశం కాంపిటీ టివ్ అడ్వాంటేజ్‌కు ఒక ముఖ్య సాధనంగా నిలిచిన పరిస్థితులు ఉండటమే దీనికి కారణం. మూడో ప్రపంచ దేశాలు ఆర్థికాభివృద్ధి ప్రక్రియ వేగవంతం పై దృష్టి సారించాయి.

ఒక దేశ స్థూల జాతీయోత్పత్తి అధిక రేటులో పెరిగినప్పటికీ అంటే అధిక ఆర్థికవృద్ధి సాధిం చినప్పటికీ దాని ఫలితాలు దేశంలో తక్కువ మందికి మాత్రమే అందవచ్చు. ఫలితంగా మిగిలిన ప్రజలు పేదరికంలో ఉంటారు. స్థూల జాతీయోత్పత్తి పెరు గుదల వల్ల ప్రాంతీయ సమతౌల్య అభివృద్ధి సాధ్యం కాకపోవచ్చు. కొన్ని దేశాల్లో గ్రామీణ – పట్టణ ప్రాం తాలు, వివిధ సామాజిక వర్గాల మధ్య అసమాన తలు పెరగవచ్చు. దీంతో ప్రజల ఆదాయంలో వ్యత్యాసాలు అధికమవుతాయి. ఈ కారణంగా అన్ని వర్గాల శ్రేయస్సు మెరుగుపడదు. ఈ విధమైన స్థితిని ఆర్థికాభివృద్ధిగా పరిగణించలేం. ఆదాయ అసమాన తల నిర్మూలన; పేదరికం, నిరుద్యోగం తగ్గింపు; విద్య, ఆరోగ్య ప్రమాణాల మెరుగుదల; అవస్థా పనా సౌకర్యాల అభివృద్ధితో పాటు అధిక పారిశ్రామి కీకరణ లాంటి అంశాలను ఆర్థికాభివృద్ధిలో భాగంగా పరిగణనలోకి తీసుకుంటారు.

ఆర్థిక వృద్ధి జాతీయోత్పత్తిలో పరిమాణాత్మక మార్పును మాత్రమే తెలుపుతుంది. ఆర్థిక వ్యవస్థలో జాతీయాదాయ పెరుగుదలతో పాటు సంస్థా పూర్వక, సాంకేతిక మార్పులతో కూడిన గుణాత్మక మార్పును ఆర్థికాభివృద్ధి వెల్లడిస్తుంది.

నిర్దిష్ట ప్రాంతం లేదా ఒక దేశంలో సాపేక్ష ఆర్థిక పురోగతిని పరిశీలించడానికి ఆర్థికవేత్తలు అనేక స్థూల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక సూచీలను ఉపయోగించారు. **అవి:**

1. తలసరి స్థూల దేశీయోత్పత్తి
2. ఆదాయ పంపిణీ
3. అక్షరాస్యత, విద్య
4. ఆరోగ్య సంరక్షణ అందుబాటు
5. సామాజిక భద్రత, పింఛన్లు
6. ఆధునిక రవాణా వ్యవస్థ

గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ ఇండెక్స్ (జీఎన్‌హెచ్‌ఐ)

ఒక దేశ ప్రగతిని కొలవడానికి స్థూల దేశీయో త్పత్తికి ప్రత్యామ్నాయంగా 'గ్రాస్ నేషనల్ హ్యాపీ నెస్ ఇండెక్స్'ను తీసుకోవచ్చు. దేశ పురోగతిని అం చనా వేయడంలో జీడీపీ లాంటి ఒకే కొలమానంపై ఆధారపడటానికి బదులుగా జీఎన్‌హెచ్‌ఐని పరిగణనలోకి తీసుకోవడం కొంతవరకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ప్రజల ఆధ్యాత్మిక, భౌతిక, సాంఘిక, పర్యావరణ అం శాలతో పాటు ఆరోగ్యం తదితరాలు ఇమిడి ఉం టాయి. జీఎన్‌హెచ్‌ఐ కొలమానంలో పర్యావరణం ఒక ముఖ్య కారకంగా ఉంటుంది. 'గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ ఇండెక్స్' అనేది ఆర్థిక వ్యవస్థలోని ఆర్థిక ఉత్పత్తి విలువను మాత్రమే కాకుండా నికర పర్యా వరణ ప్రభావం; పౌరుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రగతి; ప్రజల మానసిక, భౌతిక ఆరోగ్యం; కార్పొ రేట్ల బలం; రాజకీయ వ్యవస్థ మొదలైనవాటి గురిం చి వెల్లడిస్తుంది. గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ ఇండెక్స్ ఆధారంగా సుస్థిర అభివృద్ధిలో భాగంగా ప్రగతికి సంబంధించిన అన్ని అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తూ ఆర్థికేతర అంశమైన శ్రేయస్సుకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని 'సెంటర్ ఫర్ భూటాన్ స్టడీస్' అభిప్రాయపడింది.

జీఎన్‌హెచ్‌ఐలో ఉండే ముఖ్యమైన అంశాలు (Domains):

1. ఆరోగ్యం
2. పర్యావరణ వైవిధ్యం, సామర్థ్యం
3. మానసిక శ్రేయస్సు
4. సామాజిక ప్రగతి
5. జీవన ప్రమాణాలు
6. కాలం వినియోగం
7. సాంస్కృతిక వైవిధ్యం, సామర్థ్యం
8. సుపరిపాలన 9. విద్య

1972లో జిగ్మే సింఘీ వాంగ్‌చుక్ జీఎన్‌హెచ్ సూచీని ప్రతిపాదించారు. భూటాన్ ప్రగతికి ప్రామాణికంగా స్థూల దేశీయోత్పత్తికి బదులు గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ కొలమానాన్ని ఉపయోగిం చడం ప్రయోజనకరమని ఆయన సూచించారు. 33 సూచీలను 9 డొమైన్ల కింద విభజించి ఈ సూచీని రూపొందించారు. ఈ ఇండెక్స్‌ను రూపొందించడం లో ఆల్కైరా–ఫోస్టర్ పద్ధతిని వినియోగించారు. అన్ని డొమైన్లకు ఒకేవిధమైన వెయిటేజీ ఇచ్చారు. ప్రతి డొమైన్‌లోనూ లక్షిత సూచీలకు అధిక వెయిటేజీ, సెల్ఫ్ రిపోర్టెడ్ సూచీలకు తక్కువ వెయిటేజీ ఇచ్చారు.

జీఎన్‌హెచ్‌ఐ ప్రధానంగా నాలుగు అంశాలపై ఆధారపడి ఉంటుంది. **అవి:**

1. **సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడం**
2. **సాంస్కృతిక విలువలను కాపాడుకోవడం ద్వారా ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం**
3. **సహజ పర్యావరణాన్ని పరిరక్షించడం**
4. **సుపరిపాలన స్థాపన**

'సెంటర్ ఫర్ భూటాన్ స్టడీస్' సర్వేకు అవసర మైన ప్రశ్నావళిని మెరుగుపరుచుకొని గ్రాస్ నేష నల్ హ్యాపీనెస్ సర్వేను మొదటిసారిగా 2007 డిసెం బర్‌లో నిర్వహించింది. సర్వే బడ్జెట్‌లో వ్యయ పరి మితి దృష్ట్యా 12 జిల్లాల్లో మాత్రమే ఈ సర్వే నిర్వ హించారు. ఇందులో శాంపుల్ పరిమాణాన్ని 950కి పరిమితం చేశారు.

రెండో సర్వే ఏప్రిల్ 2010లో ప్రారంభమై డిసెంబర్ 2010లో ముగిసింది. అన్ని ప్రాంతాల్లో సర్వే నిర్వహించడం ద్వారా ఇందులో 7142 శాంపు ల్స్ తీసుకున్నారు.

మాదిరి ప్రశ్నలు

వృద్ధి - వ్యూహాలు

1. కొనుగోలు శక్తి సమానత సిద్ధాంతాన్ని ప్రతి పాదించినవారెవరు?
   ఎ) షుంపీటర్ బి) గుస్తావ్‌కాసల్
   సి) మిస్సెస్ జోన్‌రాబిన్‌సన్
   డి) మిర్డాల్
2. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత, అల్ప ఉద్యోగిత పక్కపక్కనే ఉంటాయని ఎన్నో ప్రణాళిక డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు?
   ఎ) 3 బి) 5 సి) 8 డి) 10
3. మార్కిషియన్ నిరుద్యోగిత (బహిరంగ నిరు ద్యోగిత) అనే పదాన్ని ఉపయోగిం చినవారెవరు?
   ఎ) లూయిస్ బి) అమర్త్యసేన్
   సి) మాల్థస్ డి) మిస్సెస్ జోన్ రాబిన్‌సన్
4. వృద్ధి – సంక్షేమం మధ్య ఉన్న సంబంధం విష యంలో కింది ఏ అంశాన్ని పరిమితిగా పేర్కొ నలేం?
   ఎ) అధిక ధరలు బి) జనాభా పెరుగుదల
   సి) అధిక శ్రామిక పనిగంటలు
   డి) తక్కువ అనుత్పాదక వ్యయం
5. శ్రామిక దోపిడీ లేదా మిగులు విలువ రేటును ఏవిధంగా కనుగొనవచ్చు?
   ఎ) మిగులు విలువ ÷ వేతనాలు (చర మూలధనం)
   బి) మిగులు విలువ ÷ యంత్రాలపై వ్యయం (స్థిర మూలధనం)
   సి) అవకాశ వ్యయం ÷ ద్రవ్య వ్యయం
   డి) ఏదీకాదు
6. మార్క్స్ ఆర్థికాభివృద్ధి సిద్ధాంతాన్ని ఏ విధం గా చర్చించవచ్చు?
   ఎ) మిగులు విలువ సిద్ధాంతం
   బి) మూలధన కల్పన
   సి) మూలధన సంక్షోభం డి) పైవన్నీ
7. రోస్టోవ్ అభిప్రాయంలో జాతీయాదాయంలో నికర పెట్టుబడి 10 శాతానికి మించి ఉండే దశ దేన్ని సూచిస్తుంది?
   ఎ) సాంప్రదాయ సమాజం
   బి) పరిపక్వ దశకు గమనం
   సి) ప్లవన దశ
   డి) సామూహిక వినియోగం
8. భూమిపై పుట్టే ప్రతి బిడ్డ నరకానికి దారి తీస్తాడు అని ఎవరు పేర్కొన్నారు?
   ఎ) రోస్టోవ్ బి) మిర్డాల్
   సి) మాల్థస్ డి) ఎవరూ కాదు
9. 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రీసెర్చ్' ఆర్థికాభివృద్ధి సూచీ నిర్మాణంలో కిం ద పేర్కొన్న ఏ సూచీని పరిగణనలోకి తీసుకో లేదు?
   ఎ) విద్యాస్థాయి
   బి) సాంకేతిక విజ్ఞానం సి) ఆరోగ్య వృద్ధి
   డి) తలసరి స్థూల జాతీయోత్పత్తి
10. గినీ గుణకం విలువ 'ఒకటి' కావడం దేన్ని సూచిస్తుంది?
    ఎ) సంపూర్ణ అసమానత్వం
    బి) సంపూర్ణ సమానత్వం
    సి) సంపద సమానత్వం
    డి) తక్కువ నిరుద్యోగం
11. స్థూల దేశీయ పొదుపులో అధిక వాటాను కలి గిన రంగం ఏది?
    ఎ) ప్రభుత్వ రంగం
    బి) కార్పొరేట్ రంగం
    సి) గృహ రంగం డి) విదేశీ వాణిజ్యం
12. హారడ్–డోమార్ ఆర్థికాభివృద్ధి నమూనాలో మూలధన కల్పన కింది ఏ దశను కలిగి ఉం టుంది?
    ఎ) నిజ పొదుపు స్థాయిలో పెరుగుదల
    బి) పరపతి సంస్థల ద్వారా పొదుపు సమీక రించడం
    సి) పొదుపు మొత్తాన్ని పెట్టుబడిగా మార్చడం డి) పైవన్నీ
13. ప్రచ్ఛన్న నిరుద్యోగితపై అంచనాలను రూపొందించినవారు?
    ఎ) శకుంతల మెహ్రా
    బి) అమర్త్యసేన్
    సి) మార్షల్ డి) జె.బి. సే
14. మార్కెట్ వ్యవస్థ ద్వారా అభివృద్ధి చెందిన దేశాలేవి?
    ఎ) మొదటి ప్రపంచ దేశాలు
    బి) రెండో ప్రపంచ దేశాలు
    సి) మూడో ప్రపంచ దేశాలు
    డి) నాలుగో ప్రపంచ దేశాలు
15. 'గ్రామీణ ప్రాంతాల్లోని ప్రచ్ఛన్న నిరుద్యోగు లను ఇతర రంగాలకు తరలిస్తే జాతీయా దాయం పెరుగుతుంది' అని పేర్కొన్నది?
    ఎ) మాల్థస్ బి) రాగ్నార్ నర్క్స్
    సి) జె.బి. సే డి) ఆడమ్ స్మిత్
16. వ్యవస్థాపకుల కొరత వల్ల కూడా పెట్టుబడి స్థాయి తక్కువగా ఉంటుందని పేర్కొ న్నవారెవరు?
    ఎ) షుంపీటర్ బి) రాగ్నార్ నర్క్స్
    సి) లెబన్‌స్టీన్ డి) డోమార్
17. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడిదారీ వర్గం, కార్మిక వర్గం అనే రెండు వర్గాలుంటా యని పేర్కొన్నవారెవరు?
    ఎ) లూయిస్ బి) నెల్సన్
    సి) కార్ల్ మార్క్స్ డి) హారడ్

సమాధానాలు

1) బి; 2) ఎ; 3) డి; 4) డి; 5) ఎ;
6) డి; 7) బి; 8) సి; 9) బి; 10) ఎ;
11) సి; 12) డి; 13) ఎ; 14) ఎ; 15) బి;
16) ఎ; 17) సి.

Fire wire is usually used for...



1. The primary job of an operating system is to manage:
   a) Commands b) Users
   c) Programmes d) Resources
   e) Process
2. Short cut key for Page Break in Ms Word?
   a) Ctrl + Enterb) Ctrl + B
   c) Alt + Enter d) Alt + B
   e) None of these
3. What is Cache RAM?
   a) Extra memory used for over-flow from your Hard Disk
   b) A place to store secret information like passwords
   c) It's the same as your Hard Disk Drive
   d) Fast memory used for data that is accessed often
   e) None of these
4. Fire wire is same as:
   a) IEEE 1394 b) 56K Modem
   c) Roadrunner d) DVD
   e) All of the above
5. What are the limitations of the local user account?
   a) Their passwords cannot be synchronized
   b) They cannot be used to access resources across domains
   c) They do not support the interactive logon process
   d) All of the above
   e) None of these
6. Which of the following are objects in an access data base?
   a) Table, Form
   b) Queries, Reports
   c) Macros, Modules
   d) All the above
   e) None of these
7. Changing an existing document is called _____ the document
   a) creating b) deleting
   c) editing d) adjusting
   e) None of these
8. In HTML document the tags:
   a) Should be written in upper case
   b) Should be written in lower case
   c) Should be written in proper case
   d) Can be written in both upper case or lower case
   e) None of the above
9. The database language that allows you to access or maintain data in a database:
   a) DCL b) DML c) DDL
   d) DKL e) None of these
10. Which option enables automatic updates in destination documents?
    a) Embedding b) Objects
    c) Links d) Relationships
    e) None of these
11. Which type of template provides a design concept, fonts & colour scheme for presentation?
    a) Format b) Design
    c) Content d) Normal
    e) None of these
12. The two basic types of record access methods are _____ and ______.
    a) sequential, random
    b) direct, immediate
    c) sequential, indexed
    d) on-line, real-time
    e) None of these
13. In Ms Word by default setting of Line spacing is?
    a) 1 b) 1.15 c) 1.5
    d) 2 e) 2.5
14. What technology of memory is Cache RAM usually?
    a) DRAM b) SRAM
    c) Flash d) EEROM
    e) ESRAM
15. Fire wire is usually used for:
    a) Connecting to the internet
    b) Downloading Digital Camera pictures
    c) Connecting to the printer
    d) Interfacing to a Digital Cam-corder
    e) All of the above
16. What is the most common type of digital line used in most networks today?
    a) 56 kbps b) T1 c) T3
    d) E1 e) Asynchronous modems
17. The particular field of a record that uniquely identifies each record is called the
    a) Key field b) Primary field
    c) Master field d) Order field
    e) None of these
18. Why has RAM been named like this?
    a) Because it is read and write memory
    b) Because it is volatile memory
    c) Because any of the locations in chip can directly be selected for storing and retrieving data and instructions
    d) Because it is non-volatile memory
    e) None of these
19. What is a search engine?
    a) A program that searches engines
    b) A website that searches anything
    c) A hardware component
    d) A machinery engine that search data
    e) None of these
20. The basic elements of a form or a report are called:
    a) Controls b) Objects
    c) Windows d) Properties
    e) Icons
21. In Word, the mailing list is known as the _________.
    a) data sheet b) source
    c) data source d) sheet
    e) work sheet
22. Gutter margin is _____ in Ms Word.
    a) Bottom Margin
    b) Top Margin c) Left Margin
    d) Binding Margin
    e) Right Margin
23. In Ms Word we can create same letter or mail etc., to many people with different address. This option is called?
    a) Format painter b) Macro
    c) Mail merge d) All of these
    e) None of these
24. BIOS is stored in _______
    a) DRAM b) SDRAM
    c) Flash d) Hard Disk
    e) None of these
25. What is USB?
    a) A new Hard Disk standard
    b) A new CD-ROM specification
    c) A high-speed serial connection
    d) A high-speed video connection
    e) None of these
26. Which of the following is used for dial-up data communications protocols?
    a) FTP b) TCP c) SLIP
    d) PPP e) ATM
27. The _______ is a device that connects inputs to outputs.
    a) Cross point b) Cross bar
    c) Modem d) RAM
    e) None of these
28. What does v link attribute mean?
    a) visited link b) virtual link
    c) very good link
    d) active link e) None of these
29. Which of the following data type allows alphanumeric characters and special symbols?
    a) Text b) Memo
    c) Auto number
    d) All of the above e) None
30. Which of the following is word processing software?
    a) Word Perfect b) Easy Word
    c) MS Word
    d) All of the above e) None
31. Which is the shortcut key to jump to the first slide of the presentation?
    a) Home b) Alt + Home
    c) Ctrl + Home d) Shift + Home
    e) None of these
32. To increase font size from the Keyboard we use:
    a) Alt + C b) Ctrl +Shift+ <
    c) Ctrl+Shift+ > d) Ctrl+Pageup
    e) None of these
33. What is the use of Track changes in Ms Word?
    a) We can accept or Reject Changes doing by others
    b) We can protect our file by password
    c) We can protect our content from the formatting
    d) All of the above e) None
34. Where does the PC store the programs when the power is off?
    a) DRAM b) Cache
    c) Hard Disk Drive
    d) Monitor e) None of these
35. What does DDR stand for?
    a) DRAM Double Rate
    b) Data DRAM Rate
    c) Double Data Rate
    d) Double DRAM Rate
    e) None of these
36. Translating the data format is the responsibility of which layer of the OSI model?
    a) Application b) Physical
    c) Data Link
    d) Communication
    e) Presentation
37. In _____ each packet of a message follows the same path from sender to receiver.
    a) Circuit switching
    b) Message switching
    c) The virtual approach to packet switching
    d) The datagram approach to packet switching
    e) None of these
38. Data that is copied from an application is stored in the ___
    a) Driver b) Terminal
    c) Prompt d) Clipboard
    e) None of these
39. HTML documents are saved in
    a) Special binary format
    b) Machine language codes
    c) ASCII text
    d) All of the above e) None
40. The command centre of access file that appears when you create or open the MS Access database file.
    a) Database Window
    b) Query Window
    c) Design View Window
    d) Switchboard e) None

KEY

1) d; 2) a; 3) d; 4) a;
5) d; 6) c; 7) d; 8) d;
9) c; 10) c; 11) b; 12) a;
13) b; 14) b; 15) d; 16) b;
17) a; 18) c; 19) b; 20) a;
21) c; 22) d; 23) c; 24) b;
25) c; 26) d; 27) c; 28) a;
29) a; 30) d; 31) c; 32) c;
33) d; 34) c; 35) c; 36) e;
37) c; 38) d; 39) c; 40) a.